అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
బుధవారం 31-1-2024
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 | సంచిక : 30 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల: 6.50

బీజేపీతో ప్రమాదం

మోడీని నిలువరించడం కాంగ్రెస్‌కే సాధ్యం

వంద లక్షల కోట్ల అప్పును మిగిల్చిన ఘనుడాయన

- తమకు పోటీగా బీజేపీ మాత్రమే ఉండాలనే ఆరాటంలో బీఆర్ఎస్
- కాంగ్రెస్, కమలం ఒక్కటే అనడం సిగ్గుమాలిన చర్య
- ఫిబ్రవరి 2న ఇంద్రవెల్లిలో పార్లమెంటు ఎన్నికల శంఖారావం
- ఎంపీ అభ్యర్థులను నిర్ణయించే అధికారం ఖర్గేకు అప్పగిస్తూ టీపీసీసీ తీర్మానం
- మార్చి 3 వరకు దరఖాస్తులు :టీపీసీసీ అధ్యక్షులు, సీఎం రేవంత్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సీఎం రేవంత్, పక్కన డిప్యూటీ సీఎం భట్టి, షబ్బీర్ అలీ, తదితరులు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

దేశంలో మోడీని నిలువరించడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని టీపీసీసీ అధ్యక్షులు, సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. బీజేపీతో ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదం పొంచి ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మతం పేరుతో దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ సర్కారు అధికారంలోకి వచ్చాక రూ.100 లక్షల కోట్లు అప్పు చేసి, ప్రపంచంలోనే ఇండియాను దివాళాతీసే దేశంగా నిలబెట్టారని విమర్శించారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో రేవంత్ అధ్యక్షతన టీపీసీసీ ఎన్నికల కమిటీ సమావేశమైంది. తాజా రాజకీయ పరిస్థితులు, పార్లమెంటు ఎన్నికలు, ప్రచారం తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఎంపీ అభ్యర్థులను నిర్ణయించే అధికారాన్ని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకు కట్టబెడుతూ సమావేశం తీర్మానం చేసింది. సోనియాగాంధీ రాష్ట్రం నుంచి పోటీ చేయాలనీ, ప్రజాస్వామికవాదులందరూ ఆమె ఏకగ్రీవ ఎన్నికకు సహకరించాలని కోరింది. ఏఐసీసీ ఇంచార్జి దీపాదాస్ మున్షి, ఏఐసీసీ కార్యదర్శులు రోహిత్ చౌదరీ, మన్సూర్ అలీఖాన్, విష్ణునాథ్, కార్యనిర్వాహక అధ్యక్షులు, మంత్రులు, సభ్యులు, తదితరులు ఈ భేటీకి హాజరయ్యారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడారు. గత పార్లమెంటు ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని మోడీ నిలబెట్టుకోలేదన్నారు. రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను కూడా అమలు చేయకుండా పక్కన పడేశారని విమర్శించారు. 'విభజన హామీలను అమలు చేయాలంటూ బీఆర్ఎస్ నేత కేసీఆర్ అడగలేదు... మోడీ అమలు చేయలేదు' ఎద్దేవా చేశారు. గిరిజన యూనిర్సిటీ విషయంలో కేంద్రం నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రతిపేదవాని బ్యాంకు ఖాతాల్లో రూ15 లక్షలు వేస్తామనీ, ప్రతిఏటా రెండు కోట్ల ఉద్యోగాలిస్తామనీ, రైతు ఆదాయాన్ని రెట్టింపు చేస్తామనీ, 2022 నాటికల్ల పేదవారికి పక్కా ఇండ్లు నిర్మిస్తామంటూ ఇలా అనేక హామీలు ఇచ్చిన బీజేపీ దేశ ప్రజలను మోసం చేసిందన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడాన్ని పక్కనబెట్టి, పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం, ప్రభుత్వాలను కూల్చడం వంటి చర్యలకు ఆ పార్టీ పాల్పడుతున్నదని విమర్శించారు. ప్రపంచంలో అత్యధికంగా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న దేశంగా ఇండియా అవతరించడం మోడీ ఘనతేనని ఎద్దేవా చేశారు. రైతులకు ఇచ్చిన హామీల్లో ఒక్కటీ కూడా అమలు చేయలేదని విమర్శించారు. కేసీఆర్‌ను ఆదర్శంగా తీసుకుని ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ప్రభుత్వాలను కూల్చడంలో బీజేపీ రికార్డు సృష్టించిందని అన్నారు. దేశ ప్రజల మీద వంద లక్షల కోట్ల అప్పులు మోపారని ఆందోళన వ్యక్తం చేశారు. మణిపూర్‌లో హింసాత్మక ఘటనలు జరిగితే మోడీ అక్కడికి వెళ్లలేదని విమర్శించారు. 'తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ సచ్చింది. దీనికి మనుగడ లేదు' అని ఎద్దేవా చేశారు. బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటయ్యయాంటూ బిల్లా-రంగాలు (కేటీఆర్, హరీశ్‌రావు) అంటున్నారని విమర్శించారు. బీజేపీ సిద్ధాంతంతో పోరాటం చేస్తున్న కాంగ్రెస్.... బీజేపీతో ఎలా స్నేహం చేస్తుందని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌కు ఓటేస్తే మూసీలో వేసినట్టేనన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే హామీలు నెరవేరుతాయని చెప్పారు. ఈ ...13లో

ప్రజాస్వామ్యం ఖూనీ

మతోన్మాదం పెచ్చరిల్లుతోంది



- అధికారపార్టీ రాజకీయ అస్త్రాలుగా ఈడీ, సీబీఐ
- ప్రతిపక్షాలను భయపెట్టడానికి, వేధించడానికే దర్యాప్తు సంస్థలు
- విలేకరుల సమావేశంలో సీతారాం ఏచూరి
- ముగిసిన సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సమావేశాలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని అధికారం నుంచి గద్దె దించే పోరాటానికి నాయకత్వం వహిస్తామని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. తిరువనంతపురంలోని ఈఎంఎస్ అకాడమీలో మూడు రోజుల పాటు జరిగిన సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సమావేశాలు మంగళవారం ముగిశాయి. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఎత్తుగడలు, దేశంలో రాజకీయ, ఆర్థిక పరిస్థితులపై సమావేశాల్లో చర్చించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) కేరళ రాష్ట్ర కార్యాదర్శి, పొలిట్ బ్యూరో సభ్యులు ఎంవి గోవిందన్ మాస్టార్, పొలిట్ బ్యూరో సభ్యులు ఎంఏ బేబిలతో కలిసి ఏచూరి మాట్లాడారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను బీజేపీ ఖూనీ చేస్తోందని విమర్శించారు. "ఒక్కో రాష్ట్రంలో ఒక్కో పరిస్థితి ఉంది. కేరళలో ఎల్‌డీఎఫ్, కాంగ్రెస్ మధ్య ప్రత్యక్ష పోరు. ఇక్కడ బీజేపీకి సీట్లు రావు. అదే తమిళనాడులో డీఎంకే నేతృత్వంలోని సెక్యులర్ ...13లో

ప్రతిపక్షాలపై
కేంద్ర ఏజెన్సీల దాడి ఆపాలి

ప్రజా సమస్యలపై చర్చించాలి


అఖిలపక్ష సమావేశంలో ప్రతిపక్షాల డిమాండ్

- సభ సజావుగా జరిగేందుకు సహకరించాలి : ప్రభుత్వం
- నేడు పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం

వివరాలు 3లో..

పంచాయతీలకే తాగునీటి నిర్వహణ

- అందని గ్రామాలపై సర్వే
- నియోజకవర్గానికి రూ.కోటి
- కృష్ణా, గోదావరితో పాటు కొత్త రిజర్వాయర్ల వినియోగం
- కనెక్టివిటీ లేని గ్రామాలకు తారురోడ్లు
- సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి

14లో..



ఈడీ దాడి

నేడు జార్ఖండ్ సీఎం విచారణ



- మంగళవారం మధ్యాహ్నం వరకూ హైడ్రామా
- 30 గంటలకు పైగా కనిపించకుండా పోయిన హేమంత్ సోరెన్
- ఎట్టకేలకు రాంచీలోని తన అధికారిక నివాసంలో ప్రత్యక్షం
- సంకీర్ణ ప్రభుత్వ కూటమిలోని పార్టీల ఎమ్మెల్యేలతో సమావేశం

రాంచీ : జార్ఖండ్ సీఎం, జేఎంఎం చైర్‌పర్సన్ హేమంత్ సోరెన్‌ను విచారించటానికి ఈడీ సిద్ధమైంది. ముందుగా పంపిన సమన్ల ఆధారంగానే ఆయనను నేడు ప్రశ్నించటానికి సిద్ధమైనట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఈ విచారణ సందర్భంగా ఈడీ ఆయనను అరెస్టు చేయొచ్చనే వార్తల నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం వరకూ హైడ్రామా చోటు చేసుకున్నది. మనీలాండరింగ్ కేసులో ఆయన అరెస్టు కావచ్చనే వార్తలు గుప్పుమన్నాయి. ఇలాంటి తరుణంలో

● హేమంత్ భార్యకు సీఎం పగ్గాలు?

హేమంత్ సోరెన్ కనిపించకుండా పోయారు. 30 గంటల పాటు ఆయన జాడ తెలియలేదు. ఆ తర్వాత ఆయన మధ్యాహ్నం సమయంలో జార్ఖండ్ రాష్ట్ర రాజధాని రాంచీలోని తన అధికారిక నివాసంలో ప్రత్యక్షమయ్యారు. అధికార కూటమిలోని జేఎంఎం, కాంగ్రెస్, ఆర్జేడీలకు చెందిన ఎమ్మెల్యేలతో పాటు క్యాబినేట్ మంత్రులతో తన నివాసంలో సమావేశమయ్యారు. ఆయన భార్య కల్పనా సోరెన్ సైతం ఈ సమావేశంలో ఉన్నారు. సీఎం బాధ్యతలను ఆమె చేపట్టవచ్చనే ఊహాగానాలు సైతం వెలువడ్డాయి.


భద్రత కట్టుదిట్టం.. పలు ఆంక్షలు

తాజా పరిస్థితుల నేపథ్యంలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర పోలీసులు అలర్ట్ అయ్యారు. హేమంత్ సోరెన్ నివాసం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. ఆంక్షలను విధించారు. ఆయన ఇంటి ముందు మంగళవారం పది గంటల వరకు గుమిగూడటాన్ని ...13లో

భూ పోరాట నాయకులకు బేడీలు

కరీంనగర్ జైలు నుంచి జగిత్యాల కోర్టుకు తరలింపు

పోలీసుల చర్యపై ప్రజాసంఘాల ఆగ్రహం


జగిత్యాల జిల్లాలో పేదలకు ఇండ్లు, స్థలాలు ఇవ్వాలని.. గుడిసెలు వేయించి భూపోరాటం చేస్తున్న నాయకులపై అక్రమ కేసులు పెట్టి రిమాండ్ చేసిన పోలీసులు.. మంగళవారం వారికి నేరస్థులకు వేసినట్టు బేడీలు వేసి కోర్టుకు తరలించారు. ఈ ఘటనపై ప్రజాసంఘాలు, సీపీఐ(ఎం) నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల చర్యలను ఖండించారు.

నవతెలంగాణ - కరీంనగర్

జగిత్యాల జిల్లాలో సీఐటీయూ, ప్రజాసంఘాల నాయకులపై అక్రమ కేసులు నమోదు చేసి 15 రోజుల కిందట కరీంనగర్ జిల్లా జైలులో పెట్టారు. మంగళవారం జగిత్యాల కోర్టు పేషీ నిమిత్తం నాయకులు లెల్లెల బాలకృష్ణ, జి.తిరుపతి నాయక్, రమేష్ తదితర నాయకులను బేడీలు వేసి తీసుకెళ్లారు. ఇది చాలా దుర్మార్గమని కరీంనగర్ సీఐటీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముకుందరెడ్డి, ఎడ్ల రమేష్ ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. న్యాయ శాస్త్ర చట్టం ప్రకారం.. నిందితులను క్రిమినల్ ఖైదీగా నిర్ధారించిన వారికి మాత్రమే బేడీలు వేసి కోర్టులకు తరలించాలని నిబంధనలు ఉన్నాయన్నారు. కానీ, ప్రజల కోసం నిత్యం పని చేసే ప్రజా సంఘాల నాయకులకు బేడీలు వేయటం చట్ట విరుద్ధమన్నారు. పేదల ప్రాథమిక హక్కుగా ఇల్లు కావాలని అనేక ఉద్యమాలు చేస్తున్నారని.. ఎక్కడా బేడీలు వేసి కోర్టుకి హాజరు పరిచిన చరిత్ర లేదన్నారు. ప్రజాస్వామ్యం మా జన్మహక్కు అని గొప్పలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు నెలలు పూర్తి కాకముందే ప్రజా సంఘాల నాయకులను అణచివేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తోందన్నారు. దీన్ని ప్రజాస్వామ్య వాదులందరూ తీవ్రంగా ఖండించాలని కోరారు. వెంటనే బేషరతుగా నాయకులకు క్షమాపణలు చెప్పి విడుదల చేయాలని, బేడీలు వేసిన పోలీసు అధికారులను సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ప్రాజెక్టుల అప్పగింతపై కేంద్రం దుందుడుకు చర్యలు

రేపు కేఆర్ఎంబీ, ఈఎన్సీల మధ్య చర్చ



- ముదురుతున్న వివాదం

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

నాగార్జునసాగర్ డ్యామ్, శ్రీశైలం డ్యామ్‌ల అప్పగింత వివాదం కొనసాగుతుండగానే కేంద్ర జలశక్తి శాఖ మరో ముందడుగేసింది. ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో ఈ రెండు ప్రాజెక్టులపై వివాదం నెలకొన్న నేపథ్యంలో ఫిబ్రవరి ఒకటిన అప్పగింతపై హైదరాబాద్‌లో కీలక భేటీ జరగనుంది. దీంతో రాజకీయవర్గాల్లో మరోసారి చర్చకు దారితీసింది. రెండు రాష్ట్రాల ఇంజినీర్ ఇన్ చీఫ్(ఈఎన్సీ)లతోపాటు కృష్ణా నదీ ...13లో



'కీపింగ్ ఆఫ్ ద గుడ్ ఫైట్' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి, పక్కన తులసీ చందు, విద్యాసాగర్, నాగేశ్వర్, హరగోపాల్, మాడభూషి శ్రీధర్, పార్థసారధి

రాముడు నియంతృత్వాన్ని అంగీకరించడు

అయోధ్యలో ప్రాణప్రతిష్ట వెనుక వెయ్యేండ్ల ప్రణాళిక

- దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ
- రాజ్యాంగమే ప్రత్యామ్నాయం
- సత్యాన్వేషణ జరగాలి
- సమీకరించడం, ఉద్యమించడం ప్రజల హక్కు
- పోరాటాలు మాని పార్లమెంటరీ వ్యవస్థపై వ్యామోహం వల్ల ప్రమాదం
- ప్రబీర్ పుర్కాయస్థ 'కీపింగ్ అప్ ద గుడ్ ఫైట్' పుస్తకావిష్కరణలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాముడు నియంతృత్వాన్ని అంగీకరించబోడని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి సుదర్శన్‌రెడ్డి అన్నారు. అయోధ్యలో రాముని విగ్రహానికి ప్రాణప్రతిష్ట వెనుక వెయ్యేండ్ల ప్రణాళికను కేంద్ర ప్రభుత్వం ఆవిష్కరించిందన్నారు. ఇది అర్థం చేసుకోకపోతే నిజం మాత్రమే తెలుసుకుంటారనీ, సత్యాన్ని తెలుసుకోలేరని చెప్పారు. అందుకే సత్యాన్వేషణ జరగాలని సూచించారు. ప్రబీర్ పుర్కాయస్థ రచించిన 'కీపింగ్ అప్ ద గుడ్ ఫైట్ ఫ్రం ద ఎమర్జెన్సీ టు ద ప్రజెంట్ డే'అనే పుస్తకాన్ని సుదర్శన్‌రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆవిష్కరించారు. మొదటి ప్రతిని మాడభూషి శ్రీధర్‌కు ఇచ్చారు. అనంతరం సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ దేశానికి ప్రత్యామ్నాయ ఆలోచన రాజ్యాంగమేనని అన్నారు. రాజ్యాంగ పీఠికలో స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ఉన్నాయని చెప్పారు. రాజ్యాంగం అన్ని మతాలు, కులాలు, ప్రజలందరినీ సమానంగా గౌరవిస్తుందన్నారు. దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలో హక్కులు ప్రజలవి, బాధ్యతలు ప్రభుత్వాలవని వివరించారు. ఇప్పుడు ప్రజలకు హక్కులు కనిపించడం లేదన్నారు. ప్రతి మనిషీ ఎమర్జెన్సీ పరిస్థితులను తప్పకుండా ఎదుర్కొంటారని ప్రబీర్ పుర్కాయస్థ పుస్తకంలో రాశారని అన్నారు. సమీకరించడం, ఉద్యమించడం రాజ్యాంగ హక్కని చెప్పారు. ప్రజాపోరాటాలను మాని పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ పట్ల మితిమీరిన వ్యామోహం ప్రదర్శించడం వల్ల ప్రమాదం వచ్చిందన్నారు. పోరాటాలను ...5లో

ఈ యేడాది రెండు బడ్జెట్లు..

- లోక్‌సభ ఎన్నికలకు ముందొకటి..ఆ తర్వాత మరొకటి..
- మొదటిది ఓటాన్ అకౌంట్..రెండోది పూర్తిస్థాయి బడ్జెట్
- ప్రతిపాదనలు పూర్తి..కసరత్తులు ముమ్మరం



3లో..


డిస్కంల్లో తాత్కాలిక డైరెక్టర్ల నియామకం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థల్లో (డిస్కంలు) తాత్కాలిక డైరెక్టర్లను నియమిస్తూ సీఎమ్‌డీలు ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర విద్యుత్ సంస్థల్లో సుదీర్ఘకాలంగా నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న డైరెక్టర్లను తొలగిస్తూ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రిజ్వీ సోమవారం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. దీనితో ఆయా సంస్థల సీఎమ్‌డీలు డైరెక్టర్లను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అదేసమయంలో కొత్త డైరెక్టర్ల నియామకాల కోసం నోటిఫికేషన్లు కూడా ఇచ్చారు. అయితే ఆ ప్రక్రియ పూర్తయ్యేదాకా పరిపాలన స్తంభించకుండా, సంస్థల్లో చీఫ్ ...13లో

ఎమ్మెల్సీల ప్రక్రియపై స్టేటస్‌కో

హైకోర్టు మధ్యంతర ఆదేశాలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకాల వివాదంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం దాసోజు శ్రవణ్ కుమార్, కుర్ర సత్యనారాయణలను నియమించాలని సిఫార్సు చేస్తే అందుకు గవర్నర్ నిరాకరించారు. ఇద్దరిని నియమించాలన్న ప్రతిపాదనలను తిరస్కరించారు. ఈ నేపథ్యంలో గవర్నర్ చర్యను సవాల్ చేస్తూ వారిద్దరూ వేసిన ...13లో

భూ ఉద్యమాల కేసులు ఎత్తి వేయాలి

సీఎం రేవంత్‌కు తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక వినతి

- సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

భూ ఉద్యమాల సందర్భంగా పేదలపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేసింది. ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి నేతృత్వంలో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో సీఎంను కలిసి వినతి పత్రం సమర్పించారు.

ఇండ్లు, ఇండ్ల స్థలాలు, సాగుభూముల సాధన కోసం జరిగిన ఉద్యమాల సందర్భంగా ప్రజా సంఘాల నాయకులపై పెట్టిన కేసులు ఎత్తేయాలని కోరారు. జగిత్యాల,మహబూబాబాద్, జనగామ, నాగర్‌కర్నూల్, సూర్యాపేట, సిద్దిపేట, కోదాడ, నిర్మల్, కొత్తగూడెం, హన్మకొండ జిల్లా హసన్‌పర్తి తదితర ప్రాంతాల్లో సుమారు రెండు వేల మందిపై కేసులు నమోదు చేశారని తెలిపారు. వాటిని తక్షణమే ఎత్తేయాలని విజ్ఞప్తి చేశారు. అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసేందుకు చర్యలు తీసుకుంటామని సీఎం ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు.

ఇండ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం

ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు ఇచ్చి వాటి నిర్మాణానికి ఆర్థిక సహాయం చేయాలని నర్సిరెడ్డి, టి సాగర్, ఆర్ వెంకట్రాములు సీఎంను కోరారు. ఈ మేరకు వారు వినతి పత్రాన్ని సమర్పించారు. ఇంటి స్థలం లేని పేదోళ్లకు జాగా ఇచ్చి రూ5లక్షల ఆర్థిక సాయం, ఎస్సీ, ఎస్టీలకు రూ. 6లక్షలు ఇస్తామంటూ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇండ్లు, ఇంటి స్థలం లేని పేదలు మూడేండ్లుగా 21 జిల్లాల్లోని 69 కేంద్రాల్లో గుడిసెలు వేసుకుని జీవనం కొనసాగి స్తున్నారని తెలిపారు. సుమారు 60 వేల గుడిసెలను పోలీసులు తొలగించారనీ, ఇంకా ఈ దాడి కొనసాగు తున్నదని వివరించారు. వారందరికీ న్యాయం చేయాలని కోరారు.

గత ప్రభుత్వం అసైన్డ్ భూములను పేదల నుండి తీసుకుని పార్కులు, క్రీడా ప్రాంగణాలు, డంపింగ్ యార్డులు తదితర అవసరాలకు వాడుకున్నదని వివరించారు. భూమికి భూమి ఇవ్వలేదని తెలిపారు. దీంతో పేదలకు తీవ్ర నష్టం జరిగిందని వివరించారు.

నిర్ణయించిన ధరలకే మందులను అమ్మాలి

- లేకపోతే చట్ట ప్రకారం చర్యలు తప్పవు
- డీసీఏ డీజీ వీ.బీ.కమలాసన్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



కేంద్రం నిర్ణయించిన ధరలకే అత్యవసర మందులను విక్రయించాలని డ్రగ్ కంట్రోల్ అథారిటీ డైరెక్టర్ జనరల్ వీ.బీ.కమలాసన్ రెడ్డి సూచించారు. ధరలు పెంచి అమ్మితే చట్ట ప్రకారం శిక్షార్హులవుతారని హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పుబెర్జన్ హెచ్‌పీ ఎస్‌యు 2000 అనే ఇంజెక్షన్‌లను నిర్ణయించిన ధర కంటే ఎక్కువ ధర ముద్రించటంతో హన్మకొండలో వాటిని సీజ్ చేసినట్టు తెలిపారు. కేంద్రం నిర్ణయించిన ధర రూ.343.64 కాగా జీఎస్టీ 12 శాతంతో కలుపుకున్నా రూ.384.87 మించకుండా అమ్మాల్సి ఉంటుంది. అయితే వీటిపై మాత్రం రూ.231.29 (55.4 శాతం) అదనంగా అంటే రూ.598.16 (ఒక్కో వయల్ కు) అని ముద్రించడం డ్రగ్స్ (ప్రైసెస్ కంట్రోల్) ఆర్డర్, 2013ను ఉల్లంఘించడమే అని ఆయన తెలిపారు. ఈ ఇంజెక్షన్లను మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా శామీర్ పేట మండలం, కొల్తూర్ గ్రామంలో సంజైమ్ ప్రయివేట్ లిమిటెడ్ తయారు చేస్తుండగా, ముంబయికి చెందిన జె.బీ.కెమికల్స్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ మార్కెటింగ్ చేస్తున్నది.

అనుమతి లేని మందుల స్వాధీనం

సంగారెడ్డి జిల్లా పటానుచెరు మండలం భానూర్ గ్రామంలో నకిలీ వైద్యులు సుబ్రత మండల్ ప్రాంగణంపై దాడి చేసిన ఔషధ నియంత్రణ మండలి అధికారులు డ్రగ్ లైసెన్స్ లేకుండా స్టాక్ పెట్టుకున్న 54 రకాల మందులను స్వాధీనం చేసుకున్నారు.

ఉపాధ్యాయ బదిలీలు.. ప్రమోషన్ల ప్రక్రియ ప్రారంభించాలి

- సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి విన్నపం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో ఆగిపోయిన ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియను ప్రారంభించాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన కలిసి విన్నవించారు. స్కూల్ అసిస్టెంటు పోస్టులుగా అప్‌గ్రేడ్ చేసిన పండిట్, పీఈటీ పోస్టుల ప్రమోషన్లపై షెడ్యూల్‌లోపు పూర్తిచేయాలని కోరారు. మోడల్ స్కూల్ ఉపాధ్యా యుల బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియపై ఉన్న కోర్టు ఆటం కాన్ని తొలగిం చాలని విజ్ఞప్తి చేశారు.

గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూల్ కోసం ఆదేశాలు జారీ చేయాలని విన్నవించారు. భార్యాభర్తల బదిలీలు, కొత్త జిల్లాలలో సాన్థినిక బదిలీలు చేయాలని విజ్ఞప్తి చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు, సమగ్ర శిక్ష ఉద్యోగులకు కనీస వేతనాన్ని వర్తింపజేయాలని కోరారు.

3న ల్యాబ్‌టెక్నీషియన్ గ్రేడ్-2 అభ్యర్థులకు ధ్రువపత్రాల పరిశీలన

- టీఎస్‌పీఎస్సీ వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, మెడికల్ ఎడ్యుకేషన్‌లో ల్యాబ్‌టెక్నీషియన్ గ్రేడ్-2 పోస్టులకు దరఖాస్తు చేసిన అభ్యర్థులకు వచ్చేనెల మూడున హైదరాబాద్‌లోని టీఎస్‌పీఎస్సీ కార్యాలయంలో రెండో విడత ధ్రువపత్రాల పరిశీలన జరగనుంది. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2017, డిసెంబర్ 18న నోటిఫికేషన్ జారీ చేశామని తెలిపారు. ఉమ్మడి పది జిల్లాల ప్రాతిప్రతిదికన వచ్చేనెల ఒకటి నుంచి మూడో తేదీ వరకు వెబ్‌ఆప్షన్లను నమోదు చేయాలని సూచించారు. ఇతర వివరాలకు www.tspsc.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

తప్పిదాలు కండ్ల ముందు కనిపిస్తున్నా చర్యలేవీ : రఘునందన్‌రావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

చాలా తప్పిదాలు ప్రభుత్వం ముందు కండ్ల ముందు కనిపిస్తున్నా చర్యలు తీసుకోవడం లేదని బీజేపీ రాష్ట్ర నేత రఘునందన్‌రావు విమర్శించారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన వ్యక్తి తమ కుటుంబ సభ్యుల పేరుతో ఆస్తులను రిజిస్ట్రేషన్ చేయించు కున్నారని తెలిసినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ధరణి అక్రమాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. హెటిరో సంస్థలకు ఇచ్చిన వేల కోట్ల రూపాయల విలువైన భూములను ఇవ్వడాన్ని పున:సమీక్షించాలని హైకోర్టు సూచించినా ఎందుకు ముందుకెళ్లడం లేదని ప్రశ్నించారు.

ప్రతిపక్షాలపై కేంద్ర ఏజెన్సీల దాడి ఆపాలి

- ప్రజా సమస్యలపై చర్చించాలి
- అఖిలపక్ష సమావేశంలో ప్రతిపక్షాల డిమాండ్
- సభ సజావుగా జరిగేందుకు సహకరించాలి : ప్రభుత్వం
- నేడు పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల ప్రారంభానికి ముందు అఖిలపక్ష సమావేశం మంగళవారం జరిగింది. పార్లమెంట్ సమావేశాలు సజావుగా జరిగేందుకు ప్రతిపక్షాలు సహకరించాలని ప్రభుత్వం కోరింది. కాంగ్రెస్, టీఎంసీ, ఆర్జేడీ, ఎస్పీలతో సహా కనీసం సగం మంది ప్రతిపక్ష నాయకులు "కేంద్ర ఏజెన్సీల దుర్వినియోగం" అంశాన్ని లేవనెత్తారు. జేఎంఎం అధ్యక్షుడు, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ వంటి నాయకులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడిని ఎత్తి చూపారు. దీని తరువాత బీహార్‌లో లాలూ ప్రసాద్ యాదవ్, హర్యానా కాంగ్రెస్ నేత భూపీందర్ సింగ్ హుడాపై కేంద్ర ఏజెన్సీ దాడిని ప్రతిపక్ష నేతలు ప్రశ్నించారు.

అసోంలో రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్రపై "హింసాత్మక దాడి", రాష్ట్ర ప్రభుత్వ ఆంక్షలకు అంశాన్ని కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ లేవనెత్తారు. "దేశంలో 'అలిఖిత నియంతృత్వం' ఉంది. దేశ రాజ్యాంగ చట్రం ప్రమాదంలో ఉంది. మేం దాని గురించి నిజంగా ఆందోళన చెందుతున్నాం.



ఏజెన్సీల తీరుపై మేం కేంద్ర ప్రభుత్వం నుంచి సమాధానాలు కోరుతున్నాం" అన్నారు. జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, రాష్ట్రీయ జనతాదళ్ అధినేత లాలూ ప్రసాద్ వంటి ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ), ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) వంటి దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నదని ఆయన ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీలను సంప్రదించిన తర్వాత తాను ఈ అంశాలను లేవనెత్తానని తివారీ చెప్పారు.

ప్రజా సమస్యలపై చర్చించాలి: ఎలమారం కరీం

సీబీఐ, ఈడీ, ఐటీ వంటి కేంద్ర ఏజెన్సీలను ఉపయోగించుకుని వివిధ రాష్ట్రాల్లో బీజేపీ చేస్తున్న రాజకీయ విధ్వంసక ఎత్తుగడలపై చర్చించేందుకు పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ప్రతిపక్షాలు సమయం ఇవ్వాలని సీపీఐ(ఎం) రాజ్యసభ పక్షనేత ఎలమారం కరీం డిమాండ్ చేశారు.

రాష్ట్రాల అధికారాలపై కేంద్రం దాడి, దేశాన్ని సమూలంగా మార్చడం, రైతులు, కార్మికుల ఆందోళనలు, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్న డిమాండ్‌పైనా చర్చించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రం వివక్షకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 8న ఢిల్లీలో కేరళ ప్రభుత్వం ధర్నా చేస్తున్నదని కరీం తెలిపారు. పార్లమెంట్‌పై దాడి గురించి ప్రభుత్వం మౌనం వీడాలని సీపీఐ ఎంపీ పి.సంతోష్‌కుమార్ డిమాండ్ చేశారు. మణిపూర్‌లో శాంతియుత జీవితం ఎప్పుడు ఉంటుందో ప్రభుత్వం చెప్పగలదా? అని ఆయన ప్రశ్నించారు.

చర్చకు సిద్ధం: కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి

ప్రతి అంశంపైనా చర్చకు సిద్ధంగా ఉన్నామని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. 'ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం, బడ్జెట్‌ను సమర్పించే ఈ ముఖ్యమైన సెషన్‌లో ప్రతిపక్ష ఎంపీలందరి సహకారం మేం కోరాం. నినాదాలు చేయవద్దని, ప్లకార్డులు తీసుకురావద్దని ప్రతిపక్ష ఎంపీలను మళ్లీ అభ్యర్థిస్తాం' అని అన్నారు.

ప్రభుత్వం ఏర్పాటుచేసిన అఖిలపక్ష సమావేశానికి వివిధ పార్టీల నేతలు హాజరయ్యారు. కేంద్ర రక్షణ మంత్రి, లోక్‌సభ ఉపనేత రాజ్‌నాథ్ సింగ్, రాజ్యసభ నేత పీయూష్ గోయల్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి, సహాయ మంత్రులు అర్జున్ రామ్ మేఘ్వాల్, మురళీధరన్ ఈ సమావేశానికి ప్రభుత్వం తరపున ప్రాతినిధ్యం వహించారు. పార్లమెంట్‌లో జరిగిన ఈ సమావేశంలో అనుప్రియ పటేల్ (అప్నాదళ్), కె.సురేష్, ప్రమోద్ తివారీ (కాంగ్రెస్), సుదీప్ బందోపాధ్యాయ, సుఖేందు శేఖర్ రాయ్ (టీఎంసీ), టీఆర్ బాలు, తిరుచ్చి శివ (డీఎంకే), రాహుల్ షెవాలే (శివసేన), ఎలమారం కరీం, పిఆర్ నటరాజన్ (సీపీఐ(ఎం), సంతోష్ కుమార్ (సీపీఐ), అమరేంద్ర ధారి సింగ్ (ఆర్జేడీ), ఎస్.టి.హసన్ (ఎస్పీ), రామ్‌నాథ్ ఠాకూర్ (జేడీయూ), జయదేవ్ గల్లా, కనకమేడల రవీంద్రకుమార్ (టీడీపీ), భీశెట్టి సత్యవతి (వైసీపీ), నామా నాగేశ్వరరావు, కే. కేశవరావు (బీఆర్ఎస్), సస్మిత్ పాత్ర (బీజేడీ), వైకో (ఎండీఎంకే), హస్నైన్ మసూది (నేషనల్ కాన్ఫరెన్స్) తదితరులు పాల్గొన్నారు. అఖిల పక్ష సమావేశానికి మొత్తం 30 పార్టీల నుంచి 45 మంది నేతలు హాజరయ్యారు.

ఒత్తిడితోనే నితీష్ వెళ్లిపోయారు

- మాకు ఆయన అవసరం లేదు
- మోడీ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచింది

వారి భూముల్ని పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టింది

బీహార్ యాత్రలో రాహుల్

పాట్నా : ఇండియా కూటమి నుండి వైదొలిగి బీజేపీతో చేతులు కలిపిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. ఒత్తిడి కారణంగానే ఆయన ఇండియా కూటమి నుండి వెళ్లిపోయారని, ఆయన అవసరం తమకు లేదని అన్నారు. భారత్ జోడో న్యాయ్ యాత్రలో భాగంగా బీహార్‌లోని పూర్నియా జిల్లాలో మంగళవారం జరిగిన బహిరంగ సభలో రాహుల్ ప్రసంగిస్తూ నితీష్‌పై చలోక్తులు విసిరారు. ప్రమాణస్వీకారం అనంతరం తన శాలువాను తీసుకునేందుకు నితీష్ మళ్లీ రాజ్‌భవన్‌కు వెళ్లారంటూ జోక్ చేశారు. దశాబ్ద కాలంలో నితీష్ ఐదుసార్లు విధేయతలు మార్చుకున్నారని గుర్తు చేస్తూ 'నితీష్ రావడం చూసి గవర్నర్ ఆశ్చర్యపడ్డారు. మళ్లీ రాజ్‌భవన్‌కు ఎందుకొచ్చారని ఆయన్ని ప్రశ్నించారు' అని వ్యంగ్యంగా అన్నారు.



బీహార్‌లో మహా కూటమి సామాజిక న్యాయం కోసం పోరాడుతుందని రాహుల్ చెప్పారు. ఈ విషయంలో తమకు నితీష్ అవసరం లేదని అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వంపై కూడా రాహుల్ నిప్పులు చెరిగారు. 2020లో ఆమోదించిన వ్యవసాయ బిల్లులను చీకటి చట్టాలుగా వర్ణించారు. రైతుల నుండి భూములు లాక్కొని అదానీ వంటి బడా పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టారని విమర్శించారు. వ్యవసాయ చట్టాలను ప్రతిఘటించి అలుపెరుగని పోరాటం చేసిన అన్నదాతలను అభినందించారు. దేశంలో కులగణన ఆవశ్యకతను రాహుల్ నొక్కి చెప్పారు. 'మన సమాజంలో వెనుకబడిన తరగతులు, దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు ఉన్నారు. ఓబీసీల జనాభా అధికంగా ఉంది. అయితే ఓబీసీలు ఎంత మంది ఉన్నారని నేను ప్రశ్నిస్తే మీ దగ్గర సమాధానం లేదు' అని అన్నారు. రైతులను ఉద్దేశించి రాహుల్ ప్రసంగిస్తూ అన్నదాతల భూమిని పరిరక్షించే విషయంపై రాజకీయ నాయకులు మాట్లాడితే వారిపై మీడియా రాత్రింబవళ్లు దాడి చేస్తోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం భూసేకరణ చట్టాన్ని ఉల్లంఘిస్తోందని, ఈ అంశాన్ని తాను పార్లమెంటులో లేవనెత్తగలనని, అయితే ప్రధాని ఏమైనా చేస్తారని మాత్రం గ్యారంటీ ఇవ్వలేనని అన్నారు. ఎరువులు, విత్తనాలు పొందడానికి రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో కోటీశ్వరులకు చెందిన 14 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేసిన కేంద్ర ప్రభుత్వం రైతుల రుణాలను రద్దు చేయడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు 72 వేల కోట్ల రూపాయల మేర రైతు రుణాలను మాఫీ చేశామని గుర్తు చేశారు. ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు కల్పించామని రాహుల్ గుర్తు చేశారు.

నేడు స్టాఫ్ నర్సులకు నియామక పత్రాల అందజేత

అందుబాటులోకి రానున్న 6,956 మంది సేవలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ప్రభుత్వాస్పత్రులు, గురుకుల విద్యాలయాలు, తదితర ప్రభుత్వ సంస్థల్లో 6,956 మంది స్టాఫ్ నర్సుల సేవలు అందుబాటులోకి రాను న్నాయి. బుధవారం హైదరాబాద్ ఎల్.బీ.స్టేడియంలో వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన నున్నారు. 7,094 ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రక్రియ చేపట్టినప్పటికీ ఆర్థోపెడిక్ ఛాలెంజ్‌డ్ కేటగిరీలో అభ్యర్థులు లేకపోవడంతో 138 పోస్టులు భర్తీ కాలేదు. దీంతో 6,956 మందికి నియామక పత్రాలను అందజేయనున్నారు. వీరిలో 5,571 మంది రాష్ట్ర వైద్యవిద్య సంచాలకులు, ప్రజారోగ్యం, కుటుంబ సంక్షేమ సంచాలకుల పరిధిలో, 736 మంది తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలో, మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ విద్యా సంస్థల సొసైటీ పరిధిలో 253 మంది, తెలంగాణ మైనార్టీల రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ పరిధిలో 117 మంది, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ పరిధిలో 109 మంది, ఎంఎన్‌జే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ, రీజినల్ క్యాన్సర్ సెంటర్ పరిధిలో81 మంది తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సొసైటీ (గురుకులం) పరిధిలో 68 మంది, తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషనల్ సొసైటీ పరిధిలో 13 మంది, వికలాంగులు, సీనియర్ సిటీజన్స్ సంక్షేమ శాఖ పరిధిలో ఎనిమిది మంది సేవలందించనున్నారు. వీరికి ప్రాథమిక వేతనం రూ.36,750తో పాటు డీఏ, హెచ్ఆర్ఏ తదితర అలవెన్సులుంటాయి. వీరి వేతనాల కోసం ప్రభుత్వం ప్రతి నెల రూ.35 కోట్లు వ్యయం చేయాల్సి ఉంటుంది. వీరి రాకతో రాష్ట్రంలోని 26 వైద్య కళాశాలలు, ఇతర స్పెషాలిటీ,జిల్లా, ఏరియా ఆస్పత్రులతోపాటు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో ఖాళీలు భర్తీ అవుతాయని ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది.

45.97 శాతం బీసీలు

తాజా నియామకంలో వెనుకబడిన తరగతులకు చెందిన వారు 45.97 శాతం ఉన్నారు. షెడ్యూల్డ్ కులాలకు చెందిన వారు 30.64, షెడ్యూల్డ్ తెగలకు చెందిన అభ్యర్థులు 12.81 శాతం ఉన్నారు. కొత్తగా నియమితులైన స్టాఫ్ నర్సుల్లో 88.16 మంది మహిళలు కాగా, 11.83 శాతం మంది మాత్రమే పురుషులున్నారు.



మహాత్మునికి సీఎం నివాళి

నవతెలంగాణ-మెహిదీపట్నం

మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహాత్మునికి నివాళులు అర్పించారు. మంగళవారం హైదరాబాద్ లంగర్‌హౌస్‌లోని బాపు ఘాట్‌కు చేరుకున్న సీఎం.. మహాత్ముని స్మారక చిహ్నానికి పూలతో శ్రద్ధాంజలి ఘటించారు. బాపూఘాట్ ఆవరణలో గల గాంధీజీ విగ్రహానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం సర్వమత ప్రార్థనల్లో సీఎం పాల్గొన్నారు. సీఎం వెంట రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతికుమారి, డీజీపీ రవి గుప్తా, ఇతర అధికారులు ఉన్నారు.

ఈ యేడాది రెండు బడ్జెట్లు..

లోక్‌సభ ఎన్నికలకు ముందొకటి.. ఆ తర్వాత మరోటి...

- మొదటిది ఓటాన్ అకౌంట్.. రెండోది పూర్తిస్థాయి బడ్జెట్
- ప్రతిపాదనలు పూర్తి... కసరత్తులు ముమ్మరం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వమైనా, రాష్ట్ర ప్రభుత్వాలైనా యేడాదికి ఒకసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టటం ఆనవాయితీ. కానీ ఈసారి తెలంగాణ ప్రభుత్వం రెండు బడ్జెట్లను ప్రవేశపెట్టనుంది. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఇలా రెండు పద్దులకు రూపకల్పన చేయాల్సి వస్తోంది. కేంద్ర ప్రభుత్వం సైతం లోక్‌సభ ఎన్నికలకు ముందు ఒక పద్దు, ఆ తర్వాత మరో పద్దును ప్రవేశపెట్టనుంది. అదే తరహాలో రేవంత్ సర్కార్ కూడా ఎన్నికలకు ముందు ఓటాన్ అకౌంట్‌ను, ఎలక్షన్ల తర్వాత పూర్తి స్థాయి బడ్జెట్‌ను శాసనసభకు సమర్పించనుంది. లోక్‌సభ ఎన్నికల కోడ్ ఫిబ్రవరిలో రానుంది. ఈ క్రమంలో పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టటం సాధ్యం కాదు. అయితే వివిధ శాఖల నుంచి ప్రతిపాదనలను పూర్తి స్థాయిలో తీసుకుని, అందుకనుగుణంగానే పద్దును రూపొందిస్తున్నారు. కానీ ఎన్నికల నేపథ్యంలో జీతాలు, భత్యాలు, ఇతరత్రా నిర్వహణ ఖర్చుల (ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ వరకు) కోసం ఓటాన్ అకౌంట్‌ను ప్రవేశపెట్టి, శాసనసభ అనుమతి తీసుకోనున్నారు. ఎన్నికల తర్వాత మరోసారి అన్ని శాఖల పద్దులను క్రోడీకరించి పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రతిపాదిస్తారు.

గ్యారెంటీలన్నీ అప్పుడే...

ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ప్రస్తుతానికి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిధి రూ.10 లక్షలకు పెంపు అమలవుతున్న సంగతి తెలిసిందే. మిగతా గ్యారెంటీల అమలు ఎన్నికల తర్వాతే ఉంటుందంటూ ఉన్నతాధికారులు చెబుతున్నారు. వాటిని అమలు చేయాలంటే నిధులు సమకూర్చుకోవాలి, నియమ నిబంధనలు, మార్గదర్శకాలు రూపొందించాల్సి ఉంటుంది. ఆ తర్వాత అధికార యంత్రాంగమంతా క్షేత్రస్థాయిలోకి దిగి, లబ్ధిదారులను ఎంపిక చేయాలి. ఇప్పటికే ప్రజా పాలన పేరిట దరఖాస్తులను స్వీకరించినప్పటికీ వాటి పరిశీలనకు మరింత సమయం పట్టే అవకాశముంది. అందువల్ల మిగతా గ్యారెంటీలన్నీ అమలు కావాలంటే లోక్‌సభ ఎన్నికలు అయ్యేంత వరకూ వేచి చూడక తప్పదని అధికారిక వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే గెలిచిన వంద రోజుల్లోగా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామంటూ కాంగ్రెస్ హామీనిచ్చింది. కానీ లోక్‌సభ ఎన్నికల నాటికి ఈ గడువు పూర్తయితే... వాగ్దాన భంగం కలుగుతుందనే చర్చ కొనసాగుతున్నది. మరోవైపు ప్రతిపక్ష బీఆర్ఎస్ ఇప్పటికే ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని పట్టుబడుతోంది.

లోక్‌సభ ఎన్నికల కోడ్, ఓటాన్ అకౌంట్ పేరిట హామీలను విస్మరించకూడదంటూ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేసి తీరతామంటూ చెబుతున్న ప్రభుత్వం... అందుకోసం ఎలాంటి వ్యూహాన్ని అమలు చేయబోతున్నదో చూడాలి. ఆర్థిక వేత్తలు, నిపుణులు మాత్రం...'కాంగ్రెస్ ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీలు' అనేవి అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించినవి కాబట్టి, అవి 'ఆన్ గోయింగ్' పరిధిలోకి వస్తాయి...' అని చెబుతున్నారు. అందువల్ల ఆయా పథకాలకు నిధులు కేటాయిస్తే, వాటిని అమలు చేయ టానికి ఎలాంటి ఇబ్బందులూ ఉండబోవని అభిప్రాయ పడుతున్నారు. అయితే ఇది పూర్తిగా ప్రభుత్వ నిర్ణయం మీదనే ఆధారపడ ఉంటుందని వారు పేర్కొంటున్నారు.

గద్దర్ విగ్రహం ఏర్పాటుకు సర్కారు అనుమతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రజా గాయకులు గద్దర్ విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతించింది. ఈ మేరకు తెల్లాపూర్ మున్సిపాల్టీ చేసిన తీర్మానాన్ని హెచ్ఎండీఏ ఆమోదించింది. సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం, తెల్లాపూర్‌లో విగ్రహం ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని కేటాయిస్తూ రాష్ట్ర పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దానకిశోర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.



బీజేపీ పాలనలో కార్మికులకు తీవ్ర అన్యాయం

- సెస్ యాక్టు సవరణతో కార్మిక సంక్షేమ నిధికి గండి
- సీఐటీయూ జాతీయ కోశాధికారి సాయిబాబు

నవతెలంగాణ - మట్టెవాడ

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వ్యతిరేక చర్యలతో అన్ని రంగాల కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందని సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం.సాయిబాబు అన్నారు. తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి వర్క్‌షాప్ మంగళవారం వరంగల్ జిల్లా ఉర్సుగుట్ట వద్ద రామ సురేందర్ భవన్‌లో గౌరవ అధ్యక్షులు వంగూరి రాములు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సాయబాబు మాట్లాడుతూ.. 1979 అంతర్రాష్ట్ర వలస కార్మికుల చట్టం, 1996 భవన నిర్మాణ కార్మికుల సమగ్ర కేంద్ర చట్టాన్ని రక్షించాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని తదితర డిమాండ్లతో దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నామని తెలిపారు. సెస్ యాక్ట్‌ను 2020లో సవరణ చేయటం వల్ల కార్మిక సంక్షేమ నిధికి గండి పడిందన్నారు. సంక్షేమ బోర్డు ద్వారా లబ్ధి పొందుతున్న భవన నిర్మాణ కార్మికుల పొట్టగొట్టిందన్నారు. ఫిబ్రవరి 16న ఆల్ ట్రేడ్ యూనియన్స్ చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెలో తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ భాగస్వామ్యం అవుతుందని చెప్పారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు 54 రకాల భవన నిర్మాణ కార్మికులు ఈ సమ్మెలో పాల్గొంటారని తెలిపారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందని, దీనివల్ల కార్మిక హక్కులు హరించబడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వ్యతిరేక మోడీ ప్రభుత్వాన్ని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో గద్దె దించడానికి విస్తృత ప్రచారం నిర్వహించాలని, ఫిబ్రవరి 16న సమ్మెలో భవన నిర్మాణ కార్మికులు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. అలాగే, 2023లో ఫెడరేషన్ తీసుకున్న కర్తవ్యాల అమలుపై వివరించారు. చేపట్టిన కార్యక్రమాలపై వివిధ జిల్లాల ప్రతినిధులు చర్చలు జరిపి నివేదికను ఆమోదించారు. ఈ వర్క్‌షాప్‌లో ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముదాం శ్రీనివాస్, రాష్ట్ర కోశాధికారి ఎలుక సోమయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.లక్ష్మయ్య, బి.శ్రీనివాసులు, వి.గాలయ్య, టి.ఉప్పలయ్య, గార కోటేశ్వరరావు, జె.వెంకన్న, రాష్ట్ర సహాయ కార్యదర్శులు అనంతగిరి రవి, సీఐటీయూ వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, నారాయణ, కె.జంగయ్య, గొరిగి సోములు, యు.నరసింహారావు, ఎడ్ల రమేష్, ఎస్.రేణుక, తదితరులు పాల్గొన్నారు.


సీఎం సారూ..కనీస వేతనాలను సవరించండి

సమాన పనికి సమాన వేతనం ఇప్పించేలా చూడండి

- డీసీఎల్ పోస్టులు భర్తీ చేయాలి.. కార్మిక శాఖను బలోపేతం చేయాలి :
- సీఎం రేవంత్‌రెడ్డికి సీఐటీయూ బృందం వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో 15 ఏండ్లుగా 75 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్‌లో కనీస వేతనాలను సవరించలేదనీ, మీరైనా సవరించి కార్మికులకు న్యాయం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని సీఐటీయూ రాష్ట్ర బృందం కోరింది. సమాన పనికి సమాన వేతనం ఇప్పించేలా చూడాలని విజ్ఞప్తి చేసింది. కార్మిక శాఖలోని డీసీఎల్‌తో పాటు ఇతర పోస్టులను భర్తీ చేసి కార్మిక శాఖను బలోపేతం చేయాలని విన్నవించింది. మంగళవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డితో కలిసి సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్ సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. సీఎం పదవిని చేపట్టిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న కీలక



సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. 15 ఏండ్లుగా కనీస వేతనాలను సవరించకపోవడం వల్ల కార్మికుల కుటుంబాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రస్తావించారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం కనీస వేతనాలు పెంచుతూ విడుదల చేసిన జీఓలను కూడా పారిశ్రామికవేత్తల ఒత్తిడితో అమలు చేయకుండా పెండింగ్‌లో పెట్టిన విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. కార్మిక వర్గానికి తీవ్ర నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్‌లను తెలంగాణలో అమలు చేయబోమని చెబుతూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. 2012లో ఐదు రంగాలకు రూ.18 వేల కనీస వేతనంతో ఇచ్చిన ఫైనల్ నోటిఫికేషన్‌ను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి - సమాన వేతనం ఇవ్వాలని విన్నవించారు. నూతన పెన్షన్ స్కీమ్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. మెడికల్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ సమస్యలు, స్కీమ్ వర్కర్లలో అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్న భోజనం, ఐకేపీ, ఉపాధి హామీ తదితర స్కీమ్ ఉద్యోగుల జీతాలు పెంచాలని సీఎంని కోరారు.

గ్రామ పంచాయతీలు, మున్సిపాల్టీలు, జీహెచ్ఎంసీలలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల నుంచి బిల్ కలెక్టర్ల వరకు ప్రభుత్వమే నేరుగా వేతనాలివ్వాలనీ, జీవో నెంబర్ 51ని సవరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లోని కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలనీ, ఫీల్డ్ అసిస్టెంట్లు, పశుమిత్రలు, స్కూల్ స్వీపర్లు తదితరుల డిమాండ్లు వినతిపత్రంలో ప్రస్తావించామని చెప్పారు.

వైద్యారోగ్య శాఖలోని కాంట్రాక్ట్ పారామెడికల్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలనీ, 142, 317 జీఓలను సవరించాలని కోరారు. యూనివర్సిటీ నాన్‌టీచింగ్ సిబ్బంది వేతనాలు పెంచాలని కోరారు. ఆర్టీసీని విస్తరించడంతో పాటు ఉద్యోగుల బకాయిలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. సింగరేణి కార్మికుల సొంతింటి కలను నెరవేర్చాలనీ, విద్యుత్ రంగంలో ఆర్టిజన్స్ అందరికీ కన్వర్షన్ ఇవ్వాలని విన్నవించారు. భవన నిర్మాణ రంగం మాదిరిగా ట్రాన్స్‌పోర్ట్, హమాలీ, బీడీ తదితర రంగాల కార్మికులకు వెల్ఫేర్ బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పవర్‌లూమ్ కార్మికులకు, సెక్యూరిటీ గార్డులు, గిగ్ కార్మికులు, తదితరులకు చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్మికుల సమస్యలు విన్న తర్వాత సీఎం సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత కార్మిక శాఖ అధికారులతో చర్చించి న్యాయం చేస్తామని సీఎం హామీనిచ్చారని తెలిపారు.

సంపాదకీయం

కర్రపెత్తనం

మారణహోమాలు, మాయోపాయాలు సృష్టించి కుర్చీని కాపాడుకోవడమే తన లక్ష్యంగా పెట్టుకున్న మోడీ ఏ రాష్ట్రంలో ఎలాంటి చిచ్చుకు తెరలేపుతాడో, ఏ రాష్ట్రంపై ఎప్పుడు తన ప్రతాపాన్ని చూపిస్తాడో ఊహించడం కాస్త కష్టమే. అందుకే 'అప్రమత్తంగా లేకుంటే నేడు మణిపూర్‌లో జరుగుతున్న హింసే రేపు కేరళలోనూ జరగవచ్చు' అని ఆర్థిక రాజకీయవేత్త పరకాల ప్రభాకర్ అన్న మాటల్లో ఏ మాత్రం అతిశయోక్తి లేదనిపిస్తుంది. కాబట్టే అప్రమత్తంగా ఉండమంటూ కొచ్చి వేదికగా ఆయన దేశాన్ని హెచ్చరించి వుంటారు. ఇటీవల కేరళ ఆర్థిక వ్యవస్థపై మోడీ ప్రభుత్వం చూపిస్తున్న నిరంకుశత్వమే దీనికి నిదర్శనం.

> **అధికారం కోసం దేశంలో ప్రజాస్వామ్యాన్ని, ఆర్థిక వ్యవస్థను, లౌకికత్వాన్ని మోడీ ప్రభుత్వం నాశనం చేస్తుందనేది జగమెరిగిన సత్యం. మనది ఫెడరల్ వ్యవస్థ. కేంద్రం, రాష్ట్రాల మధ్య సామరస్యం ఉంటేనే ఇది బతికి బట్టకడుతుందని మన రాజ్యాంగ నిర్మాతలు ఆనాడే చెప్పారు. రాష్ట్రాలు లేని కేంద్రం కేవలం ఓ మిథ్య. కానీ ఈ విషయాలన్నీ మరిచి రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్నారు మన మోడీగారు. ఈ విధానాల ఫలితంగా రాష్ట్రాలు తమ హక్కులను కోల్పోతున్నాయి. దేశంలో శాంతి కనుమరుగైపోతోంది.**

రాజును ప్రశ్నిస్తే నాలుక చీల్చేస్తాడు. ఇక ఎదురు తిరిగితే... మరణం తథ్యం. కోటగుమ్మానికి తల వేలాడదీస్తాడు. ఇది రాజరికంలో అనుసరించిన విధానాలు. కానీ నేటి మన రాజు నాలుకలు చీల్చకుండానే, తలలు నరక్కుండానే ప్రజాస్వామ్యాన్ని జీవచ్ఛవం చేసే కృషి సీరియస్‌గా చేస్తున్నాడు. రాజ్యాంగ విలువలను గంగలో కలిపేసి తనను ప్రశ్నిస్తున్న రాష్ట్రాలపై కక్షసాధింపుకు కాలు దువ్వుతున్నాడు. కాదు.. కాదు.. ఆయా రాష్ట్రాల ప్రజల గొంతు కోస్తున్నాడు. గత పదేండ్లుగా ప్రజలు దీన్ని గమనిస్తూనే ఉన్నారు. అసలు రాజ్యాంగాన్నే తమకు అనుకూలంగా మార్చేసుకోవాలని చూస్తున్న మన పెద్దమనిషి దాని విలువలు కాపాడతాడనుకోవడం భ్రమే అవుతుంది.



రహస్యంగా రాష్ట్రాల నిధుల్లో భారీ కోత!

మొన్నటికి మొన్న ప్రధాని మోడీ రాష్ట్ర ప్రభుత్వాలను తనకు డబ్బు ఇవ్వడానికి ఏటీఎంలుగా మార్చుకున్నారని తమిళనాడు సీఎం స్టాలిన్ మీడియా ముందు వాపోయారు. అంతేకాదు విపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు నిధులు రాకుండా ఆపేస్తున్నారని కూడా చెప్పారు. పైగా కేంద్ర ప్రభుత్వ నిధులన్నీ బీజేపీ పాలిత రాష్ట్రాలకే మళ్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల తమిళనాడులో భారీ ప్రకృతి విపత్తు వచ్చి ప్రజలు అల్లాడిపోయారు. సాయం కోసం ఆ రాష్ట్ర ప్రభుత్వం నోరు తెరిచి అడిగినా రాజుగారు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదంటే కక్ష సాధింపులు ఏ స్థాయికి చేరాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనేలేదు. అయినా మన రాజుగారికి దేవుడిపై ఉన్నంత ప్రేమ ప్రజలపై ఎందుకుంటుందీ..! అందుకే మణిపూర్ ప్రజలు మాడిపోతున్నా, తమిళనాడు ప్రజలు మునిగిపోతున్నా ఆయన హాయిగా రాముని ప్రచారంలో తరించాడు.

ఇక తాజాగా కేరళ అభివృద్ధికి కేంద్రం అడ్డుకట్ట వేస్తుందని లెక్కలతో సహా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నవ కేరళ నిర్మాణానికి ఆ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంటే అందుకు కేంద్రం అనుసరిస్తున్న విధానాలు అడ్డంకిగా మారాయి. న్యాయంగా ఆ రాష్ట్రానికి రావాల్సిన రుణ పరిమితిని కూడా తగ్గించేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 280 ప్రకారం ఏర్పడిన ఆర్థిక సంఘం సిఫార్సులను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పక్కనపెట్టేసి కేరళ అభివృద్ధికి అడ్డుకట్ట వేసే ప్రయత్నం చేస్తోంది. అందుకే ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు మంత్రి వర్గం, ఎమ్మెల్యేలు జంతర్‌మంతర్ వద్ద ఫిబ్రవరిలో భారీ ధర్నాకు సిద్ధం కాబోతున్నారు.

ఈ విధంగా మన రాజుగారు తన ఆధీనంలో లేని ఆయా రాష్ట్రాలను ఎలాగైనా చెప్పుచేతల్లోకి తెచ్చుకోవాలని ప్రయత్నిస్తూనే ఉన్నారు. మొన్నటి వరకు అందుకు రాజ్‌భవన్‌లను వేదికగా మార్చుకున్నాడు. గవర్నర్లను ఉపయోగించి చేసిన కొన్ని అక్కసు పనులనూ చూశాం. వీసీల నియామకంలో జరిగిన వార్‌నూ చూశాం. చివరకు కోర్టు మొట్టికాయలు వేస్తే తప్ప, దారికి రాలేదు. అలాగే ఢిల్లీలో కేజ్రీవాల్ ప్రభుత్వాన్ని ఎన్ని ఇబ్బందులు పెట్టాడో కళ్లారా కన్నాం. ఈ నిరంకుశత్వాన్ని భరించలేక సుమారు ఎనిమిది రాష్ట్రాల ముఖ్యమంత్రులు మోడీపై మండిపడ్డారు. వారి ధాటిని తట్టుకోలేక కాస్త తోకముడిచినట్టు అగుపించినా తన ప్రతాపాన్ని ఏదో ఒక రూపంలో చూపిస్తూనే ఉన్నాడు.

ఏదిఏమైనా తన అధికారం కోసం దేశంలో ప్రజాస్వామ్యాన్ని, ఆర్థిక వ్యవస్థను, లౌకికత్వాన్ని మోడీ ప్రభుత్వం నాశనం చేస్తుందనేది జగమెరిగిన సత్యం. మనది ఫెడరల్ వ్యవస్థ. కేంద్రం, రాష్ట్రాల మధ్య సామరస్యం ఉంటేనే ఇది బతికి బట్టకడుతుందని మన రాజ్యాంగ నిర్మాతలు ఆనాడే చెప్పారు. రాష్ట్రాలు లేని కేంద్రం కేవలం ఓ మిథ్య. కానీ ఈ విషయాలన్నీ మరిచి రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్నారు మన మోడీగారు. ఈ విధానాల ఫలితంగా రాష్ట్రాలు తమ హక్కులను కోల్పోతున్నాయి. దేశంలో శాంతి కనుమరుగైపోతోంది. ఈ నిరంకుశత్వం ఇలాగే కొనసాగితే రాబోయే కాలంలో రాష్ట్రాల స్వయంప్రతిపత్తికి పెను ప్రమాదం తప్పదు. ఈ నియంతృత్వ రాజు నుండి దేశాన్ని, రాజ్యాంగాన్ని తద్వారా రాష్ట్రాల హక్కులను, మన ఫెడరల్ వ్యవస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత ఇప్పుడు ప్రజలదే.

చావుబతుకుల మధ్య ప్రపంచీకరణ - దావోస్ సందేశమిదేనా?


ఎం కోటేశ్వరరావు
8331013288

వాణిజ్య, రాజకీయ, మేధావులు, సమాజంలోని ఇతర నేతల ప్రమేయంతో ప్రపంచ పరిస్థితిని మెరుగుపరిచేందుకు, ప్రపంచ, ప్రాంతీయ, పరిశ్రమల అజెండాలకు ఒక రూపమిచ్చేందుకు ప్రపంచ ఆర్థిక వేదికను ఏర్పాటు చేసినట్లు ఐదు దశాబ్దాల క్రితం స్థాపకులు పేర్కొన్నారు. తొలుత ఐరోపా యాజమాన్య వేదికగా 1971లో ప్రారంభమైన ఈ స్వచ్ఛంద సంస్థ తరువాత 1987లో ప్రపంచ ఆర్థిక వేదికగా పేరు మార్చుకుంది. ఈ ఏడాది జనవరి 15 నుంచి 19 వరకు జరిగిన 54వ వార్షిక సమావేశాలలో పాల్గొన్నవారి వివరాలు చూస్తే అది ఎవరికి ప్రాతినిధ్యం వహిస్తుందో అర్థం చేసుకోవటం కష్టమేమీ కాదు. ప్రపంచంలోని వివిధ రంగాలలో వెయ్యి బడా కంపెనీల ప్రతినిధులు ఈ సంస్థ సభ్యులు. హాజరైన వారిలో 925 మంది కంపెనీల సిఇఓలు కాగా వారిలో 254 మంది ఒక్క అమెరికా నుంచే వచ్చారు. వీరుగాక వాణిజ్య సంస్థల ప్రతినిధులుగా మరో 799 మంది, 225 మంది అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు, 60 మంది వివిధ దేశాల నేతలు, మరో 851 మంది ఇతరులు వెళ్లారు. గతంలో చంద్రబాబు నాయుడు, కేటీఆర్, తాజాగా ఎనుముల రేవంత్‌రెడ్డి వెళ్లి వచ్చిన తరువాత పెట్టుబడుల మీద ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు చెప్పారు. అంటే అది వాణిజ్య, పరిశ్రమల ప్రతినిధుల క్లబ్, దాని సమావేశాలు జరిగే స్విడ్జర్లాండ్‌లోని దావోస్ ఒక విహార కేంద్రం. ఈ క్లబ్‌లో వ్యక్తులుగా సభ్యులుగా చేరాలంటే ఏడాదికి 52వేల డాలర్లు (మన కరెన్సీలో రూ.43లక్షలు), పరిశ్రమల భాగస్వామిగా 2.63లక్షలు (రూ. 2.18 కోట్లు), వ్యూహాత్మక భాగస్వామిగా 6.20లక్షల (రూ.5.21 కోట్లు) డాలర్ల వంతున చెల్లించాలి.

ఐదు దశాబ్దాల తరువాత జరిగిన సమావేశ తీరుతెన్నులు, స్పందనల్ని చూస్తే వేదిక స్థాపక లక్ష్యం నెరవేరిందా అంటే అవునని చెప్పటం కష్టం. అంతర్జాతీయ అస్థిరతకు దోహదం చేసే తీవ్రమైన వాతావరణంలో దావోస్ వార్షిక సమావేశాలు జరుగుతున్నట్లు పోప్ ఫ్రాన్సిస్ తన సందేశంలో పేర్కొనటం గమనించాల్సిన అంశం. మరింత నైతికపరమైన ప్రపంచీకరణ కోసం పని చేయాలని అది తప్పనిసరి అని పేర్కొన్నారు. ఈ ఏడాది భౌగోళిక రాజకీయాలు అస్థిరంగా ఉండటమే కాదు, దాదాపు 50దేశాల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఆ సందర్భంగా తప్పుడు సమాచార ముప్పు ఉందని, వాటిలో మనదేశం తొలిస్థానంలో ఉన్నట్లు సమావేశాల సందర్భంగా విడుదల చేసిన సర్వే హెచ్చరించింది. మరోవైపు అమెరికాలో డోనాల్డ్ ట్రంప్ మరోసారి గద్దెనెక్కనున్నారని అనేకమంది భావిస్తున్నప్పటికీ అమెరికా నుంచి కూడా ఉత్సాహంగా ప్రతినిధులు రాలేదు. అమెరికా, ఇతర ధనిక దేశాల విధానాలు ఎలా ఉంటాయో తెలియని స్థితిలో చైనా, భారత్ వంటి దేశాల నేతలు కూడా హాజరు కాలేదు. ఈ ఏడాది జరిగిన సమావేశాల తీరుతెన్నుల గురించి మాట్లాడుతూ "సమస్యలను గుర్తించటానికి దావోస్ ఒక మంచి ప్రదేశం తప్ప వాటిని పరిష్కరించటానికి అంత మంచిది కాదు" అని మార్క్ మలోచ్ బ్రౌన్ అనే బ్రిటీష్ ప్రముఖుడు చేసిన వ్యాఖ్య వర్తమాన ప్రపంచ కార్పొరేట్ రంగం, పెట్టుబడిదారీ వ్యవస్థ ఎదుర్కొంటున్న సంక్షోభానికి, ప్రారంభ లక్ష్యాలకు అసలు ఈ సంస్థ ఎంత దూరంగా ఉందో అద్దం పడుతున్నది. ఇంకా అనేకమంది భిన్నమైన అభిప్రాయాలను, అంచనాలను కూడా వెల్లడించారు.

> **ప్రపంచీకరణ అంతం గురించి మిశ్రమ అభిప్రాయాలు వెల్లడవుతున్నప్పటికీ దానికి వ్యతిరేకమైన, నిరాశా జనక అభిప్రాయాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రపంచీకరణను ముందుకు తీసుకుపోవాలని, ప్రపంచ వాణిజ్య నిబంధనలను పాటించాలని గట్టిగా డిమాండ్ చేస్తున్నది ప్రస్తుతం ఒక్క చైనా మాత్రమే. ధనిక దేశాలు తమ కోసం ఆ విధానాన్ని ముందుకు తెచ్చినప్పటికీ గరిష్టంగా లబ్దిపొందింది చైనా మాత్రమే. మిగిలిన దేశాలన్నీ రక్షణ పేరుతో అడ్డు గోడలు కడితే అది చైనాకూ నష్టమే గనుక ఎలాంటి ఆటంకాలు లేని ప్రపంచీకరణ కావాలని చైనా కోరుతోంది. అది తనకు నష్టదాయకం అని భావించినపుడు వ్యతిరేకిస్తుందన్నది వేరే చెప్పనవసరం లేదు.**

గడచిన మూడున్నర దశాబ్దాలలో ప్రతి దేశం లేదా కొన్ని దేశాల కూటములు రక్షణాత్మక చర్యలకు ఎక్కువగా పూనుకుంటున్నాయి తప్ప ప్రపంచీకరణ లక్ష్యానికి అనుగుణంగా పని చేయటం లేదు. ఈ కారణంగా దానికి భిన్నమైన పరిణామాలు జరగటం ఆందోళన కలిగిస్తోందని గతేడాది ప్రపంచబ్యాంకు చెప్పింది. ఐరోపాలో అభివృద్ధి గిడసబారింది, దిగుమతి చేసుకొనే దేశాల్లో పరిస్థితులు బాగోలేవు గనుక చైనా వస్తువులు ఎగుమతి సమస్యలను ఎదుర్కొంటున్నాయి. అయితే ఎలక్ట్రిక్ వాహనరంగంలో అగ్రదేశాలకు సవాలు విసురుతున్నది. రష్యా నుంచి వచ్చే చౌక గ్యాస్ మీద ఆధారపడి నిర్మితమైన జర్మనీ ఆర్థిక వ్యవస్థ ఉక్రెయిన్ సంక్షోభం కారణంగా సమస్యలను ఎదుర్కొంటున్నది. రక్షణాత్మక చర్యలు, ప్రతిచర్యల్లో భాగంగా సరఫరా గొలుసులు ఏమౌతాయో తెలియదు. రక్షణాత్మక చర్యల్లో భాగం పెంచిన వడ్డీ రేట్లు అంతే వేగంగా తగ్గుతాయని ఎవరూ భావించటం లేదు.



అమెరికా-చైనాల మధ్య 2018 నుంచి వాణిజ్యపోరు కొనసాగుతున్నప్పటికీ అనేక మంది భావించినట్లు అది తీవ్రం కాలేదు గాని స్థిరపడిందని చెప్పవచ్చు. ఎవరికి ఉండే సమస్యలు వారికి ఉండటమే కారణం. తాము సృష్టించిన ఉక్రెయిన్ సంక్షోభం నుంచి పశ్చిమ దేశాలు ఎలా బయటపడాలో అర్థంకాని స్థితిలో ఉన్నాయి. ఇదే సమయంలో మధ్య ప్రాచ్యంలో పెట్టిన పితలాటకంతో తలెత్తిన సంక్షోభం ఎంతకాలం కొనసాగుతుందో, ఏమలుపులు తిరుగుతుందో తెలియటం లేదు. దాని ప్రభావం ప్రపంచం మీద పడే సూచనలు కనిపిస్తున్నాయి. పాలస్తీనా రాజ్య ఏర్పాటు అనే అంతిమ పరిష్కారం కుదరాలని అరబ్బుదేశాలు కోరుతున్నాయి. గాజాపై ఇజ్రాయిల్ దాడులను నిలిపివేసేంతవరకు ఎర్రసముద్రంలో హౌతీలు నౌకలపై దాడులను కొనసాగిస్తూనే ఉంటారని దవోస్ సమావేశాల్లో ఇరాన్, ఎమెన్ ప్రతినిధులు స్పష్టం చేశారు. ఎక్కువ దూరం ప్రయాణించాల్సి రావటంతో చమురు, గ్యాస్ రవాణాకు టాంకర్ల కొరత ఏర్పడే అవకాశం ఉందని సౌదీ అరామకో కంపెనీ సిఇవో చెప్పాడు. చమురు ధరలు పెరుగుతాయనే హెచ్చరికలు సరేసరి. ప్రపంచంలో జరుగుతున్న పరిణామాలు ధనికదేశాల ఇబ్బందులను మరింత పెంచేవిగా ఉన్నాయి. ఎర్ర సముద్రం బదులు ఆసియా నుంచి ఐరోపాకు సరకులు ఎగుమతి కావాలంటే ఆఫ్రికా ఒక చివరి అంచు గుడ్‌హోప్ అగ్రం నుంచి చుట్టి రావాలంటే ఒక ఓడకు కనీస ఏడు రోజులు అదనంగా పట్టటంతో పాటు అదనంగా మిలియన్ల డాలర్ల ఖర్చు అవుతుంది. ఇప్పటికే అది కనిపిస్తోంది. ఈ పూర్వరంగంలో జరిగిన దావోస్ సమావేశాలు ఏ ఒక్క సమస్యకూ పరిష్కారాన్ని సూచించలేకపోయాయి. ప్రపంచమంతటా ఇప్పుడు కృత్రిమ మేథ గురించి చర్చ జరుగుతున్నది. దీన్లో మంచి చెడూ రెండూ ఉన్నాయి. దాన్ని జనం కోసం ఉపయోగిస్తే మంచి జరుగుతుంది, కార్పొరేట్ల లాభాల కోసం అమలు జరిపితే ఉద్యోగులకు జరిగే మంచేమిటో తెలియదు గానీ నలభై శాతం వరకు ఉద్యోగాలు పోతాయని ఐఎంఎఫ్ వంటి సంస్థలు హెచ్చరించాయి. పర్యావరణాన్ని కాపాడే హరిత ఇథనం, కృత్రిమ మేథకు ఐదేండ్ల క్రితం ఐదు వందల కోట్ల డాలర్లు ఖర్చు చేస్తే గతేడాది 1.8లక్షల కోట్లకు పెరిగింది, ఈ దశాబ్ది చివరికి నాలుగు లక్షల కోట్ల డాలర్లు అవసరం కావచ్చని అంచనా.

వలసవాదం రూపం, పేరు మార్చుకుంది. దేశాలను స్వాధీనం ఆక్రమించుకోవటం కుదురదు గనుక రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ప్రపంచీకరణ పేరుతో మార్కెట్లను ఆక్రమించుకొనేందుకు పూనుకున్నారు. అర్జెంటీనాలో ఇటీవలే అధికారానికి వచ్చిన జేవియర్ మిలై అనే పచ్చి కమ్యూనిస్టు వ్యతిరేకి దావోస్ ప్రధాన వేదిక మీద దహనకాండకు దివిటీలు పట్టుకు వచ్చిన దుండగుడి మాదిరి ప్రవర్తించినట్లు వార్తలు వచ్చాయి.రాజ్య జోక్యం చేసుకోవాలని ప్రతిపాదించే వారిమీద విరుచుకుపడ్డాడు. స్వేచ్ఛా వాణిజ్య పెట్టుబడిదారీ విధానమే ఆకలి, దారిద్ర్యాలను అంతం చేస్తుందని చెప్పాడు. ఏడు దశాబ్దాల తరువాత "ప్రపంచీకరణ అంతరించిందా అన్నది దావోస్‌లో పెద్ద వెతుకులాట" అన్న శీర్షికతో అల్ జజీరా మీడియా ఒక విశ్లేషణ ప్రచురించింది. గతంలో పెట్టుబడి నిర్ణయాల మీద వాణిజ్య ఖర్చు అనే అంశం ప్రధానంగా ఉండేది. అలాంటిది ఇప్పుడు భౌగోళిక రాజనీతి, జాతీయ భద్రత, ప్రభుత్వాల విధాన నిర్ణయాలను బట్టి నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తోంది. టింగ్‌లాంగ్ డెయ్ అనే ప్రపంచీకరణ నిపుణుడు మాట్లాడుతూ ప్రపంచీకరణ ఇంకా చావలేదు గానీ బతికేందుకు పోరాడుతోంది అన్నాడు.వస్తు, సేవల స్వేచ్ఛా వాణిజ్యం తీవ్రమైన పరిమితులకు లోనౌతుంది. పశ్చిమ దేశాలలో స్వేచ్ఛ పెరగవచ్చుగానీ చైనా, రష్యా వంటి దేశాలతో పెట్టుబడులు, ఎగుమతి దిగుమతులు పరీక్షలకు గురౌతాయి అన్నాడు.

> **గతేడాది సమావేశాల్లో జీవనవ్యయ సంక్షోభం, ప్రకృతి పరమైన ముప్పు, భౌగోళిక ఆర్థిక వైరుధ్యాల వంటి అంశాలు ప్రధాన చర్చనీయాంశాలుగా ఉంటే ఈ ఏడాది ప్రపంచం ఎదుర్కొంటున్న ముప్పుల్లో తప్పుడు సమాచారవ్యాప్తి అని పదిహేను వందల మంది వివిధ రంగాల ప్రముఖులతో జరిపిన సర్వే ఒక ముఖ్యాంశం.**

> **ప్రపంచీకరణ అంతం గురించి మిశ్రమ అభిప్రాయాలు వెల్లడవుతున్నప్పటికీ దానికి వ్యతిరేకమైన, నిరాశా జనక అభిప్రాయాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రపంచీకరణను ముందుకు తీసుకుపోవాలని, ప్రపంచ వాణిజ్య నిబంధనలను పాటించాలని గట్టిగా డిమాండ్ చేస్తున్నది ప్రస్తుతం ఒక్క చైనా మాత్రమే. ధనిక దేశాలు తమ కోసం ఆ విధానాన్ని ముందుకు తెచ్చినప్పటికీ గరిష్టంగా లబ్దిపొందింది చైనా మాత్రమే. మిగిలిన దేశాలన్నీ రక్షణ పేరుతో అడ్డు గోడలు కడితే అది చైనాకూ నష్టమే గనుక ఎలాంటి ఆటంకాలు లేని ప్రపంచీకరణ కావాలని చైనా కోరుతోంది. అది తనకు నష్టదాయకం అని భావించినపుడు వ్యతిరేకిస్తుందన్నది వేరే చెప్పనవసరం లేదు.**

ప్రపంచీకరణ అంతం గురించి మిశ్రమ అభిప్రాయాలు వెల్లడవుతున్నప్పటికీ దానికి వ్యతిరేకమైన, నిరాశాజనక అభిప్రాయాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రపంచీకరణను ముందుకు తీసుకుపోవాలని, ప్రపంచవాణిజ్య నిబంధనలను పాటించాలని గట్టిగా డిమాండ్ చేస్తున్నది ప్రస్తుతం ఒక్క చైనా మాత్రమే. ధనిక దేశాలు తమ కోసం ఆ విధానాన్ని ముందుకు తెచ్చినప్పటికీ గరిష్టంగా లబ్దిపొందింది చైనా మాత్రమే. మిగిలిన దేశాలన్నీ రక్షణ పేరుతో అడ్డుగోడలు కడితే అది చైనాకూ నష్టమే గనుక ఎలాంటి ఆటంకాలు లేని ప్రపంచీకరణ కావాలని చైనా కోరుతోంది. అది తనకు నష్టదాయకమని భావించినపుడు వ్యతిరేకిస్తుందన్నది వేరే చెప్పనవసరం లేదు. ఈ ఏడాది దావోస్ సమావేశాల పట్ల పెద్దగా ఆసక్తి కనపరచలేదు. జీ7 ధనిక దేశాల కూటమిలో తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్న జర్మన్ ఛాన్సలర్ ఒలాఫ్ షుల్జ్ ఒక్కడే హాజరయ్యాడు. మిగిలిన వారంతా ముఖం చాటేయటానికి కారణం అక్కడ తేలేదేమీ ఉండదని స్పష్టంగావటమే. మొత్తం మీద చూస్తే అమెరికా ప్రతినిధులే ఎక్కువగా ఉన్నప్పటికీ గతంతో పోల్చితే చాలా తక్కువ మంది వచ్చారు. చైనాలో వేతనాలు, ఇతర ఉత్పత్తి ఖర్చులు పెరుగుతున్నందున యాపిల్ వంటి కంపెనీలు కొంతమేరకు తమ ఉత్పత్తి కేంద్రాలను వియత్నాం, భారత్‌లకు తరలిస్తున్నాయి (ఇది ప్రపంచీకరణ ఇంకా కొనసాగటానికి నిదర్శనం అని చెప్పేవారు ఉన్నారు) తప్ప అమె రికా లేదా ఐరోపా దేశాలకు కాదు. అక్కడ చౌకధరలకు ఉత్పత్తి చేయలేవన్నది స్పష్టం. చైనాతో పోల్చితే వేతనాలు తక్కువగా ఉండటం, స్థిరమైన విధానాలను అమలు జరిపే కమ్యూనిస్టు ప్రభుత్వం ఉన్న కారణంగా విదేశీ పెట్టుబడులు భారీఎత్తున వియత్నాం చేరుతున్నాయి. తమ దేశాన్ని 2050 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారుస్తామని, అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఆ దేశ నేతలు చెబుతున్నారు. ఐక్యరాజ్యసమితి శరణార్ధుల హైకమిషన్ రాయబారి ఎమి మహమ్మద్ మాట్లాడుతూ పరిగణనలోకి తీసుకోవాల్సిన అసలైన ప్రశ్న ప్రపంచాన్ని మార్చటం అన్న సమస్య కాదు, ప్రతిరోజూ మనం ప్రపంచాన్ని మారుస్తూనే ఉన్నాం, ఆ మార్పు మంచికి దోహదం చేస్తున్నదా అన్నదే ప్రశ్న అన్నాడు. గతేడాది సమావేశాల్లో జీవనవ్యయ సంక్షోభం, ప్రకృతిపరమైన ముప్పు, భౌగోళిక ఆర్థిక వైరుధ్యాల వంటి అంశాలు ప్రధాన చర్చనీయాంశాలుగా ఉంటే ఈ ఏడాది ప్రపంచం ఎదుర్కొంటున్న ముప్పుల్లో తప్పుడు సమాచారవ్యాప్తి అని పదిహేను వందల మంది వివిధ రంగాల ప్రముఖులతో జరిపిన సర్వే ఒక ముఖ్యాంశం.

మెయిల్ @ నవతెలంగాణ

దొరికిందయ్యా... కోదండరామా...

గోతికాడి నక్క...ఏం దొరుకుతుందో తిందామని ఎదురుచూస్తుంది. రాజకీయాల్లో అయితే కుర్చీ మీద కూసున్నోడిని ఎప్పుడు గుంజుదామని కొంతమంది ఎదురుచూసే సందర్భంలో దీన్ని ఉపయోగిస్తారు. ఇదేకాకుండా నిత్య జీవితంలో కూడా అనేక సందర్భాల్లోనూ వాడుతుంటారనేది తెలిసిందే. కానీ తాజాగా రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుంచి బీఆర్ఎస్ కూడా అలా తయారైంది. కాంగ్రెస్‌లో ఎప్పుడు కుమ్ములాటలు జరిగి సంక్షోభం వస్తుందో, అందులో ఎప్పుడెప్పుడు జొరబడతామనో బీఆర్ఎస్ నేతలు కండ్లకు ఒత్తులేసుకుని చూస్తున్నారు. అధికారంలోకి వచ్చిన మరుసటి రోజు నుంచే ఆ 'ప్రభుత్వం కూలిపోతుంది. కాంగ్రెస్‌లో గెలిచిన ఎమ్మెల్యేలు ఎప్పుడు బయటకొస్తారు. రాకపోతే మేమే కూల్చేస్తాం' అంటూ పెద్దపెద్ద మాటలు మాట్లాడారు. ఆ మాటలే ఆ పార్టీ నేతల పట్ల ఈటలుగా మారాయి. సర్కారొచ్చి పట్టుమని పది రోజులు కూడా కాకపాయే అదేది బీఆరేస్సోల్లు ఇట్లా మాట్లాడబట్టిరి అంటూ ప్రజల్లో చర్చ మొదలైంది. ఇది ఇట్లా ఉండగా ఆరు గ్యారంటీలు అమలు ఎప్పుడు చేస్తారని ప్రశ్నించి కారు బొక్కబోర్లపడింది. అసెంబ్లీలో కాంగ్రెస్ శ్వేతపత్రం పెడితే, తెలంగాణభవన్‌లో కేటీఆర్ స్వేదపత్రం పెట్టి తుస్సుమనించారు. అది కూడా ఆ పార్టీకి రివర్సయింది. లడ్డు కావాలా నాయనా అంటూ టీవీల్లో యాడ్ వస్తే మనకు నోరూరినట్టు... కోదండరామ్‌కు ఎమ్మెల్సీ పదవి ఇస్తూ గవర్నర్ ఉత్తర్వులు జారీ చేయడం కూడా కాంగ్రెస్‌ను విమర్శించేందుకు బీఆర్ఎస్‌కు లడ్డు దొరికినంత పనైంది. ఓ పార్టీ అధ్యక్షుడికి ఎట్లా ఎమ్మెల్సీ పదవి ఇస్తారంటూ బీఆర్ ఎస్ నేతలు గగ్గోలు పెడుతున్నారు. వారి కడుపు మంటకు కారణం రాజకీయ నాయకులు దాసోజ్ శ్రవణ్, సత్యనారాయణ పేర్లను గవర్నర్ తిరస్కరించడమే. కానీ 35 ఏండ్లుగా ఆయన అధ్యాపక వృత్తిని గుర్తించడం లేదు. అంతేకాకుండా రాష్ట్ర సాధనలో రాజకీయాలకతీతంగా టీజేఏసీ అధ్యక్షుడిగా సేవలందించిన విషయాన్ని కూడా మరచిపోయినట్టున్నారు. గతం మరచిపోతే భవిష్యత్తు ఉండదు.

- గుడిగ రఘు

ఆడలేక మద్దెల ఓడు!

'ఆడలేక మద్దెల ఓడు' అన్నట్టు. తాను సరిగా పాట పాడలేక, మద్దెలను బాగా వాయించలేదని నిందించాడు ఓ ఘనుడు. శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమిపై గత కొద్ది రోజులుగా ఆ పార్టీ నేతలు చేస్తున్న పోస్టుమార్టం తీరు అలాగే ఉంది. రాష్ట్రాన్ని పదేండ్లపాటు ఏకచత్రాధిపత్యంగా పాలించిన గులాబీదళం తీసుకున్న నిర్ణయాలు. ప్రజలతో మమేకమైన తీరు ఒకవైపు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు సమస్యలను పట్టించుకోకపోవడం, నియంతలా వ్యవహరించడం, అవినీతి, బంధుప్రీతి, అక్ర మాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచారు. వీటన్నింటిపై లోతైన విశ్లేషణ చేయకుండా పూటకోమాట మాట్లాడుతున్నారు. 32 మెడికల్ కాలేజీలకు బదులు 32 యూట్యూబ్ చానళ్లు పెడితే గెలిచే వారమని ఒకసారీ, దళితబంధు కొంపముంచిందని, రాని వారు కక్షగట్టి ఓడించారని మరోసారీ తమ అసహనాన్ని వెళ్లగక్కుతున్నారు. ఆత్మస్తుతి, పరనింద.. రెండూ అనర్థాలే. తమ అసమర్థతను ఇతరులపై నెట్టేసే ప్రయత్నం మనల్ని మనం అతిగా పొగుడుకోవడం, ఇతరులపై అకారణంగా నిందలు వేయడం, తమను తాము గొప్పగా పదిమందిలో చెప్పుకోవడం తెలంగాణ సమాజం పదేండ్లుగా గమనిస్తోంది. 'అభివృద్ధికి బాటలు వేశాం... సంక్షేమాన్ని పరుగులు పెట్టించాం... దేశానికి రోల్‌మోడల్ తెలంగాణ అభివృద్ధి' అని తెగ పొగిడారు. అన్నింటా ఫస్ట్ అనే గులాబీ నేతలు వారిని జనం ఎందుకు ఓడించారో ముందు ఆత్మవిమర్శ చేసుకోవాలి.

- ఊరగొండ మల్లేశం

మతులబు

గీ మధ్య మన పాత అమాత్యులు కేటీఆర్ అన్న మాటల్లో గోస ఇనిపిస్తున్నదా మీకు? గదే మేడమ్ గవర్నర్ మా మాట ఇన్లేదు.. గిప్పుడే గీ కొత్త సీఎం రేవంత్‌రెడ్డి మాట ఎట్ల ఇంటదీ అని పదేపదే అనబట్టే. మీకు ఆ మతులబు సమజైందా మరీ ! మేము గతంలో మోడీ సాబ్‌కు బరాబర్ ఊడీగం చేసినం లోపలంగా..అయిన తమిళిసై పట్టించుకోలే.. ఇప్పుడేమో రివర్స్ అయిందేంటి ? గట్ల రేవంత్ అమిత్‌షాను కలవంగనే, గిట్ల ఆర్డర్స్ పాస్ గాబట్టే అని శానా పరేషానైతండు అన్న. మతులబు ఏంటా అని జుట్టుపీక్కునే పరిస్థితి వచ్చే. ఎందుకంటరా.. అందరేమో గులాబీ బాస్ ఎన్నికలల్ల ఓడిపోనీకి అహంకారం అనబట్టిరీ..అధికారంలో ఉన్నప్పుడమో సలామ్ కొట్టిరి.. ఇప్పుడేమో మొఖం తిప్పుబట్టే.. పవర్ పర్మినెంట్ కాదు కదా మరీ.. సమజైందను కుంటా.. ఉంట మరీ. ! నాకెందుకు తంట !!

- బి.బసవపున్నయ్య

హైకోర్టు నిర్మాణానికి అగ్రియూనివర్సిటీ భూములు-వివాదమెందుకు?


టి.నాగరాజు
9490098292

రాష్ట్రంలో ప్రభుత్వ యూనివర్సిటీల భూములు యథేచ్ఛగా అన్యాక్రాంతమవుతున్నాయి. రాష్ట్ర రాజధాని ఉస్మానియా భూములను అనేక అవసరాలకు ప్రభుత్వం వాడుతోంది. ప్రయివేటు వ్యక్తులూ కబ్జాలు చేస్తున్నారు. ఉస్మానియావర్సిటీ భూములే కాదు, తెలంగాణ, కాకతీయ, హెచ్.సి.యు భూములు కూడా ఆక్రమణకు గురవుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం రాజేంద్రనగర్‌లో అగ్రికల్చర్ యూనివర్సిటీ భూములను హైకోర్టు నిర్మాణం కోసం వంద ఎకరాలు కేటాయించింది. నూతన హైకోర్టు నిర్మాణానికి ఎవరైనా మద్దతు ఇవ్వాల్సిందే కానీ ప్రభుత్వం రాష్ట్ర వ్యవసాయ అభివృద్ధి కోసం 1964లో ఏర్పాటు చేసిన యూనివర్సిటీ ప్రయోజనాలు కాకుండా మరో కోణంలో ఆలోచిస్తోంది. హైకోర్టు నూతన భవనం నిర్మాణం కోసం కనీసం యూనివర్సిటీ అభిప్రాయం కూడా తీసుకోలేదు. వంద ఎకరాల భూమిని హైకోర్టు కోసం కేటాయిస్తూ జీవో నెం 55 తీసుకొచ్చింది. ఈ జీవో ప్రకారం ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ నుండి 42.5, కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యానవన యూనివర్సిటీ నుండి 57.5 మొత్తంగా వంద ఎకరాల భూమిని తీసుకుంది. ప్రభుత్వ నిర్ణయాన్ని, జీవోను వ్యతిరేకిస్తూ విద్యార్థులు గత 15 రోజుల నుండి ఆందోళన చేస్తున్నారు.

ఎందుకీవివాదం?


నూతన హైకోర్టు భవన నిర్మాణానికి భూమి అవసరమని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ముఖ్యమంత్రికి లేఖ రాయడంతో ఆయన తక్షణమే నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం కనీసం యూనివర్సిటీ అధికారులను లేదా బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ అభిప్రాయాలను కూడా తీసుకోకుండా కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో అన్ని యూనివర్సిటీలకు గత ప్రభుత్వం వైస్ ఛాన్సలర్స్‌లను నియమించింది. కానీ ఈ యూనివర్సిటీకి ఐఎఎస్ అధికారి,వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్‌రావు వైస్‌ఛాన్సలర్‌గా ఉన్నారు. కానీ అక్కడి పరిస్థితి, విద్యార్థుల అభిప్రాయం తెలుసుకోకుండా ఆయన భూములిచ్చేందుకు సంతకం చేశారు. గతంలో కూడా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సందర్భంలో ఫ్లైఓవర్ కోసం యూనివర్సిటీ భూములను తీసుకోవాలని చూస్తే అప్పటి వి.సి రఘువీర్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి మార్చారు. కానీ ప్రస్తుత వి.సి. ప్రభుత్వ అధికారి కావడం వల్లే ఇలా అంగీకరించారనే వాదన వినిపిస్తోంది ఈ భూములను హైకోర్టు కోసం కేటాయించి రియల్టర్లకు లాభాలు కట్టబెట్టేందుకేననే అభిప్రాయం కూడా బలంగా వినిపిస్తోంది. అందుకే మెట్రోరైలు నిర్మాణం కూడా ఇలానే వెళ్ళేలా మార్చారనే చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఇక్కడ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయం కోసం పరిశోధనలు నిలిచిపోతాయని, నూతన వంగడాలు, విత్తనాలు అభివృద్ధి లేకుండా పోతుందని, రాష్ట్రంలో ఉన్న ఏకైక వ్యవసాయ యూనివర్సిటీ భూములు తీసుకుని నష్టం చేయవద్దని, హైకోర్టు నిర్మాణానికి వేరే బంజరు భూములు తీసుకోవాలని విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు.

బయోడైవర్సిటీకి పెను ప్రమాదం

హైకోర్టుకు కేటాయించిన భూములలో అగ్రి-బయోడైవర్సిటీ పార్కు, అగ్రి ఫారెస్ట్రీ రీసెర్చ్ సెంటర్, మెడిసినల్ అండ్ ఆరోమాటిక్ ప్లాంట్స్ రీసెర్చ్ స్టేషన్, సీతాకోకచిలుక పార్కు, యూనివర్సిటీ డ్రోన్ అకాడమీ భాగాలుగా ఉన్నాయి. దీని వల్ల ఇవి నష్టపోయే అవకాశం ఉంది. అంతేకాదు గత ప్రభుత్వం కూడా యూనివర్సిటీ భూమిలోనే పెట్రోల్ బంక్, పోలీసు కార్యాలయం (ఎసిపి ఆఫీస్), ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ సైతం యూనివర్సిటీ భూమి తీసుకుని నిర్మాణం చేసింది. ఇలా వరుసగా యూనివర్సిటీ భూములు తగ్గుతూ వస్తున్నాయి. తాజాగా హైకోర్టు నిర్మాణ ప్రతిపాదిత ప్రణాళిక వల్ల యూనివర్సిటీలో 2.5 లక్షల చెట్లను నరికివేయాలి, వీటి విలువ రూ.6 లక్షల కోట్ల పర్యావరణ విలువ ఉంటుంది. ఇక్కడ చెట్లు అడవిలా ఉన్న పరిశోధన కోసం యూనివర్సిటీ ఈ చెట్లను పెంచుతున్నారు. వరి, మొక్కజొన్న, పత్తి వంటి 217 రకాల ప్రధాన పంటలకు యూనివర్సిటీ అనేక అభివృద్ధికర పరిశోధనలు చేశారు. దేశంలో మరెక్కడా కనిపించని స్వదేశీ జర్మ్ ప్లాజం ఈ యూనివర్సిటీ వృక్ష జాతుల్లో ఉంది. అనేక అంతరించిపోతున్న వృక్ష జాతులకు నిలయంగా ఉంది. ఇక్కడ జరిగే పరిశోధనలు నేరుగా రైతులకు ఎలాంటి పంటలు అవసరమో తెలుపుతున్నాయి. ఈ నిర్ణయం వల్ల అవి నిలిచిపోతాయి. ఇదే కాదు ఇక్కడ ఉన్న అగ్రి బయోడైవర్సిటీ పార్కులో ఉన్న 313 జాతులకు చెందిన 439 వృక్ష జాతులు, 80 రకాల చెట్లు, 206 రకాల మూలికలు, 56 రకాల పొదలు, 52 రకాల పర్వతరోహకులు, 39 రకాల గడ్డి జాతులు,143 రకాల ఔషధ మొక్కలు,16 రకాల క్షీరదాలు,139 రకాల పక్షి జాతులు,42 రకాల హెర్పెటోఫౌనా, 151 రకాల అకశేరుకాలు, కలిగిన మొత్తం 348 రకాల జంతు జాతులున్నాయి. అలాగే స్థానికంగా అంతరించిపోతున్న సెరోపెజియా బుల్బోజా అనే వృక్షం 215 ఏండ్ల తర్వాత ఇక్కడ సేకరించబడింది. ప్రభుత్వ నిర్ణయం వల్ల బయోడైవర్సిటీ కోల్పోయో ప్రమాదం ఉంది.

అసలు హైకోర్టు మార్చాల్సిన అవసరముందా?

ప్రస్తుతం ఉన్న తెలంగాణ రాష్ట్ర హైకోర్టు పాత బస్తీలోని పదిహేనెకరాల్లో మూసీనది పక్కన ఏడో నిజాం నిర్మించిన శతాబ్ద కాలం నాటి భవనంలో నిర్వహిస్తున్నారు. ఆధునిక కాలంలో నూతన ఆవిష్కరణలతో హైకోర్టు కావాలని డిమాండ్ ఉన్నప్పటికీ ఉన్న భవనం రాష్ట్ర అవసరాలకు సరిపోతుంది.ఎన్నికల ముందు నవంబర్‌లో రాష్ట్ర హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ భూమి కోసం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అప్పటి ప్రభుత్వం కూడా వేరే చోట హైకోర్టు నిర్వహించాలని ఆలోచన చేసింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యార్థుల పరిశోధన కోసం, భవిష్యత్ తెలంగాణ వ్యవసాయ రంగం అవసరాలకు విస్తరించేందుకు ఉపయోగపడే భూమిని కేటాయిస్తోంది. ప్రస్తుతం ఉన్న భవనంలోనే 1500 కార్లు పార్కింగ్ ఉండేలా మల్టీలెవలింగ్ పార్కింగ్ నిర్మిస్తే మరో వందేండ్లు అయినా ఈ భవనం సరిపోతుంది అనే వాదనలు కూడా ఉన్నాయి. గతంలో సుప్రీం కోర్టు బెంచ్ హైదరాబాద్‌లో ఉండాలనే డిమాండ్ కూడా సుప్రీంకోర్టు కొట్టివేసింది. సుప్రీంకోర్టు కూడా చాలా కేసులు ఇంటినుంచి ఆన్‌లైన్‌లో వర్చువల్ పద్ధతిలో వాదించొచ్చనే అనే అభిప్రాయం కలిగి ఉంది. ముఖ్యమైన కేసులకు మాత్రమే కోర్టుకు హాజరు కావాలని కూడా చెప్పింది. ఈ ప్రకారం చూస్తే ప్రస్తుతం ఈ భవనమే సరిపోతుంది. హైకోర్టు మార్చాలంటే బార్ అసోసియేషన్ అభిప్రాయం కూడా అవసరమే. గతంలోనే ఇలాంటి విషయాల పట్ల తెలంగాణ రాష్ట్ర బార్ అసోసియేషన్ మెజార్టీ వ్యతిరేకించిన సందర్భాలు కూడా ఉన్నాయి. హైకోర్టు నూతన నిర్మాణానికి రూ. వెయ్యి కోట్లు ఖర్చు చేసే బదులు రాష్ట్రంలో 120 కింద కోర్టులను ప్రాథమిక సౌకర్యాలు కల్పించి అభివృద్ధి చేయవచ్చు. హైకోర్టు అనేది నగరంలో ఇప్పుడున్న కోర్టులకు అందుబాటులో ఉండాలి. కానీ నూతనంగా నిర్మించేది నగర శివారు దూరమవుతుంది. కొత్త భవనం అవసరమనే భావన ఉన్నా, వ్యవసాయ అభివృద్ధిలో కీలకమైన పాత్ర పోషించిన, పోషిస్తున్న యూనివర్సిటీ భూములను తీసుకోవడం పరిష్కారం కాదు. బయో డైవర్సిటీకి నష్టం చేసే చర్యలను నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కూడా నిలిపివేస్తుంది. అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి పున:పరిశీలన చేసి జీ.వో నెం 55 వెనక్కి తీసుకోవాలి. రాష్ట్రంలో ఉన్న ఒకేఒక్క వ్యవ సాయ యూనివర్సిటీ కూడా ఉంది. దీన్ని కాపాడుకోవడంతో పాటు, భవిష్యత్ తరాల కోసం నేటి విద్యార్థులు చేస్తున్న పోరాటానికి మద్దతు తెలపాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉన్నది.



> **హైకోర్టు నూతన నిర్మాణానికి రూ. వెయ్యి కోట్లు ఖర్చు చేసే బదులు రాష్ట్రంలో 120 కింద కోర్టులను ప్రాథమిక సౌకర్యాలు కల్పించి అభివృద్ధి చేయవచ్చు. హైకోర్టు అనేది నగరంలో ఇప్పుడున్న కోర్టులకు అందుబాటులో ఉండాలి. కానీ నూతనంగా నిర్మించేది నగర శివారు దూరమవుతుంది. కొత్త భవనం అవసరమనే భావన ఉన్నా, వ్యవసాయ అభివృద్ధిలో కీలకమైన పాత్ర పోషించిన, పోషిస్తున్న యూనివర్సిటీ భూములను తీసుకోవడం పరిష్కారం కాదు.**

ఎపిటోరియం పరిశ్రమలో కార్మికుడి మృతి

- మృతదేహంతో పరిశ్రమ ఎదుట కుటుంబీకుల ఆందోళన


(ఫైల్)

నవతెలంగాణ హత్నూర

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం బోర్పట్ల గ్రామ శివారులోని ఎపిటోరియం యూనిట్-1 పరిశ్రమలో విధులు నిర్వర్తిస్తూ కాంట్రాక్టు కార్మికుడు మృతి చెందిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. కుటుంబీకులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బోర్పట్ల గ్రామానికి చెందిన కొప్పు నరసింహులు(30) గ్రామ శివారులోని పరిశ్రమలో ఎప్పటిలాగే విధులు నిర్వహించేందుకు ఉదయం పరిశ్రమకు వెళ్లాడు. కాగా, మధ్యాహ్నం పరిశ్రమలో విధులు నిర్వర్తిస్తూ ఒకసారిగా కుప్పకూలాడు. వెంటనే పరిశ్రమ యాజమాన్యం హుటాహుటిన ఎమ్మెన్నార్ ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే నర్సింహులు మృతిచెందినట్టు వైద్యులు పరీక్షించి నిర్ధారించారు. వెంటనే కుటుంబీకులు, గ్రామస్తులు ఎపిటోరియం పరిశ్రమ ఎదుట మృతదేహంతో ఆందోళన చేపట్టేందుకు తీసుకురాగా.. సమాచారం అందుకున్న జిన్నారం సీఐ వేణుకుమార్ పరిశ్రమ వద్దకు చేరుకొని బాధిత కుటుంబ సభ్యులకు, గ్రామస్తులకు నచ్చజెప్పేందుకు ప్రయత్నించారు. అయినా బంధువులు వినకుండా తమకు న్యాయం జరిగే వరకు ఆందోళన విరమించేది లేదని పరిశ్రమ ఎదుట భీష్మించుకుకూర్చున్నారు. పరిశ్రమ యాజమాన్యంతో చర్చించి నష్టపరిహారం ఇప్పిస్తామని సీఐ చెప్పడంతో ఆందోళన విరమించారు. కాగా, మృతునికి భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ వేణుకుమార్ తెలిపారు.

సీఎం హర్షం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఫాక్స్‌కాన్ చైర్మెన్, సీఈవో యంగ్‌ల్యు పద్మభూషణ్ అవార్డును స్వీకరించటం పట్ల ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలుపుతూ లేఖ రాశారు. భారతదేశానికి యంగ్‌ల్యూ అందిస్తున్న సేవలు విశిష్టమైన గుర్తింపు పొందుతున్నాయని ప్రశంసించారు. ప్రపంచంలో సెమీ కండక్టర్ టెక్నాలజీ విప్లవంలో అత్యంత కీలకమైన భాగస్వామ్యం అందించి ప్రత్యేకతను చాటుకున్నారనీ, ఎప్పటికప్పుడు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవటంలో తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో ఉందని తెలిపారు. హైదరాబాద్ నగరానికి ఆయన్ని సాదరంగా ఆహ్వానిస్తున్నట్టు పేర్కొన్నారు.

సాగునీటి ప్రాజెక్టులపై పెట్టే ప్రతిపైసా ప్రజలకు చేరాలి

- ప్రాణహిత, చిన్న కాళేశ్వరం, నక్కలగండి, ఎస్ఎల్‌బీసీని పూర్తి చేయాలి
- రాజీవ్‌సాగర్‌ను ఎన్ఎస్‌పీఎల్‌తో లింక్ చేయండి
- బడ్జెట్ సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి ఉత్తమ్

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి వెచ్చించే ప్రతిపైసా ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. తక్కువ నిధులతో ఎక్కువ ఆయకట్టుకుక అవకాశముందే ప్రాజెక్టులను పూర్తి చేయడాలని చెప్పారు. మంగళవారం డాక్టర్ అంబేద్కర్ సచివాలయంలోని డిప్యూటి సీఎం కార్యాలయంలో 2024-25 ఆర్థిక సంవత్సరం వార్షిక బడ్జెట్ కోసం రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ రూపొందించిన బడ్జెట్ ప్రతిపాదనలపై మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్‌రెడ్డితో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారిన నేపథ్యంలో గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన ప్రాణహిత ప్రాజెక్టును పూర్తి చేయడం వల్ల ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోని ప్రజల తాగు, సాగు నీరు అవసరాలను తీర్చే అవకాశం ఉన్నదన్నారు. అలాగే చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో కరీంనగర్ జిల్లాకు సాగునీరు ఇవ్వొచ్చని చెప్పారు. తక్కువ బడ్జెట్‌తో వీటిని పూర్తి చేయడానికి తగిన ప్రణాళికలు రూపొందించాలని సాగునీటిశాఖ అధికారులను ఆదేశించారు. నల్లగొండ జిల్లాలో నాలుగు లక్షల ఎకరాలను సాగులోకి తీసుకురావడానికి ఎస్ఎల్‌బీసీ టన్నెల్, నక్కలగండి ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రీ డిజైన్ పేరిట గత ప్రభుత్వం చేపట్టిన సీతరామ ప్రాజెక్టు పూర్తి కావడానికి జాప్యం జరుగుతున్న క్రమంలో, గత కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో డిజైన్ చేసినటువంటి రాజీవ్‌సాగర్ ఎత్తిపోతల ప్రాజెక్టును పూర్తి చేసి ఎన్ఎస్‌పీఎల్ రెండవ జోన్‌లోని కెనాల్‌కు లింక్ చేయడం వల్ల ఖమ్మం జిల్లాలోని రైతులకు సాగునీటి సమస్య లేకుండా పోతుందన్నారు. గత ప్రభుత్వంలో నిర్మాణం జరిగిన చెక్ డ్యామ్‌ల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉందన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించకుండా అడ్డగోలుగా నిర్మాణం చేయడం వల్ల ప్రజల సంపద దుర్వినియోగం అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ 2024 జూన్ నాటికి పూర్తయ్యే పెండింగ్ ప్రాజెక్టులను ప్రాధాన్యతగా తీసుకుని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. వీటికి బడ్జెట్లో భారీగా నిధులు కేటాయించాలని ఉపముఖ్యమంత్రిని కోరారు. వచ్చే సంవత్సరం నాటికి ఆరు లక్షల ఎకరాలను సాగులోకి తీసుకువచ్చే విధంగా ప్రాధాన్యత క్రమంలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ప్రణాళికలు తయారు చేశామన్నారు. ఎస్ఎల్‌బీసీ, నక్కలగండి, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టులను పూర్తి చేయడానికి కావాల్సిన నిధులను అవసరం మేరకు ఇవ్వాలని కోరారు. సాగునీటి ప్రాజెక్టులకు వెచ్చించిన నిధులు, చేసిన ఖర్చులు, ఇప్పటి వరకు జరిగిన పురోగతి పనులు, ఇంకా చేయాల్సిన పనుల వివరాలను అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రులకు వివరించారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జ, ఈఎన్సీ మురళీధర్ రావు, ఫైనాన్స్ జాయింట్ సెక్రటరీ హరిత, డిప్యూటీ సీఎం సెక్రెటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రయివేటు జూనియర్ కళాశాలల అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా గౌరీ సతీష్



- నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ - ముషీరాబాద్

తెలంగాణ ప్రయివేటు జూనియర్ కళాశాలల అధ్యక్షుడిగా గౌరీ సతీష్ రెండోసారి ఎన్నికయ్యారు. మంగళవారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ప్రయివేటు జూనియర్ కళాశాలల అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక సమావేశం జరిగింది. ఎన్నికల అధికారులుగా వరదారెడ్డి, శ్రవణ్ కుమార్, నరేందర్ రెడ్డి, అప్సర్ పాషాల పర్యవేక్షణలో ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో 52 మంది అభ్యర్థులు తమ ఓటు హక్కు వినియోగించుకోగా.. ప్రస్తుత అధ్యక్షుడు గౌరీసతీష్‌కు 40 ఓట్లు పోలయ్యాయి. మరో అభ్యర్థి జగదీష్‌కు 9 ఓట్లు పోల్ కాగా, మూడు ఓట్లు నోటాకు వచ్చాయి. జనరల్ సెక్రటరీగా విష్ణువర్ధన్ రెడ్డికి 27 ఓట్లు వచ్చాయి. తిరుపతి రెడ్డి 13, నరేందర్ 12 ఓట్లు సాధించారు. అధ్యక్షుడిగా మరోమారు గౌరీ సతీష్ ఎన్నికకాగా, జనరల్ సెక్రటరీగా విష్ణువర్ధన్ రెడ్డి ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా గౌరీ సతీష్ మాట్లాడుతూ.. జూనియర్ కళాశాలల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి శాయశక్తులా ప్రయత్నిస్తానని తెలిపారు. తమ మీద పెట్టుకున్న నమ్మకాన్ని నెలబెట్టుకుంటామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సమస్యలు సానుకూలంగా పరిష్కారమవుతాయన్న నమ్మకం ఉందన్నారు.

రాముడు నియంతృత్వాన్ని అంగీకరించడు

(మొదటిపేజీ తరువాయి)

మరిచిపోవడం వల్ల అన్ని దారులూ మూసుకుపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఏ భావజాలం లేకుండా ఒక పిచ్చితో రాజ్యాంగం, వాటి విలువలను ధ్వంసం చేస్తున్నారని విమర్శించారు. ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుంటే వెంటనే దానికి కారణాలను చెప్పాల్సిన అవసరం లేదంటూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. అణుఒప్పందానికి వ్యతిరేకంగా, బాబ్రీ మసీదు కూల్చివేసినపుడు లౌకికవాదం కోసం ప్రబీర్ పుర్కాయస్థ ఉద్యమాలను నడిపారని చెప్పారు. న్యూస్‌క్లిక్ మీద దాడి జరిగితే పోరాడకుండా న్యాయవ్యవస్థపై గౌరవం ఉందన్నారని అన్నారు. ఇప్పుడు కావాల్సింది సత్యాన్వేషణ అని అన్నారు. గాంధీ కలలు కన్న గ్రామస్వరాజ్యం, అంబేద్కర్ చెప్పిన కులనిర్మూలన ఏమయ్యాయని అడిగారు. ఎస్వీకేలో ఇలాంటి సమావేశాలు మళ్లీ జరుగుతాయా?అని ఆందోళన వ్యక్తం చేశారు. 'మీరు పది అడుగులు వేస్తే నేను ఒక అడుగు వేస్తాను'అని సుదర్శన్‌రెడ్డి అన్నారు.



ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉండాలి : మాడభూషి శ్రీధర్

ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉండాలని సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్ మాడభూషి శ్రీధర్ అన్నారు. ప్రశ్నించే వారికి అండగా ప్రజలు నిలబడాలని కోరారు. తాను జర్నలిస్టుగా ఉన్నపుడు పరిశోధన కథనాలను రాయొద్దన్నారని గుర్తు చేశారు. ఆర్టీఐ కమిషనర్ అయ్యాక వ్యాసాలు రాయొద్దన్నారని చెప్పారు. అయితే ఆర్టీఐ గురించే తాను వ్యాసాలు రాశానని అన్నారు. జర్నలిస్టు నిరంతరం ప్రశ్నించాలనీ, పరిశోధించాలని సూచించారు. అన్యాయాన్ని ఎదిరించేవాడు ఆరాధ్యుడు అన్న కాళోజీ మాటలను గుర్తు చేశారు. అందుకే అందరూ ప్రశ్నించాలని చెప్పారు. దేశంలో రాజ్యాంగం ఉందా?, ఆర్టికల్ 19 1(ఏ) ఉందా?అని ప్రశ్నించారు. అవి ఇంకా ఉన్నాయి కాబట్టే ఇంత స్వేచ్ఛగా మాట్లాడుతున్నాననీ, భావ ప్రకటనను వ్యక్తం చేస్తున్నానని వివరించారు.

ప్రగతి నిరోధక శక్తులకు అధికారం ప్రమాదకరం : హరగోపాల్

ప్రగతి నిరోధక శక్తులు అధికారంలోకి వస్తే దేశం ఎలా ఉంటుందో ఆనాడే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ హెచ్చరించిన విషయాన్ని ప్రొఫెసర్ హరగోపాల్ గుర్తుచేశారు. దేశానికే తలమానికంగా, సమగ్ర చర్చలకు నిలయమైన జేఎన్‌యూపై కావాలనే విషప్రచారం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జేఎన్‌యూలో ఆయా శాఖల విభాగాల అధిపతులకు తెలియకుండానే ఒకే భావజాలానికి చెందిన 80 మందిని ఫ్యాకల్టీగా నియమించడాన్ని తప్పుబట్టారు. తమ భావజాలానికి వ్యతిరేకంగా ఉన్న ప్రగతిశీల ప్రొఫెసర్లపై గూండాలతో దాడులు చేయిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎమర్జెన్సీ కాలంలో కూడా ఇంతటి దుర్మార్గమైన పరిస్థితి లేదని చెప్పారు. 75 సెంట్రల్ యూనివర్సిటీలలో కనీసం సెమినార్లు కూడా నిర్వహించలేని పరిస్థితి లేదని పలు ఉదహరణలతో వివరించారు. ఎమర్జెన్సీ నుంచి ఆర్ఎస్ఎస్ చాలా నేర్చుకున్నదనీ, గుట్టుచప్పుడు కాకుండా వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ పోతున్నదని విమర్శించారు. నేరం చేసిన వాళ్లను సంస్కరించాల్సిన జైళ్లను పాలకులను ప్రశ్నించేవారితో నింపేస్తున్నారన్నారు. నేడు దేశంలో అమలవుతున్న అప్రకటిత ఎమర్జెన్సీ అత్యంత భయంకరమైనదనీ, సమాజంలో వచ్చిన మార్పుతో దేశమే ప్రమాదంలో పడిందని హెచ్చరించారు.

మాట్లాడటమే నేరమనే సమాజంలో మనమున్నాం : కె.నాగేశ్వర్

మాట్లాడటం, ప్రశ్నించడం నేరం, దేశద్రోహం, ధర్మద్రోహం అనే ప్రమాదకర సమాజంలో మనమున్నామని ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ అన్నారు. భావప్రకటనా స్వేచ్ఛపైనే కాదు..అన్ని వ్యవస్థలపైనా దాడి జరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. పార్లమెంట్‌లో బిల్లులపై ఓటింగ్ అడిగితే ఎంపీలను సస్పెండ్ చేయడం దుర్మార్గమన్నారు. దేశ బడ్జెట్‌పై ఎలాంటి చర్చ లేకుండా కేవలం నాలుగున్నర నిమిషాల్లోనే ఆమోదింపజేయడం దారుణమని విమర్శించారు. పార్లమెంట్ కాదు..రాజ్యాంగమే సుప్రీం అని ఎలుగెత్తి చాటాలన్నారు. మతం, భావోద్వేగాలలో మునిగిపోయిన ప్రజల్లోకి ప్రత్యామ్నాయ ఐడియాలజీని తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఆలోచనల ఆధిపత్యాన్ని ప్రశ్నించాలనీ, హక్కుల ఉల్లంఘన లేని సమాజ నిర్మాణం కోసం ముందుకురావాలని యువతకు పిలుపునిచ్చారు. 95 శాతం ఈడీ, సీబీఐ కేసులు ప్రతిపక్ష పార్టీలపై ఉన్నాయన్నారు. మీడియా పూర్తిగా పాలక వర్గం గుప్పిట్లో ఉన్న సమయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆలోచనా ప్రపంచంలోకి ప్రత్యామ్నాయ భావజాలాన్ని జొప్పించాలన్నారు.

విద్యార్థి రాజకీయాలే దేశానికి అవసరం : తులసీ చందు

విద్యార్థి రాజకీయాలు దేశానికి ఎంతో అవసరమనీ, సమాజానికి ఉపయోగమని సీనియర్ జర్నలిస్టు తులసీ చందు అభిప్రాయపడ్డారు. ఎమర్జెన్సీ కంటే నేడు కనిపించని రీతిలో తీవ్రస్థాయిలో అణచివేత ఉందనీ, వాక్‌స్వాతంత్ర్యంపై తీవ్ర దాడి జరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇన్వెస్టిగేషన్ జర్నలిజం నేడు చనిపోయిందనీ, ఉన్నది ఉన్నట్టు చెప్పే ధైర్యం చేయట్లేదని వాపోయారు. పలు పార్టీలకు ఐటీసెల్స్, ట్రోల్ ముఠాలున్నాయనీ, వాటి బుట్టలో పడి ప్రశ్నించేతత్వాన్ని యువత కోల్పోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. అంబానీ, అదానీలకు దేశాన్ని రాసిస్తున్నా స్పందించని స్థితిలో యువత ఉందన్నారు. విద్యార్థులు బయటకు వచ్చి పాలకులను ప్రశ్నించాలనీ, మీడియా ప్రజల పక్షాన పనిచేయాలని పిలుపునిచ్చారు. హైకోర్టు సీనియర్ న్యాయవాది ఎ విద్యాసాగర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది కె పార్థసారథి, 10 టీవీ మాజీ ఎండీ కె వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి

సీఎం రేవంత్‌రెడ్డికి పౌరస్పందన వేదిక వినతి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. రాధేశ్యాం. ఉపాధ్యక్షులు కె.ఎ. మంగ, ఎం.ఎ సమ్మద్, ఎసివి. రామకృష్ణ, టి. సురేష్ కుమార్, కోట, దాములు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మంగళవారం సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ప్రజలందరికీ నాణ్యమైన విద్య వైద్యం అందుబాటులో ఉండాలంటే అవి ప్రభుత్వ ఆధీనంలో ఉంటేనే సాధ్యమవుతుందని తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో విద్య మెజారిటీగా ప్రయివేటు రంగంలోకి వెళ్ళటం వల్ల సాధారణ కుటుంబాలకు నాణ్యమైన విద్య మోయలేని భారంగా మారిందని వివరించారు. ఈ కారణంగా విద్యలో అంతరాలు పెరుగుతున్నాయని తెలిపారు. చదువులో అంతరాలు సమాజంలో ఆర్థిక, సామాజిక అంతరాలను మరింత పెంచుతాయని పేర్కొన్నారు. మెరుగైన సమాజాన్ని నిర్మించటానికి ఈ విధానం అడ్డంకిగా మారుతుందని తెలిపారు. మూడు దశాబ్దాల క్రితం వరకు విద్యారంగంలో ఈ అంతరాలు పెద్దగా లేవని పేర్కొన్నారు. ఆ తర్వాత కాలంలో ప్రభుత్వాలు అనుసరించిన విధానాల కారణంగా రాష్ట్ర విద్యారంగంలో ప్రయివేటు శక్తులు పెరిగాయని గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 2022-23 విద్యా సంవత్సరంలో ఒకటి తరగతి నుంచి పదో తరగతి వరకు 59,45,222 మంది విద్యార్థులు పాఠశాలల్లో నమోదయ్యారని తెలిపారు. వీరిలో 28,95,456 (48.7శాతం) మంది 30,307 ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రభుత్వ, మండల, జిల్లా పరిషత్, గిరిజన సంక్షేమ, కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, మోడల్ స్కూళ్లు, కేజీబీవీ ఎయిడెడ్ పాఠశాలల్లోనూ, 30,49,766 (51.3శాతం) మంది విద్యార్థులు 10,634 ప్రయివేటు పాఠశాలల్లో నమోదయ్యారని తెలిపారు. ప్రయివేటు పాఠశాలల వైపు విద్యార్థుల తల్లిదండ్రులు ఆసక్తి చూపటానికి ప్రధాన కారణాలు, ఇంగ్లీషు మీడియం, ప్రైమరీ తరగతులు, తరగతికి ఒక గది, ప్రతి తరగతికి ఒక టీచర్ ఉండటమేనని పేర్కొన్నారు. వీటికి అదనంగా పాఠశాల ప్రాంగణాన్ని అక్కడ శుభ్రంగా ఉంచుతారని తెలిపారు. ప్రభుత్వ బడుల బాగుకోసం ఇచ్చే సూచనలను పరిగణలోకి తీసుకుని వాటి అభివృద్ధికి తగు చర్యలు తీసుకోవాలని సీఎంకు వారు విజ్ఞప్తి చేశారు.

సీఐడీ పోలీస్ పేరుతో డ్రామా చేసిన వ్యక్తుల అరెస్ట్

- మాదాపూర్ డీసీపీ సిపి వినీత్



నవతెలంగాణ-మియాపూర్

తాను పనిచేస్తున్న కంపెనీలో ఉద్యోగం నుంచి తీసేశారనే కసితో అదే కంపెనీకి చెందిన ఆఫీస్‌పై నకిలీ సీఐడీ ఆఫీసర్లమంటూ సోదాలు నిర్వహించి, అనంతరం ఆ సంస్థ ఉద్యోగులను కిడ్నాప్ చేసిన సంఘటన రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సంఘటనకు పాల్పడిన ముఠా సభ్యులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను మాదాపూర్ డీసీపీ సీపీ వినీత్ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పొలిమెర మహేంద్ర కుమార్, షేక్ మొహమ్మద్ అబ్దుల్ క్వాదిర్‌తో పాటు విజయ్ శేఖర్, రంజిత్ కుమార్, తదితరులు పదిమంది ముఠాగా ఏర్పడ్డారు. కాగా, కర్నాటకకు చెందిన దర్శన్ సుగుణాకర శెట్టి, శ్రీకాంత్, అర్జబ్ సేన్‌తో కలిసి గచ్చిబౌలిలోని జనార్ధనహిల్స్‌లో ఏర్పాటుచేసిన ఏజేపే యాడ్స్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీపై ఈ ముఠా సభ్యులు.. ఆంధ్రప్రదేశ్ సీబీసీఐడీ అధికారులమంటూ దాడిచేశారు. ఈ నెల 26న మధ్యాహ్నం 1.30 గంట సమయంలో కంపెనీలోకి చొరబడగా.. కంపెనీ యజమాని సుగుణాకర శెట్టి వారిని ఎవరని ప్రశ్నించగా ఏపీ సీఐడీ(సైబర్ క్రైమ్)లో సహాయ దర్యాప్తు అధికారి షేక్ అబ్దుల్ ఖాదిర్‌గా తన గుర్తింపు కార్డు చూపించాడు. ఎందుకొచ్చారని అడగగా.. అమెరికా ప్రభుత్వం నుంచి కేంద్ర హోంశాఖకు ఫిర్యాదు వచ్చిందని, ఏజేపే యాడ్స్ తప్పుడు పనులు చేస్తోందని ఫిర్యాదు వచ్చిందని చెబుతూ కొన్ని ఈ- మెయిళ్లు చూపించారు. మరో వ్యక్తి వచ్చి వ్యవహారాన్ని సెటిల్ చేసుకుంటే ఇక్కడితోనే ముగిసిపోతుందని చెప్పారు. దాంతో సుగుణాకరశెట్టి తన వద్ద పనిచేసే కపిల్‌ను వారితో మాట్లాడాలని సూచించారు. మొదట రూ.10 కోట్లు డిమాండ్ చేసి బేరసారాల అనంతరం రూ.71.80 లక్షలు ఇస్తామనడంతో సుగుణాకరశెట్టి, కపిల్, రవిని వారు కారులో ఎక్కించుకొని మాదాపూర్‌లోని ఒక హోటల్‌కు తీసుకెళ్లారు. అక్కడ గదిలో బాధితులను బంధించి వారి ఖాతాల నుంచి డబ్బును క్రిప్టో కరెన్సీ వ్యాలెట్లలోకి బదిలీ చేసుకున్నారు. కపిల్‌ను బయటకు పంపించి డెబిట్ కార్డుల ద్వారా డబ్బు విత్ డ్రా చేసుకురావాలని సూచించారు. కొద్దిసేపటి తర్వాత కపిల్ ఫోన్ ఎత్తకపోవడంతో నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. గది నుంచి బయటపడ్డ సుగుణాకరశెట్టి, రవి తర్వాత బ్యాంకు ఖాతాలు తనిఖీ చేయగా మొత్తం రూ.13.70 లక్షలు బదిలీ చేయించుకున్నట్టు గుర్తించారు. దాంతో బాధితులు నిందితులపై ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అబ్దుల్ ఖాదిర్ సహా నలుగురిని అరెస్టు చేశారు. మిగతా నిందితుల కోసం గాలిస్తున్నారు. ఈ సమావేశంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ అధ్యాపకుల సర్వీసు క్రమబద్ధీకరించాలి

- ప్రభుత్వ జూనియర్ కాలేజీల సమస్యలు పరిష్కరించాలి
- సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి వినతి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రభుత్వ జూనియర్ కళాశాలల సమస్యలు పరిష్కరించి, కాంట్రాక్ట్ అధ్యాపకుల సర్వీసును క్రమబద్ధీకరించాలని ఎమ్మెల్సీ ఏ నర్సిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ (475) సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ వీ శ్రీనివాస్, డాక్టర్ కుప్పిశెట్టి సురేష్‌లు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలోని 412 ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలనీ, ప్రతినెలా స్కాలర్‌షిప్పులు విద్యార్థులకు అందేలా చూడాలని కోరారు. రాష్ట్రంలో జిల్లాల సంఖ్య 33కి పెరిగినందున ఇంటర్ విద్యను బలోపేతం చేస్తూ, జిల్లా ఇంటర్ విద్యా పర్యవేక్షకుల పోస్టులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ కళాశాలల్లో ఖాళీగా ఉన్న నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలనీ, మరుగుదొడ్లు, ప్రహరీగోడల నిర్మాణం చేపట్టాలని కోరారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు కేపీ శోభన్‌బాబు, మహిళా కార్యదర్శులు సంగీత, విశాలాక్షి పాల్గొన్నారు.

గాంధీ హంతకులకు దేశంలో స్థానం లేదు: డివైఎఫ్ఐ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

మహాత్మాగాంధీ హంతకులకు భారతదేశంలో స్థానం లేదని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోటా రమేష్ ఆనగంటి వెంకటేష్ అన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం సికింద్రాబాద్ ఎమ్‌జీ రోడ్‌లోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం రాజ్యాంగ పీఠిక పఠించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీజీ భిన్న మతాలు, సంస్కృతులు, దేశ సమైక్యత కోసం పాటుపడ్డారని చెప్పారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని హరిస్తుందనీ, ప్రజాస్వామ్య హక్కులను కాల రాస్తూ, మతోన్మాద అజెండాతో పాలన కొనసాగిస్తున్నదని విమర్శించారు. ఇది గాంధీ చూపిన స్ఫూర్తికి పూర్తి విరుద్ధమని అన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎమ్‌డీ జావెద్ నాయకులు విజయ్, హష్మీ భాను, ప్రకాశ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

రేపటినుంచి ఇంటర్ ప్రాక్టికల్స్

- 16న ఇంగ్లీష్ సబ్జెక్టుకు కూడా...
- 2032 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు
- 3,21,803 మంది విద్యార్థుల హాజరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్మీడియెట్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వచ్చేనెల 16 వరకు జరుగుతాయని తెలిపారు. ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి విడత, మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు రెండో విడత ప్రాక్టికల్ పరీక్షలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు మొదటిసారిగా ఇంగ్లీష్ సబ్జెక్టుకు వచ్చేనెల 16న ప్రాక్టికల్ పరీక్షలుంటాయని వివరించారు. అదేనెల 17న ఉదయం పది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నైతికత, మానవ విలువలు పరీక్ష ఉంటుందని తెలిపారు. వచ్చేనెల 19న ఉదయం పది నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పర్యావరణ విద్య పరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రాక్టికల్ పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 2032 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. 3,21,803 మంది విద్యార్థులు హాజరవుతారని తెలిపారు. ఎంపీసీ విభాగం నుంచి 2,17,714 మంది, బైపీసీ విభాగం నుంచి 1,04,089 విద్యార్థులున్నారని పేర్కొన్నారు. .

విద్యార్థుల కోసం టెలీమానస్ ఏర్పాటు

ఆరోగ్య, మానసిక సమస్యల పరిష్కారానికి సైకాలజిస్టులు, సైకియాట్రిస్టులతో టెవీ మానస్‌ను ఏర్పాటు చేశామని ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా తెలిపారు. వార్షిక, అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు విడుదలయ్యే వరకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. పరీక్షల ఒత్తిడి, ఇతర సమస్యలతో బాధపడే ఇంటర్ విద్యార్థులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. టోల్‌ఫ్రీ నెంబర్ 14416 లేదా 1800-914416 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ధనిక రాష్ట్రాన్ని దోచుకున్నారు

- బాధితులుగా వచ్చేవారందరికీ పోలీసులు న్యాయం చేయాలి : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

తెలంగాణ రాష్ట్రాన్ని సోనియమ్మ ధనిక రాష్ట్రంగా కేసీఆర్‌కు అప్పజెప్తే 10 ఏండ్లలో దోచుకున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. అప్పులు చేయడం, దోచుకోవడం, దాచుకోవటం చేశారని విమర్శించారు. అందుకే తెలంగాణ ప్రజలు ఇటీవల జరిగిన ఎన్నికలలో బీఆర్ఎస్‌ను బంగాళాఖాతంలో వేసి కాంగ్రెస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించారని అన్నారు.

హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని శ్రీరామ్‌నగర్‌లో మంగళవారం కాంగ్రెస్ నియోజకవర్గ బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారంటీలను నూరు శాతం అమలు చేస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు కేసీఆర్ స్వేచ్ఛ లేకుండా చేశారని, ఇప్పుడు 24 గంటలు ప్రజలు వచ్చి సమస్యలు చెప్పుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాభవన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిందని చెప్పారు. దురదృష్టవశాత్తు జూబ్లీహిల్స్‌లో అజాహరుద్దీన్ ఓడిపోయారని, అందుకు కారణం స్థానిక నాయకులలో ఐకమత్యం లేకపోవడం, సరిగా పనిచేయకపోవడం, కొందరు బీఆర్ఎస్‌కు అనుకూలంగా పనిచేసినట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికలలో ఎట్టి పరిస్థితుల్లోనూ సికింద్రాబాద్ ఎంపీ స్థానాన్ని కైవసం చేసుకోవాలన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో జరిగిన పొరపాట్లు మళ్లీ జరగకుండా చూసుకోవాలని సూచించారు.

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని పోలీస్ స్టేషన్‌లలో ఇంకా బీఆర్ఎస్ నాయకులకు అనుకూలంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. వారు పద్ధతి మార్చుకోవాలని.. ఏ పార్టీ వారు అయినా బాధితులుగా పోలీస్ స్టేషన్లకు వస్తే న్యాయం చేయాలని సూచించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని కొన్ని డివిజన్‌లలో గంజాయి, డ్రగ్స్, బెల్టు షాపులు విచ్చలవిడిగా ఉన్నట్టు స్థానిక నాయకులు తమ దృష్టికి తీసుకొచ్చారన్నారు. స్థానిక పోలీసు అధికారులు పూర్తి బాధ్యత వహించి వాటిని నిర్మూలించాలని కోరారు. ఈ సమావేశంలో సికింద్రాబాద్ డీసీసీ ప్రెసిడెంట్ అనిల్ కుమార్ యాదవ్, నాయకులు అజాహరుద్దీన్, అసదుద్దీన్, భవాని శంకర్, అన్ని డివిజన్ల అధ్యక్షులు, కార్యదర్శులు, మహిళలు, బీఎల్‌ఏలు పాల్గొన్నారు.

13 నెలలైనా 'డబుల్' ఇండ్లు ఇవ్వరా?

- ఏడేండ్లుగా ఎదురుచూపులు
- టోకెన్లు ఇచ్చి ఏడాది దాటింది
- ఇక మాకు ఓపికలు లేవు
- గజ్వేల్ అంబేద్కర్ చౌరస్తాలో రెండు గంటలపాటు లబ్దిదారుల రాస్తారోకో

నవతెలంగాణ- గజ్వేల్

సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో పేదలను గుర్తించి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామని 13 నెలలుగా అధికారులు, ప్రజాప్రతినిధులు చుట్టూ ప్రదక్షిణలు చేయించుకున్నారు. దాంతో ఇండ్ల లబ్దిదారుల ఓపిక నశించి మంగళవారం రోడ్డెక్కారు. రెండు గంటల పాటు గజ్వేల్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో లబ్దిదారులు రోడ్డుపై బైటాయించారు. పిల్లాపాపలతో ఎర్రటి ఎండలో రోడ్డుపై రాస్తారోకో చేశారు. ఉదయం 10.30లకు ప్రారంభమైన రాస్తారోకో 12.30 గంటల వరకు కొనసాగింది. ఏడేండ్లుగా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కోసం ఎదురు చూస్తున్నామని, ఇక మాకు ఓపిక నశించిందని లబ్దిదారులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావంతో గజ్వేల్ అసెంబ్లీ స్థానం నుంచి గెలుపొందిన కేసీఆర్ ఐదువేల ఇండ్లు నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చి చివరకు జీ ప్లస్ వన్ పద్ధతిలో 1250 ఇండ్లను గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని సంగాపూర్ వద్ద 2016లో నిర్మించారు. సుమారు 4 వేల దరఖాస్తులు రాగా నాలుగైదు సార్లు ప్రత్యేక అధికారులు ఇంటింటి సర్వే చేశారు. చివరకు 1400 మంది లబ్దిదారులను అధికారులు గుర్తించారు. 2016లోనే చివరి దశలో ఇండ్ల నిర్మాణం పూర్తయింది. లబ్దిదారుల ఎంపిక కూడా పూర్తయింది. అయినా ఇండ్లు కేటాయించలేకపోయారు. 2018లో మరోసారి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే, సీఎం కేసీఆర్ లబ్దిదారులకు ఇండ్లు కేటాయించకుండా మల్లన్నసాగర్ ప్రాజెక్టు నిర్వాసితులకు అందులో నివాసం కల్పించారు. అప్పటి కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి రాత్రికిరాత్రి మల్లన్నసాగర్ నిర్వాసితులను డీసీఎం, బస్సుల్లో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు తరలించారు. ప్లాట్లు కేటాయించిన తర్వాత మల్లన్నసాగర్ నిర్వాసితులు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఖాళీ చేస్తారని అప్పట్లో చెప్పారు. పూర్తిస్థాయిలో ప్లాట్లు, ప్యాకేజీ రాలేదని మల్లన్నసాగర్ నిర్వాసితులు మొరపెట్టుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే 13 నెలల క్రితం ప్రస్తుత కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ ఆధ్వర్యంలో 1150 మందికి డ్రా పద్ధతిలో ఇండ్లు కేటాయించారు. 15 రోజుల్లోపే మల్లనసాగర్ నిర్వాసితులను ఖాళీ చేయించి ఇండ్లు అప్పగిస్తామని హామీ ఇచ్చారు. రోజులు గడుస్తున్నా ఇచ్చిన హామీ నెరవేరలేదు. ఇంతలో అసెంబ్లీ ఎన్నికలు రావడంతో ఇండ్ల పంపిణీ వాయిదా పడింది. ఎన్నికలు ముగిసిన తర్వాత ఇప్పటివరకు ఇండ్లు కేటాయించలేదు. లబ్దిదారులకు ఇల్లు ఇవ్వాలని అనేకసార్లు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించారు. జిల్లా కలెక్టర్ దృష్టికి అనేకసార్లు ప్రజావాణిలో దరఖాస్తులు కూడా అందజేశారు. ఇండ్లల్లో ఉన్న మల్లన్నసాగర్ నిర్వాసితులు పూర్తిస్థాయి ప్యాకేజీ వచ్చిన తర్వాత బయటకు వెళ్తామని చెప్పడంతో స్థానిక లబ్దిదారులు ఓపిక నశించి మంగళవారం రాస్తారోకోకు దిగారు. 13 నెలలుగా టోకెన్లు పట్టుకొని అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం దక్కకపోవడంతో రోడ్డెక్కాల్సి వచ్చిందని వాపోయారు. విషయం తెలుసుకున్న గజ్వేల్ ఆర్డీవో బన్సీలాల్, ఏసీపీ రమేష్ బాబు సంఘటనా స్థలానికి చేరుకొని లబ్దిదారులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినా వారు వారి మాటలను పట్టించుకోకుండా రెండు గంటల పాటు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీఓ బన్సీలాలు మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్మించిన ఇండ్లల్లో మల్లన్నసాగర్ నిర్వాసితులు ఉన్నారని, త్వరలో వారికి ప్లాట్లు కేటాయిస్తామన్నారు. సర్వే చేసి నెలరోజులలోపు డ్రా పద్ధతిలో లబ్దిదారులకు ఇండ్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అయినా లబ్దిదారులు రాస్తారోకో విరమించలేదు. ఏసీపీ రమేష్‌బాబు జోక్యం చేసుకొని మాట్లాడుతూ.. రాస్తారోకోతో ప్రజలకు ఇబ్బందులు వస్తాయని, రెవెన్యూ అధికారులతో చర్చించి లబ్దిదారులకు ఇండ్లు కేటాయించేలా ప్రయత్నం చేస్తామన్నారు. 13 నెలలుగా అధికారులు ఇదే ముచ్చట చెబుతున్నారని లబ్దిదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు గంటలపాటు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ తూప్రాన్ మధ్య వాహనాలు నిలిచిపోయాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆర్డీఓ బన్సీలాల్, ఏసీపీ రమేష్ బాబు కొందరు లబ్దిదారులతో మాట్లాడి నెల రోజుల్లో ఇండ్లు అప్పగిస్తామని హామీ ఇచ్చారు. దాంతో లబ్దిదారులు అధికారుల మాట విని రెండు గంటల తర్వాత రాస్తారోకో విరమించారు.

ఛత్తీస్‌గఢ్‌లో నక్సల్స్ దాడి

- ముగ్గురు సిఆర్‌పిఎఫ్ సిబ్బంది మృతి-14 మందికి గాయాలు

సుక్మా (ఛత్తీస్‌గఢ్) : ఛత్తీస్‌గఢ్‌లో సుక్మా-బిజాపూర్ జిల్లాల సరిహద్దుల్లో మంగళవారం నక్సలైట్లు చేసిన దాడిలో ఇద్దరు కమాండోలతో సహా ముగ్గురు సిఆర్‌పిఎఫ్ సిబ్బంది మరణించారు. మరో 14 మంది సిబ్బంది గాయపడ్డారు. జిల్లాల సరిహద్దులోని టేకులగూడెం అడవుల వద్ద వద్ద భద్రతా సిబ్బంది సంయుక్తంగా తనిఖీలు చేస్తుండగా నక్సలైట్లు ఒక్కసారిగా దాడికి పాల్పడ్డారని బస్తర్ రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సుందర్‌రాజ్ మీడియాకు తెలిపారు. టేకులగూడెంలో సోమవారమే సిఆర్‌పిఎఫ్ సిబ్బంది కొత్తగా ఒక శిబిరాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. మంగళవారం సిఆర్‌పిఎఫ్, సిఆర్‌పిఎఫ్‌కు చెందిన కోబ్రా (కమాండో బెటాలియన్ ఫర్ రిజల్యూట్ యాక్షన్), స్పెషల్ టాస్క్ ఫోర్స్, జిల్లా రిజర్వ్ గార్డ్‌కు సంబంధించిన సిబ్బంది సంయుక్తంగా జోనగూడ-అలిగూడా గ్రామాల్లో తనిఖీలు చేస్తుండగా ఈ దాడి జరిగిందని చెప్పారు.. మరణించినవారిలో ఇద్దరు కోబ్రా 201 బెటాలియన్‌కు, మరొకరు సిఆర్‌పిఎఫ్ 150వ బెటాలియన్‌కు చెందినవారుగా చెప్పారు. గాయపడిన సిబ్బందిని ఆసుపత్రులకు తరలించినట్లు చెప్పారు. దాడి చేసిన తరువాత నక్సలైట్లు అక్కడి నుంచి పారిపోయారని, గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. కాగా, ఇదే టేకులగూడెం అడవుల్లో 2021 ఏప్రిల్‌లో నక్సలైట్లు జరిపిన దాడిలో 23 మంది భద్రతా సిబ్బంది మరణించారు.

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదును పెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	63,270	▲	200
22 క్యారెట్లు	58,000	▲	200
కిలో వెండి	78,800	▲	300



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 109
రిటైల్ (లైవ్)	రూ. 131
స్కిన్‌తో	రూ. 190
స్కిన్‌లెస్	రూ. 216

నిరుద్యోగం, ధరల పెరుగుదలపై పోరు ఉధృతం

- ప్రత్యర్థులపై ఈడీ దాడులను ఆపాలి
- 16న గ్రామీణ బంద్‌కు సంఘీభావం
- ఈవీఎంల రీ సీక్వెన్సింగ్ కోసం దేశ వ్యాపిత ప్రచారం : కేంద్ర కమిటీ ప్రకటన

తిరువనంతపురం : అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవ కార్యక్రమం లౌకికవాదానికి మృత్యు ఘంటికగా పరిణమించిందని సీపీఐ(ఎం) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఆరాధనా స్థలాల చట్టం-1991ని అటకెక్కించి, కాశీ, మథుర వివాదాలను మళ్ళీ తెరపైకి తీసుకువచ్చే ప్రయత్నాలను అది తీవ్రంగా వ్యతిరేకించింది. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో లబ్ది పొందేందుకు ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈడీని, ధన బలాన్ని ప్రయోగించడాన్ని కేంద్ర కమిటీ తీవ్రంగా విమర్శించింది. మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాన్ని ఉధృతం చేయాలని పార్టీ రాష్ట్ర శాఖలన్నిటికీ కేంద్రకమిటీ పిలుపునిచ్చింది. జనవరి 28-30 తేదీల్లో ఇక్కడ సమావేశమైన పార్టీ కేంద్ర కమిటీ మంగళవారం నాడిక్కడ ఈ కింది ప్రకటన విడుదలజేసింది.

అయోధ్యలో రామ మందిర ప్రారంభం

జనవరి 22న అయోధ్యలో రామ మందిర ప్రారంభోత్సవ కార్యక్రమం ప్రభుత్వం, పాలనా వ్యవహారాలు, రాజకీయాల నుండి మతాన్ని వేరు చేసి చూడాలని నిర్వచిస్తున్న లౌకికవాద భావజాలానికి మృత్యు ఘంటికలు మోగించింది. ప్రధాని, యూపీ ముఖ్యమంత్రి, యుపి గవర్నర్ నేరుగా జోక్యం చేసుకున్నారు. ఇదంతా ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమంలా సాగింది. 'చేసిన ప్రతిన నెరవేర్చారు', 'నాగరికతా ప్రస్థానంలో గమ్యాన్ని చేరుకునేందుకు భారత్ యత్నం' వంటి పొగడ్తలతో ప్రధానికి భారత రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి శుభాభినందన సందేశాలు పంపారు. ప్రభుత్వానికి ఎలాంటి మతపరమైన అనుబంధం కానీ, ప్రాధాన్యత కానీ వుండరాదని భారత రాజ్యాంగం స్పష్టంగా పేర్కొంది. భారత ప్రభుత్వ పాలనా వ్యవహారాలకు ఇది ప్రాథమిక సూత్రంగా ఉండాలని సుప్రీం కోర్టు పదే పదే ఉద్ఘాటించింది. వీటన్నిటిని బాహాటంగా ఉల్లంఘిస్తూ ఈ మొత్తం కార్యక్రమం సాగింది.

రాజకీయ, ఎన్నికల ప్రయోజనాలే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముందుగా ఆర్ఎస్ఎస్, బిజెపి దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టాయి. ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారానికి వీలుగా వివిధ ప్రాంతాల్లో బహిరంగంగా పెద్ద పెద్ద స్క్రీన్‌లు ఏర్పాటు చేశాయి. ఆ రోజు విద్యా సంస్థలకు సెలవు ప్రకటించాయి. ఉద్యోగులంతా ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వీలుగా అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలను మధ్యాహ్నం 2.30గంటల వరకు మూసివేశారు. అనేక ప్రభుత్వ రంగ సంస్థల కార్యాలయాలు, సంస్థలు, బ్యాంకులదీ అదే పరిస్థితి. ప్రతి రాష్ట్రం నుండి, పార్లమెంటరీ నియోజకవర్గం నుండి ఆలయాన్ని సందర్శించేలా ప్రజలను తరలించేందుకు పథక రచన చేశారు. ఇలా మార్చి వరకు అంటే ఎన్నికల వరకు సాగేలా ఏర్పాటు చేశారు.

అయోధ్య మినహా అన్ని మతపరమైన ఆరాధనా స్థలాల్లో 1947 ఆగస్టు 15 నాటి ముందున్న పరిస్థితే యథాతథంగా కొనసాగించాలని ఆదేశిస్తున్న ఆరాధనా స్థలాల చట్టం, 1991ని అటకెక్కిస్తున్నారన్న సంకేతాన్ని కూడా ఈ ఘటన ఇస్తోంది. అక్కడక్కడా న్యాయపరమైన లోపాయికారీ మద్దతుతో కాశీ, మథురాల్లో వివాదాలను మళ్లీ తెరపైకి తీసుకొస్తున్నారు. అయోధ్యపై తీర్పు ఇచ్చినందుకు ప్రధాని మోడీ, సుప్రీం కోర్టుకు కృతజ్ఞతలు తెలియచేశారు.

మతం అనేది వ్యక్తిగత విశ్వాసానికి సంబంధించినది. తమకు నచ్చిన విశ్వాసాన్ని అనుసరించే హక్కు ప్రతి ఒక్కరికో ఉంది. ఈ హక్కును గౌరవించాలన్నది సిపిఎం విధానం. అయితే, అదే సమయంలో ప్రజల మత విశ్వాసాలను రాజకీయ ప్రయోజనాల కోసం అలాగే ప్రభుత్వంతో మిళతం చేస్తూ, రాజకీయ లబ్ధికి దీనిని ఒక సాధనంగా దుర్వినియోగం చేసే ఎలాంటి యత్నాన్ని అయినా సీపీఐ(ఎం) గట్టిగా వ్యతిరేకిస్తుంది.

ఇండియా బ్లాక్

ఇండియా బ్లాక్ నుండి జెడి(యు) వీడి బిజెపితో కుమ్మక్కైనప్పటికీ, 'ఇండియా' బ్లాక్‌ను మరింత బలోపేతం గావించేందుకు, అలాగే మన రాజ్యాంగబద్ధమైన రిపబ్లిక్ లౌకిక, ప్రజాతంత్ర స్వభావాన్ని కాపాడుకునేందుకు బిజెపిని ఓడించే లక్ష్యంతో సిపిఎం తన కృషిని మరింత ముమ్మరం చేస్తుంది. ఇండియా బ్లాక్ భాగస్వామ్య పక్షాల మధ్య సీట్ల సర్దుబాటుపై రాష్ట్ర స్థాయిలో చర్చలు సాధ్యమైనంత త్వరగా ముగించడంపై దృష్టి పెట్టాలి. వెంటనే ప్రజల జీవనోపాధులను మెరుగుపరిచేందుకు సంబంధించిన మౌలిక సమస్యలను, రాజ్యాంగ విలువలను పరిరక్షణకు సంబంధించిన అంశాలతో ప్రజల చెంతకు వెళ్లాలి.

అసెంబ్లీ ఎన్నికలు

గతంలో రెండు విడతలుగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో బిజెపి విజయాలను నమోదు చేయగా, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణాల్లో కాంగ్రెస్ గెలుపొందింది.

హిందూత్వ ఓటును సంఘటితపరచడంతో పాటు కుల మనోభావాలను ప్రమాదకరమైన రీతిలో వాడుకోవడమే బిజెపి విజయాల్లో కీలకంగా వుంది.

ఇలా హిందూత్వ మతోన్మాద భావాలను సంఘటితపరచడాన్ని సూటిగా, నిక్కచ్చిగా ఎదుర్కొనాల్సి వుంది. హిందూత్వకు పోటీగా మెతక హిందూత్వను అనుసరించడం, లేదా తేలికగా తీసుకోవడం వంటి వైఖరులు ప్రజల్లో గణనీయమైన సెక్షన్లపై హిందూత్వ ప్రభావం బలపడేందుకే దారి తీస్తుంది. ఇది, సమాజంలో మరింతగా మతోన్మాదాన్ని రెచ్చగొట్టడానికి, మైనారిటీలను లక్ష్యంగా చేసుకోవడానికి ఆర్ఎస్ఎస్, బిజెపిలకు, ఇతర హిందూత్వ సంస్థలకు ఇది అవకాశమిస్తుంది.

కేరళ

నవ కేరళ సదస్ కార్యక్రమాన్ని అత్యంత విజయవంతంగా పూర్తి చేసినందుకు కేరళ ప్రజలకు, ఎల్‌డిఎఫ్ ప్రభుత్వానికి కేంద్ర కమిటీ అభినందనలు తెలియచేసింది. దేశంలో ఒక రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం విశిష్టమైనది.

ఇడిని, ధన బలాన్ని దారుణంగా దుర్వినియోగం చేస్తున్న బిజెపి

అయోధ్య కార్యక్రమం నేపథ్యంలో తలెత్తిన మతపరమైన మనోభావాలను దారుణంగా దుర్వినియోగం చేస్తున్నా, ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయాలను సాధించినా 2024 ఎన్నికల్లో గట్టెక్కుతామన్న నమ్మకం బిజెపికి ఉన్నట్టు కనిపించడం లేదు. అందుకే లోక్‌సభ ఎన్నికల్లో తన విజయావకాశాలను మెరుగుపరుచుకోవాలన్న ఆశతో బిజెపి, ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో ఫిరాయింపులకు పాల్పడేందుకు, మాజీ ప్రత్యర్థులతో పొత్తులు పెట్టుకోవడానికి అత్యంత దారుణమైన రీతిలో, దూకుడుగా ఇడిని దుర్వినియోగపరచడం, ధన బలాన్ని ప్రయోగించడం వంటివి చేస్తోంది. ఇంతకుముందు మహారాష్ట్రలో అది ఈ పని చేసింది. తర్వాత కర్ణాటకలో, ఇప్పుడు బీహార్‌లో అదే పని చేసింది. రాజకీయ లబ్ది కోసం అనేకసార్లు తన అభిప్రాయాలను, విధానాలను మార్చుకోవడంలో అతి చెత్త రికార్డు కలిగి ఉన్న జెడి(యు)తో పొత్తు కలిసింది. ఈసారి బిజెపి మద్దతుతో నితీష్ కుమార్ బీహార్ ముఖ్యమంత్రిగా రికార్డు స్థాయిలో 9వ సారి ప్రమాణం చేశారు. బిజెపిని ఓడించిన ఈ రాష్ట్రాల్లోని ప్రజలు అటువంటి ఊసరవెల్లులకు తగిన గుణపాఠం చెబుతారు.

పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)

2019 డిసెంబరు నుండి, మోడీ ప్రభుత్వం ఈ చట్టం కింద నిబంధనలను రూపొందించలేదు. ఇప్పుడు సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకుని, మతపరమైన భావాలను మరింత రెచ్చగొట్టేందుకు ఈ చట్టాన్ని త్వరగా అమలులోకి తేవడం ద్వారా మత సమీకరణలకు మరింత పదును పెట్టడం ద్వారా ఎన్నికల్లో లబ్దికి ముఖ్యంగా తూర్పు భారతంలో ప్రయోజనం పొందాలని చూస్తోంది.

గవర్నర్ - ఆ పదవికి తగరు

ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వంపై, వరుసగా రాజకీయ దాడులు చేస్తూ, తన తప్పుడు ప్రవర్తనతో కేరళ గవర్నర్ అన్ని హద్దులను దాటేశారు. ఈ క్రమంలో తాజాది రోడ్డుపై ధర్నా చేయడం. శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో విద్యార్థులు చేస్తున్న నిరసన ప్రదర్శనను తీవ్రంగా వ్యతిరేకిస్తూ అవాంఛనీయమైన రీతిలో ధర్నాకు దిగారు. కేంద్ర భద్రతా బలగాలు తనకు రక్షణ కల్పించాలని కోరి, మరీ సంపాదించుకున్నారు. "రాజ్యాంగ యంత్రం కుప్పకూలింది " అంటూ ఆయన చేసిన ప్రకటనలు రాష్ట్ర ప్రభుత్వాన్ని బెదిరించేలా ఉన్నాయి. వీటిని రాష్ట్ర ప్రజలు నిర్ద్వంద్వంగా తిప్పి కొడతారు.

కేంద్ర కమిటీ పిలుపు

1. మోడీ ప్రభుత్వ విధానాలతో పెరుగుతున్న నిరుద్యోగం, ధరల పెరుగుదల, ప్రజల జీవనోపాధులపై దాడి వంటి వాటికి వ్యతిరేకంగా పార్టీ అన్ని రాష్ట్ర శాఖలు పోరాటాలను ఉధృతం చేయాలి.
2. కేరళ పట్ల మోడీ ప్రభుత్వ వివక్షాపూరిత విధానాలకు నిరసనగా, రాష్ట్రాల హక్కులపై, సమాఖ్యవాదంపై దాడులను నిరసిస్తూ ఫిబ్రవరి 8న న్యూఢిల్లీలో కేరళ రాష్ట్ర ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ధర్నాతో పాటే, రాష్ట్రాల్లో అన్ని రాష్ట్ర కమిటీలు నిరసన కార్యక్రమాలు తప్పక నిర్వహించాలి.
3. ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా నిరసన కార్యాచరణ నిర్వహించాలంటూ సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల సంయుక్త వేదిక ఇచ్చిన పిలుపునకు కేంద్ర కమిటీ సంఘీభావాన్ని ప్రకటించింది.
4. ఇవిఎంల పనితీరుపై విస్తృతంగా ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో పోలింగ్ బూత్‌ల్లో - ఓటింగ్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివిపిఎటిల్లో - ఎలక్ట్రానిక్ యూనిట్ల వరుస క్రమాన్ని తిరగదోడాలి. ఓటింగ్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివిప్యాట్‌లను ఒక క్రమంలో ఏర్పాటు చేయాలని పార్టీ దేశవ్యాప్తంగా ప్రచారం చేపట్టనుంది. కంట్రోల్ యూనిట్‌లో నమోదైన ఓట్లతో కనీసం 50శాతం వివిపిఎటిలు సరిపోలాల్సి వుంటుంది.

నిర్మాణరంగంలో సాంకేతికతను జోడించండి

- దసోస్ క్యాబినెట్స్ ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

నిర్మాణరంగానికి ఆధునిక సాంకేతికతను జోడించడం ద్వారా తక్కువ ఖర్చుతోనే సౌకర్యవంతమైన జీవనాన్ని, గృహాలను పొందవచ్చని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డీ శ్రీధర్‌బాబు అన్నారు. ప్రముఖ గ్రానైట్స్ అండ్ క్వార్ట్జ్ సర్ఫేస్‌ల తయారీ, ఎగుమతిదారులు అయిన 'మహి గ్రూప్' తాజా వెంచర్ దసోస్ క్యాబినెట్స్ పేరుతో హైదరాబాద్‌లో హోమ్ ఇంటీరియర్స్ సేవలను ప్రారంభించింది. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రెండోతరం పారిశ్రామికవేత్తలపై ఆశలు, ఆకాంక్షలు, ఒత్తిళ్లు అధికంగా ఉంటాయనీ, వాటిని తట్టుకొని నిలబడగలిగితేనే ఏరంగంలోనైనా విజయం సాధించగలుగుతామని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ) ద్వారా క్షణాల్లో అద్భుతాలు సృష్టించగలుగుతున్నారనీ, ఆ సేవల్ని అన్ని రంగాల్లోనూ వినియోగించుకోవాలని సూచించారు. ఇంటీరియల్ డెకరేషన్‌లో ఏఐ పాత్ర కీలకంగా మారుతుందని చెప్పారు. దసోస్ క్యాబినెట్స్ బ్రాండ్ అంబాసిడర్, సినీ నటుడు నాగచైతన్య మాట్లాడుతూ ఇంటీరియల్ డెకరేషన్‌తో పాటు వంటగది నుంచి లివింగ్ రూం వరకు సకల సౌకర్యాలు కల్పించే దసోస్‌తో భాగస్వామి అయినందుకు సంతోషంగా ఉందన్నారు. వారి వ్యాపారాభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. దసోస్



ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మనోజ్ కశ్యప్ మాట్లాడుతూ రూ. 40 కోట్ల పెట్టుబడితో హైదరాబాద్ తూప్రాన్‌లో తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేశామన్నారు. మాడ్యులర్ ఫర్నిచర్ సొల్యూషన్‌ను జర్మన్ టెక్నాలజీ, సాఫ్ట్‌వేర్, పరికరాలు, యంత్రాల ద్వారా ఉడ్‌వర్క్ క్యాబినెట్స్‌ను తయారుచేసి అందిస్తామని వివరించారు.

వచ్చే పదేండ్లలో ఇంటీరియర్ ఇండస్ట్రీ మార్కెట్‌లో 20 శాతం కంటే బలమైన వృద్ధి రేటును అంచనా వేస్తున్నామని తెలిపారు.

నేడు సీఐటీయూ జాతీయ వర్కింగ్ కమిటీ సమావేశాలు



- మహా ప్రదర్శన, బహిరంగసభ
- హాజరుకానున్న బీవీ రాఘవులు, తపన్‌సేన్
- అరుణారుణమైన నగరం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ) జాతీయ వర్కింగ్ కమిటీ సమావేశాలకు హన్మకొండ నగరం ముస్తాబైంది. ఈ సమావేశాల్లో భాగంగా బుధవారం ఉదయం 11.00 గంటలకు హన్మకొండలోని వేయిస్తంభాల దేవాలయం నుంచి పబ్లిక్ గార్డెన్ వరకు భారీ ర్యాలీని నిర్వహించనున్నారు. ఈ ర్యాలీని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు చుక్క రాములు, పాలడుగు భాస్కర్ ప్రారంభిస్తారు. అనంతరం జరగనున్న బహిరంగసభలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఐటీయూ మాజీ ప్రధాన కార్యదర్శి బీవీ రాఘవులు, సీఐటీయూ అఖిల భారత ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ ప్రసంగించనున్నారు. బహిరంగసభకు సంఘం జిల్లా అధ్యక్షులు టి. ఉప్పలయ్య అధ్యక్షత వహిస్తారు. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు కాజీపేట ఫాతిమానగర్‌లోని బాలవికాసలో వర్కింగ్ కమిటీ సమావేశాలు జరగనున్నాయి. 170 మంది పాల్గొనే ఈ సమావేశాలు దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.హన్మకొండ సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరగనున్న వర్కింగ్ కమిటీ సమావేశాలకు ఆహ్వానసంఘం నేతృత్వంలో ఏర్పడ్డ పలు కమిటీలు అన్ని ఏర్పాట్లు చేశాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తొమ్మిదిన్నర ఏండ్లలో అనుసరిస్తున్న విధానాల మూలంగా కార్మికుల ఇబ్బందులపై ఈ సమావేశాల్లో చర్చించను న్నారు. పార్లమెంటు ఎన్నికలతోపాటు ప్రయివేటీ కరణ, కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించాలని, కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, 4 కార్మిక కోడ్‌లు, ఎంపీ యాక్టు, విద్యుత్ సవరణ చట్టాలను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, స్కీమ్ వర్కర్లను ఉద్యోగులు గా గుర్తిం చడం, రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించడం, ఉపాధి హామీ చట్టాన్ని బలోపేతం చేయడం, ధరల నియంత్రణ తదితర సమస్యల పరిష్కారానికి దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 16న జరిగే సమ్మె విజయవం తానికి ఈ సమావేశాల్లో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించనున్నారు. ఈ సమావేశాల విజయవంతానికి జిల్లావ్యాప్తంగా వాల్‌రైటింగ్‌తో పాటు, లక్ష తోరణాలు ఏర్పాటు చేశారు. 5 వేల పోస్టర్లు, 60 వేల కరపత్రాలతో ప్రచారం చేశారు. కాగా, ఈ సమా వేశాల ఏర్పాట్లకై ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా పింగిళి సంపత్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జూలపల్లి సంపత్‌రావు, ప్రధాన కార్యదర్శి రాగుల రమేశ్, కోశాధికారి టి. ఉప్పలయ్యను నియమించారు.

సీఎంను విమర్శిస్తే సహించేది లేదు

- కేటీఆర్ ప్రవర్తన మార్చుకోవాలి
- ప్రజాసంఘాల జేఏసీ చైర్మెన్, కాంగ్రెస్ నాయకులు గజ్జల కాంతం

నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రజా పాలన అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రిని విమర్శిస్తే సహించేది లేదని ప్రజాసంఘాల జేఏసీ చైర్మెన్, కాంగ్రెస్ నాయకులు గజ్జల కాంతం అన్నారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 50 రోజులు కాకముందే బీఆర్ఎస్ నాయకులు ఉడికిపోతున్నారని, సీఎం రేవంత్‌పై అనవసరపు వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. కేటీఆర్ అధికారం కోల్పోయిన అక్కస్సుతో మతిభ్రమించి మాట్లాడితే తగిన విధంగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. యావత్ తెలంగాణ సమాజం ఏకతాటిపైకి వచ్చి



ఉద్యమించగా.. బలిదానా లకు చలించిన సోనియమ్మ తెలంగాణ ఇచ్చారని అన్నారు. కేటీఆర్ ప్రవర్తన మార్చుకోక పోతే ఆయన ఇంటిని ముట్టడి స్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంతోపాటు గత ప్రభుత్వం చేసిన అవినీతి అక్రమాలను వెలికి తీసి కారకులను కటకటాల్లోకి నెడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు సంజీవ్ నాయక్ తదితరులున్నారు.

నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం అమలు చేయాలి

- సీఎం రేవంత్‌రెడ్డికి సీపీఐ(ఎం) వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోత పథకాన్ని పూర్తిచేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి.సాగర్, రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, ఆర్.వెంకట్రాములు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో వారు సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. 'నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 2014 మే నెలలో జీవో నెంబర్ 69 ద్వారా మంజూరు చేసింది. లక్ష ఎకరాలకు సాగు, ఐదున్నర లక్షల జనాభాకు తాగునీటి కోసం పథకాన్ని డిజైన్ చేశారు.

రూపాయలు 1450.51 కోట్ల అంచనా వేశారు. కృష్ణానది నుండి మొదటి లిఫ్టు బుధపూర్ నుంచి నారాయణపేట కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేశారు. 7.10 టీఎంసీల నీరు తీసుకెళ్లవచ్చును. నాలుగు రిజర్వాయర్లు ప్లాన్ చేశారు.

ఉట్కూరు, జాజాపూర్, జయమ్మ ట్యాంకు, కానుకుర్తి ట్యాంక్ వరకు లిఫ్ట్ చేసి కొడంగల్ నియోజకవర్గంలోని మండలాలకు గ్రావిటీ ద్వారా తీసుకెళ్లడానికి డిజైన్ చేశారు. ఇంత మంచి పథకాన్ని గత టీఆర్ఎస్ ప్రభుత్వం పక్కనబెట్టింది.

ప్రస్తుతం తమరు పరిశీలించి ప్రాజెక్టును చేపట్టగలరు. నారాయణపేట కొడంగల్ ప్రాంత అభివృద్ధికి పథకం ఎంతో తోడ్పడుతుంది. కొడంగల్ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్య వహిస్తున్న తమరు ప్రజల చిరకాల కోరిక నెరవేర్చుతామని ఆశిస్తున్నాం' అని వినతిపత్రంలో పేర్కొన్నారు.

సీఎం రేవంత్‌ను కలిసిన ఫిలిప్ గ్రీన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీఎం రేవంత్ రెడ్డిని మంగళవారం పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో ఆస్ట్రేలియన్ హై కమిషనర్ ఆఫ్ ఇండియా ఫిలిప్ గ్రీన్ ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో మంత్రులు శ్రీధర్ బాబు, కొండా సురేఖ, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు రాష్ట్రంలో విద్య అభివృద్ధి కార్యక్రమాలు, ఎకో టూరిజం విస్తరణకు ఉన్న అవకాశాలు, వ్యవసాయంలో అధునాతన సాంకేతిక విధానాలపై చర్చించారు. హైదరాబాద్ నుంచి ఆస్ట్రేలియాకు నేరుగా కనెక్టివిటీ మెరుగు పడాలని అభిలషించారు.

ఆ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బార్ కౌన్సిల్ సభ్యులు, అపొలో హాస్పిటల్స్ జేఎండీ సంగీత రెడ్డి వేర్వేరుగా కలిశారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య సీఎంను కలిసి రాష్ట్రంలో ప్రజాపాలనను అందిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టో, బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ ప్రకారం కులగణన చేపడతామంటూ రేవంత్ చేసిన ప్రకటనపై హర్షం వ్యక్తం చేశారు. కుల గణనతో బీసీ కులాలు, ఉప కులాలన్నింటికీ ప్రభుత్వ పథకాల్లో సముచిత న్యాయం జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

కోదండరాంపై మాజీ సీఎం కేసీఆర్ కుట్ర

నేడు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు :టీజేఎస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ ఉద్యమ నాయకులు ప్రొఫెసర్ కోదండరాం చట్టసభల్లోకి రాకుండా మాజీ సీఎం కేసీఆర్ కుట్రలు చేస్తున్నారని తెలంగాణ జన సమితి (టీజేఎస్) విమర్శించింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ముందస్తు ప్రణాళికతోనే కోదండరాం ప్రమాణస్వీకారాన్ని వాయిదా వేయించి కోర్టులో కేసు వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన చట్టసభల్లోకి వస్తున్నారంటేనే కేసీఆర్ వణికిపోతున్నారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ అవినీతిని నిలదీస్తారనే భయంతోనే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసి కోదండరాంను ఓడించారని తెలిపారు. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న బీఆర్ఎస్ అంతు తేలుస్తామని హెచ్చరించారు. కేసీఆర్ నీచ రాజకీయాలను వ్యతిరేకిస్తూ బుధవారం టీజేఎస్ కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమకారులు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామికవాదులు రాష్ట్రవ్యాప్తంగా నిరసన తెలపాలని ఆయన పిలుపునిచ్చారు.

రోడ్డు భద్రతపై అవగాహనా కార్యక్రమం



నవతెలంగాణ- సంతోష్ నగర్

సౌత్ ఈస్ట్ జోన్ ఏసీపీ కె. సత్యనారాయణ ఆదేశం మేరకు మంగళవారం యాకుత్‌పురా నియోజకవర్గం సంతోష్ నగర్ డివిజన్ ఐఎస్ సదన్ చౌరస్తాలో మంగళవారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ నరసింహా నాయక్.. వాహనదారులకు పూలమాలలు వేసి, హెల్మెట్ ధరించాలని కోరారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంతోష్ నగర్ ట్రాఫిక్ ఎస్ఐలు సత్యనారాయణ, వెంకటప్ప, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ సబ్ స్టేషన్ పరిధిలో నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈలు శ్రీనివాస్ రెడ్డి, రాములు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తుర్కయంజాల్ సబ్‌స్టేషన్ మెయింటెనెన్స్ కారణంగా కమ్మగూడ, రాగన్నగూడ, తుర్కయంజాల్ మన్నెగూడ గ్రామపంచాయతీ, శోభా నగర్ బ్రాహ్మణపల్లి రోడ్డు గణేష్ నగర్, శ్రీరామ్ నగర్, సూరజ్ నగర్, సూరజ్ నగర్, సిరీ టౌన్షిప్, ప్రముఖ టౌన్షిప్, లక్ష్మీ మెగా టౌన్షిప్ పార్టీ కూడా ఎంఎం కుంట ఈస్ట్ సూరజ్ నగర్, జనప్రియ ఏవీ నగర్ పరిసరాల కాలనీల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. మధ్యాహ్నం 2:30 నిమిషాల నుండి సాయంత్రం 5 గంటల 30 నిమిషాల వరకు ఇంజాపూర్ సబ్‌స్టేషన్ మెయింటెనెన్స్ కారణంగా.. ఇంజాపూర్ గ్రామ పంచాయతీ, సిఆర్పిఎఫ్,ఆపిల్ ఎవెన్యూ ఇందిరమ్మ కాలనీ, పరిసర కాలనీలలో సరఫరాకు అంతరాయం ఉంటుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

క్రమశిక్షణ, అంకిత భావాన్ని క్రీడలు పెంపొందిస్తాయి



● మిథాలీ రాజ్

నవతెలంగాణ -నాగోల్

జీవితంలో విజయానికి అవసరమైన, క్రమశిక్షణ, అంకిత భావం, నిబద్ధతను గల జీవితాన్ని పెంపొందించ డానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని పద్మశ్రీ మిథాలీ రాజు అన్నారు. నాగోలు డివిజన్‌లోని వి స్పోర్ట్స్ అకాడమీలో మంగళవారం నిర్వహించిన 37వ ఆలిండియా జీఎస్ఐ ఇండోర్ గేమ్స్-2024 టోర్నమెంట్స్ ప్రారంభ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజర య్యారు. తర్వాత జీఎస్ఐ అదనపు డైరెక్టర్ జనరల్, రీజి నల్ స్పోర్ట్స్ కౌన్సిల్ అధ్యక్షుడు సిహెచ్ వెంకటేశ్వర అధ్య క్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. క్రీడలు ఆరోగ్యంతో పాటు శారీరక దృఢత్వానికి ఎంతో ఉపయో గపడతాయని అన్నారు. జీఎస్ఐ అదనపు డైరెక్టర్ జనరల్ సి.హెచ్. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ క్రీడలు శారీరక ఆరోగ్యం, మానసిక శ్రేయస్సును పెంపొందించడం తోపాటు మానసిక వికాసాన్ని, సామాజిక ఐక్యతను పెంపొందించడానికి కూడా సహాయపడతాయని అన్నా రు. ఈ నెల 30-31 తేదీలలో రెండు రోజుల పాటు క్యార మ్స్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, చెస్, బ్రిడ్జి 5 విభాగా లలో పోటీలు జరుగనున్నాయని జీఎస్ఐ ప్రజా సంబ ంధాల అధికారి డాక్టర్. మల్లేష్ గంజి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్.పి.సింగ్, ఎస్.ఎన్. మహాపాత్రో, అన్షుమన్ ఆచార్య, కె.వి. మారుతి, ఎం.ఎస్. ప్రవీణ్, డి.డి.జిలు, సంజయ్ చౌదరి, శ్రీనివాసులు, భూటియా, దొర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పాఠశాల భవన నిర్మాణ పనుల పరిశీలన



నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 28వ డివిజన్ ధావుత్ ఖాన్ గూడలో చేపట్టిన ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బిల్డింగ్ నిర్మాణ పనులను మంగళవారం మేయర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగురింత పారిజాత నరసింహా రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తునట్లు తెలిపారు. పేద విద్యార్థులకు విద్యా ప్రమాణాలను మెరుగు పరిచే విధంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. పాఠశాల భవన నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ పరిశీలనలో 20వ డివిజన్ కార్పొరేటర్ పెద్ద బావి సుదర్శన్ రెడ్డి, 23వ డివిజన్ కార్పొరేటర్ రాళ్ల గూడెం సంతోషి శ్రీనివాస్ రెడ్డి, ఇంజనీర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేద్దాం'



నవతెలంగాణ - చైతన్యపురి

మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 5, 6వ తేదీలలో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్రం మాదిగ యూత్ జేఏసీ అధ్యక్షులు నక్క మహేష్ కోరారు. తెలంగాణ జన జాగృతి ఫోరం అధ్యక్షురాలు కోటగిరి ఉషారాణితో కలిసి మంగళవారం వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పార్లమెంట్ సమావేశాలలోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని, మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. హామీని అమలు చేయని పక్షంలో మాదిగల సత్తా చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నరేష్, కటం రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

డ్రయినేజీ పనులు ప్రారంభించిన కార్పొరేటర్



నవతెలంగాణ-హయత్ నగర్

మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ పరిధిలోని సీఎస్ఆర్ కాలనీలో చేపట్టిన నూతన భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి మంగళవారం కాలనీ సంక్షేమ సభ్యులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడతూ డ్రైనేజీ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందు బాటులోకి తీసుకొని రావాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కాలనీలలో మిగిలిపోయిన పనులను దశల వారీగా పూర్తిచేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు సత్తిపండు, శ్రీనివాస్, లింగయ్య, గోపాల్ రెడ్డి, రవీందర్, ఎర్ర ప్రేమ కాలనీ వాసులు, బీజేపీ నాయకులు జయతేజ, ఎల్లారెడ్డి, శ్రీధర్ గౌడ్, కడారి యాదగిరి, పారంద సాయి పాల్గొన్నారు.

'కుష్టు వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి'



నవతెలంగాణ- నాగోల్

కుష్టు వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణా సురేందర్ యాదవ్ అన్నారు. డివిజన్‌లోని సాయి నగర్ రోడ్ నెంబర్ 6బి లో ఉప్పల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కుష్టు వ్యాధి నివారణ అవగాహన కార్యక్రమానికి కార్పొరేటర్ హాజరై మాట్లాడుతూ కుష్టు వ్యాధి లింగ బేధం, వయస్సు తారతమ్యం లేకుండా సోకే ప్రమాదం ఉందన్నారు.చర్మంపై ఏ రకమైన మచ్చలు ఏర్పడినా నిర్లక్ష్యం వహించకుండా.. దగ్గరలోని ఆరోగ్య కేంద్రాలను సంప్రదించి, వైద్యుల సలహాలు, సూచనలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిద్దాల ఐలయ్య, వసపరి మల్లేష్, కొండబత్తుల శ్రీనివాసు, నరేందర్ రెడ్డి, ఓం ప్రకాష్, ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నిర్మూలన అందరీ బాధ్యత

నవతెలంగాణ - చైతన్యపురి

కుష్టు వ్యాధి నిర్మూలన అందరీ బాధ్యత అని రంగారెడ్డి జిల్లా అదనపు వైద్య ఆరోగ్య అధికారిని డాక్టర్ అరుణ అన్నారు. రంగారెడ్డి జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి, రిటైర్డ్ పారమెడికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సరూర్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం కుష్టు వ్యాధి నిర్మూల దినోత్సవ, గాంధీ వర్ధంతి సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సద్గుణ చారి, సత్యనారాయణ ,సుధాకర్ రెడ్డి సులోచన, నరేందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, సుధాకర్, అజాద్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



జలమండలిలో స్వాతంత్ర్య అమరవీరుల దినోత్సవం



నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలిలో స్వాతంత్ర్య అమరవీరుల దినోత్సవం (షహీద్ దివస్) నిర్వహించారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, సీజీఎం (పీ అండ్ ఏ) మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొని దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన అమర వీరుల కోసం 2 నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు.

అనుమానస్పద స్థితిలో వాచ్‌మెన్ మృతి



నవతెలంగాణ-హయత్ నగర్

అనుమానస్పద స్థితిలో వాచ్‌మెన్ మృతి చెందిన ఘటన హయత్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. ఇంచార్జి ఇనిస్పెక్టర్ నిరంజన్ తెలిపిన వివరాల ప్రకారం..నందీపాటి నర్సయ్య(55) స్వస్థలం ఖమ్మం జిల్లా, తిరుమల పాలెం మండలం బచ్చోడ గ్రామం. ఏడాది కిందట బతుకు దెరువు కోసం నగరానికి వలస వచ్చి..అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని మున గానూర్ గ్రామంలో కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటూ ఓ బిల్డర్ వద్ద వాచ్ మెన్ గా పనిచేస్తున్నాడు. రోజు మాదిరిగా అతని భార్య, కూతురు దినసరి కూలికి వెళ్లారు. ఈనెల 29 నుండి ఇంట్లో నర్సయ్య కనిపించక పోవడంతో చుట్టుపక్కల ఎంత వెతికినా కనిపించలేదు. అటుగా వెళ్తున్న వారు స్మశాన వాటిక వద్ద ఓ మృతదేహం కాలిపోయి ఉందనే సమాచారాన్ని హయత్ నగర్ పోలీసులకు అందజేశారు. వెంటనే ఘటనా స్థలానికి ఎల్బీనగర్ జోన్ డీసీపీ ప్రవీణ్ కుమార్, వనస్థలిపురం ఏసీపీ భీమ్ రెడ్డి లు చేరుకొని పరిశీలిం చారు. తర్వాత మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు డీసీపీ వెల్లడించారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి



నవతెలంగాణ - చైతన్యపురి

కారు ఢీ కొని ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన చైతన్య పురి పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. ఇనిస్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం..నాగోల్ సాయి నగర్‌లోని అంజన అపార్ట్మెంట్లో నివాసముండే లింగరాజు(25) ఓ రెస్టారెంట్లో వెయిటర్‌గా పనిచేస్తున్నాడు. విధులు ముగించుకొని ఇంటికి తిరిగి వెళ్లే క్రమంలో ఓ కారు నాగోల్ చౌరస్తాలో ఢీ కొనడంతో లింగరాజు అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని లింగరాజుని హుటాహుటిన హాస్పిటల్‌కు తరలించారు. తలకు పెద్ద గాయం కావడం వలన స్పాట్‌లోని మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

తాగునీటి సమస్యలేని వార్డుగా తీర్చిదిద్దుతా



● కౌన్సిలర్ కరాడి శ్రీలత అనిల్ కుమార్

నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఉమర్ ఖాన్ గూడను తాగునీటి సమస్యలేని వార్డుగా తీర్చిదిద్దుతానని కౌన్సిలర్ కరాడి శ్రీలత అనిల్ కుమార్ అన్నారు. మిషన్ భగీరథ అధికారులతో మంగళవారం తాగునీటి సమస్య పరిష్కారం కోసం చర్చించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ గతంలో పాలకులు చేసిన పొరపాట్ల వలన కొన్ని కాలనీలలో తాగు నీటి సమస్య నెలకొందన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో చర్చలు జరిపినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ సూపరిటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ నరసింహులు గౌడ్, డిప్యూటీ ఇంజనీర్ ప్రియాంక, అసిస్టెంట్ ఇంజనీర్ పావని తదితరులు పాల్గొన్నారు.

మార్చిలో వేదాంత జ్ఞాన సభలు



నవతెలంగాణ -నాగోల్

98వ శ్రీ సనాతన వేదాంత జ్ఞాన సభలు మార్చి 25, 26, 27 తేదీలలో హైదరాబాదులోని ఎస్‌పిఆర్ కన్వెన్షన్‌లో నిర్వహిస్తున్నట్లు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాక అధ్యక్షుడు, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస గుప్తా తెలిపారు. నాగోల్‌లోని ఉప్పల శ్రీనివాస్ గుప్త క్యాంప్ కార్యాలయంలో శ్రీనివాస గుప్తా ఆధ్వర్యంలో మంగళవారం వ్యాసా శ్రమ గురుపరంపర స్వాములకు ఘన స్వాగతం పలికి, పూలమాలతో సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో దయాకర్ గుప్త, పాండు గుప్తా, సారపు లక్ష్మణ్ గుప్తా, ప్రకాష్ గుప్తా, శివ కుమార్ గుప్త, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ స్టేట్ విభాగం నాయకులు, కార్యవర్గ సభ్యులు, ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వరద నీటి కాల్వ లెవెల్స్ పరిశీలన

నవతెలంగాణ- హయత్‌నగర్

హయత్ నగర్ డివిజన్‌లోని వీరభద్ర కాలనీ, వర్ధయా కాలనీ మీదుగా హయత్ నగర్ జాతీయ రహదారి నుండి నిర్మించనున్న వరద నీటి కాల్వ లెవెల్స్‌ను కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి మంగళవారం అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంటనే పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్పొరేటర్ వెంట ఏఈ చంద్ర శేఖర్, వర్క్ ఇనిస్పెక్టర్ సురేష్, బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, నాయకులు ఎర్రవెలి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి



● ప్రొఫెసర్ కోదండరామ్

నవతెలంగాణ - చైతన్యపురి

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. చైతన్య పురిలోని సాయి నగర్ సీనియర్ సిటిజన్ సేవా సమితి భవనంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసో సియేషన్ అధ్యక్షుడు ఎం.భరత్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళ వారం డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్య క్రమానికి ప్రొఫెసర్, ఎమ్మెల్సీ కోదండరామ్ ముఖ్య అతిథిగా హాజరై ముందుగా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కమీషన్ల కోసం కక్కుర్తి పడి ప్రాజెక్టులను నిర్మించడం జరిగిందని తెలిపారు. ఇంకా ప్రతి శాఖలో జీవోల పేరుతో ఉద్యోగాలను తొలగించారు కానీ ప్రమోషన్లు లేకపోవడం, కొత్త నియామకాలు చేపట్టకపోవడం బాధాకరమైన విషయమని అన్నారు. జీఎస్టీ వచ్చిన తర్వాత పేద ప్రజల సమస్యలు విపరీతంగా పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వినయ్ కుమార్, కోశాధికారి ప్రసాదరావు, మదన్ మోహన్ రావు, బాల్ రాములు, కృష్ణ మూర్తి, ఓమ్ ప్రకాష్, సంజీవ్ రెడ్డి, మోహన్ సింగ్, వెంకటేశ్వర్లు, రాఘవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



● సీఐటీయూ నాయకులు

నవతెలంగాణ-హయత్ నగర్

ఫిబ్రవరి 16న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చంద్రమోహన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కీసర నర్సిరెడ్డిలు కోరారు. ఆటోనగర్‌లో నందగిరి ఆంజ నేయులు అధ్యక్షతన మంగళవారం సంతకాలు సేకరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అవలంబిస్తున్న కార్పొరేట్, మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతి ఘటనకు పూనుకోవాలని కార్మికులకు పిలు పునిచ్చారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేండ్లు పూర్తైనా రైతాంగ, కార్మిక సంఘాలు, ప్రజా సమస్యలను పరిష్కరించలేదని మండిపడ్డారు. భారత్ వెలిగిపోతుంది అచ్చే దిన్ ఆయేగా, విశ్వ గురువు ఆత్మ నిర్భర్ భారత్, మేకిన్ ఇండియా వంటి మోసపూరిత నినా దాలు ఇచ్చినా పేదలకు ఏమీ ఒరగలేదని అన్నారు. 2014లో స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతులు పండించిన పంటకు ఎంఎస్‌పి మినిమం సపోర్ట్ ప్రైస్ చెల్లిస్తామన్న హామీని బీజేపీ ప్రభుత్వం నిల బెట్టుకోలేదన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర, పెట్టుబడుల మీద 50 శాతం ఉండేలా చట్టబద్ధత కల్పిస్తా మని కూడా హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అనేక సంవత్స రాలుగా ఉన్న హక్కులను కాలరాస్తూ లేబర్ కోడులను తీసుకొచ్చి.. కార్మికులను కార్పొరేట్ శక్తులకు బానిసలుగా చేసే విధానాన్ని తీసుకొచ్చిందని మండిపడ్డారు. కార్మిక వర్గం ఐక్య పోరాటాలు నిర్వహించడం ద్వారానే వీటన్నింటినీ ఎదుర్కొగలుగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్, లింగం, చంద్రశేఖర్, లక్ష్మయ్య, నరసింహ, లింగస్వామి, వీరయ్య పాల్గొన్నారు.

పలు చోట్ల మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాలు



నవతెలంగాణ- నాగోల్

మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా నాగోల్ చౌరస్తాలో మంగళవారం కార్పొరేటర్ చింతల అరుణా సురేందర్ యాదవ్ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సిద్దాల ఐలయ్య, వస్పారి మల్లేష్, కొండ బత్తుల శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, అమర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- నాగోల్





మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని నాగోల్ చౌరస్తాలోని గాంధీ విగ్రహానికి మంగళవారం ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జక్కిడి పభాకర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాగోల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మంజుల రెడ్డి, మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షులు సత్యనారాయణ, ఉపా ధ్యక్షులు పుల్లయ్య, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కళ్లెం నరసింహారెడ్డి, నాగోల్ డివిజన్ సీనియర్ నాయకులు భాస్కర్, చెరుకు చిరంజీవి, ముసుకు లోకేష్, బాషా, సంజీవ రెడ్డి, భూపాల్ రెడ్డి, వంశీ పాల్గొన్నారు.

నవతెలంగాణ - చైతన్యపురి



మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆర్కేపురం డివి జన్‌లో గాంధీ విగ్రహానికి పూలమాలల వేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్య క్షులు పెండ్యాల నగేష్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్ద గోని వెంకటేష్ గౌడ్, నాయకులు శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, లింగస్వామి గౌడ్, శ్రీనివాస్, శ్రీధర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ - చైతన్యపురి



మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని ఆర్కేపురం డివిజన్ వాసవి కాలనీ ఆధ్యాత్మిక కేంద్రంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం వాసవీ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గౌరీశెట్టి చంద్ర శేఖర్ గుప్తా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అయిత అంజయ్య, కోశాధికారి కృష్ణయ్య, కృష్ణ మూర్తి, చిలుక ఉపేందర్ రెడ్డి, శ్రీనివాస్, శుభకర్, రామ్ కిషన్, సుబ్బా రావు, శ్రీధర్, రామస్వామి, బసవ రత్నం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - సంతోష్ నగర్



మలక్‌పేట్ నియోజకవర్గం సైదాబాద్ డివిజన్ పరిధి లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి మంగళవారం స్థానిక నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సుభాస్ చంద్రబోస్, మాజీ కార్పొ రేటర్ సహదేవ యాదవ్, కార్పొరేటర్ కొత్త కాపు అరుణా రవీందర్ రెడ్డి, బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షులు సంరెడ్డి సురేందర్ రెడ్డి, కన్వీనర్ నిరంజన్ యాదవ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ - సంతోష్ నగర్



ఓల్డ్ మలక్‌పేట్ డివిజన్ మాజీ అధ్యక్షులు కొమిరెల్లి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మహాత్మా గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ కాంగ్రెస్ ఓబీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ చౌకి రవికుమార్ పటేల్, గ్రేటర్ కాంగ్రెస్ నాయకులు రాజేందర్ యాదవ్, నర్సింగ్ రావు, మలక్‌పేట్ రేవంత్ రెడ్డి అభిమాన సంఘం అధ్యక్షులు మహ్మద్ గౌస్ ఉద్దీన్, విజయలక్ష్మి కృపాకర్ రెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'అభ్యుదయ రచయితల సంఘం ఉపాధ్యక్షుడిగా గుర్రం రామ్మోహన్ రెడ్డి'



నవతెలంగాణ-హిమాయత్ నగర్

అభ్యుదయ రచయితల సంఘం ఉపాధ్యక్షుడిగా గుర్రం రామ్మోహన్ రెడ్డి ఎన్నికయ్యారు. మీడియా సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా గుర్రం రామ్మోహ న్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై సృజనాత్మక సాహిత్యం మరింతగా రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రజా సమస్యలపై సాహిత్యంతో పాటలు రాయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత సమకాలీన సమాజంలో బూతు సాహిత్యం, సాహిత్య విలువలు లేని సాహిత్యం, మానవ విలువలు లేని సాహిత్యం సమాజంపై రుద్దబడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో సబండ వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలు, పలు అంశాలపై నూతన సాహిత్యం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని రామ్మోహన్ రెడ్డి అన్నారు.

సమస్త విశ్వానికి సందేశం ప్రబోధించిన జాతిపిత మహాత్మా గాంధీ



నవతెలంగాణ-ముషీరాబాద్

అహింసా సత్యాగ్రహాలే ఆయుధాలుగా అఖండ భారతావనికి స్వేచ్ఛ స్వాతంత్రాలు ప్రసాదించిన మహానాయకుడు సమస్త విశ్వానికి సందేశం ప్రబో ధించిన మన జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా బాపూజీ నగర్‌లో బాపు విగ్రహానికి పూలమాల వేసి ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఘననివాళులర్పించారు. బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జయ సింహ, సీనియర్ నాయకులు కాడబోయిన బాబురావు, టెంట్ హౌస్ సీను, శివ ముదిరాజ్, ఎయిర్టెల్ రాజు, బిక్షపతి యాదవ్, సదా ముదిరాజ్, వెంకటేష్, భాస్కర్, గోవింద్, సహదేవ్, గోరకనాథ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట:

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. మంగళవారం గోల్నాక డివిజన్ పరిధిలోని కాంఘర్ నగర్‌లో అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి, కాంఘర్ నగర్‌లో రూ.9 లక్షల నిధులతో చేపట్టనున్న నూతన డ్రైనేజీ పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ బస్తీలో పాదయాత్ర నిర్వహించి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు కోరినట్లు కమ్యూనిటీ హాల్ మరమ్మత్తు పనులు, కొత్త బోర్ ఏర్పాటు, బోర్ల మరమ్మత్తులు చేయిస్తానని ప్రజలకు తెలిపారు. బస్తీలో ఎత్తుగా పెరిగిపోయిన చెట్టు కొమ్మలను వెంటనే తొలగించాలని, వీధి దీపాలను ఏర్పాటు చేయాలని, డ్రైనేజీ పనులు పూర్తి కాగానే దానిపై రోడ్డు వేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి తనకు పంపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్ గౌడ్, సంతోష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

సదరన్ ట్రావెల్స్‌లో హాలిడే మార్ట్ 2024



నవతెలంగాణ-మెహిదీపట్నం

దేశీయ టూరిజం రంగంలో ప్రఖ్యాతి గాంచిన సంస్థలలో ఒకటైన సదరన్ ట్రావెల్స్ తన వినియోగదారుల కోసం అతిపెద్ద డిస్కౌంట్ సేల్ "హాలిడే మార్ట్ 2024" ను తీసుకోవచ్చింది. ఈ సందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణమోహన్ మాట్లాడుతూ ఫిబ్రవరి 2 నుండి అందుబాటులోకి రానున్న ఈ హాలిడే మార్ట్ సందర్భంగా సదరన్ ట్రావెల్స్ అంతర్జాతీయ, దేశీయ యాత్రలపై భారీ డిస్కౌంట్, అద్భుతమైన బహుమతులను అందిస్తుందని తెలిపారు. తమ యాత్ర బుకింగ్‌లపై ప్రతి బుకింగ్‌కు ఒక వెండి నాణెం, రూ.40వేల వరకు నగదు డిస్కౌంట్‌గా ఇస్తుందని తెలిపారు. అంతర్జాతీయ యాత్రలు బుక్ చేసినట్లయితే ఒక దేశీయ యాత్రను ఉచితంగా ఇస్తున్నట్లు అలాగే ఏదైనా యూరప్ యాత్ర బుకింగ్ పై ఉచిత అయోధ్య యాత్రను అందిస్తున్నామని ఆయన తెలిపారు. గత సంవత్సర హాలిడే మార్ట్‌కు వచ్చిన అద్భుతమైన స్పందనను చూసిన తర్వాత తమ సంస్థ దేశ, అంతర్జాతీయ యాత్రల ధరను తగ్గించిందని ఈ సంవత్సరము వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వినియోగదారులు మరింత సమాచారం గురించి దేశవ్యాప్తంగా వివిధ నగరాలలో ఉన్నటువంటి తమ కార్యాలయాలను సందర్శించి తగు సమాచారం పొందగలరని ఆయన సూచించారు.

సికింద్రాబాద్ పార్లమెంట్‌లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి




- మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు

నవతెలంగాణ-ముషీరాబాద్

సికింద్రాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు తెలిపారు. మంగళవారం ముషీరాబాద్ నియోజకవర్గంలోని రామ్ నగర్ వీఎస్టి ఫంక్షన్ హాల్‌లో జిల్లా అధ్యక్షురాలు పుస్తకాల కవిత ఉషశ్రీ అధ్యక్షతన సికింద్రాబాద్ పార్లమెంట్ మహిళా కాంగ్రెస్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు హాజరై మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ మహిళలు ఏకమై కలిసికట్టుగా పనిచేస్తూ కాంగ్రెస్‌ని విజయతీరాలకు తీసుకెళ్లాలన్నారు. పార్టీ అధిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చినా కలిసికట్టుగా పని చేయాలని కోరారు. డివిజన్‌లో వారీగా మహిళా కమిటీలు పూర్తిస్థాయిలో వేయాలన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలలో మహిళలకు పెద్దపీట వేస్తుందన్నారు. ఎలక్షన్‌కు నోటిఫికేషన్ త్వరలోనే వస్తుంది రాబోయే పార్లమెంట్ ఎలక్షన్లలో మన కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకునే విధంగా మహిళా కాంగ్రెస్ ముందు వరసలో ఉండాలని మహిళలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే విజయరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ నీలం పద్మ, స్టేట్ జనరల్ సెక్రెటరీ అధిత స్వప్న, సెక్రెటరీ రమాదేవి, బంగారు పద్మ జూబ్లీహిల్స్ మహిళా అధ్యక్షురాలు లావణ్య, మణిమాల తదితర మహిళా నాయకులు పాల్గొన్నారు.

సారస్వత పరిషత్తు ధర్మనిధి పురస్కారాల ప్రదానం



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

80 సంవత్సరాల చరిత్రలో భాష, సాహిత్య వికాస సేవయే పరమావధిగా సారస్వత పరిషత్తు కృషిని కొనసాగిస్తున్నదని పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అన్నారు. మంగళవారం పరిషత్ లోని డాక్టర్ దేవులపల్లి రామానుజ రావు కళా మందిరంలో జరిగిన ధర్మనిధి సాహిత్య పురస్కార ప్రదానోత్సవం లో ఆయన అధ్యక్షోపన్యాసం చేస్తూ సాహిత్య సేవలో దశాబ్దాలుగా కృషిని కొనసాగిస్తున్న సాహితీమూర్తులను సముచిత రీతిలో సత్కరిస్తూనే మరోవైపు ఈ తరానికి సృజనాత్మక సాహిత్య అధ్యయన శిబిరాలు నిర్వహిస్తూ రచనా నైపుణ్యాలు పెంపొందిస్తున్నట్లు తెలిపారు. శాసనమండలి పూర్వ సభ్యుడు ఎం.రామచంద్రరావు విశిష్ట అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పరిషత్తు నిర్వహిస్తున్న పురస్కారాలు కవి, రచయితలకు ప్రోత్సాహం కలిగిస్తాయని తెలిపారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య స్వాగతో పన్యాసం చేస్తూ ఇటీవల నిర్వహించిన బాలసాహిత్య సమ్మేళనం, యువరచయిత్రుల సమ్మేళనానికి విశేషమైన స్పందన లభిం చిందని తెలిపారు. బూర్గుల రంగనాథరావు పురస్కారాన్ని కోటం చంద్రశేఖర్‌కు, పద్మ భూషణ్ డాక్టర్ కె. అంజిరెడ్డి పురస్కారాన్ని చంద్రశేఖర్ ఆజాద్‌కు, డాక్టర్ తిరుమల శ్రీని వాసాచార్య పురస్కారాన్ని ఎం.నారాయణ శర్మకు, తిరుమల స్వరాజ్యలక్ష్మి పురస్కారాన్ని సమ్మెట ఉమాదేవికి, ఆచార్య మడుపు కులశేఖర రావు పురస్కారాన్ని దాస్యం సేనా ధిపతికి, డాక్టర్ బి.ఎస్.శాస్త్రి పురస్కారాన్ని శ్రీరామోజు హరగోపాల్, నారపరాజు రాఘవ సీత పురస్కారాన్ని డాక్టర్ ఎన్. అనంతలక్ష్మికి, డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి పురస్కారాన్ని డాక్టర్ బెల్లి యాదయ్యలకు ప్రదానం చేశారు. పురస్కారం కింద రూ.5000 నగదు, జ్ఞాపిక, శాలువాతో సత్కరించారు. పరిషత్తు కోశాధికారి మంత్రి రామారావు ప్రసంగించారు.

టీమ్రిస్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

- రాష్ట్ర ఉపాధ్యక్షులు శైలజ
- టీఎస్‌యూటీఎఫ్ టీమ్రిస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ (టీమ్రిస్) ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్, టీమ్రిస్ వింగ్ రాష్ట్ర ఉపాధ్యక్షు రాలు కె. శైలజ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. సోమవారం జల్‌పల్లి అబ్బాస్‌బాగ్ కాలనీలోని టీఎంఆర్ఈఐఎస్ చార్మినార్ బాయ్స్-2 పాఠశాలలో టీఎస్‌యూటీఎఫ్-టీమ్రిస్ వింగ్ క్యాలెండర్ ను పాఠశాల ప్రిన్సి పాల్ డాక్టర్. వి. యాదయ్య, ఇతర సభ్యులతో కలిసి ఆమె ఆవిష్కరించారు. సమావేశంలో ఉపాధ్యాయుల సమస్యలపై చర్చించారు. అనంతరం శైలజ మాట్లాడుతూ ఉపాధ్యాయుల ప్రమోషన్లు, 317 జీవో కోర్టు కేసుల పరిష్కారం, ఉపాధ్యాయుల జీతాలు నెల మొదటి వారంలో వచ్చేలా చూడటంతో పాటు గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో టీఎస్‌యూటీఎఫ్ ఎప్పుడూ తోడుగా నిలుస్తుందని గుర్తుచేశారు. ఈ సమావేశంలో టీఎస్‌యూటీఎఫ్ క్రియాశీల సభ్యులు మల్లేశ్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

హెల్మెట్ వస్తువు కాదు ప్రాణాన్ని కాపాడే ఆయుధం

- సెల్‌కు స్క్రీన్ గార్డ్ వేస్తాం.. హెల్మెట్ మాత్రం ధరించం
- డ్రంకెన్ డ్రైవ్ చేసి జైలుపాలు కావద్దు
- ఏసీపీ జీ.శంకర్ రాజు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రతి ఒక్క వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ట్రెనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ జీ.శంకర్ రాజు తెలిపారు. జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా మంగళవారం తెలంగాణ నెహ్రూయువ కేంద్ర సంగతం, తెలంగాణ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ నేతృత్వంలో మెహదీపట్నంలోని జీ.పుల్లారెడ్డి కాలేజీ ఆఫ్ ఫార్మసీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏసీపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడారు. ప్రతి ఒక్కరు వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. వాహనం వెనుక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాలని తెలిపారు. హెల్మెట్ మీ ప్రాణాలను కాపాడే ఆయుధమని వివరించారు. సెల్ ఫోన్ పగలకుండ స్క్రీన్ గార్డ్, పౌచలు వేయిస్తాం కానీ బైక్ నడిపేటప్పుడు మాత్రం తలా పగలకుండా హెల్మెట్ ధరించమన్నారు. సెల్ ఫోన్‌కున్న విలువ కూడా మన తలకు లేదా అని ప్రశ్నించారు. 2023 సంవత్సరంలో హెల్మెట్ లేకుండా వాహనం నడిపిన సుమారు 500 మందికి బేగంపేట శిక్షణా కేంద్రంలో కౌన్సిలింగ్ ఇచ్చామన్నారు. చాలా మంది యువత అతి వేగంతో వాహనాలు నడుపుతూ ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారని, అతి వేగం థ్రిల్ ఇస్తుంది కానీ అది జీవితాన్ని చంపుతుందన్నారు. మైనర్ల కు వాహనాలు ఇవొద్దన్నారు. అధిక సంఖ్యలో యువత మద్యానికి అలవాటపడి వారి అమూల్యమైన భవిష్యతును కోల్పోతున్నారని వివరించారు. మద్యం మత్తులో వాహనం నడిపిస్తే జైలు శిక్షలతోపాటు జరిమానా పడుతుందన్నారు. కార్యక్రమం అనంతరం పుల్లా రెడ్డి కళాశాల నుండి మెహదీపట్నం రైతు బజార్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది విద్యార్థులతో పాటు కళాశాల ప్రిన్సిపాల్ మాధవరెడ్డి, కోఆర్డినేటర్స్ గౌహర్ సుల్తానా, వీఠం, అర్చన రెడ్డి, నసీబ్ బాషాతో పాటు రవి కుమార్, ఇన్‌స్పెక్టర్ వి.రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

'ఫ్యామిలీ పెన్షన్‌ను 30 శాతానికి పెంచాలి'

- జనరల్ ఇన్సూరెన్స్ రిటైర్స్ అసోసియేషన్ (గిరా) ఉప ప్రధాన కార్యదర్శి వై.సుధాకర్ రావు



నవతెలంగాణ-హిమాయత్ నగర్

రిటైర్డ్ బీమా ఉద్యోగులకు ఫ్యామిలీ పెన్షన్‌ను 15 శాతం నుంచి 30 శాతానికి పెంచాలని జనరల్ ఇన్సూరెన్స్ రిటైర్స్ అసోసియేషన్ (గిరా) ఉప ప్రధాన కార్యదర్శి వై.సుధాకర్ రావు డిమాండ్ చేశారు.అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలో భాగంగా మంగళవారం బషీరాబాగ్‌లోని యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ కార్యాలయం ఎదుట అనేక మంది పెన్షనర్స్ తమ సమస్యలపై ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవి విరమణ చేసిన ఉద్యోగులకు మెడికల్ క్లెయిమ్ పెన్షన్ లో నెలకు కొంత తీసుకోవాలని, ఉద్యోగులకు జీత భత్యాలు పెరిగినప్పుడు పెన్షన్ ను పెంచాలని, కొత్త పద్ధతిలో పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పద్ధతిలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఇస్తున్న ఫ్యామిలీ పెన్షన్ ను 15 శాతం నుంచి 30 శాతంకు పెంచాలని, యునైటెడ్, ఓరియంటల్, నేషనల్ బీమా కంపెనీలను విలీనం చేస్తూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ఆమోదించిన బిల్లును పటిష్టంగా అమలు చేయాలని, గత రెండు దశాబ్దాలుగా బీమా కంపెనీలలో ఉద్యోగాల భర్తీ లేనందున వెంటనే ఉద్యోగాల భర్తీని పూర్తి చేయాలని ఆయన కోరారు.అనంతరం ఏఐటీయుసీ రాష్ట్ర సీనియర్ నాయకులు వి.ఎస్.బోస్ మాట్లాడుతూ బ్యాంకులను బలోపేతం చేసేందుకు విలీనం చేస్తున్నామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం బీమా కంపెనీలను ఎందుకు విలీనం చేయడం లేదని ప్రశ్నించారు. ఉద్యోగులపై జీఎస్టీ భారాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో అసోసియేషన్ అధ్యక్షులు జనార్ధన్, కార్యానిర్వాహక అధ్యక్షులు ఎల్.నాగరాజు, పివి. రవి, కోశాధికారి నంగు రాజేందర్, నాయకులు శివాజీ, బల్వంత్ రెడ్డి, సురేష్, కృష్ణమూర్తి, శివశంకర్, నళిని, ఎస్.వి.పద్మావతి, పద్మశ్రీ, శారద తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. నియోజకవర్గంలోని రాంనగర్ డివిజన్‌లో హరి నగర్ అబ్బాసాయ అపార్టుమెంట్ దగ్గర రూ.85 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు, సాగర్‌లాల్ హాస్పిటల్ దగ్గర కోటి 20 లక్షల వేలతో సీసీ రోడ్డు పనులను, కవాడిగూడ డివిజన్ దోమలగూడ తాళ్లబస్తీలో రూ.7 లక్షల వ్యయంతో డ్రైనేజీ పనులు, సాధురం హాస్పిటల్ దగ్గర రూ.7 లక్షల వ్యయంతో మంచినీటీ పైపులైన్ పనులను స్థానిక కార్పొరేటర్‌లు రవి చారి రచన శ్రీ తో కలిసి ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో అత్యధిక వ్యవస్థ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని త్వరలో పూర్తి చేసే ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముఠా జై సింహ సీనియర్ బీఆర్ఎస్ నాయకులు శంకర్ ముదిరాజ్, కార్యదర్శి దామోదర్ రెడ్డి, ముదిగొండ మురళి, ఎర్రం శేఖర్, కేశవపురం అరుణ్, డేవిడ్ రాజ్, కొండమడుగు మధు, కోకా నవీన్, రజనీకాంత్, నీలాదేవి, విజయ్ కిరణ్, జీహెచ్ఎంసీ డిఈ గీత ,కార్యదర్శి సాయి కృష్ణ, సీనియర్ నాయకులు ఎస్ యాదగిరి, రామచందర్, కల్వ గోపి, రాజశేఖర్ గౌడ్, రాజేష్, ప్రభాకర్, పాస్పోర్ట్ శీను, లడ్డు, రఫిక్ బాయ్, మధు, లక్ష్మీనారాయణ, మాధవి, రూప, మంజుల, సుశీల, డీజీఎం కార్తీక్ రెడ్డి, ఏ ఈ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.



అంబర్ పేట నియోజకవర్గం పరిధిలోని గాంధీ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో నాయకులు ఎడెల్లి భాను ప్రకాష్ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు, సత్యనారాయణ ఎడెల్లి, రాష్ట్ర కార్యదర్శి దశరత్, కిరణ్ కుమార్, ఓ.వెంకటేష్ బిక్షపతి చారి, నరసింహ గౌడ్, తదితరులు

నవతెలంగాణ-అంబర్‌పేట

'సంత్ రావిదాస్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి'

- మాదిగ, మాదిగ ఉపకులాల ఫెడరేషన్ చైర్మెన్ డాక్టర్ చీమ శ్రీనివాస్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఫిబ్రవరి 24న గురురవిదాస్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని మాదిగ, మాదిగ ఉపకులాల ఫెడరేషన్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాదిగ, మాదిగ ఉపకులాల ఫెడరేషన్ చైర్మెన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ మాదిగ, మాదిగ ఉపకులాలు వివిధ సంఘాలన్ని కలిసి 'మాదిగ, మాదిగ ఉపకులాల ఫెడరేషన్'గా ఏర్పడిందని పేర్కొన్నారు.ఫెడరేషన్ చైర్మెన్ గా డాక్టర్ చీమ శ్రీనివాస్, కన్వీనర్ గా ఓరుగంటి ఆనంద్, సలహాదారులుగా ఆరెపల్లి రాజేందర్, అధికార ప్రతినిధి పి.వీరస్వామి, గౌరవ చైర్మెన్ డా.రాజమౌళి, వైస్ చైర్మెన్‌గా గడ్డం యాదయ్య, పవన్ కుమార్, కొమ్ము ప్రవీణ్, పశుపతి, కో-కన్వీనర్ జన్ను భాస్కర్, గంధం రాములు, శివకుమార్, దేవదానం, నర్సయ్య తదితరులను ఎన్నుకున్నారని, మాదిగ, మాదిగ ఉపకులాల ఆత్మగౌరవం, అవకాశాలు, సంక్షేమం కోసమే ఈ ఫెడరేషన్ ఏర్పాటు చేశామన్నారు.గత 10 సంవత్సరాల్లో మాజీ సీఎం కేసీఆర్ మాదిగలను అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించకుండా అణగదొక్కారని ఆరోపించారు. మోడీ పార్లమెంట్ లో వెంటనే వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 2 పార్లమెంట్ స్థానాలను మాదిగలకు అన్ని రాజకీ య పార్టీలు కేటాయించాలని, మాదిగ, మాదిగ ఉపకులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, లిడ్ క్యాప్ భూములను లిడ్ క్యాప్ కార్పొరేషన్‌కు కేటాయించాలని తీర్మానాలు చేశామని ఆయన తెలిపారు.

విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి జాతీయ విద్యావిధానం తోడ్పాటు



నవతెలంగాణ-అంబర్‌పేట:

విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి జాతీయ విద్యావిధానం ఎంతో తోడ్పడుతుందని, దీన్ని విజయవంతంగా అమలు చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పలువురు వక్తలు పేర్కొన్నారు. తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ అండ్ పీజీ కళాశాల షాద్ నగర్ ఆధ్వర్యంలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ సహకారంతో 'జాతీయ విద్యా విధానం-2020' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీలోని ఐపీఈ హాల్ ప్రారంభమైంది. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అదనపు కార్యదర్శి మాదవి దేవి, ఐపీఈ మాజీ డైరెక్టర్, సీనియర్ ప్రొఫెసర్ ఆర్.కె.మిశ్రా, ఐసీఎఆర్ మాజీ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎ.డి.దివాన్, రిటైర్డ్ డీన్ ప్రొఫెసర్ ఎం.ఎల్. సాయికుమార్, ప్రొఫెసర్ ప్యాట్రిక్స్ ఆంటోనీ, సీనియర్ ప్రొఫెసర్ శ్రీనివాస మూర్తి, ఐసీఎస్ఎస్ఆర్ గౌరవ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.సుధాకర్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ ఓఎస్ హరిత, మహిళ కళాశాల ప్రిన్సిపల్, కన్వీనర్ డాక్టర్ ఎ. నీతా పోలే తదితరులు పాల్గొని ప్రసంగించారు. జాతీయ విద్యా విధానం -2020 యొక్క ప్రాముఖ్యతను వివరించారు. జాతీయ విద్యావిధానం అమలు చేస్తే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధితో పాటు ఉజ్వలమైన భవిష్యత్ ఉంటుందన్నారు. ఈ విద్యావిధానాన్ని సమర్థవంతంగా అమలు చేసే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.

బీసీ, ఎంబీసీ సంక్షేమానికి కేంద్రం రూ.2లక్షల కోట్లు కేటాయించాలి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

2024-25 సంవత్సర కేంద్ర బడ్జెట్‌లో బీసీ, ఎంబీసీల సంక్షేమానికి రూ. 2లక్షల కోట్లు కేటాయించాలని ఎంపీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఆయన మాట్లాడు తూ.. రూ. 2లక్షల కోట్లు కేటాయించాలని హైదరాబాద్ నుండి భారత ప్రధాన మంత్రి మోడీకి, కేంద్ర ఆర్థిక మంత్రి, కేంద్ర సామాజిక, న్యాయ శాఖమంత్రికి బహిరంగ లేఖను మెయిల్ ద్వారా వినతి పత్రాన్ని పంపించినట్లు తెలిపారు. దేశ జనాభాలో 52 శాతం పైగా బీసీలు, ఎంబీసీలు ఉన్నప్పటికి ఉద్యోగ నియామకాల్లో ఎస్సీ, ఎస్టీ లాగా జనాభా ప్రకారం ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని విజ్ఞప్తి చేసామన్నారు.

గాంధీజీ సేవలు చిరస్మరణీయం





నవతెలంగాణ-అంబర్‌పేట

జాతిపిత మహత్మ గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా అంబర్‌పేట గాంధీ బొమ్మ వద్ద గాంధీ విగ్రహనికి అంబర్‌పేట కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ పి.జ్ఞానేశ్వర్ గౌడ్, పి.నారాయణ స్వామి, సీనియర్ నాయకులు ఆర్.లక్ష్మణ్ యాదవ్, జి.లక్ష్మణ్ గౌడ్, ఎస్ శ్రీకంత్ గౌడ్, గడ్డం శ్రీధర్ గౌడ్, పి.రాంమోహన్ రావు, కుంకుమ రాజు, ఎడెల్లి ప్రభాకర్, చెంగలి సుధాకర్, గడ్డం కృష్ణ, డి కిశోరె, సునిత రెడ్డి, లావణ్య, సునీల్ గౌడ్, రాజ కిరణ్, మాహేందర్, మణికాంత్ గౌడ్ ,శ్రీనివాస రెడ్డి ,యాదయ్య ,ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

'అహింస, సత్యాగ్రహాలే ఆయుధాలు'

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

జాతిపిత మహాత్మాగాంధీ చూపిన అహింస, సత్యాగ్రహాలే ఆయుధాలుగా అఖండ భారతావనికి స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు ప్రసాదించాయని సోషలిస్టు పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర రాజేష్ చెప్పారు. మహాత్మా గాంధీ 76వ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మట్లాడుతూ గాంధీ బోధించిన మార్గంలోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగాలని, శాంతి, సామరస్యం, స్వేచ్ఛా, స్వాతంత్ర్యం వర్ధిల్లాలని, హింస నశించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు ఆర్.రాంచందర్, ఎన్.కె.అదాం, ఎం.గోవింద్ నాయక్, మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు రమ్య తదితరులు పాల్గొన్నారు.

లోక్ దళ్ కార్యాలయంలో గాంధీజీ వర్ధంతి

లోక్ దళ్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జాతిపిత మహాత్మాగాంధీ 76వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ చూపిన మార్గాలు నేడు ప్రపంచానికి ఆదర్శంగా ఉన్నాయని, ప్రపంచం మొత్తం గాంధీ మార్గాలను విశ్వసిస్తున్నాయని చెప్పారు. గాంధీ మార్గాలను, సూత్రాలను ప్రజలు పాటించాలని ఆయన సూచించారు.

బస్తీ వాసులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం ఆగదు

- కార్పొరేటర్ పావని వినయ్ కుమార్
- ముషీరాబాద్ ఎమ్మార్వో వెంకటలక్ష్మికి వినతిపత్రం



నవతెలంగాణ-ముషీరాబాద్

గాంధినగర్ డివిజన్ లోని శ్రీ స్వామి వివేకానంద నగర్ బస్తీ వాసులకు న్యాయం జరిగేంత వరకు తమ పోరాటం ఆగదని కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ అన్నారు. మంగళవారం వివేకానంద నగర్ బస్తీ వాసులకు సంబంధించిన ఇళ్ల కూల్చివేత అంశం, వారికి యుద్ధప్రాతిపదికన డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించాలని కోరుతూ ముషీరాబాద్ ఎమ్మార్వో వెంకటలక్ష్మి కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ వినతిపత్రం అందజేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ వారం రోజుల్లో వివేకానంద నగర్ బస్తీ వాసులకు ప్రత్యామ్నాయం చూపించడం, డబుల్ బెడ్‌రూం ఇళ్లను కేటాయించే విషయంలో చర్యలు తీసుకోకపోతే దశల వారీగా వివిధ రూపా లలో ఆందోళనలను చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కనీసం సానుభూతి కూడా లేకుండా దళితులు ఉంటున్న ఇళ్లను కూల్చివేసి ఆ కుటుంబాలను రోడ్డు పాలు చేయడం అన్యాయమన్నారు. ఎంఆర్ఓ వెంకటలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వానికి పూర్తి వివరాలతో నివేదిక సమర్పిస్తామని, ప్రభుత్వ పెద్దల చేతుల్లో ఈ అంశం ఉందన్నారు. కోర్టు ఉత్తర్వులు అనుసరించి చర్యలు తీసుకున్నామని, దళితుల కుటుంబాలను రోడ్డుపాలు చేయాలనే కోపం తమకు ఏమాత్రం లేదని తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు..

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపులో భాగంగా బుధవారం పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని భాగ్యనగర్ విద్యుత్ ఎఈ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11కెవి పోలీస్ స్టేషన్ ఫీడర్ (60 శాతం ఫీడర్ ఆన్ కండిషన్‌లో ఉంటుంది) 33/11కెవి హెచ్ఎంటీ హిల్స్ సబ్ స్టేషన్ నుంచి 10:00 గంటల నుండి 12:30 గంటల వరకు సమతానగర్, జీవ గురుకుల పాఠశాల వెనుక వైపు, 11కెవి వెస్ట్రన్ హిల్స్ ఫీడర్ (70 శాతం ఫీడర్ ఆన్ కండిషన్‌లో ఉంటుంది) 33/11కెవి హెచ్ఎంటీ హిల్స్ సబ్ స్టేషన్ నుంచి 12:30 నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు ఐసీఐసీఐ బ్యాంక్ వెనుక వైపు అడ్డగుట్ట, బచ్‌పన్ స్కూల్ లైన్, 11కెవి వినాయక ఫీడర్ (50 శాతం ఫీడర్ ఆన్ కండిషన్‌లో ఉంటుంది) 33/11 కెవి హెచ్ఎంటీ హిల్స్ సబ్ స్టేషన్ నుండి మధ్యాహ్నం 3:30 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు శాతవాహన పార్క్ లైన్, శివాలయం టెంపుల్ లైన్ శాతవాహన నగర్ లలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు గమనించి తమ సిబ్బందికి సహకరించాలని కోరారు.

ఆగి ఉన్న బస్సులో మంటలు..

- తప్పిన పెను ప్రమాదం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఆగి ఉన్న బస్సులో మంటలు చెలరేగిన ఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. షాపూర్ నగర్ వాటర్ ట్యాంక్ సమీపంలోని పార్క్ స్థలంలో ఆగి ఉన్న ఓ ప్రయివేటు ట్రావెల్ బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దాంతో స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వారు ఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పి వేశారు. బస్సులో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.



కుత్బుల్లాపూర్ ప్రజల రుణం తీర్చుకోలేనిది

నవతెలంగాణ- జగద్గిరిగుట్ట

తనను హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజల రుణం ఈ జన్మలో తీర్చుకోలేనిదని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. మంగళవారం 17వ రోజు కతజ్ఞత యాత్ర జగద్గిరిగుట్ట డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్‌తో కలిసి చేపట్టారు. డివిజన్ పరిధి మగ్దూం నగర్,బీహెచ్ బస్తీ, సీసల బస్తి, భగత్ సింగ్ మార్గ్, శ్రీనివాస్ నగర్, రింగ్ బస్తి, పోలాల బస్తీలలో కొనసాగింది. ఆయా కాలనీల వాసులు ఎమ్మెల్యేకు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ రాజకీయ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా 85, 576 ఓట్ల మెజార్టీతో తనకు ఇంతటి అఖండ మెజారిటీని అందించి, తనను గెలిపించి మీరు గెలిచారని ప్రజలకు కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మెన్ వేణు యాదవ్, అధ్యక్షులు రుద్ర అశోక్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బీఆర్ఎస్ యూత్ నాయకులు కొలుకుల జైహింద్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు బింగి ఇందిరాగౌడ్, మైనార్టీ విభాగం మొహమ్మద్ ఆజాం సీనియర్ నాయకులు ఓరుగంటి క్రిష్ణ గౌడ్,దూడల పాపయ్య గౌడ్, శశిధర్,సాజిద్,అజం,లక్ష్మణ్, మెట్ల శ్రీను, సువర్ణ,రేణుక యాదవ్,లత, సునీత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ మనువాద విధానాలు దేశ ఐక్యతకు ప్రమాదం

- రాజ్యాంగ రక్షణ కోసం ఐక్యంగా ఉద్యమించాలి
- డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగం కల్పించిన హక్కులను తీసివేయడానికి కుట్రలు చేస్తుందని, మతోన్మాద బీజేపీని ఓడిచేందుకు ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని మారుపాక అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం సీపీఐ కార్యాలయం కుత్బుల్లాపూర్‌లో జిల్లా స్థాయి సమా వేశం డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు గాలం లక్ష్మనా రాయణ అధ్యక్షతన జరిగింది. డీహెచ్‌పీఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కే ఏసురత్నం, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్ హాజరైనారు. ముఖ్యఅ తిధిగా డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారు పాక అనిల్ కుమార్ హాజరై మాట్లాడారు. కేంద్ర బీజేపీ సర్కార్ అధికారంలోకి వచ్చి మతాన్ని దేవుడిని అధికార యంత్రాంగంలోకి, రాజకీయాల్లోకి ప్రవేశం పజేసి ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతు న్నదని విమర్శిం చారు ఎల్ఐసీ, బీఎస్ఎన్ఎల్, రైల్వే లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మివేస్తున్నారని అన్నారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలను మార్చాలని కేంద్రం ప్రయత్నం చేస్తున్నదని తెలిపారు. దేశ స్వాతంత్రం కోసం కుల మతాలకు అతీతంగా ప్రజల ంతా ఉద్యమం చేశారానే విషయం కేంద్ర ప్రభుత్వం గుర్తించడం లేదన్నారు. అన్ని మతాల ప్రజలు గ్రామాల్లో సోదరా భావంతో ఉంటారని.. వారి మధ్యల మత విద్వేషాలు పెట్టి ప్రజలను చీలుస్తు న్నారన్నారు. దేశ సంపదను ఆధాని, అంబానిలకు దోచి పెడుతున్నారని, నిరుద్యోగులను మోసం చేశారని అన్నారు. అలాగే జమిలీ ఎన్నికలు నిర్వహిం చేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చెప్పా రు. మహిళలపై లైంగికదాడి చేసిన వారికి అండగా బీజేపీ ప్రభుత్వాలు ఉంటున్నాయని విమర్శించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలో బీజేపీని గద్దించడమే దేశభక్తుల కర్తవ్యం అని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో డీహెచ్‌పీఎస్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి కె సహదేవ్, సహాయ కార్యదర్శి చిలుముల మల్లేష్, ఉపాధ్యక్షులు చర్లపల్లి రాములు, దర్శనం యాదగిరి, నర్సింగ్ రావు, నియోజకవర్గ అధ్యక్షులు కత్తుల దుర్గ య్య ప్రజానాట్యమండలి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఏ ప్రవీణ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, హరినాథ్ రావు, అంబాల ఎల్లయ్య, డీహెచ్‌పీఎస్ దుండిగల్ మండల నాయకులు డప్పు రామస్వామి, వెంకటేష్, అధ్యక్షులు ఇందారం ఎల్లయ్య, సత్యవతి, కమల తదితరులు పాల్గొన్నారు.

గాంధీ వర్ధంతిని ఎందుకు ఘనంగా నిర్వహించట్లేదు..?

బీజేపీకి సీపీఐ కార్యదర్శి ఉమా మహేష్ ప్రశ్న

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

మహాత్మ గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించే బీజేపీ వారు వర్ధంతిని మాత్రం అంత ఘనంగా నిర్వహించకపోవడం పట్ల వెనుకాల ఉన్న రాజకీయ ఉద్దేశ్యం స్పష్టంగా కనిపిస్తున్నదని సీపీఐ కార్యదర్శి ఉమా మహేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గాంధీ పుట్టినరోజు అనేక రూ. కోట్లు ఖర్చు పెట్టి ప్రకటనలు ఇచ్చి తమ భక్తిని చూపించే బీజేపీ వారు.. నేడు గాంధీ వర్ధంతి సందర్భంగా కనీసం ఒక్క ప్రకటన కూడా చేయలేదన్నారు. దీన్నిబట్టి చూస్తే బీజేపీ గాంధీని కేవలం తమ రాజకీయం కోసం మాత్రమే ఉపయోగించుకుం టున్నారని.. అసలైన ప్రేమ మాత్రం గాంధీని చంపిన గాడ్సే పై ఉందని విమర్శించారు. బీజేపీ నాయకులేమో గాంధిని అభిమానిస్తున్నామని చెప్పి ప్రచారం చేసుకుంటుంటే, కొంత మంది అదే పార్టీ నాయకులు ప్రజ్ఞ సింగ్ లాంటి వాళ్ళు గాంధీని చంపిన గాడ్సే కి గుడి కడుతామంటున్నారన్నారు. ఒకవేళ బీజేపీ గాంధీ వర్ధంతి చేస్తే గాడ్సే గురించి, గాడ్సే పనిచేసిన హిందూమహాసభ, దానికి మూలమైన ఆర్ఎస్ఎస్ గురించి తెలుస్తుందని నిర్వహించట్లేదని ఆరోపించారు. బీజేపీలో నేతలు ఒకవిధంగా కార్యకర్తలు మరో విధంగా వ్యవహరిస్తుంటారని ఎద్దేవా చేశారు. ఉదాహరణకు బీజేపీ నాయకుల పిల్లలు ఓ మతం వారితో వియ్యం అందుకుంటే, కింది కార్యకర్త లేమో విషం చిమ్మే ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ఇతర రాజకీయ పార్టీల వారిని అవినీతి పరులుగా చిత్రీకరించే బీజేపీ ఆ అవినీతి పరులను మాత్రం శిక్షించదన్నారు. బీహార్ రాష్ట్ర ఎన్నికల సమయం లో ఎన్నికల్లో గెలిస్తే ఉచితంగా గ్యాస్ సిలిండర్ ఇస్తామని ప్రధాని మోడీ చెప్పి,ఇతర రాష్ట్రాల్లో మాత్రం ఉచితాలు ఇవ్వం అని అనేక ద్వంద్వ మాటలు మాట్లాడుతూ ప్రజలను మోసం చేస్తున్నారని చెప్పారు. పజలు విద్వేషం పెంచే పార్టీల వైపు కాకుండా మంచి చెప్పే పార్టీలకు మద్దతు తెలపాలని కోరారు.



అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

- కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్ డివిజన్ పరిధిలో జరుగుతున్న నూతన వాటర్ లైన్ పైప్ లైన్ పనులను మంగళవారం వాటర్ వర్క్ మేనేజర్ అనిల్ కుమార్‌తో కలిసి కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరుగుతున్న అభివృద్ధి పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, జరుగుతున్న పనులలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా త్వరతగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. స్థానిక నాయకులు సుధాకర్ రెడ్డి, యాదగిరి రెడ్డి, చంద్రపాల్,ప్రేమ్ కుమార్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులకు అండగా ఉంటాం



- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఆర్.ఎం.పి పి.ఎం.పి వైద్యులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. మంగళవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో ధన్వంతరి అనుభవ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన తెలంగాణ ఆర్.ఎం.పి, పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్, వైద్యులతో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతా లతో పాటు పట్టణ ప్రాంతాల్లో పేద, సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ నిత్యం సేవలందించే ఆర్.ఎం.పి, పి.ఎం.పి వైద్యులపై ఈమధ్య తరచూ దాడులు జరగడం బాధాకరమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని విధాల అండగా ఉంటూ వారికి మద్దతుగా నిలిచామని, ప్రభుత్వ మార్పు తర్వాత ఇటువంటి సంఘట నలు జరగడం దురదృష్టకరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్.ఎం.పి, పి.ఎం.పి వైద్యుల పట్ల అణచివేత ధోరణి అవలంభించడం సిగ్గుచేటన్నారు. నియోజకవర్గం లోని ఆర్.ఎం.పి, పి ఎం పి వైద్యుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మెన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, సీనియర్ నాయకులు ఓరుగంటి కృష్ణ గౌడ్,సాజిద్, సీపీడబ్ల్యూఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ హుస్సేన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగభూషణం, జగద్గిరిగుట్ట సంఘం అధ్య క్షులు డాక్టర్ వంగరి విష్ణు,ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొమ్ము రాము, కోశాధికారి ఉప్పల రవి కుమార్, వైద్యులు పాల్గొన్నారు.

పౌరులు వారి హక్కులను పొందాలి

- బాలానగర్ మండల తాసిల్దార్ శ్రీనివాస్



నవతెలంగాణ - బాలానగర్

సమాజంలోని పౌరులందరూ వారి హక్కులను పొందాలని బాలానగర్ మండల తాసిల్దార్ శ్రీనివాస్ అన్నారు. బాలానగర్ మండల పరిధిలోని రాజుకాలనీ కమ్యూనిటీ హాల్‌లో మంగళవారం పౌరహక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతీ పౌరుడు వారి హక్కులను సద్వినియోగం చేసుకోవాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అదేవిధంగా నిమ్మజాతుల వారిని కించపరిస్తే చట్టరీత్యా శిక్షార్హులన్నారు. ప్రతీ నెలాఖరులో ప్రతీ మండలంలో సివిల్స్ రైట్స్ డే కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్, మతీన్, బాలానగర్ పోలీస్ ఏఎస్ఐ నర్సింహులు, ఆర్.ఐలు గాయత్రీ, శ్రీదేవి, ఇతర అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

చేతి వృత్తుల బలోపేతానికి పీఎం విశ్వకర్మ పథకం



- సదస్సులో ఎంఎస్ఎంఈ అడిషనల్ డెవలప్మెంట్ కమిషనర్ చంద్రశేఖర్

నవతెలంగాణ-బాలానగర్

చేతి వృత్తుల వారి కోసం పీఎం విశ్వకర్మ యోజన పథకం అందుబాటులోకి వచ్చిందని ఎంఎస్ఎంఈ అడిషనల్ డెవలప్మెంట్ కమిషనర్ డి.చంద్రశేఖర్ తెలిపారు. బాలానగర్ నర్సాపూర్ చౌరస్తాలోని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఎంఎస్ఎంఈలో సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. వెనుకబడిన వర్గాల కోసం పీఎం విశ్వకర్మ పథకం పేరిట రూ.15 వేల కోట్లు ఇటీవల కేంద్ర ప్రభుత్వం కేటాయించినట్లు పేర్కొన్నారు. చేతి వత్తులను బలోపేతం చేయడానికి ఈ పథకం దోహద పడుతుందన్నారు. చేతి వత్తులపై ఆధారపడి పనిచేసే వారికి ఆర్థిక, సాంకేతిక, నైపుణ్యాభివద్ధి, మార్కెటింగ్ ఎంఎస్ఎంఈ చేయూతనందిస్తుందన్నారు. ఈ పథకంలో భాగంగా 18 సాంప్రదాయ వ్యాపారాలు నిర్వహించు కోవడానికి వీలు ఉంటుందన్నారు. ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరె క్టర్ ఎంవీ సుధీర్ కుమార్, స్కిల్ డెవల పెమెంట్ రీజినల్ డైరెక్టర్ టీవీఎస్ ఉపేంద్ర రావు, కార్మిక ఉపాది మంత్రిత్వశాఖ అసిస్టెంట్ కమిషనర్ అభినవ్ తివారీ, మేడ్చల్ లీడ్ బ్యాంక్ సీనియర్ జిల్లా లక్ష్మీకాంతరెడ్డి, జిల్లా సీఎస్సీ మేనేజర్ ప్రమోద్ రెడ్డి, మెప్మా ప్రతినిధి పద్మ, విశ్వకర్మలు పాల్గొన్నారు.



అల్వాల్ డివిజన్ సమగ్రాభివృద్ధే ధ్యేయం

- కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ- నేరేడ్ మెట్

అల్వాల్ డివిజన్ సమగ్రాభివృద్ధే తన ధ్యేయమని కార్పొ రేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆమె, వివిధ విభాగాల అధికారులు కాలనీ వాసు లతో కలిసి డివిజన్ పరిధిలోని ముత్యంరెడ్డి నగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలను కార్పొరేటర్‌అడిగి తెలుసుకున్నారు. పార్కు సుందరీకరణ, కొత్త విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు,సీవరేజీ లైన్ ఏర్పాటు తదితర సమస్యలను పరిష్కరించాలని కాలనీ వాసులు కోరారు. స్థానికులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని కార్పొరేటర్ హామీ ఇచ్చారు.హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ వర్క్ ఇన్‌స్పెక్టర్ సతీష్, జీహెచ్ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ చందు, హార్టి కల్చర్ రాజు, మల్లేశ్, అరుణ్, జమా, ప్రేమ్, సెంథిల్, వీఎన్‌రాజు, సంజీవ్‌రెడ్డి పాల్గొన్నారు.

మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి



- కాంగ్రెస్ కూకట్ పల్లి ఇన్‌చార్జి బండి రమేష్

నవతెలంగాణ-బాలానగర్/కూకట్ పల్లి

మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని, ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటాం అని కాంగ్రెస్ కూకట్ పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి తెల్ల హరికష్ణ, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఆకుల బాలకష్ణ, కూకట్ పల్లి నియోజకవర్గం అధ్యక్షులు బాశెట్టి నర్సింగ్ రావు, కాంగ్రెస్ కూకట్‌పల్లి నియోజకవర్గం "బి బ్లాక్" అధ్యక్షులు తూము వేణు కలిసి ఆయనకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డికి, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రాన్ని అందజేస్తానని సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కూకట్‌పల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు, శేరి సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతిపిత మహాత్మా గాంధీకి నివాళి

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



జాతి పిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం కేపీహెచ్‌బీ రోడ్ నెంబర్ 1లో కాంగ్రెస్ బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కష్ణ రాజ్‌పుత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి "కాంగ్రెస్ కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగంలు ముఖ్య అతిధులుగా హాజరై గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బీ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కేపీహెచ్‌బీ డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్, అల్లాపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహా యాదవ్, మహిళా డివిజన్ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



మహాత్మని ఆశయ సాధనకు కృషి చేయాలి

- పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్ర రెడ్డి

నవతెలంగాణ - కూకట్ పల్లి

మహాత్మా గాంధీని ప్రతీ ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడుస్తూ వారి ఆశయ సాధనకు కృషి చేయాలని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి అన్నారు. మంగళవారం గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని పాపిరెడ్డి నగర్ రోడ్ నెంబర్ 7 లోని కార్యాలయం వద్ద గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నరసింహులు ముదిరాజ్, అనంతరాములు, ధర్మారావు, రామకష్ణ రెడ్డి, హనుమంత్ రెడ్డి, మొగుళ్ల కనకా రెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెకానికల్ రంగంలో కొత్త ఆవిష్కరణలు జరగాలి



- ఒక రోజు జాతీయ సదస్సులో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కట్టా నర్సింహా రెడ్డి

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

మెకానికల్ రంగంలో పలు కొత్త కొత్త ఆవిష్కరణలు జరగాలని జేఎన్‌టీయూ వైస్ ఛాన్స లర్ డాక్టర్ కట్టా నర్సింహా రెడ్డి అన్నారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ మంజూరు హుసేన్ పదవి విరమణ సందర్భంగా జేఎన్‌టీయూ క్యాంపస్ కాలేజీలో మంగళవారం మెకానికల్ డిపార్ట్మెంట్‌లో జిబికె రావు సెమినార్ హాల్‌లో అడ్వాన్స్ టెక్నాలజీ ఇన్ మెకానికల్ ఇంజనీరింగ్ అనే అంశంపై కన్వీనర్ మెకానికల్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ డా పి.ప్రసన్న నిర్వహణ లో ఒక రోజు జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు జేఎన్టీయూ వైస్ ఛాన్స లర్ డాక్టర్ కట్టా నర్సింహా రెడ్డి,యూనివర్సిటీ రెక్టర్ డాక్టర్ గోవర్ధన్, యూనివర్సిటీ రిజిస్టర్ డాక్టర్ మంజూరు హుసేన్,కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.విజయ కుమార్ రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ .జి.వి. నర్సింహా రెడ్డి, మెకానికల్ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ ఈ. రాంజీ, జేఎన్‌టీయూ అల్యూమిని (పూర్వ విద్యార్థి సంఘ)డాక్టర్ హరి ఇప్పన పల్లి పలువురు సీనియర్ ప్రొఫెసర్లు, కాంటాక్ట్ అధ్యాపకులు పాల్గొన్నారు. సెమినార్‌లో 30కి పైగా పేపర్ ప్రజంటేషన్ వివిధ అంశాలమీద చర్చించారు. పలువురు అనుభవం గల అధ్యాపకులు మెకానికల్ రంగం లో రావాల్సిన అనేక కొత్త కొత్త మార్పులు పై వారి వారి అభిప్రాయాలు తెలియజే సారు.

ఈ సందర్భంగా డాక్టర్ కట్టా నర్సింహా రెడ్డి మాట్లాడుతూ మంజూరు హుసేన్ ఎక్కడ పని చేసినా అంకిత భావం తో తన పని తాను చేసుకొని పోయే వ్యక్తి గా ఆయా పదవులకు గౌరవం తెచ్చేలా బాధ్యతలను ఎప్పుడు మరువకుండా సాగిపోయారన్నారు. రెక్టర్ డాక్టర్ మంజూరు హుసేన్ ద్వారా ఆయా పదవుల్లో ఎలా నడుచుకుంటూ పోవాలి అన్న విషయం అందరూ నేర్చుకో వాలి అన్నారు. ప్రిన్సిపాల్ కె. విజయ కుమార్ రెడ్డి మాట్లాడుతూ హుసేన్ వ్యక్తిత్వం మంచిదని, తోటి అధ్యాపకుల కు ఎలాంటి సమస్య వచ్చిన సబ్జెక్టు పరమైన విషయాలు బాగాచర్చలు చేసి విద్యార్థులకు సున్నితంగా విషయాలు అర్థం చేసుకునే లా ఎలా భోదన చేయాలో తెలియ చేసేవారు అని, సీనియర్ జూనియర్ అన్న బేధం లేకుండా ఉండే వారు అన్నారు. మెకానికల్ డిపార్ట్మెంట్‌లో సీనియర్ ప్రొఫెసర్ గా ఉండి ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ కడప జిల్లా లో ఆర్కే టెక్ యూనివర్సిటీ వైస్ ఛాన్స లర్ డాక్టర్ ఆంజనేయప్రసాద్ మంజూర్ హుసేన్‌తో తనకు గల అనుబంధాన్ని తెలియజేశారు. రిజిస్ట్రార్ డాక్టర్ మంజూరు హుసేన్ మాట్లాడుతూ వైస్ ఛాన్సలర్ రెక్టర్ ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, తనతో పని చేసిన కొలీగ్స్, పూర్వవిద్యార్థులు అన్ని డిపార్ట్మెంట్‌లలో పని చేస్తున్న ప్రొఫెసర్స్ ఇతర ఉద్యోగస్తుల అందరికి సహాయంతో తనకు ఇచ్చిన పదవిని నిర్వహించడం జరిగిందన్నారు. మీ అందరి సహాయం లేకపోతే నేను ఈరోజు మీ ముందు ఇలా ఉండే వాడిని కాదన్నారు. వైస్ ఛాన్స లర్ తన పట్ల చూపించి అభిమానం ఇచ్చిన బాధ్యత కు కృతజ్ఞతలు తెలిపారు. ఒకరోజు నేషనల్ కన్సరెన్స్ ను అత్యంత సమవర్ధ వంతంగా నిర్వహించినందుకు తన తోటి ఆచార్య లు డాక్టర్ పి.ప్రసన్న కి, డాక్టర్ జే. సురేష్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

మహాత్మా గాంధీ సేవలు చిరస్మరణీయం



- బాపూజీ హై స్కూల్ కరస్పాండెంట్ నవ్వ ప్రభాకర్ రావు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

దేశ స్వాతంత్రోద్యమంలో కీలక భూమిక పోషించిన మహాత్మా గాంధీ ఈ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీ యమని బాపూజీ హై స్కూల్ కరస్పాండెంట్ నవ్వ ప్రభాకర్ రావు అన్నారు. మంగళవారం గాంధీజీ వర్ధంతి పురస్కరించుకొని జగద్గిరిగుట్ట పరది వెంకటేశ్వర నగర్ లో గల బాపూజీ హైస్కూల్లో ఆయన విగ్రహానికి ఉపాధ్యా యులు విద్యార్థులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో మహనీయులు చేసిన పోరాటాలు, త్యాగాల గురించి వివరిస్తున్నామన్నారు. మహనీయుల ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు పాటుపడాలన్నారు.

రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలో...



గాంధీనగర్ లో గల గాంధీజీ విగ్రహానికి స్థానిక సంక్షేమ సంఘం అధ్యక్షులు జల్దా రాఘవులు, స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జల్దా లక్ష్మీనాథ్,తో పాటు స్థానిక బస్తీ వాసులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహనీయుల త్యాగాల ఫలమే నేడు మనము అనుభవిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు

మహత్మ గాంధీ సేవలు చిరస్మరణీయం

- తడక జగదీశ్వర్ గుప్తా

నవతెలంగాణ-నేరేడ్ మెట్



శాంతియుత మార్గం లో భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకుని వచ్చిన మహాత్మగాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మర ణీయమని వైఎస్ఆర్సీపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ప్రపంచ ఆర్య వైశ్య మహాసభ ఉపాధ్య క్షుడు తడక జగదీశ్వర్ గుప్తా అన్నారు. మంగళవారం నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ సమీపంలోని పార్క్ వద్ద మహాత్మ గాంధీ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళు లర్పిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..సత్యం, అహింస తన ఆయుధాలుగా మార్చుకుని స్వాతంత్ర్య పోరాటం చేసి జాతిపితగా నిలిచా రని కొనియాడారు. గాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్యాన్ని తీసుకు రావాలన్నారు.



పద్మశ్రీ అవార్డు గ్రహీత స్టార్ ఆసుపత్రి ఎండీ, డాక్టర్ మన్నెం గోపీచంద్, జాయింట్ ఎం.డి,డాక్టర్ గుడపటి రమేషో, కార్యనిర్వహణ అధికారి నరేందర్‌లు మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్‌లో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ స్టార్ ఆసుపత్రి రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న మెరుగైన సేవలు అత్యవసర పరిస్థితిలో చూపుతున్న చొరవ అభినందనీయమని వారిని ఈ సందర్భంగా అభినందించారు.

-నవతెలంగాణ-బంజారాహిల్స్

టీజీవీపీ క్యాలెండర్ విడుదల చేసిన మంత్రి



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా తెలంగాణ విద్యార్థి పరిషత్ క్యాలెండర్‌ను మం గళవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టీజీవీపీ రాష్ట్ర అధ్యక్షులు నక్క శ్రీశైలం యాదవ్ రాష్ట్ర కార్యదర్శి బొడిగ వెంకన్న గౌడ్ నల్లగొండ సోషల్ మీడియా ఇంచార్జ్ అద్దెల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించని వీసీ రాజీనామా చేయాలి

- ఏఐఎస్ఎఫ్ కమిటీ



నవతెలంగాణ-ఓయూ

ఓయూలో సీనియర్ ప్రొఫెసర్ల పదోన్నతులలో జరిగిన అక్రమాలపై తిరుపతిరావు కమిటీని తొలగించి హైకోర్టు సిట్టింగ్ జడ్జి లేదా సీనియర్ ఐఏఎస్ అధికారి చేత విచారణ జరిపించాలని ఓయూ ఏఐఎస్ఎఫ్ కమిటీ ఆధ్వర్యంలో వీసీ ఛాంబర్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఓయూలో మహిళా విద్యార్థులకు రక్షణ కల్పించలేని స్థానికేతరులైన వి సెక్యూరిటీని కాంట్రాక్టు రద్దు చేయాలని,ఓయూలో హేతుబద్ధత లేకుండా పెంచిన పీహెచ్డీ, పీజీ, ఎల్ఎల్ఎం,ఎల్ఎల్బి డిగ్రీ ఇతర పరీక్ష ఫీజులను వెంటనే తగ్గించాలని ఓయూలో నిర్మాణాల, ఉత్సవాల పైన ఉన్న దృష్టి మౌలిక వసతుల కల్పనలో ఎందుకు లేదని?తక్షణమే అన్ని హాస్టల్లలో మెస్ ప్రారంభించి విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ ఉస్మానియా యూనివర్సిటీ కౌన్సిల్ కోరారు. ఓయూలో విద్యార్థుల సమస్యలను పరిష్కరించలేని వీసీ రవీందర్, ఇతర అధికారులు రాజీనామా చేయాలని ఏఐఎస్ఎఫ్ ఓయూ కౌన్సిల్ ఆధ్వర్యంలో వీసీ చాంబర్ ముట్టడించి అనంతరం ధర్నా చేశారు. ఈ క్రమంలో వీసీ దగ్గరకు తీసుకొచ్చిన సమ స్యలు పరిష్కరించకుండా అక్రమంగా ఏఐఎస్ఎఫ్ నేత లను అరెస్టు చేసి ఓయూ పోలీస్ స్టేషన్ కు తరలిం చారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు లెనిన్ కార్యదర్శులు నెల్లి సత్య మాట్లాడుతూ ఓయూలో వీసీ రవీందర్ నియామకం అయిన తర్వాత విద్యార్థుల సమ స్యలు పరిష్కరించకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి అనుకూలంగా ఉంటూ అనేక విద్యార్థి వ్యతిరేక నిర్ణ యాలు తీసుకొని పేద, మధ్యతరగతి విద్యార్థులను ఉన్న త విద్యకు దూరం చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా విద్యార్థులు వారి సమస్యలను పరిష్కరించాలని అనేక వినతి పత్రాలు ఇచ్చినా కూడా సమస్యలు పరిష్కరించకుండా జాప్యం చేస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తక్షణమే ప్రభుత్వం వీసీని రీకాల్ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఓయూలో పెంచిన అన్ని కోర్స్ ఫీజులను తగ్గించాలని, సీనియర్ ప్రొఫెసర్ల పదోన్నతులలో జరిగిన అక్రమాలపై నిగ్గు తేల్చాలని, మహిళా విద్యార్థులకు రక్షణ కల్పించాలని, విద్యార్థులకు మౌలిక వసతులకు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. లేనియెడల వారు విద్యార్థులను ఏకం చేసి పెద్ద ఎత్తున పోరాటాలు కొనసాగిస్తామని ఓయూ అధికారులను, ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ధర్నా కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు కాంపల్లి కళ్యాణ్, ఆరెకంటి భగత్, అనిల్, అశ్వన్, కాంపల్లి సుశాంత్, అరుణ్, సాత్విక్, దోని, జ్ఞానేశ్వర్, గణేష్, సందీప్, అరవింద్, ప్రవీణ్ పాల్గొన్నారు.

స్లో లర్నర్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

- స్పెషల్ మెటీరియల్‌తో బోధన
- కొనసాగుతున్న ప్రత్యేక తరగతులు
- పది ఫలితాల్లో వందశాతమే లక్ష్యంగా ప్రణాళికలు





నవతెలంగాణ-సిటీబ్యూరో

పదో తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించడమే లక్ష్యంగా విద్యాశాఖ ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా స్లోలర్నర్లపై ప్రత్యేక దృష్టిసారించింది. వీరికి అధిక సమయం కేటాయించి ప్రత్యేక శిక్షణ ఇవ్వనుంది. స్లోలర్నర్ల విషయాన్ని ఒక ఛాలెంజ్‌గా తీసుకోవాలని ఇప్పటికే విద్యాశాఖ అధికారులను హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వారం రోజుల కిందట కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లోడీఈవో, మండల విద్యాధికారులతో ఎస్ఎస్‌సీ పరీక్ష ఫలితాల పురోగతి,స్లోలర్నర్ల పెర్ఫార్మెన్స్‌పై సమీక్ష సమా వేశం నిర్వహించారు.జిల్లా విద్యాశాఖాధికారి, సెక్టోరియల్ ఆఫీ సర్స్, రిసోర్స్‌పర్సన్‌లతో రివ్యూ చేసి సలహాలు సూచనలు చేశారు.

ఇందులో ప్రధానంగా ఉపాధ్యాయులు స్లోలర్నర్(సీ-గ్రేడ్) విద్యార్థులపై నిరంతర పర్యవేక్షణ పెట్టనున్నారు. ఇందుకోసం స్పెషల్ మెటీరియల్ ఉపయోగిస్తూ ప్రత్యేక శ్రద్ధతో, ప్రతి ఒక్కరిపై దృష్టి సారిస్తూ బోధించనున్నారు. మండలాల వారీగా వివిధ పాఠశాలల్లో ఇప్పటికే గుర్తించిన స్లోలర్నర్ల ఉత్తీర్ణత శాతంపై ఉపాధ్యాయులు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులు వివరించారు. ఉత్తీర్ణత శాతం తగ్గిన పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులను డిప్యూటీ ఈవోలు నిరంతరం పర్యవేక్షిస్తారు. వెనుకబడిన సబ్జెక్టులలో క్రమం తప్పకుండా వారి సమక్షంలోనే రివిజన్ చేయించడమే కాకుండా, విద్యార్థులు తరగతులకు, ప్రత్యేక క్లాసులకు ప్రతిరోజూ తప్పనిసరిగా హాజరయ్యేలా చూడాలి. తల్లిదండ్రులకు విద్యార్థుల ప్రోగ్రెస్ ఎప్పటికప్పుడూ తెలియజేస్తారు.

ప్రత్యేక మెటీరియల్‌పై టీచర్లకు శిక్షణ..

ప్రతియేటా జరిగే వార్షిక పరీక్షల్లో మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులలో అధిక శాతం విద్యార్థులు ఫెయిల్ అవుతున్నారు. ఈ సబ్జెక్టుల్లో పాస్ పర్సంటేజ్ పెరిగితే.. ఉత్తీర్ణత శాతం మెరుగ వుతుందని విద్యాశాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. తద్వారా ఏటా పది ఫలితాల్లో చిట్టచివరన నిలుస్తున్న జిల్లా ర్యాంకింగ్‌ను కూడా టాప్ ఫైవ్‌కు తీసుకురావచ్చునని చెప్పారు. ఇందుకోసం ఇప్పటికే వివిధ పాఠశాలలకు చెందిన మ్యాథ్స్, ఫిజిక్స్, బయాలజీ సబ్జెక్టులు బోధించే ఉపాధ్యాయులకు శిక్షణ, ఓరియెంటేషన్ వంటి కార్యక్రమాలు నిర్వహించి.. ప్రత్యేకంగా తయారు చేసిన మెటీరియల్‌పై అవగాహన కల్పించారు. వీరం తా విద్యార్థులలో మనోధైర్యాన్ని కల్పిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించడానికి సహకరిస్తారు. ఏ, బీ గ్రేడ్ విద్యార్థుల కంటే.. ముఖ్యంగా స్లోలర్నర్లు(సీ-గ్రేడ్) ఉత్తీర్ణత పొందేందుకు బేసిక్స్ అర్థమయ్యేలా నేర్పించేందుకు ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి, కలెక్టర్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన సమీక్ష సమావేశంలోనూ ఈ ఏడాది ఎంత పర్సంటేజీ తెస్తారన్న విషయంపై ప్రధానోపాధ్యాయుల నుంచి డిక్లరేషన్ తీసుకు న్నారు. మొత్తానికి టెన్త్ వార్షిక ఫలితాల్లో జిల్లాను టాప్ ఫైవ్‌లో ఉంచాలనే లక్ష్యంతో కలెక్టర్, విద్యాశాఖాధికారి, సంబంధిత అధికారులు కృతనిశ్చయంతో ఉన్నారు. ఉపాధ్యాయులు సైతం విద్యార్థులు తమసొంత పిల్లలే అన్న భావనతో వారిలో విశ్వాసాన్ని శిక్షణ ఇస్తున్నారు. విద్యార్థులకు మంచి భవిష్యత్ అందించేందుకు ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేస్తున్నారు.

ఉత్తమ ఫలితాల కోసం ప్రత్యేక ప్రణాళికలు

ఆర్. రోహిణి, విద్యాశాఖాధికారి, హైదరాబాద్

పదోతరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. కలెక్టర్ ఆదేశాల మేరకు ఈసారి పది ఫలితాల్లో జిల్లాను ముందువరుసలో ఉంచేందుకు కృషి చేస్తున్నాం.ముఖ్యంగా తరగతిగదిలో వెనుకబడిన విద్యార్థు లకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించి వారిని సమాయత్తం చేస్తు న్నాం. ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తు న్నాం. ఇందుకోసం ప్రత్యేకంగా మెటీరియల్ సరఫరా చేశాం.

విద్యార్థులు క్రీడలు పట్ల ఆసక్తి చూపాలి



- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ- జూబ్లీహిల్స్/ బేగంపేట

విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల పట్ల కూడా ఆసక్తి కనబర్చాలని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం సనత్‌నగర్‌లోని స్పోర్ట్స్ గ్రౌండ్‌లో రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన, యాన్యువల్ స్పోర్ట్స్ మీట్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ముందుగా విద్యార్థులు మార్చ్ పాస్ట్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థులకు బడిలో ఉపాధ్యాయులే తల్లిదండ్రులు అని, మంచి విద్యాబుద్ధులు చెప్పి విద్యార్థులను మంచి ప్రయోజకులుగా తీర్చిదిద్ది బంగారు భవిష్యత్ ను అందించే గురుతర బాధ్యత ఉపాధ్యాయులు నిర్వర్తిస్తున్నారన్నారు. సమాజంలో తల్లిదండ్రుల తర్వాతి స్థానం ఉపాధ్యాయులదేననే విషయాన్ని ఆయన గుర్తుచేశారు. విద్యార్థులు స్కూల్ నుండి ఇంటికి రాగానే సెల్ ఫోన్ లలో నిమగ్నం అవుతారని, సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని చెప్పారు. తమ ఖాళీ సమయాన్ని వృధా చేసుకోకుండా క్రీడలు, సాంస్కృతిక రంగాల పట్ల దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. పెద్ద ఎత్తున పోటీలను నిర్వహిస్తున్న ఆర్ఎస్ఎంఏ అసోసియేషన్ ప్రతినిధులను ఆయన అభినందించారు. మూడు రోజులపాటు నిర్వహించే ఈ పోటీలలో సుమారు 1500 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు వివరించారు. కార్పొరేటర్ కొలను లక్ష్మి, బీఆర్ఎస్ పార్టీ సనత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి, ఆర్ఎస్ఎంఏ అధ్యక్షులు అగస్టీన్, కార్యదర్శి సుధాకర్, కుతుబుద్దీన్, రావు, ప్రసాద్, ప్రశాంత్, హిమబిందు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- ఈనెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి
- సీఐటీయూ జూబ్లీహిల్స్ జోన్ కమిటీ



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలని,యూసఫ్ గూడా లేబర్ అడ్డా వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ కనీస సౌకర్యాలు కల్పించాల ని, మంచినీరు, మరుగుదొడ్లు, షెడ్డు ఏర్పాటు చేసి, కార్మికులకు ఐదు రూపాయల భోజనం కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. హైదరాబాదులో నివసించే అసంఘటిత రంగ కార్మికులకు పనులు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, అడ్డా మీద ఉదయం నుంచి సాయంత్రం వరకు పనుల కోసం ఎదురు చూస్తుంటారని, అలాంటి వారికి కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, అటువంటి కార్మికులకు కార్మిక శాఖ ,రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కనీస సౌకర్యాలు కల్పించాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. అదేవిధంగా పట్టణ ఉపాధి హామీ పని కల్పించి కార్మికులను, కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేసింది. ఈ సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 16న జరిగే దేశ వ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లేబర్ అడ్డా అధ్యక్షులు ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ రమణ, ప్రకాష్, శ్రీనివాస్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్లే ఫర్ మల్కాజ్‌గిరి క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కంటోన్మెంట్

ప్లే ఫర్ మల్కాజ్‌గిరి క్రికెట్ టోర్నమెంట్ పోస్ట ర్‌ను బుధవారం విద్యావేత్త, రాజకీయ నాయకులు మల్క కొమరయ్య మహీంద్రాహిల్స్ బీజేపీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్క కొమ రయ్య మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఖేలో ఇండియా ప్రోగ్రాం ద్వారా అనేక మంది యువతని వివిధ రకాల స్పోర్ట్స్‌లో ప్రోత్సహించారని, ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకు 307 కొత్త స్పోర్ట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్స్‌ని అమలు చేశారని, దీని ద్వారా రీజనల్ ట్రైబల్ గేమ్స్‌ని ప్రోత్సహించారన్నారు. మల్కాజిగిరిలో ఉన్న యువతని క్రీడ రంగంలో ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు.

కేజేఆర్ ఆధ్వర్యంలో సేవాదళ్ సమావేశం



నవతెలంగాణ-కంటోన్మెంట్

అఖిలభారత కాంగ్రెస్ సేవాదళ్ కోశాధికారి తెలంగాణ మాజీ అధ్యక్షుడు కనుకల జనా ర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవా రం కేజేఆర్ గార్డెన్‌లో అఖిలభా రత కాంగ్రెస్ సేవల సమావేశం నిర్వహించారు. ఈ సమావే శంలో పలువురు నాయకులు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో, దేశంలో గ్రెస్ చేస్తున్న అభివృద్ధి పనులను గురించి చర్చించారు. రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీ ముందుకెళ్తుందన్నారు. రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని కాంగ్రెస్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ అన్ని మతాల వారిని సరి సమానంగా చూస్తుందని, ఇతర పార్టీలు ముఖ్యంగా బీజేపీ కుల వివక్షత చూపిస్తుందని, అది సరైన పద్ధతి కాదని మాజీ అధ్యక్షుడు కనుకుల జనార్ధన్‌రెడ్డి విమర్శించారు. కార్యక్ర మంలో పలువురుసీనియర్ సేవాదల నాయకులు పాల్గొని ప్రసంగించారు.

కేతావత్ సోమ్‌లాల్ నాయక్‌కు సత్కారం



నవతెలంగాణ-ఓయూ

పద్మశ్రీ అవార్డు గ్రహీత కేతావత్ సోమ్‌లాల్ నాయక్‌ను మంగళవారం హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన ఆధ్వర్యంలో సన్మానించారు. హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతనహరీష్ తాజాగా పద్మశ్రీ పుర స్కారాల్లో సాహిత్య రంగంలో ఆయనకు పద్మశ్రీ దక్కింది. హిందువుల పవిత్ర గంథం భగవద్గీతను బంజారా భాషలోకి అనువదించటంతో ఈ పురస్కారం దక్కింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్‌వీఎస్ ఎస్ ప్రభాకర్ మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర, ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ బాలచందర్ బీజేపీ సీనియర్ నాయకులు సంజయ్ పటేల్ , ఎస్టి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పర్తియా నాయక్, హబ్సిగూడ ప్రధాన కార్యదర్శి చింతకింది ప్రవీణ్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

17 పార్లమెంట్ స్థానాలలో పోటీ చేయనున్న దళిత, క్రైస్తవ దండోరా

జాతీయ కన్వీనర్ ప్రొ.గాలి వినోద్‌కుమార్



నవతెలంగాణ-ఓయూ

ఏప్రిల్‌లో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో 17 పార్లమెంట్ స్థానాలకు దళిత క్రైస్తవ దండోరా అభ్యర్థులు పోటీ చేస్తారని జాతీయ కన్వీనర్ ప్రొ. గాలి వినోద్ కుమార్ తెలిపారు. మంగళవారం తార్నాకలోని తన కార్యాలయంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కన్వీనర్‌గా మామిడి శామ్యూల్‌కు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే దక్షిణ జనతా పార్టీ ఏర్పాటు చేస్తున్నట్లు అయన ప్రకటించారు. ఈకార్యక్రమంలో పూలే అంబేద్కర్ జాతర ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బోయిపల్లి నర్సింహాలుజనరల్ సెక్రటరీ బాలరాజుమేఫ్ జాతీయ నాయకులు ఇనుముల వెంకటస్వామి పాల్గొన్నారు.

ఉద్యమంలో ఆర్ఎంపీ, పీఎంపీలది, కీలకపాత్రే ఉంది





-ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

నవతెలంగాణ-బంజారా హిల్స్

గ్రామాల్లో వైద్యం చేసేందుకు ఆర్ఎంపీ, పీఎంపీలకు విధివిధానాలు ప్రకటించి వారికి గుర్తింపు సర్టిఫికెట్ జారీ చేయాలన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తన వంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు. ప్రయివేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్ మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు వైద్యం అందించడంలో ఆర్ఎంపీ, పీఎంపీల పాత్ర కీలకమని అన్నారు. గత ప్రభుత్వ హయంలో వీరి సేవలను పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. గతంలో చాలామందికి శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు ప్రదానం చేయలేదని, తమకు విధించిన నియమాల ప్రకారమే వైద్యాన్ని అందిస్తామని ప్రయివేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పులగ మోహన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నూతన ప్రభుత్వం తమను గుర్తించి వైద్య సేవలు అందించేందుకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ, పీఎంపీ, అధ్యక్షులు పోల్గం మోహన్,ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్, ఉప అధ్యక్షులు లక్ష్మి రాజ్యం,రవి వర్మ,కోశాధికారి పోషాద్రి, రాములు, జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస దొంగతనాలు



నవతెలంగాణ-కంటోన్మెంట్

పోలీస్ స్టేషన్ కూత వేటు దూరంలోనే ఓ ఇంట్లో 30తులాల బంగారంతో పాటు నగదు దొంగతనం జరిగిన ఘటన బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బోయినపల్లి పెద్దతోకట్ట దాసాంజనేయ స్వామి దేవ స్థానం వద్ద ఉన్న వైష్ణవి ఆర్కేడలోని ఫ్లాట్ నెంబర్ 202లో దొంగలు పడి సుమారు 30తులాల బంగారం, నగదు దొంగతనం జరిగినట్లు బాధితులు తెలిపారు. బేగంపేట్ ఏసీపీ రామలింగరాజు తెలిపిన వివరాల ప్రకారం న్యూబోయినపల్లిలోని దాసాంజనేయస్వామి దేవాలయం ఎదుట ఉన్న వైష్ణవి ఆర్కేడ్‌లో నివాసం ఉంటున్న వ్యాపారి సురేష్‌కు మార్, నాలుగురోజుల క్రితం కుటుంబ సభ్యులలో ఒకరు అనారోగ్యం కారణంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తిని చూడటానికి కుటుంబ సభ్యులు వెళ్లారు. తిరిగి వచ్చి చూసేసరికి ఇంటి తలుపులు తెరుచుకుని ఇంటిలో సామగ్రి చిందర వందరగా పడి ఉన్నాయి. బెడ్రూంలో చూసేసరికి అన్ని బీరువా తదితర తెరిచి ఉండటం గమనించి ఇంటిలో చోరీ జరిగిందని గ్రహించిన కుటుంబ స భ్యులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సంఘటనా స్థలానికి చేరుకున్న బోయినపల్లి పోలీసులు డీఐ విస్లావత్ సర్దార్నాయక్, బోయినపల్లి ఇన్స్పెక్టర్ లక్ష్మీ నారాయణరెడ్డిల అధ్వ ర్యంలో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. 30తులాల బంగారంతో పాటు కొంతనగదు పోయినట్లు బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. అదేవిధంగా కంసారీ బజారు రిపబ్లిక్ డే రోజున సంతోష్ ఇంట్లో దొంగలు చేరబడి ఐదు తులాల బంగారం, చోరీ జరిగిందని, సారీబజార్‌లో సోమవారం రాత్రి ఓ పాన్‌షాప్ యజమానిని బురిడీ కొట్టించిన 1000 ఫోన్ పే ద్వారా ఓవ్యక్తి దోపిడీ చేశాడని, అదేరోజు చాయ్ అడ్డాలో ఓ వ్యక్తిచాయ్ తాగిలోపు తన స్కూటర్‌లో ఉన్న 45 వేలు దొంగల చోరీ చేశారని పలువురు బాధితులు తెలిపారు. సోమవారం రాత్రి ఇదే కంసారీ బజార్‌లో నివాసం ఉండే అత్తుల కుమార్‌సింగ్ తన టీఎస్ 08కే ఏ8129 చెందిన బైక్‌ను దొంగలించినట్టు తెలియజేశారు. పోలీసులు ఫిర్యాదు తీసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సురేందర్‌కు న్యాయం చేయండి

- తెలంగాణ జనరల్ స్టూడెంట్స్ జేఏసీ

నవతెలంగాణ-బంజారా హిల్స్

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమంలో జై తెలంగాణ నినాదం చేసి ఉద్యోగం పోగొట్టుకున్న సురేందర్‌కు ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని తెలంగాణ జనరల్ స్టూడెంట్స్ జేఏసీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. మంగళవారం సోమాజిగూడ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు రాము పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం ఉధృతంగా కొనసాగుతున్న సమయంలో శిక్షణలో సమయంలో జై తెలంగాణ జై జై తెలంగాణ అంటూ నినాదాలు చేసి అధికారుల ఆగ్రహానికి గురై ఉద్యోగం పోగొట్టుకున్న సురేందర్ పరిస్థితి కడు దయనీయంగా ఉందని, తెలంగాణ రాష్ట్రంలో న్యాయం జరుగుతుందని ఉన్నతాధికారులు అప్పటి ప్రభుత్వ పెద్దల చుట్టూ తిరిగిన ప్రయోజనం లేకుండా పోయిందని వాపోయారు. ప్రజా పాలన అందిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అదే ఉద్యమ సమయంలో ఉద్యోగాన్ని వదిలిన డీఎస్పీ నళిని తిరిగి తీసుకునేందుకు సిద్ధపడగా అమె నిరాకరించిన విషయం తెలిసిందేనని అన్నారు. తనకు ఉద్యోగం కావాలని తపిస్తున్న సురేంద్రకు న్యాయం చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఉదాహరణ చాటుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓయూ విద్యార్థి సంఘ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వెస్ట్ జోన్ పరిధిలో సీఐలు బదిలీలు

నవతెలంగాణ-బంజారాహిల్స్

వెస్ట్ జోన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నూతన ఎస్ఐ జోలను నియమిస్తూ నగర సీపీ ఉత్తర్వులు జారీ చేశారు. బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించిన పి.సతీష్, ఎస్ఆర్ నగర్‌కు బదిలీ చేసినట్లు, బంజారాహిల్స్‌కు చెందిన కెఎం రాఘవేంద్ర, ఫిలింనగర్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ టాస్క్ ఫోర్స్ బదిలీ కాగా శ్రీనివాస్ అయన స్థానంలో రానున్నారు. మధురానగర్‌కు ఎస్.సైదులు, పంజాగుట్టకు బండారిశోభన్, బోరబండకు ఆదిరెడ్డి, జూబ్లీహిల్స్‌కువెంకటేశ్వర్‌రెడ్డి, నూతన సీఐల నియామకం జరిగినట్లు తెలిపారు.

అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ స్థలాలు

కార్పొరేటర్ పి.విజయరెడ్డి



నవతెలంగాణ-బంజారాహిల్స్

నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలకు సం బంధించిన ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతమవు తున్నా యని, వాటిని కబ్జా కోరల నుంచి కాపాడాలని కార్పొ రేటర్ పి.విజయరెడ్డి సీఎం రేవంత్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బుధవారం విలేకర్ల సమా వేశంలో వారు మాట్లాడుతూ (ఖైరతాబాద్), డివిజన్ చిం తల్ బస్తీ, (బంజారాహిల్స్),ఉదయ్ నగర్ కాలనీ (జూబ్లీ హిల్స్) డివిజన్ ఫిలింనగర్‌లలో ప్రభుత్వ పాఠశాలలకు కేటాయించిన స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నాయని, ఆ స్థలాలలో వెంటనే నూతన ప్రభుత్వ పాఠశాలలు నిర్మించాలని కబ్జాకోరులు ఆ స్థలాలలో టెంట్లు వేశారని వినతిపత్రంద్వారా తెలిపారు. అదే విధంగా జీహెచ్ఎంసికి బడ్జెట్ కేటాయించాలని జీహెచ్ఎంసీ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కోరారు. సానుకూలంగా స్పందించిన సీఎం సంబంధిత అధికారులు పర్యవేక్షణ నిర్వహించి, కార్యాచరణ మొదలుపెడతామని హామీ ఇచ్చారని ఆమె తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
బుధవారం | జనవరి 31, 2024 | www.navatelangana.com

జాతిపిత గాంధీ ఆశయాలు ఆదర్శప్రాయం



- కార్పొరేటర్ శ్రవణ్

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

జాతిపిత మహాత్మ గాంధీ ఆశయాలు, జీవన విధానం ప్రతీ వ్యక్తికి ఆదర్శప్రాయమని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ అన్నారు.మంగళవారం మల్కాజిగిరి చౌరస్తా గాంధీ పార్క్ లోని గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివా ళు లర్పించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. మానవాళిని అత్య ధికంగా ప్రాభావితం చేసిన గొప్ప వ్యక్తుల్లో మహాత్మ గాంధీ ఒకరన్నారు. బీజేపీ నాయ కులు డిఎన్ వెంకటేష్, విఠోభ, జీడి బాల చందర్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, కిరణ్, లింగారావు,జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

లైంగిక వేధింపులకు యువతి ఆత్మహత్య

నవతెలంగాణ-మీర్ పేట్

యజమాని లైంగిక వేధింపులకు తట్టుకోలేక యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం తూర్పు తక్కళ్ళపల్లి గ్రామానికి చెందిన ఓ మహిళకు ముగ్గురు కూతుర్లు. బతుకుదెరువు కోసం వచ్చి హైదరాబాద్‌లోని సంతోష్ నగర్ ఉంటున్నారు. రెండో కూతురు దివ్య(18) మీర్ పేట్ పరిధిలోని టీచర్స్ కాలనీ చౌరస్తాలో ది బాబ్ ఫ్యామిలీ సెలూన్‌లో 6నెలలుగా పని చేస్తోంది. సెలూన్ యజమాని మురళి యువతిపై కన్నేసి లొంగ తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాడు. దానిలో భాగంగా సోమవారం సాయంత్రం సెలూన్‌లోని ఓ గదిలోకి యువతిని తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. అది తట్టుకోలేక మనస్తాపం చెందిన యువతి.. శానిటేజర్ తాగింది. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించి యువతి మృతి చెందింది. యువతి బంధువుల ఫిర్యాదు మేరకు యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఇన్‌స్పెక్టర్ కాశీ విశ్వనాథ్ తెలిపారు.



పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

- కార్పొరేటర్ బి.విజయ్ శేఖర్ గౌడ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

భూగర్భ డ్రయినేజీ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని రంగారెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ బి. విజయ్ శేఖర్ గౌడ్ అధికారులు, కాంట్రాక్టర్ లను ఆదేశించారు. మంగళవారం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఆదర్శనగర్ లో రూ.73 లక్షల వ్యయంతో జరుగుతున్న భూగర్భ డ్రయినేజీ పనులను సంబంధిత అధికారులు, స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇబ్బం దులు పడకుండా డ్రయినేజీ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే రాజకీయాలకతీతంగా వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని తెలిపారు. గ్రేటర్ లోనే రంగారెడ్డి నగర్ డివిజన్‌ను ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, స్థానిక నాయకులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.



సిక్ విలేజ్(మట్ ఫోర్ట్ దోబీ ఘాట్) కంట్రోన్మెంట్‌లో మోడ్రన్ డ్రై క్లీనింగ్ మిషన్స్ వాడకంపై జరిగిన సమీక్ష సమావేశానికి జిల్లా జాయింట్ కలెక్టర్ మధుసూదన్, హైదరాబాద్ జిల్లా బీసీ సంక్షేమ అధికారి జి.ఆశన్న, జిల్లా వెల్ఫేర్ కమిటీ సభ్యుల జి. నరసింహ, జి.నరేష్, ఎం. మురళి, ఏ. నర్సింగ్ రావు, దోబీ ఘాట్ అధ్యక్షులు సత్యనారాయణ ,శంకర్ ,పరుశురాం, అదేవిధంగా రజక సంఘం నాయకులు కొన్ని సంపత్, కోట్ల శ్రీనివాస్, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి మరియాల గోపాల్, ఉపాధ్యక్షులు ఆ ల్యావ్ బాబు, నగర నాయకులు జి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుమ్మడి రాజు నరేష్ మాట్లాడుతూ 'గతంలో 2015 లో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం, తొలి తెలంగాణ మహాసభల సందర్భంగా మోడ్రన్ డ్రై క్లీనింగ్ మిషన్స్ అవసరాన్ని (వాడటం) డెమో ఏర్పాటు చేసి, . అప్పటి ప్రభుత్వానికి మిషన్స్ ప్రాధా న్యతను పలుసార్లు, ఆందోళన, పోరా టాల, వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. అప్పటి ప్రభుత్వం స్పందించి మట్ఫోర్టులో పైలట్ ప్రాజె క్టు కింద మిషన్స్ సాంక్షన్ చేయించారు. రాష్ట్రంలో సిద్దిపేట, కుషాయిగూడలో సంఘం చేసిన కృషి వలన అక్కడ వాడకంలో ఉన్నవి.. పలుచోట్ల డ్రై క్లీనింగ్ మిషన్స్ అవసరాన్ని కూడా ప్రభుత్వం ముందు పెట్టారు. మార్ట్ ఫోర్డ్ (సిగ్విలేజ్ ధోబిగట్లో) రెండు యూనిట్ల పరిధిలో 150 మంది వృత్తి కోవడానికి 80 లక్షల రూపాయల మిషన్స్ , అప్పటి ప్రభుత్వం సాంక్షన్ చేయడం జరిగింది దోబీగాటో. రెండు గ్రూపుల మధ్య చిన్న చిన్న మనస్పర్ధలు రావడం వల్ల కోర్టుకి ఎక్కారు. మిషన్స్ వాడటం లేదు. కావున అధికారులు, రజక సంఘం నాయకుల చొరవతో 29-01-2024 ఇరువురిని కూర్చోబెట్టి కోర్టులో వేసుకున్నటువంటి కేసును వెంటనే విత్ డ్రా చేసుకోవాలని ,ఇరువురిని ఒప్పించి తీర్మానం చేయడం జరిగింది. అతి త్వరలో మిషన్స్ వాడటం చేయాలని అందరి సమక్షంలో తీర్మానం చేయించడం జరిగింది' అని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులకు, రజక సంఘం నాయకులకు వారు ధన్యవాదాలు తెలియజేశారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉస్మానియా ఆస్పత్రిలో మంగళ్ హాట్ పోలీసులు అడ్మిట్ చేసిన ఓ గుర్తు తెలియని వ్యక్తి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందారు. ఎస్ఐ అస్లం షేక్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 25న సాయంత్రం 100 డయల్‌కు ఫోన్ వచ్చింది. సితారాంబాఘ్ బల హనుమాన్ దగ్గర ఫుట్ పాత్ పై ఓ వ్యక్తి పడి ఉన్నాడని తెలిపారు. దీంతో అక్కడే పెట్రోలింగ్ చేస్తున్న కానిస్టే బుల్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలిం చగా సుమారు 45 ఏండ్ల వ్యక్తి పడి అనారోగ్యంగా ఉండటంతో వెంటనే అంబులెన్స్ సహాయంతో ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఎవరా అని ఆరా తీసినా ఫలితం దొరకలేదు. 29న చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. -ధూల్‌పేట్

IN THE COURT OF THE IV ADDITIONAL DISTRICT JUDGE AT MAHABUBNAGAR
O.S.No. 08 of 2023

Between
Smt. K. Prashanthi and others ...Plaintiffs
And
Kethireddipalli Sudhakar Rao and others ...Defendants

NOTICE

To,
K. Rashika, W/o Ramaswamy, aged about 29 years, Occupation: House wife, r/o 2-82, Mirjaguda, Chevella village and mandal, Rangareddy district, Telangana State 501 503. ...Defendant No. 25

Take notice that the above suit filed for Partition of suit schedule properties and to declare the mutation proceedings as illegal and not binding on the plaintiffs and for consequential relief U/s 26 and Order VII, Rule 1 of C.P.C. against you and others the case is posted on 19-02-2024 for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Court on 19-02-2024 at 10-30 A.M. the suit will be decided ex-parte against you.

"By the Order of the Court"

A.P. Suresh & Associates,
Law Chambers,
Plot No.18, 2nd Floor,
Shree Ji Krupa, H.No.1-10-68/A/1,
Chikoti Gardens, Begumpet,
Hyderabad - 500 016
Cell No.: 9440296373

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE- CUM –II ADDL. METROPOLITAN MAGISTRATE, AT : MALKAJGIRI
O.S. No. 52 OF 2024

Between:
Pisipati Sesha Sai Kumar & another .... Plaintiffs
AND
The Tahsildar, Malkajgiri Mandal & others ... Defendants

To
All Concerned

SUMMONS FOR SETTLEMENT OF ISSUES
(Order V Rules 3 & 5 CPC)

Whereas the Plaintiffs above named have instituted a suit for Declaration to declare them as L.Rs of deceased Late Sri Pisipati Gurunath, and Late Smt. Jonnalagadda Lakshmi Sesha Prasanna and you are hereby summoned to appear in this Court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suiton the 14 th day of February, 2024, at 10-30 a.m. to answer the claim.

Take notice that in default of your appearance the suit will be heard and determined in your absence on merits.

//BY ORDER OF THE COURT//

M/s. K. Adithya,
J. Vamshi Krishna,
B. Vamshi,
Advocates,
H.No.12-1-508/57,Laxminagar,
North Lalaguda,Secunderabad.
Ph: 9494004111, 9618226714
ADVOCATE FOR PLAINTIFFS.

NOTICE
IN THE ADDITIONAL SPECIAL COURT IN THE CADRE OF DISTRICT JUDGE FOR TRIAL AND DISPOSAL OF COMMERCIAL DISPUTES, AT HYDERABAD
COP 79 of 2023

Between:
M/s Akshaya Marketing (India) Pvt Ltd. ...Petitioner
and
Indian School of Business & Others ...Respondents

To
1. Mr Devender G Reddy, Formerly Associate Director (Commercial) at Indian School of Business, c/o ISB, Gachibowli, Hyderabad. (last known address)
2. Mr Pradeep Singh Former Deputy Dean and CEO Mohali Campus Indian School of Business, c/o ISB, Gachibowli, Hyderabad (last known address)

Take notice that the above COP has been filed by the Petitioner challenging the award 30-11-2021 in re Akshaya Marketing (India) Pvt and Indian School of Business and others. The above COP is posted to 23-02-2024 for your appearance in the above matter at 10:30 A.M. You can appear in person or through your counsel on the said hearing date, failing which the matter will be decided in your absence.

//By Order//
D.Srinivas Prasad
Smt P.Sree Ranjini,
D.Shalini Shravanthi, Farha Siddiqui,
Counsel for the Petitioner
Plot no.15, Ground Floor, Shobana Colony, West Marredpally, Secunderabad.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT SANGAREDDY
I.A.NO. 12 OF 2024
IN
I.A.NO. 270 OF 2023
IN
O.S.NO. 5 OF 2011

Between :
Yempally Ramulu ...Petitioner / Plaintiff.
AND
M/s. Pennar Industries & 12 others. ...Respondents / Defendants.

To,
Thandra Mahendar Rao S/o. Ramchander Rao, Aged: Major, Occ: Business, R/o. Sikhwadi (V), Secunderabad.

NOTICE

Whereas the Plaintiffs filed the above case against you & others. The case is posted on 20-02-2024 for your appearance before the above said court on the said date at 10.30 a.m. if you fails to appear on the said date and time before the said court the case will be decided as per law.

// BY ORDER OF THE COURT //
P. RAVI,
Advocate,
Sangareddy.

IN THE COURT OF HON'BLE II ADDL JUNIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT MALKAJGIRI
O.S.No.974 of 2023

Between:
Smt S.Rajitha &Others .... Petitioners
And
The Thahsildar, Malkajgiri Mandal &Others ... Respondents

Public Notice

General Public are hereby notified that my Clients Smt S.Rajitha & Others have filed above Suit for declaring them as Legal Heirs in respect of her husband Late Chintala Prakash. That the above case is posted for hearing on 6/2/2024 and anybody having any objection for declaring the Petitioners herein as Legal heirs of Late Chinthala Prakash, S/o.Late Balanarasimha may represent their case before the Hon'ble Court on the above date of hearing failing which, the matter will be decided and no Objections of whatsoever nature will be entertained thereafter.

By Order of Court
A.S.Shanker Goud,
Advocate
Plot No.9, Lothukunta
Secunderabad-500 015, TS.
Mobile No.7672018397

IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S.No. 401 of 2024

Between:
Smt. M.Yakshini Devi, W/o.Late S.Balakrishna aged about 42 years, Occ: Government Employee R/o.H.No.7-1-209-/2/A, Ameerpet Near Satyam Theatre, Hyderabad, Telangana-16. ... Plaintiff
AND
1) The Tahasildar/Mandal Revenue Officer Ameerpet, Hyderabad-16
2) All Concerned ... Defendants

To
All Concerned ...Defendant No.2

This is to inform that the above named Plaintiff have filed suit for Declaration for declaring heras legal heir of LATE S.BALAKRISHNA S/O.LATE S.RADHA KRISHNA,the case is posted on 26-02-2024. If anybody having any objections, they are hereby directed to appear before the above mentioned court on the above said date at 10.30.A.M. either in person or through an Advocate, if failed to appear before the court, the matter will be decided as per law.

// By the Order of the Court //
M/S.K.RANJIT KUMAR
Advocate
Office at Flat No.101, Vijaya Mani SaiArcade, H.No.81-369/370/346, Shivaji Nagar, Secunderabad-03

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: MALKAJGIRI
O.S. NO. 970 OF 2023

Between :
GATTU KUMARA SWAMY & OTHERS ... Plaintiffs
AND
TAHSILDAR & ANOTHER ...Defendants

To
All Concerned .... Defendants

NOTICE

That the above named plaintiffs have filed the above said suit for Declaration of Legal Heirs of deceased Gattu Anuradha W/o. Gattu Kumari Swamy who died on 22-10-2022 and the said matter is posted on 07-02-2024. If any person/s are having any claim or objection, then they may appear before the above said Hon'ble Court on the said date at 10.30 A.M. either in person or through the counsel, failing which the matter will be decided in your absence as per law.

// BY ORDER OF THE HON'BLE COURT //
R. VIJAY BHASKAR
Advocate
Cell : 9963922395, 9849841623

LOSS OF DOCUMENT

The Public, in general, is hereby informed that Our Clients Sri Nukkanti Krishna Brahmam, S/o Ramakrishnaiah R/o. R/o Flat No. 2102, Tower -1, Marina Skies, Green Hill Road, Moosapet, Hyderabad 500018 have lost Original Registered sale deed vide document **No. . 3406/1994** dated **6th October 1994,** in his house. Any person/s who may have received the same may be pleased to hand over the original document at the below-said address and for the kind act, my client shall be ever obliged.

HYDERABAD
Date: 30.01.2024

Mayur Mundra, Advocate,
102, 2nd Floor, KGN Plaza,
Street No. 9, Himayathnagar,
Hyderabad – 500 029.
+91 98490 13595
mayur@dmaadvocates.com

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD.
O.S.No. 3379 OF 2023

Between:
Canara Bank, Asifnagar Branch ...Plaintiff
AND
Kona Pavani and another ...Defendant

To,
Kona Pavani, W/o. Srinivas Kona R/o. A-102, Road No. 70, Journalist Colony, Jubilee Hills, Hyderabad.

The above Plaintiff herein filed the above suit for Recovery of Amount against the Defendant as the Defendant is avoiding to receive the court summons and as per the orders of the Hon'ble court the Plaintiff published the summons to appear before the above said Court.

The above case is posted on 31/01/2024 at 10.30 AM for your appearance before the Hon'ble VII Junior Civil Judge, City Civil Court, at Hyderabad, failing which the matter will be disposed off according to Law.

" BY THE ORDER OF THE COURT "

Sd/-
M/s.Mahesh Associates,
N.Mahesh,C.R.Shivani,
S.Nirmala Devi,
Advocates,
#5-33, Durganagar, Beside DSNR Bus stand, Dilsukhnagar, Hyderabad.
Cell. No. 9908462777.

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL (HON'BLE V ADDL. DIST. JUDGE) :: AT BODHAN
O.P. No. 11 of 2023

Between:-
Siddaiah Pokala **...Petitioner**
And
United India Insurance Co.Ltd., and others **Respondents**

To:
R-3:
Mr.Pottri Kiran S/o. Murali, aged 27 years, Driver of the TATA INDICA Car bearing no. **TS-06-UB-3335,** R/o. H.No. 7-1-302/45/11/13, Saibaba Nagar, B.K.Guda SR Nag ar, Hyderabad, PR R/o. Nadar guda, Hyderabad.

Whereas, the above petitioner has filed a petition for grant of compensation U/sec.163-A of M.V.Act, before this Court. Several times notices sent to you were returned un-served.

Take notice that the above case is posted to **14-02-2024** for your appearance. You are hereby directed to appear in person or through a pleader before the Court M.A.C.T. (Hon'ble V Addl. Dist. Judge) Bodhan, Dist. Nizamabad, on **14-02-2024** at 10.30 a.m., failing which the matter will be decided in your absence.

//BY ORDER OF THE COURT//
V.M. SUDHAKAR
Advocate-Bodhan
cell-94400 90336

PUBLICATION
IN THE COURT OF THE HON'BLE PRL.DISTRICT JUDGE (MACT) AT: KARIMNAGAR
I.A.NO.1113 OF 2022
IN
M.V.O.P NO.407 of 2021

Between: -
Chennupati Narsimha Rao Goud ...Petitioner/Respondent No.2
AND
Kandi Kumar and others ... Respondents/Respondents

To
NANDU MOTORS, Auto Consultants, # 7-2-49/5/A68, Opp: Eat-N-Pack Hotel, Balkampet Main Road, Hyderabad - 18, R/by its proprietor.
(Proposed Respondent No.3)

Whereas the above named Petitioner/Respondent No.2 has filed a implead petition to implead you in the above MVOP and summons issued to you are returned as un-served. Take notice that the above case is posted on **27-02-2024** for your appearance if any, you are hereby summoned to appear before the above said Court **at 10:30 A.M.** either in person or through an advocate failing which the matter will be decided as per law.

// BY ORDER OF THE COURT //
Sd/-
JANAGAMA NARESH
Advocate
Counsel for the Petitioner/R2
H.No. 5-7-420, LIG 1-182, Housing Board Colony, KARIMNAGAR-505 001.
Cell: 9949200562

FORM NO.2 SUMMONS FOR SETTLEMENT OF ISSUES
IN THE COURT OF HON'BLE X JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURTS AT: HYDERABAD
O.S. No. 1629 OF 2022

BETWEEN:
Marturi Bhanu Pratyusha ...Plaintiff
AND
K.V.Raghu ...Defendant

To,
D1. K V Raghu, S/o Kaveti Venkatesam,Proprietor of Prameela Art Printers,Having its office at 1-179/A/8, Bhagyanagar Complex,RTC 'X'Roads, Hyderabad, Telangana- 500020
Also R/o. H.no.8-6-652, Sri Ram Colony,B.N.Reddy Nagar, Vanasthalipuram,Hyderabad, Telangana.

Whereas the Plaintiff has instituted a suit against you for Suit for Recovery of Amount under Section 26 R/W Order 7 Rule 1 of Civil Procedure Code, 1908. You are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such question on the 22nd day of February, 2024 at 10:30 o'clock.Take notice that on default of your appearance on the date before mentioned the suit will be heard and determined in your absence.

By Order of Court
M/S. DMA Advocates
DAMODAR MUNDRA,
DINESH K GILDA
G VENKATESH,
DIVYA MUNDRA
MEENAL SURANA
DUVVALA NITHIN
Advocates
102, II Floor, KGN Plaza, Street No.8, Himayatnagar Hyderabad.
Cell No. +91 98480 80435

IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.NO. 4428 OF 2023

BETWEEN:
Peddada Satyavani & others ...Plaintiffs
AND
Deputy Commissioner GHMC & others ...Defendants

MEMO FILED ON BEHALF OF PLAINTIFF

May it please your Honour,
In the above matter this Hon'ble Court directed the plaintiff to publish the notice in newspaper daily. Accordingly, we published the same in Telugu daily newspaper Nava Telangana **on 19-2-2024** and the said published copy is enclosed here with for perusal of this Hon'ble Court. Hence this memo.

COUNSEL FOR PLAINTIFF
KAATRAPATI SATYA NARAYANA
T.NIKITHA, H.JALAJARANI
AKULA.MADHURI
SREEDHAR SHETTI GARI
K.MANIRAMA CHANDRA.
H.NO: 2-2-1127, F2.
SIDDHARTHA MANSION.NEW NALLA-KUNTA, HYDERABAD-44
Cell-9849405073

FORM NO.2 SUMMONS FOR SETTLEMENT OF ISSUES
IN THE COURT OF HON'BLE X JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURTS AT: HYDERABAD
O.S. No. 1627 OF 2022

BETWEEN:
Maruti Satya Prakash Giri ...Plaintiff
AND
K.V.Raghu ...Defendant

To,
D1.K V Raghu, S/o Kaveti Venkatesam,Proprietor of Prameela Art Printers,Having its office at 1-179/A/8, Bhagyanagar Complex, RTC 'X' Roads, Hyderabad, Telangana- 500020.
Also R/o. H.no.8-6-652, Sri Ram Colony,B.N.Reddy Nagar, Vanasthalipuram,Hyderabad, Telangana.

Whereas the Plaintiff has instituted a suit against you for Suit for Recovery of Amount under Section 26 R/W Order 7 Rule 1 of Civil Procedure Code, 1908. You are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such question on the 22nd day of February, 2024 at 10:30 o'clock. Take notice that on default of your appearance on the date before mentioned the suit will be heard and determined in your absence.

By Order of Court
M/S. DMA Advocates
DAMODAR MUNDRA,
DINESH K GILDA
G VENKATESH,
DIVYA MUNDRA
MEENAL SURANA
DUVVALA NITHIN
Advocates
102, II Floor, KGN Plaza, Street No.8, Himayatnagar Hyderabad.
Cell No. +91 98480 80435

IN THE COURT OF THE HON'BLE PRL. DIST. JUDGE AT: KAMAREDDY
O.S. No. 3 of 2023

Between:
Narendra Rajaram Avadotha **Plaintiff**
And
Arkala Srinivas and others **Defendants**

To.
Defendants No.
13. Pabba Venkatesham S/o P. Rajalingam, aged about 75 years, Occ: Business, R/o H.No. 16-6-337, Noor Khan Bazar, Hyderabad.
21. Thota Varalaxmi W/o T.S. Shesha Rao, aged about 64 years, Occ: House Hold, R/o H.No. 11-3-354/5, Sreenivasa Nagar Colony, Secundrabad City-361.

Take notice that, Where as the above case the has instituted suit against you for declaration of title and declaration of documents as null and void, recovery of possession and also IA NO. 304/2023 for temporary injunction restraining the alienation. That the summons and notices were sent to you Defen dant No.2, 3, 17 and 20 for appearance several times and you intentionally unclaimed the same. The above case is posted on 09-02-2024 for your appearance in the above Court. Further you are hereby informed to appear in the above Court On **09-02-2024 at 10.30 a.m.** in person or through Advocate to answer and you further directed by the Hon'ble court to file written statement of your defence within 30 days failing which the matter will be heard and decided in expartee.

// BY ORDER OF THE COURT //
Sd/-
V. AMRUTHA RAO
B. SURENDER REDDY
Advocates, Kamareddy

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE CUM XV AMM: RANGA REDDY DISTRICT, AT: IBRAHIMPATNAM
O.S.NO. 4 OF 2024

BETWEEN:
1)Bairishetty Suhasini W/o.late. Bairesetty Anup kumar, Agedabout 49 years, Occ: Pvt. Employee,
2)Bairishetty Anusha D/o.late Bairesetty Anup Kumar, Agedabout 26 years, Occ: Student,
3)Bairishetty Sushmitha D/o.late Bairesetty Anup Kumar, Agedabout 23 years, Occ: Student, All R/o.H. No.12-13-840,Gokul Nagar Colony Tarnaka, VTC, Secundrabad-17 ...Plaintiffs
AND
1) All concerned
2)The Mandal Revenue Officer / Tahsildar Ibrahimpatnam Mandal, R. R. District. ...Defendants

To
All Concerned

The plaintiffs have filed the above suit for declaration to declare the Plaintiffs are legal heirs of late Bairishetty Anup Kumar, who died **on 7-6- 2009** and also successors of suit schedule property i.e. open Plot of land bearing No.251, Adm. 282 Sq. yards, equivalent to 235.78 Sq.meters, in Sy.No.42/U, 43/U, 43/EE, 44/EE, 42, 42/A, 43, 43/A, & 44, situated at Ramdaspally Village & Grampanchayath, Under Ibrahm patnam Revenue Mandal, Ranga Reddy District,

If any person/s may having any objection in respect of above claim, may appear before the Hon'ble Principal Junior Civil Judge cum XV AMM, R. R. District, at Ibrahim patnam, **on 21-2-2024 at 10-30 AM**, either in person or through counsel, otherwise the matter will be decided accordingly.

//BY THE ORDER OF HON'BLE COURT//
M/S.GAJJALA SRINIVAS REDDY
ADVOCATES,
Cell No.9391020405

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDERABD
O.S.NO.1724 OF 2021

BETWEEN:
D.Laxminarayana ...Plaintiff
And
R.Madhavi Madhiha ...Defendant

To
R.Madhavi Madiha W/o. Mohammed Nooruddin, Aged about 37 years, Occ: Private Service & Business, Flat No.504, R.C.Diamond Homes, Near Navodaya School, Serilingampally, Rangareddy District-500 019.

Please take notice that, in the above matter, the Plaintiff herein is field the above suit for eviction and recovery of arrears of rent against you and the same is posted **on 13-02-2023** for your appearance. Further the Hon'ble Court directed you to appear before the court within **7 days** from the date of publication of this notice.

That the above suit is posted on **13-02-2023** for your appearance. Hence, your are requested to appear before the Hon'ble Court as directed by the Hon'ble Court either personally or through an Advocate, otherwise the matter will be decided exparte.

(BY ORDER OF THE HON'BLE COURT)
P.VIJAYA BHASKER REDDY
M.MADHAVA REDDY
ADVOCATES
H.No. 3-4-729, Barkatpura, Hyderabad-500 027 98486 86441

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా క్రింద పేర్కొన్న నా క్లయింటు అయినటువంటి Sri Shaik Faisal Yesdani, S/o. Shaik Farooq Yesdani, R/o. H.No.42-739/2/1, S.P. Nagar, Moula-Ali, Malkajgiri Mandal, Medchal-Malkajgiri Dist., Telangana (ఆధార్ నెం.7455 8476 0251) వారి యొక్క ఆస్తికి సంబంధించినటువంటి డాక్యుమెంటు నెం.1003/2020 తేది. 24.01.2020 25. ఎస్.ఆర్.ఓ. ఉప్పల్ తేది: 18.12. 2023 రోజున ఉదయం 11.00గం ॥ల సమయంలో మౌలాలి నుండి మల్కాజిగిరికి ప్రయాణం చేస్తుండగా మార్గమధ్యములో పైన తెలిపిన డాక్యుమెంట్లు పోగొట్టుకొని యున్నారు. ఇట్టి డాక్యుమెంట్లుపై ఎటువంటి అక్రమ లావాదేవీలు జరిపినా, మా క్లయింటు తీసుకొని క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని తెలియజేయదమైనది. మరియు ఇట్టి డాక్యుమెంటు ఎవరైనా తీసుకువచ్చి ఇచ్చిన యెడల వారికి తగిన నగదును బహుమతిగా ఇవ్వడం జరుగుతుంది.

ఆస్తి వివరములు

ప్లాట్ నెం.63, సర్వే నెం.11, 12, 13, 14 మరియు 16, ఇందిరానగర్, మీర్పేట్, మౌలాలి, హైదరాబాద్ - 500 040.

మునుకూరి హరికృష్ణ
అడ్వకేట్
సెల్: 9398925796
Plot No.149, Sai Nilayam Street No.5, Krishnanagar, Moula-Ali, Hyderabad - 500 040.
Cell: 9398925796

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGEAT SANGAREDDY
I.P No. 7 of 2023

Between :
Aditya Jonnada @ J. Aditya Yeshashwin. ...Petitioner
AND
Gangi Vimal Mithra. ..Respondents

To,
6. HDFC Branch: Sanjeev Reddy Nagar, Address: No 8/3/114/7, Mind Q Systems Building, Srinivas Nagar Colony, SR Nagar, Hyderabad-500038
7. IDFC IDFC First Bank Limited, Brunch office at Door No. 6-3-354, 2nd floor SBTowers Near Nagarjuna Cricle, Banjara hills, Road No.1, Hyderabad-500034

Please take notice that the petitioner has filed the above case against you vide I.P.No. 7/2023 before the Hon'ble Senior Civil Judge, at Sangareddy, therefore, you are hereby directed to appear on 06.03.2024 at 10.30 A.M. in the above insolvency petition in the said Hon'ble Senior Civil Judge, Sangareddy, if you failed to make your appearance before the Hon'ble Court on the said specified date and time either in person or through an advocate, then the case will be decided exparte.

//BY THE ORDER OF THE COURT//
B.P.HARISHWAR
V.MAHESHWAR
Advocates
Sangareddy District
Cell : 9391978919

IN THE COURT OF HON'BLE IV ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM XV ADDL. METROPOLITAN MAGISTRATE, MEDCHAL MALKAJGIRI DISTRICT AT: KUKATPALLY.
O.S.NO: 37 OF 2024.

BETWEEN:
1.DANDU NARSING RAO GOUD, S/O Late Dandu Rajamallaiah, H.No.6-4-44, Kombati basthi, Near Gandamma temple, Bala Nagar x roads, District Ranga reddy, state telangana, pin code: 500037.
2.DANDU PRAVEEN GOUD, S/o.Dandu Narasing Rao goud, H.No: 6-10-109/5/1/B, Vinayak Nagar, Near Adarsh school, Bala nagar, Sub district : Tirumalagiri, Hyderabad, State:Telangana, Pin code 500042.
3.DANDU NAVEEN GOUD, S/o.Dandu Narasing Rao goud H. No: 6-10-91/49/B, Vinayak Nagar Balanagar Sub District : Tirumala giri, Hyderabad, State: Telangana, Pin code: 500042.
4.DANDU MALLIKARJUN GOUD, S/o.Dandu Narasing Rao, H.No: 6-4-44. Komati Basthi,Gandamma Temple, Balanagar,District: Medchal Malkajgiri, State Telangana, Pin code: 500037.
5.MALLAMPETA MADHAVI, W/o.Mallampeta srinivas Goud, H.No: 799 Old Mig Bhel, Serilin gampally,District Ranga Reddy, State Telangana, Pincode: 500032. ...PLAINTIFFS
AND
1.THE TAHASILDAR, Balanagar Tahsildhar Medchal Malkajgiri Dist
2.ALL CONCERNED ...DEFENDANTS

NOTICE

TO,
All Concerned,

Please take notice that the Plaintiffs/Petitioners filed the above O.S.37 OF 2024 against all the concerned for issuance of Declaration of Legal Heirs to petitioners who are Legal Heirs of Late DANDU PENTAMMA and you are hereby summoned to appear before the court **on 12.02.2024 at 10.30 AM** before the court of Hon'ble iv additional junior civil judge-cum xv additional metropolitan magistrate, medchal malkajgiri district at kukatpally. In person or by an advocate duly instructed. If you fail to appear on the above said date and time, the matter will be heard and determined on merits.

(BY ORDER OF THE COURT)
N.DURGA REDDY
SAIDA REDDY
ADVOCATES
H.No.12-13-483/1/3, Street No.1,Tarnaka, Secunderabad

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT: NIZAMABAD
O.S.NO. 132 OF 2017

Between:-
1. Smt. Yendala Narsu Bai W/o Lim badri, age 48 years, Occ: House wife R/o H.No.5.11.69 Yellammagutta, Nizamabad and others **..Plaintiffs**

And
1.Yendala Limbadri S/o Oddenna, age 52 Years Occ: Agriculture R/o H.No.5 .11.6 9/1 Yellammagutta, Nizamabad (died) and others.

To,
1. Pujala Srikanth S/o Hanmanth rao, Age :39 yrs, Occ: Business R/o. H.NO 16.11.16/D/2, Sripuram colony, Malakpet, Hyderabad. Documents No, 9553/2019. No:-9560/2019.
2. Baddam Dhana Laxmi D/o. Sanjeev Reddy, Age 30 yearsm Occ:Pravate Em ployee, H.No,5-53, Mupkal, Nizamabad. Documents No, 1382/2021.

Where as the above named Plaintiffs have filed the above suit for Partition against the defendants, notices were sent to you Detendant No... &.. retumed un served. Hence the Hon'ble Pri Junior Civil Judge, Nizamabad, ordered for substitute of service of notice, by publishing, a publication of summons Notices in **NAVA TELANGANAGA DAILY,** You are hereby informed to appear before this Hon'ble Prl Junior Civil Judge court in person or by a pleader duly instructed on the **15th FEB 2024 at 10.30 A.M.** to show cause against the partition suit falling which the said suit will be heard and determined exparte

// BY THE ORDER OF THE COURT//
Sd/-
Akula. Ramesh,
Advocates, Nizamabad

IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT: AT: HAYATHNAGAR
O.S.NO. 386 OF 2022

Between:
Vadde Venkateshwarlu, S/o. Vadde Beemaiah .....Plaintiff
AND
K.Prabhakar Reddy, S/o.K.Malla Reddy & 22 Others .....Defendants

To
Syed Adil Ahamed, S/o.S.M. Ahamed @ Akbar Age. Major, Occ. Business, R/o.H.No.17-2-59 2, Saidabad Colony, Hyd-059, TS ..... Defendant No.3
Kubra Fatima, D/o.S.M.Ahamed Akbar Age.Major, Occ.Pvt. Employee, R/o. 17-1-376/H/B/37, Near Sanotsh Nagar Colony Saidabad, Hyd- 500 059, Telangana .....Defendant No. 4
S.M.Ahamed, Syo.Syed Shabbir Ahamed Age.Major, Occ. Business, R/o.H.No.17-2-592, Saidabad, Hyderabad-059, TS. .....Defendant No.5
K.Nageshwar Rao,S/o.K.Jangaiah Age.Major, Occ. Business, R/o. Flat No.202, Ravi Kiran Apartments, Vinay Nagar, Saidabad, Hyd-500 059, Telangana .....Defendant No.16
D.Sujatha W/o.Venkatesh Age. Major, Occ. House Wife, R/o.H. No.3-11-48/3, Shiri Shankar Colony, L.B. Nagar, Ranga Reddy District-500 074, Telangana .....Defendant No.17
G.Laxmi, W/o.G. Swamy Age. Major, Occ. House Wife, R/o. H. No.3-13-865/1/A, Shivamma Nagar, L.B. Nagar, Saroornagar. Ranga Reddy District - 500 074, Telangana .....Defendant No.18
B.Madhusudhan Reddy, S/o. B. Penta Reddy Age. Major, Occ. Business, R/o.H.No.17-2-597/1, Saidabad Colony, Hyd-059, TS .....Defendant No.20
Patti Madhava Reddy, S/o.Sai Reddy Age.Major,Occ. Agriculture R/o.Velugupalli Village, Tungaturti Mandal, Nalgonda District - 508 202, Telangana .....Defendant No.21
Katta Venkat Reddy, S/o. Gopal Reddy Age. Major,Occ.Agriculture R/o. Raghavapuram Village, Kodad Mandal, Suryapet Taluq, Nalgonda District - 508 213, Telangana .....Defendant No.22

Please take notice that, the above said Plaintiff in the above suit has filed suit against you and others, to Suit Filed For Declaration Suit Filed For Declaration To Declare The Plaintiff As Absolute Owner And Possessor Of The Suit Scheduled Property & Conse quently To Declare The Regd. Sale Deeds No's - Un-Registered Agree ment Of Sale On **15.01.1983**, Un-Registered Sale Deest, Dated, **09.05.1984,** Doc.No.5195/01, Dated. **01.06.2001**, Doc. No.10321/2003, Dated. **07.11.2002**, Dos. No.10322/2003, Dated. **07.11. 2002** At SRO Peddamber pet, 4228/2017, Datesd. **17.03.2017** At SRO, L.B. Nagar, A.P, 718/Iv/1987, Dated.**19.08.1987**, Doc. No.6493/1991, Dated.**15.06.1991**, Doc. No. 6498/1991, Dated.**15.06.1991** At Hyderabad East, As Null And Void And Not Banding On The Plaintiff & Grant Of Perpetual Injunction, against the Defendants. The above suit is posted to **09.02.2024.** You are hereby summoned to appear before this Hon'ble Court **on 09.02.2024, at about 10.30 A.M.**, either in person (or) through an Advocate, failing which the matter will be decided as per law. Hence this notice.

SCHEDULED PROPERTY

All that the OPEN PLOT bearing No.235 Part, admeasuring 550 Sy. Yards (Out of 760 Sy. Yards) & Plot No.235 Part, admeasuring 135 Sy. Yards (Out of 635 Sq. Yards) total admeasuring 685 Sq. Yards equivalent to 572.72 Sy. Meters, in Sy. No. 266, situated at Peddam berpet Kalan, Peddambe rpet Village & Gram Panchayat, Hayathnagar Mandal, presently Abdullapurmet Mandal, Ranga Reddy District, Telangana, is bounded by;
North: Plot No. 236
South : Plot No. 235 Part
East: Plot No. 240 & 241
West :25' Wide Road

(BY ORDER OF THE COURT)
M/s.CHAKRAVARTHY TALLURI
Advocates & Associates
Hayathangar - Ranga Reddy
Mobile No.99890 66858, 94910 55858 Counsel for the Plaintiff

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
బుధవారం | జనవరి 31, 2024 | www.navatelangana.com

సీఐ గోవర్ధన్‌గిరికి టీ.టీడీపీ నాయకుల సన్మానం



నవతెలంగాణ-ఘట్కేసర్

టీ.టీడీపీ ఘట్కేసర్ మండల అధ్యక్షులు వేముల సంజీవగౌడ్ ఆధ్వర్యంలో ఘట్కేసర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వచ్చిన సీఐ గోవర్ధన్ గిరిని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సామల జగన్మోహన్‌రెడ్డి, పి.సురేందర్‌రెడ్డి, బొట్టు సూరి, మడ్డి రాము, కొత్త భిక్షపతి గుప్తా, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో మహాత్మా గాంధీ వర్ధంతి



నవతెలంగాణ-సిటీబ్యూరో

దేశ స్వాతంత్య్రం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనులను స్మరించుకుంటూ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘన నివాళు లర్పించారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ నేతృత్వంలో సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొని స్వాతంత్రోద్యమ అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లామనే ధృఢ సంకల్పంతో వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వీరశైవుల క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కాప్రా

కాప్రా వీరశైవ సమాజం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2024 క్యాలెండర్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు స్వర్ణ రాజ్ శివమణి, సింగిరెడ్డి శిరీషాసోమశేఖర్ రెడ్డి, జెర్రిపోతుల ప్రభుదాస్‌తో కలిసి మంగళవారం కాప్రా విజయ హై స్కూల్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. వీరశైవుల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. సామూహిక కార్యక్ర మాలు నిర్వహించేందుకు బసవ భవన్ ఏర్పాటుకు సహకరిస్తానని పేర్కొన్నా రు. వీరశైవులకు శ్మశాన వాటిక ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, సింగిరెడ్డి ధన్‌పాల్ రెడ్డి, గుండారపు శ్రీనివాస్ రెడ్డి, పజ్జూరి పావనీమణిపాల్ రెడ్డి, విజయ హై స్కూల్ కరస్పాండెం ట్స్ కుప్పునూరు రాజేష్, కొప్పునూరు ప్రవీణ్, నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కొత్త అంజిరెడ్డి, సుడుగు మహేందర్‌రెడ్డి, కాసం మైపాల్‌రెడ్డి, బన్నాల ప్రవీణ్, బద్రుద్దీన్, బేరి భాస్కర్ గౌడ్, మహేష్ గౌడ్, నవీన్ గౌడ్, వీరశైవ పెద్దలు యావపురం విశ్వనాథం, గంగా ఈశ్వరయ్య శశి కుమార్, సమాజ అధ్యక్షుడు దేశాయి బండే గౌడ, వుల్లెం బాల్రాజ్, యావాపురం రవి, జ్ఞానేశ్వర్, శివానంద్, శంభు లింగం, మాన్కరి శివ, మఠం శివ కుమార్, రామ్ భద్రయ్య, భీమశంకర్, సిద్దేశ్వర్, గిరిజాపతి, భద్రయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కాప్రాలో పౌర హక్కుల దినోత్సవం



నవతెలంగాణ-కాప్రా

కాప్రా మండల డిప్యూటీ తహశీల్దార్ కె.రాధిక ఆధ్వర్యంలో గాంధీనగర్ కమ్యూనిటీహాల్‌లో మంగళవారం పౌరహక్కుల హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పౌర హక్కులపై పలువురు మాట్లాడారు. పౌరహక్కులకు ఎవరూ భంగం కలిగించొద్దని సూచించారు. ఈ కార్యక్రమం లో మండల అధికారులు శ్రీలక్ష్మీ, ఎస్. గోపాల్, కుషాయిగూడ ఏఎస్ఐ అశోక్‌రెడ్డి, జీహెచ్ఎంసీ జవాన్ పి.దశరథ్, ఎస్ఎఫ్ఏ మంజుల, ఆశావర్కర్లు ప్రేమలత, ఏఎన్ఎం ప్రసన్న, మాధవి, అరుణ రాధిక, గాంధీనగర్ వాసులు ఎన్. మహేష్, ఎం. భిక్షపతి , నర్సింగ్‌రావు, బి. శివరామ కృష్ణ , కురునెల్లి వెంకట్, జి. బాలయ్య, బి. రాకేష్, ఎస్. యాదగిరి తదితరులు హాజరైయ్యారు. అనంతరం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీచిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఆటో కార్మికుల సమస్యలపై కిషన్‌రెడ్డికి వినతి



నవతెలంగాణ-కాప్రా

ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మల్లాపూర్ డివిజన్ బీఆర్‌టీయూ ఆటో యూనియన్ నాయకులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి మంగళవారం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ వారు వారి సమస్యలను వివరించారు. ఆటో కార్మికులు నెల రోజులుగా ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.12వేలు ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం రోజుకు వెయ్యి రూపాయాల ఆదాయంపై గండికొట్టిందని కిషన్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం కిషన్‌రెడ్డి మాట్లాడుతూ..ఆటో యూనియన్ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, బొసాని పవన్, కాప్రా డివిజన్ ప్రెసిడెంట్ రామాంజనేయులు, పి.రమేష్, బాలకృష్ణ, శ్రీనివాస్, యు.రమేష్, సాయి కిరణ్ పాల్గొన్నారు.

స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి సందర్భంగా కాప్రా సర్కిల్ ఆవరణలోని మహాత్మా గాంధీ విగ్రహం దగ్గర నివాళులర్పించారు. అనంతరం మతోన్మాదం పై చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు,ప్రజాతంత్ర ఉద్యమ నాయకులు కోమటి రవి, శ్రీమన్నారాయణ, జయరాజు, గగన్ కుమార్, కేకే ప్రసాద్ బాబు, ఈసీఐఎల్ రిటైర్డ్ ఏజీఎం ఈ నాగయ్య, అబ్దుల్ రహీం మాట్లాడుతూ.. స్వాతంత్రానికి మూల పురుషుడు గాంధీని మతోన్మాద శక్తులు హత మార్చడం దారుణమన్నారు. మతోన్మాదం దేశాన్ని ఐక్యంగా ఉంచలేదని పేర్కొన్నారు. నేటి పాలకులు మతతత్వంతో రాజ్యాంగాన్ని తూట్లు పొడిచి తిరిగి మనువాదాన్ని తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. దానికి వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. నేడు ప్రజల్లో వైష్యమ్యాలు సృష్టించి ప్రజలను మతపరంగా విభజిస్తున్నారని చెప్పారు. గాంధీజి మత సామరస్యానికి కృషి చేశారని, దానిని తట్టుకోలేని మతతత్వవాదులు గాంధీని హతమార్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీమన్నారాయణ, జయ ప్రకాష్ , రుక్కయ్య , శివకుమార్, శారద, శ్రావణ్ కుమార్, కుమారస్వామి, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

సుద్ధకుంటలో రోడ్డు వ్యర్థాలు పోసిన వారికి రూ.10 వేలు జరిమానా




నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని పరిసర ప్రాంతాలలో ఎక్కడ చెత్త వేసినా సదరు వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని బోడుప్పల్ నగర పాలక సంస్థ కమిషనర్ వేణు గోపాల్‌రెడ్డి అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని సుద్ధకుంటలో సీసీ రోడ్డు వ్యర్థాలను వేసిన వ్యక్తిని గుర్తించి అతడికి రూ.10వేల జరిమానా విధించారు. ఎవరైనా కార్పొరేషన్ పరిధిలోని ఎక్కడ చెత్త వేసినా నగర పాలక సంస్థ ప్రజలు కార్యాలయ కంట్రోల్ రూం నెంబర్ 040-27215959 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

మల్కాజిగిరిపై పాచిక పారేది ఎవరిదో !

- మూడు ఎన్నికల్లో విభిన్న తీర్పిచ్చిన ఓటర్లు
- ఈసారి ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న ప్రధాన పార్టీలు
- ఇప్పటి నుంచే అస్త్ర శాస్త్రాలు సిద్ధం

దేశంలోనే అతిపెద్ద పార్లమెంటు నియోజకవర్గమైన మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంలో గెలిచేందుకు అన్ని ప్రధాన పార్టీలు ఇప్పటి నుంచే అస్త్ర శాస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నాయి. రాష్ట్రంలో గతేడాది జరిగిన సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఏకపక్ష విజయం సాధించినా మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో మాత్రం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులే విజయం సాధించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి తీర్పు ఇవ్వబోతున్నారోనని, ఏ పార్టీ అభ్యర్థి విజయం సాధిస్తారో..మరి కొన్నినెలల్లో తెలవబోనుంది. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌లో పార్టీల్లో ఆశావహులు భారీగానే ఉన్నారు.



నవతెలంగాణ-బోడుప్పల్

విభిన్నమైన తీర్పు మల్కాజిగిరి ఓటర్ల సొంతం

2009లో నియోజకవర్గాల పునర్:వ్యవస్థీకరణలో భాగంగా మల్కాజిగిరి పార్లమెంటు ఏర్పాటైంది. మల్కాజిగిరి నియోజకవర్గం జనరల్ స్థానం అయినా నాటి ఎన్నికల్లో దళిత సామజిక వర్గానికి చెందిన సర్వే సత్యనారాయణను కాంగ్రెస్ పార్టీ రంగంలోకి దింపింది. అప్పటి మహాకూటమి బలపరిచిన టీడీపీ అభ్యర్థిగా ప్రముఖ న్యాయవాది తూం భీంసేన్, సినీనటుడు చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థిగా మాజీ హెూం మంత్రి తూళ్ల దేవేందర్‌గౌడ్, కాంగ్రెస్ అభ్యర్థిగా సర్వే సత్యనారాయణ పోటీ పడ్డారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సర్వే సత్యనారాయణ 93 వేల పై చిలుకు ఓట్ల మెజార్టీతో గెలిచారు. అనంతరం మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ-2 సర్కారులో కేంద్ర మంత్రిగా పనిచేశారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం 2014లో జరిగిన ఎన్నికలలో రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీ గాలి బలంగా వీచినా మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో మాత్రం బీజేపీ-టీడీపీ కూటమి అభ్యర్థులు మెజార్టీ స్థానాల్లో విజయం సాధించారు. మల్కాజిగిరి పార్లమెంటు స్థానం నుంచి బీజేపీ బలపరిచిన టీడీపీ అభ్యర్థిగా చామకూర మల్లారెడ్డి, టీఆర్ఎస్ అభ్యర్థి మైనంపల్లి హనుమంతరావుపై 30వేల పై చిలుకు ఓట్లతో గెలుపొందారు. అనంతరం రాజకీయ పరిణామాలు మారిపోవడంతో టీడీపీ నుంచి గెలుపొందిన మల్లారెడ్డి టీఆర్ఎస్‌లో చేరారు. 2019లో జరిగిన పార్లమెంటు ఎన్నికలలో మళ్లీ ఓటర్లు విలక్షణమైన తీర్పు ఇచ్చారు. పార్లమెంటు ఎన్నికలకు ఆర్నెళ్ల ముందు జరిగిన శాసనసభ ఎన్నికలలో పార్లమెంటు పరిధిలోని లాల్ బహదూర్ నగర్ (ఎల్బీనగర్) మినహా మిగిలిన ఆరు స్థానాల్లో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు బంపర్ మెజార్టీతో గెలుపొందారు. అనంతరం జరిగిన పరిణామల నేపథ్యంలో ఎల్బీనగర్ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కూడా అధికార టీఆర్ఎస్‌లో చేరారు. దీంతో టీఆర్ఎస్ పార్టీ మెజార్టీ మూడు లక్షలకు పైగా ఉండడంతో ఈ స్థానం నుంచి ఖచ్చితంగా గెలుస్తామనే ధీమాతో మాజీ మంత్రి మల్లారెడ్డి అల్లుడు ప్రస్తుత మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిని టీఆర్ఎస్ తరపున బరిలో దింపింది. శాసనసభ ఎన్నికలలో చతికిల పడిన కాంగ్రెస్ పార్టీ తరపున అప్పటి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డిని రంగంలోకి దింపింది. అప్పటికే కొడంగల్‌లో ఓటమి పాలైన రేవంత్‌రెడ్డి మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడిగా పోటీ చేసేందుకు ముందుకు వచ్చారు. ప్రశ్నించే గొంతు కావాలని ప్రజలు మల్కాజిగిరి రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖరరెడ్డిపై సుమారు పది వేల తొమ్మిది వందల ఓట్ల ఆధిక్యంతో గెలిపించారు.

ఇలా మూడు సార్లు మూడు విభిన్న రకాలుగా మల్కాజిగిరి ఓటర్లు తీర్పు ఇవ్వడంతో ఈ సారి ఎలాగైనా గెలవాలనే ఉద్దేశంతో అన్ని పార్టీలు కథనరంగంలోకి అన్ని రకాల అస్త్రాలను సిద్ధం చేసుకుని ముందుకు సాగుతున్నాయి.

బీఆర్ఎస్‌కు పూర్తి స్థాయిలో మెజార్టీ ఉన్నా..

ప్రస్తుతం మల్కాజిగిరి పార్లమెంటు పరిధిలో అన్ని ఎమ్మెల్యే సెగ్మెంట్లు బీఆర్ఎస్ పార్టీకే ఉన్నాయి. 3.50 లక్షల మెజార్టీ ఓట్ల ఆధిక్యం కూడా ఉంది. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో పరిస్థితులు మారాయి. ఇక్కడ నుంచి రేవంత్‌రెడ్డి ఎంపీగా ఎన్నికైన తర్వాతనే టీపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. ఆయన నేతృత్వంలోనే జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. మల్కాజిగిరి ఎంపీగా ఉన్న రేవంత్‌రెడ్డి కొడంగల్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై తెలంగాణకు రెండో ముఖ్యమంత్రి అయ్యారు. తనకు రాజకీయ పునర్ జన్మనిచ్చిన మల్కాజిగిరి మేడ్చల్‌పై ప్రత్యేకమైన అభిమానం ఉంటుందని ముఖ్యమంత్రి హెూదాలో రేవంత్‌రెడ్డి ప్రకటించడంతో మల్కాజిగిరి ఎంపీ స్థానం పోటీ విషయంలో ప్రాధాన్యత ఏర్పడింది.

ఆశావహులు భారీగానే !

మల్కాజిగిరి ఎంపీ సెగ్మెంట్లో దాదాపు దేశంలోని అన్ని జాతులకు చెందిన ప్రజలు నివసిస్తున్నారు. అందుకే ఇక్కడి నుంచి పోటీ చేసేందుకు ప్రధాన పార్టీలకు చెందిన ఆశావహులు భారీగానే క్యూ కట్టారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ సిట్టింగ్ స్థానం కావడం, అందులోనూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గం కావడంతో ఇక్కడ గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్టు సమాచారం. అందుకే ఇక్కడ నుంచి సీఎం సోదరుడు కొండల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, తోటకూర వజ్రేష్ యాదవ్ (బీసీకోటా), పాటు మరికొందరు నేతలు సీటు కోసం ప్రయత్నాలు మొదలు పెట్టారు. బీఆర్ఎస్ నుంచి ప్రస్తుత మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి లేదా ఆయన తనయుడు భద్రారెడ్డి, ఆయన భార్య ప్రీతి రెడ్డిలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే మల్లారెడ్డి తన మనసులోని మాటను మీడియా ముందు వెల్లడించారు కూడా. ఇక బీజేపీ నుంచి ఆశావహులు భారీగానే ఉన్నారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావు, మేడ్చల్ జిల్లా అర్బన్ అధ్యక్షుడు పన్నాల హరీష్ రెడ్డి, మాజీ మంత్రి ఈటెల రాజేందర్, ప్రముఖ విద్యా సంస్థల అధినేత మల్కం కొమరయ్య, మాజీ హెూం మంత్రి తనయుడు తూళ్ల వీరేందర్‌గౌడ్, తదితరులు ప్రయత్నిస్తున్నారు.

గత సాధారణ ఎన్నికలలో మల్కాజిగిరి పార్లమెంటు పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో వివిధ పార్టీలకు వచ్చిన ఓట్ల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

నియోజవర్గం	కాంగ్రెస్	బీఆర్ఎస్	బీజేపీ
మేడ్చల్	152,598	186017	50,535
ఉప్పల్	83,897	132,927	47,332
ఎల్బీ నగర్	83,237	111,380	89,075
కూకట్‌పల్లి	65,248	135,635	39,830(జేఎస్)
మల్కాజిగిరి	75,519.	125,049	55,427
కుత్బుల్లాపూర్	101,554.	187,999	102,423
కంటోన్మెంట్	20,825.	59,057	41,888
మొత్తం	582,878.	938,064	426,510

పనుల్లో నాణ్యత పాటించాలి



కార్పొరేటర్ బన్నాల గీత

నవతెలంగాణ-ఉప్పల్

పనులలో నాణ్యత పాటించాలని కార్పొరేటర్ బన్నాల గీత అన్నారు. చిల్కా నగర్ డివిజన్‌లో బీరప్పగడ్డలోని ఏర్పాటు చేస్తున్న సివరేజ్ పైప్‌లైన్, సీసీ రోడ్డు పనులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్, వాటర్ వర్క్స్, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో భాగంగా 8 ఫీట్ల గల్లీలో సీవరేజ్, సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. బస్తీ వాసుల అభ్యర్థన మేరకు కార్పొరేటర్ బన్నాల గీత, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో పనులు చేయిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ రాజకుమార్, వాటర్ బోర్డ్ ఏఈ సత్యనారాయణ, వర్క్ ఇన్‌స్పెక్టర్లు కేదార్, శేఖర్, బస్తీవాసులు ఉన్నారు.

ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సీఐటీయూ అధ్యక్షులు అశోక్



నవతెలంగాణ-శామీర్‌పేట

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె-గ్రామీణ భారత్ బంధును జయప్రదం చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సీఐటీయూ అధ్యక్షులు అశోక్ అన్నారు. మంగళవారం శామీర్‌పేట మండలం అలియాబాద్ గ్రామంలోని సీఐటీయూ కార్యాలయంలో సీఐటీయూ మండల అధ్యక్షుడు కిష్టప్ప ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్, మతతత్వ ప్రజా వ్యతిరేక విధానాలను, మోడీ ప్రభుత్వ వైఫల్యాల పై నిరసనగా జాయింట్ ప్లాట్ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, ఉద్యోగ సంఘాలు అఖిలభారత ఫెడరేషన్లు, సంయుక్త కిసాన్ మోర్చా అఖిల భారత స్థాయిలో సమ్మెగోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు అశోక్, ఎం. కిష్టప్ప బీ.నరసింహ, సంగప్ప తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఏర్పాటులో కోదండరాంది కీలక పాత్ర



- తెలంగాణ ఉద్యమకారుడు కీర్తి శ్రీనివాస్

నవతెలంగాణ-కాప్రా

జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేసి తెలంగాణ ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన ఆచార్య ఎం.కోదండరాంకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం హర్షనీయమని తెలంగాణ ఉద్యమకారుడు కీర్తి శ్రీనివాస్ సంతోషం వ్యక్తం చేశారు. మంగళవారం కోదండరాంను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆచార్య కోదండ రాం సేవలను గుర్తించి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం అభినందనీయమన్నారు. కాళోజి నారాయణ రావు, ఆచార్య జయశంకర్ ఆశయాలను అనుగుణంగా నడుచుకోవాలని కోరారు. మలిదశ ఉద్యమంలో అన్ని రాజకీయ పార్టీలను, విద్యార్థి, యువజన, ప్రజా సంఘలను ఐక్యం చేయడంలో కోదండరాం సఫలీకృతం అయ్యారన్నారు. అనంతరం దొమ్మటి కిరణ్ కుమార్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో కోదండరాం ప్రముఖ పాత్ర వహించారని గుర్తు చేశారు. ఆయనకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్సీగా నియమించినందుకు ధన్యవాదా లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు వెంకట్, దసరం శ్రీనివాస్, పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-మేడ్చల్

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలు చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జోన్ ట్రాఫిక్ ఏసిపి వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన వివిధ వీడియోలను ప్రదర్శించి అధికారులకు, ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు చిన్నచిన్న కారణాల వల్లనే జరుగుతాయని వాటిని గుర్తించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ పెట్టుకోవాలన్నారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదని, త్రిబుల్ రైడింగ్ చేస్తూ సెల్ఫీలు దిగరాదని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వీర్లపల్లి రజిత రాజమల్లారెడ్డి,జడ్పిటిసి శైలజ విజయానంద రెడ్డి,మేడ్చల్ ట్రాఫిక్ సీఐ హనుమాన్ గౌడ్,పిఎసిఎస్ చైర్మన్ సద్ది సురేష్ రెడ్డి,సర్పంచులు,ఎంపీటీసీలు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



నవతెలంగాణ-ఘట్కేసర్

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని, పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు చేయుత ఇవ్వాలని జిల్లా పరిషత్ చైర్మెన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి అన్నారు. ఘటకేసర్ మండలం చౌదరిగూడ, కొర్రెముల ప్రాథమిక పాఠశాలలో సీఎస్‌సీ/ఎస్ఎఫ్‌సీ నిధులతో నిర్మించిన అదనపు తరగతి గదులను మంగళవారం ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు తమవంతు సహకారం అందిస్తామని, రాజకీయాలకు అతీతంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణాలు మెరుగు పర్చేవిధంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుణ, సర్పంచ్ భైరు రమాదేవి రాములు గౌడ్, ఓరుగంటి వెంకటేష్ గౌడ్, ఎంపీటీసీలు నీరుడి రామారావు, పులకంటి భాస్కర్ రెడ్డి, రెండు గ్రామాల వార్డు సభ్యులు, నాయకులు కార్యకర్తలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

తల్లి, ముగ్గురు పిల్లలు అదృశ్యం



నవతెలంగాణ-జవహర్‌నగర్

తల్లితో పాటు ముగ్గురు పిల్లలు అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. జవహర్ నగర్ పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈరి బాలు దేవేందర్ నగర్‌లో తన భార్య జ్యోతితో పాటు ముగ్గురు పిల్లలతో నివాసం ఉంటున్నాడు. ఈ నెల 29వ తేదీన తన భార్యా పిల్లలు ఇంట్లో ఉండగా డ్యూటీకి వెళ్లారు. తిరిగి రాత్రి 9 గంటల వరకు వచ్చి చూసేసరికి ఇంట్లో వారు భార్యా, ముగ్గురు పిల్లలు కనిపించక పోవడంతో చుట్టు పక్కల వెతికినా ఎటువంటి ఆచూకీ లభించకపోవడంతో మంగళవారం జవహర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

యూనివర్సిటీ ఆఫ్ లూయివెల్‌లో నేరుగా ప్రవేశాలు

- యూనివర్సిటీ హబ్ భాగస్వామ్యం ప్రకటించిన యూనివర్సిటీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

దాదాపు శతాబ్దానికిపైగా చరిత్ర కలిగిన ప్రఖ్యాత విద్యాసంస్థ ద యూనివర్సిటీ ఆఫ్ లూయివెల్ హైదరాబాద్ నుంచి విద్యార్థులను నేరుగా తీసుకోబోతోంది. కెంటకీ రాష్ట్రంలోని లూయివెల్ నగరం నడిబొడ్డున ఉన్న ఈ విద్యాసంస్థ ప్రతినిధులు హైదరాబాద్‌లోని హెూటల్ ఆదిత్య పార్క్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ విషయం వెల్లడించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఆఫ్ లూయివెల్‌కు చెందిన డాక్టర్ పాల్ హఫ్‌మన్ మాట్లాడుతూ, "మా విద్యాసంస్థ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు దిక్సూచి లాంటిది. ప్రత్యేకంగా రూపొందించిన కోర్సులతో మేం విభిన్నమైన విద్యార్థులను, ముఖ్యంగా భారతీయులను ఆహ్వానించేందుకు ఉత్సాహంగా ఉన్నాం. నాణ్యమైన విద్య విషయంలో ఏమాత్రం రాజీ పడకుండానే ఫీజులు అందుబాటులో ఉండేందుకు వీలుగా మా ఎంఎస్ ఇంజినీరింగ్ కోర్సులకు ప్రభుత్వ ట్యూషన్ ఫీజులను మేం అర్హులైన విద్యార్థులకు అందిస్తున్నాం. ఈ కార్యక్రమం కింద విద్యార్థులు ఎన్ని క్రెడిట్లు అన్నదాంతో సంబంధం లేకుండా, ఏడాదికి కేవలం రూ.13,800 డాలర్లు (సుమారు రూ.11.50 లక్షలు) ట్యూషన్ ఫీజు చెల్లిస్తే సరిపోతుంది. అంటే, ఒకవేళ విద్యార్థి ఎవరైనా ఒకే విద్యా సంవత్సరంలో మొత్తం క్రెడిట్లు పూర్తి చేయగలిగితే, వాళ్లు ఈ మొత్తంతోనే మొత్తం ఎంఎస్ ఇంజినీరింగ్ కోర్సు పూర్తి చేయొచ్చు. దీనివల్ల విద్యార్థులకు ఉన్నత విద్య మరింత అందుబాటులోకి రావడమే కాకుండా, పారదర్శకమైన, తక్కువ ఖర్చు కలిగిన విద్యను విద్యార్థులకు అందించడం వీలవుతోంది" అని తెలిపారు. యూనివర్సిటీ ఆఫ్ లూయివెల్ ప్రవేశాల ప్రక్రియపై యూనివర్సిటీ హబ్ వ్యవస్థాపకుడు డాక్టర్ అనీల్ పల్లా విశ్వాసం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు అమెరికాలోని పలు విద్యాసంస్థల్లో చేరేందుకు లక్ష మందికి పైగా విద్యార్థులకు సాయం చేసిన విజయవంతమైన తమ ట్రాక్ రికార్డును ఆయన ప్రస్తావించారు. ముఖ్యంగా యూనివర్సిటీ ఆఫ్ లూయివెల్‌లో ఇంజినీరింగ్ కోర్సులకు నాణ్యత-ఖర్చు నిష్పత్తి గురించి ఆయన తెలిపారు. దాంతోపాటు వివిధ అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులకు స్కాలర్‌షిప్‌లు కూడా ఉన్నాయన్నారు. ఇక్కడి కోర్సుల తాజా సమాచారం. ఇతర అప్‌డేట్ల కోసం యూనివర్సిటీ ఆఫ్ లూయివెల్ లేదా యూనివర్సిటీ హబ్ వారి అధికారిక వెబ్ సైట్లు చూడొచ్చు, లేదా యూనివర్సిటీ హబ్‌ను నేరుగా సంప్రదించవచ్చు. అని పేర్కొన్నారు.

సునంద పవార్... మహిళా హక్కుల కార్యకర్త. గ్రామీణ మహారాష్ట్రలోని మహిళల జీవితాలను మెరుగు పరిచేందుకు కృషి చేస్తున్నారు. వారి కోసం స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేయడం, బాలికలలో రుతుక్రమ పరిశుభ్రతపై అవగాహన కల్పించడం, గ్రామీణ మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం మొదలుకొని నీటి సంరక్షణ వరకు వారి జీవితాల్లో మార్పు కోసం విశేష కృషి చేస్తున్న ఆమె పరిచయం నేటి మానవిలో...



గ్రామీణ మహిళలకు చేయూతనిస్తూ...



ఇరవై ఏండ్లుగా సునంద పవార్ మహారాష్ట్రలోని గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల జీవితాలను చాలా దగ్గర పరిశీలిస్తున్నారు. నిత్యం వారితో ఉంటూ సాధికారత కల్పించేందుకు కృషి చేస్తున్నారు. మహిళలను ఆర్థికంగా స్వతంత్రంగా ఉండేలా ప్రేరేపిస్తున్నారు. మంచి ఆరోగ్యం, పరిశుభ్రత అవసరాలను నొక్కిచెబుతున్నారు. ఇతరులకు చేతనైనంత సేవా చేయాలనే గుణం ఆమెను మహిళా హక్కుల కార్యకర్తగా మార్చింది. 64 ఏండ్ల సునంద మహిళలపై ప్రత్యేక దృష్టి సారించారు. అందునా గ్రామీణ మహిళల అభ్యున్నతికై నిరంతరం కృషి చేస్తున్నారు. 'మహారాష్ట్రలోని గ్రామీణ ప్రాంతాలలో మహిళలకు సరైన విద్య, ఆర్థిక స్వాతంత్ర్యం లేదు. వారు తమ కాళ్లపై నిలబడాలని, సాధ్యమైనంత వరకు స్వశక్తితో బతికేలా చేయడం చాలా అవసరం' అని ఆమె చెబుతున్నారు.

మామ ప్రోత్సాహంతో

సాధారణ వ్యవసాయ కుటుంబం నుండి వచ్చిన సునందకు గ్రామీణ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అవగాహన ఉంది. విద్య లేకపోవడం, చిన్న వయస్సులోనే వివాహం, ఆర్థికంగా ఆధారపడటం లాంటివి గమనించారు. రాజేంద్ర దినకర్ పవార్‌ను వివాహం చేసుకుని ఆమె మహారాష్ట్రలోని బారామతిలో స్థిరపడ్డారు. మామయ్య అయిన అప్పాసాహెబ్ పవార్ సామాజిక కార్యకర్త. ఆయన 1971లో ప్రారంభించబడిన అగ్రికల్చరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ స్థాపకులలో ఒకరు. బారామతి ప్రాంతంలో నీటి కొరతతో పాటు వ్యవసాయంలో రైతులకు వచ్చే సమస్యల పరిష్కారం కొరకు ఈ ట్రస్ట్ ప్రారంభించారు. పెండ్లి తర్వాత సునంద కుటుంబ బాధ్యతలతో బిజీ అయ్యారు. తన ఇద్దరు పిల్లలు కాస్త ఎదిగిన తర్వాత ఆమె మామ ఆమెను సామాజిక కార్యక్రమాల్లో ప్రోత్సహించాడు.

విద్యా అవకాశాలు

శారదా నగర్‌లోని రైతులు తమ అమ్మాయిలకు రక్షణ ఉండదనే ఉద్దేశంతో చదువుకోసం దూర ప్రాంతాలకు పంపేవారు కాదు. ఇది ఈ ప్రాంతంలో బాలికల అక్షరాస్యత రేటును తగ్గించింది. ఈ సమస్యను అప్పాసాహెబ్ పవార్ గమనించారు. ఈ సమస్యను పరిష్కరించడానికి ఆయన అమ్మాయిల కోసం రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ కాంప్లెక్స్‌ను స్థాపించాడు. ఇది 1989లో మహిళా కళాశాలతో ప్రారంభమైంది. దీనితో పాటు ప్రాథమిక, మాధ్యమిక, మహిళల కోసం శారదాబాయి పవార్ కళాశాల, ఆర్ట్స్ టీచర్ డిప్లొమా, డి.ఇడి. ఇలా ఎన్నో కోర్సులు ఉన్నాయి. ఇప్పుడు అక్కడ ఎనిమిది వందల మంది అమ్మాయిలకు కాలేజ్, నర్సింగ్ కాలేజ్, హాస్టల్స్ అందుబాటులో ఉన్నాయి. అప్పాసాహెబ్ పవార్ అమ్మాయిలతో వారి వ్యక్తిగత సమస్యల గురించి కూడా మాట్లాడేవారు. వారికి సాయం చేయమని సునందను అడిగాను. ఆమె వెంటనే తన పని ప్రారంభించారు. హాస్టల్ కార్యకలాపాలు నిర్వహిస్తూ అమ్మాయిల సమస్యలను పరిష్కరించేవారు. 2000లో అప్పాసాహెబ్ మరణించిన తర్వాత సునంద తన భర్తతో కలిసి ట్రస్ట్ బాధ్యతలు చూస్తున్నారు.

మహిళల కోసమే...

హాస్టల్‌ను నిర్వహిస్తున్నప్పుడు ఆమె చాలా మంది తల్లులతో మాట్లాడేవారు. అప్పటి వరకు వారికి తమ కోసం ఉన్న ప్రభుత్వ పథకాల గురించి తెలియదు. అందువల్ల ఆమె బారామతిలో 15,000 మంది మహిళలతో శారదా మహిళా సంఘ్‌ను ప్రారంభించారు. వివిధ ప్రభుత్వ పథకాల గురించి వారికి చెప్పారు. ఎస్‌జీహెచ్‌లో భాగంగా మహిళలు శిక్షణ పొందారు. ఉత్పత్తి, ప్యాకేజింగ్, విక్రయ పద్ధతులపై అవగాహన పెంచుకున్నారు. అయితే ఉత్పత్తులను విక్రయించడానికి వారికి వేదిక లేదు. అందుకే వారు తయారు చేసే కళాఖండాలు, ఆభరణాలు, గాజులు వంటి వాటిని ప్రదర్శించడానికి మహిళా పారిశ్రామికవేత్తల కోసం పవార్ భీమ్‌తడి జాత్ర అనే సాంస్కృతిక కార్నివాల్‌ను ప్రారంభించారు.



మహిళల ఆరోగ్యం కోసం

చాలా మంది మహిళలు రుతుస్రావ సమయంలో వస్త్రాన్ని ఉపయోగించడం సునంద గమనించారు. దీనివల్ల వచ్చే ఆరోగ్య సమస్యల గురించి వారికి తెలియదు. దీనిని పరిష్కరించేందుకు పాఠశాలలు, కళాశాలల్లో రుతుక్రమ పరిశుభ్రతపై అవగాహన సదస్సులు ప్రారంభించారు. అవగాహనతో పాటు ఏడుగురు సభ్యులతో కూడిన ఆమె బృందం బయోడిగ్రేడబుల్ శానిటరీ నాప్‌కిన్ అయిన సోబాటిని పంపిణీ చేస్తున్నారు. ఇప్పటి వరకు 2,50,000 మంది బాలికలకు ప్యాడ్స్ అందించారు. ఒక కంపెనీ ఆటోమేటిక్ ప్యాడ్ తయారీ యంత్రాన్ని కూడా విరాళంగా ఇచ్చింది. దీనితో ఎస్‌జీహెచ్ మహిళలు శానిటరీ న్యాప్‌కిన్‌లను ఉత్పత్తి చేస్తున్నారు.



పోలీసు శిక్షణా కార్యక్రమం

హోమ్‌మేడ్ మసాలా అనే కంపెనీని నడుపుతున్న స్మితా సోలాస్కర్‌కు పదేండ్ల కిందట భీమ్‌తడి జాత్ర గురించి తెలిసింది. 'నేను నా ఉత్పత్తిని, దాని ప్యాకేజింగ్‌ను ఎలా మెరుగుపరచుకోవాలో సునంద నాకు సహకరించారు. అంతేకాదు ఈ జాత్ర నా ఉత్పత్తులను ఎక్కువ మందిని చేరేలా ఒక వేదికనిచ్చింది' అంటూ సంతోషాన్ని వ్యక్తం చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో ఆడపిల్లలకు చిన్నతనంలోనే పెళ్లిళ్లు చేస్తారని, దాంతో వారు ఇంటర్ చదువుకు దూరమవుతున్నారని సునంద చెప్పారు. అందుకే బారామతిలోని ఒక పోలీసు అధికారి పోలీసు పరీక్షలో ఉత్తీర్ణత సాధించడానికి, పోలీసు దళంలో చేరడానికి యువతులకు శిక్షణ ఇప్పించమని సునందకు సూచించారు. దాంతో ఆమె మహారాష్ట్రలోని గ్రామీణ బాలికల కోసం 2016లో పోలీసు శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆరు నెలల పాటు అందులో శిక్షణా కార్యక్రమం ఉచితంగా ఉంటుంది. ఇప్పటి వరకు మహారాష్ట్రలో 800 మందికి పైగా యువతులు ఇందులో శిక్షణ పొందారు. 400 మంది బాలికలు లా ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో ఎంపికయ్యారు. 2023లో మహారాష్ట్రలో పోలీసు శిక్షణా కార్యక్రమంలో చేరిన తర్వాత దాదాపు 87 మంది బాలికలు పోలీసు శాఖలో చేరారు.

ఉచిత శస్త్ర చికిత్సలు

సునంద ప్రయత్నాలు రుతు పరిశుభ్రతతో ఆగలేదు. మహిళల కోసం ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఆమె తన తల్లి, చెల్లెలును క్యాన్సర్‌తో కోల్పోయారు. అందుకే కాన్సర్‌పై అవగాహన కార్యక్రమాలు, వార్షిక ఆరోగ్య పరీక్షలు, ఉచిత శస్త్రచికిత్సలను అందిస్తున్నారు. ఇంకా మెల్లకన్ను ఉన్న పిల్లలకు ఆపరేషన్లు చేయిస్తున్నారు. అంతేకాదు 50 ఏండ్ల కిందట అప్పాసాహెబ్ పవార్ స్థాపించిన నీటి సంరక్షణ కార్యక్రమాన్ని కూడా ఆమె ముందుకు తీసుకెళుతున్నారు. బారామతి, ఇందాపూర్, పురందర్‌లోని 50కి పైగా గ్రామాలలో నీటి సంరక్షణ వంటి కార్యక్రమాలను ఆమె పర్యవేక్షిస్తున్నారు.

సవాళ్లు - భవిష్యత్తు

సునంద ప్రయాణం అంత తేలికైనది కాదు. మహిళల్లో అవగాహన లేకపోవడమే ఆమెకెదురైన అతిపెద్ద సవాలు. 'వారి ఇళ్లు, గ్రామం గురించి తప్ప ఇతర విషయాల గురించి వారికి అవగాహన లేదు. మొదట్లో అవగాహన కల్పించడమే మాకు పెద్ద సవాలుగా ఉండేది' ఆమె జతచేస్తున్నారు. వీటితో పాటు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారు. అయినప్పటికీ సునంద ఎప్పుడూ వెనక్కి తగ్గలేదు. తన భవిష్యత్ ప్రాజెక్ట్‌ల గురించి మాట్లాడుతూ ఇప్పటి వరకు చాలా పాఠశాలల్లో బాలికలకు సరైన టాయిలెట్లు, శానిటరీ న్యాప్‌కిన్‌లను మార్చుకోవడానికి ప్రత్యేక స్థలం లేదని ఆమె చెబుతున్నారు. అంతేకాదు మరుగుదొడ్డి లేకపోవడంతో చాలా మంది అమ్మాయిలు పాఠశాలలో నీళ్లు తాగడమే మానేశారని ఆమె అంటున్నారు. అందుకే పాఠశాలల్లో బాలికల కోసం కొత్త మరుగుదొడ్లు నిర్మించాలని ఆమె ఆలోచిస్తున్నారు.

బీజేపీతో ప్రమాదం..

(మొదటిపేజీ తరువాయి)

నేపథ్యంలో రాష్ట్రంలో 17 ఎంపీ సీట్లు సాధించాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ చీకట్లో ఖాళీగా లేడనీ, మోడీతో చీకటి చర్చలు జరుపుతున్నారని విమర్శించారు. ఎంపీలుగా పోటీ చేసే అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. మార్చి 3 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలపారు. దరఖాస్తుల పరిశీలనకు ప్రత్యేక కమిటీ వేసినట్టు తెలిపారు.

ఇంద్రవెల్లి నుంచే ఎన్నికల ప్రచారం

ఫిబ్రవరి 2న ఇంద్రవెల్లి సభ నుంచి లోక్‌సభ ఎన్నికలకు శంఖారావం పూరిస్తున్నామని రేవంత్ ఈ సందర్భంగా తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలు ఇంకా 60 రోజుల్లో జరిగే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఇప్పటికే రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ వచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణలో కూడా రాజ్యసభ ఎన్నికల జరుగుతున్నాయని తెలిపారు. లోకసభ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు. ప్రజల్లోకి వెళ్లేందుకు వచ్చే నెల 2 నుంచి సభలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. వాటిని పెద్దఎత్తున విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే పార్లమెంట్ నియోజక వర్గాల వారీగా ఇన్‌చార్జిలను నియమించామని తెలిపారు. నియోజక వర్గాల వారీగా సభలు నిర్వహించి ముందుకు పోవాలని కోరారు. ఎమ్మెల్యేలు ఎవరు అడిగినా అప్పాయింట్‌మెంటు ఇస్తామని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు కూడా సమయమిస్తామని వివరించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు సంబంధించి రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయింపులు ఉంటాయని చెప్పారు. భారీ నీటిపారుదల శాఖపై కూడా బడ్జెట్ సమావేశాల్లో శ్వేతపత్రం విడుదల చేస్తామన్నారు. ప్రజాగాయకులు గద్దర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని వెల్లడించారు. గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలపై చట్ట ప్రకారం విచారణ చేపడుతున్నాయని రేవంత్ వివరించారు.

డిస్కంల్లో తాత్కాలిక డైరెక్టర్ల నియామకం

(మొదటిపేజీ తరువాయి)

జనరల్ మేనేజర్లుగా పనిచేస్తున్న వారినే తాత్కాలిక డైరెక్టర్లుగా బాధ్యతలు అప్పగిస్తూ, ఉత్తర్వులు ఇచ్చారు. దానిప్రకారం దక్షిణ డిస్కంలో డైరెక్టర్ (కమర్షియల్, ఐపీసీ అండ్ ఆర్ఏసీ)గా సీజీఎమ్‌గా పనిచేస్తున్న కే రాములును నియమించారు. మరో డైరెక్టర్ (ప్రాజెక్ట్స్, ఐటీ, ఈఏ, డీపీఈ అండ్ అసెస్‌మెంట్స్)గా ప్రాజెక్ట్స్ విభాగం చీఫ్ జనరల్ మేనేజర్ కే నందకుమార్ నియమితులయ్యారు. డైరెక్టర్ (ఆపరేషన్స్, పీ అండ్ ఎమ్ఎమ్)గా ఓ అండ్ ఎమ్ సీజీఎమ్‌గా పనిచేస్తున్న ఎస్ నర్సింహులు, డైరెక్టర్ (ఫైనాన్స్, హెచ్ఆర్‌ఐ అండ్ ఐఆర్)గా రెవెన్యూ సీజీఎమ్‌గా పనిచేస్తున్న కే సుధామాధురికి బాధ్యతలు అప్పగించారు.

టీఎస్ఎన్పీడీసీఎల్‌లో...

ఉత్తర డిస్కం డైరెక్టర్ (ప్రాజెక్ట్స్)గా కమర్షియల్ విభాగం సీజీఎమ్‌గా పనిచేస్తున్న టీ సాదర్‌లాల్, డైరెక్టర్ (ఆపరేషన్స్)గా ఓ అండ్ ఎమ్-1 సీజీఎమ్‌గా పనిచేస్తున్న వీ మోహన్‌రావు, డైరెక్టర్ (హెచ్ఆర్‌డీ అండ్ ఐఆర్)గా మార్కెటింగ్ సీజీఎమ్ బీ అశోక్‌కుమార్ తాత్కాలికంగా నియమితులయ్యారు.

పార్లమెంట్ ప్రభారీల నియామకం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పార్లమెంట్ ప్రభారీలను నియమిస్తూ తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రేమేందర్‌రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభారీలుగా నియమితులైన వారిలో ఎ.శ్రీనివాస్(ఆదిలాబాద్), కొప్పు భాష(పెద్దపల్లి), మీసాల చంద్రయ్య(కరీంనగర్), వెంకటరమణి(నిజామాబాద్), బాదం మహిపాల్‌రెడ్డి(జహీరాబాద్), బి.లక్ష్మినర్సయ్య(మెదక్), గోలి మధుసూదన్‌రెడ్డి(మల్కాజిగిరి), పీరెల్లి చంద్రశేఖర్(సికింద్రాబాద్), ఎ.రామకృష్ణ(హైదరాబాద్), ఎ.విష్ణువర్ధన్‌రెడ్డి(చేవెళ్ల), కె.వి.ఎల్.ఎన్.రెడ్డి(మహబూబ్‌నగర్), ఎ.అశోక్‌రెడ్డి(నాగర్‌కర్నూల్), చాడ శ్రీనివాస్‌రెడ్డి(నల్లగొండ), పి.పాపారావు(భువనగిరి), వి.మురళీధర్‌గౌడ్(వరంగల్), నూకల వెంకటనారాయణరెడ్డి(మహబూబాబాద్), జె.శ్రీకాంత్(ఖమ్మం) ఉన్నారు.

నాలుగు జిల్లాలకు బీజేపీ అధ్యక్షుల నియామకం

మరో నాలుగు జిల్లాలకు బీజేపీ జిల్లా అధ్యక్షులను నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

ప్రజాస్వామ్యం ఖూనీ

(మొదటిపేజీ తరువాయి)

ఫ్రంట్. బీహార్‌లో నితీష్ కుమార్ పార్టీ మినహా మహాకూటమి ఉంది. 'ఇండియా' ఫోరంకు చాలా రాష్ట్రాల్లో సాధారణ అభ్యర్థులు ఉన్నారు. కేరళ, బెంగాల్ వంటి రాష్ట్రాల్లో ఇది సాధ్యం కాదు. బీహార్‌లో ప్రస్తుత పరిణామాలకు నితీష్ కుమార్ మాత్రమే బాధ్యత వహించాలి. మోడీ కేరళకు వచ్చి మాట్లాడితే ఏమీ జరగదు. ఎవరిని ఎన్నుకోవాలో ప్రజలే నిర్ణయిస్తారు. ఈడీ, సీబీఐని బీజేపీ, కేంద్ర ప్రభుత్వం రాజకీయ అస్త్రంగా వాడుకుంటున్నాయి. ఈడీ కేసు పెట్టిన వారు బీజేపీలో చేరితే కేసు క్లోజ్ అయ్యే పరిస్థితి ఉంది. 2019 తరువాత ఈడీ 5,500 కంటే ఎక్కువ కేసులను నమోదు చేసింది. 23 శాతం కేసులు మాత్రమే కోర్టుకు చేరాయి. ప్రత్యర్థులను భయపెట్టడానికి, వేధించడానికే ఈడీ ఉపయోగించబడుతుంది. కేరళను కష్టాల్లోకి నెట్టిన బిజెపికి సాయం చేయడమే కాంగ్రెస్ వైఖరిగా ఉంది" అని ఏచూరి అన్నారు.

ఈవీఎంల్లోని సీక్వెన్స్‌లో మార్పులు చేయాలి

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఈవీఎం) సిస్టమ్‌లోని యంత్రాల క్రమాన్ని రీఆర్డరింగ్ చేయాలని అన్నారు. ఈవీఎం వ్యవస్థలో బ్యాలెట్ యూనిట్ (బీయూ), కంట్రోల్ యూనిట్ (సీయూ), ఇటీవల జోడించిన ఓటర్ వెరిఫైబుల్ పేపర్ ఆడిట్ ట్రయల్ (వివిప్యాట్) ఉన్నాయి. ఈవీఎంల పనితీరుపై ప్రజల్లో నెలకొన్న అసంతృప్తిని సీపీఐ(ఎం) గుర్తించింది. అందుకే పోలింగ్ బూత్‌లో ఈ మెషీన్ల ప్లేస్‌మెంట్ సీక్వెన్స్‌లో మార్పును ప్రతిపాదించాం" అని ఏచూరి తెలిపారు. "ప్రస్తుతం, ఈ ప్రక్రియలో యూనిట్‌లో ఓటింగ్ ఉంటుంది. ఇది కంట్రోల్ యూనిట్‌కి బదిలీ చేయబడే ముందు ధ్రువీకరణ కోసం వివిప్యాట్‌కు పంపిస్తుంది. మేం ఓటరు యూనిట్ నుంచి వివిప్యాట్‌కు ప్రసారాన్ని ట్రాక్ చేయగలిగినప్పటికీ, వివిప్యాట్ నుంచి కంట్రోల్ యూనిట్‌కు ఏమి ప్రసారం చేయబడుతుందనే దానిపై అనిశ్చితి ఉంది. కాబట్టి, మేం మార్పును సూచిస్తున్నాం. ఓటర్ యూనిట్, తరువాత కంట్రోల్ యూనిట్, ఆ తరువాత వివిప్యాట్. ఈ విధంగా, ఓటర్లు తమ ఓటు ఖచ్చితంగా కంట్రోల్ యూనిట్‌లో నమోదైందని ధ్రువీకరించుకోవచ్చు" అన్నారు. 50 శాతం వివిప్యాట్‌లను ఓటింగ్ మెషీన్‌లో ప్రదర్శించే సమాచారంతో క్రాస్ చెక్ చేసుకోవాలనే అవసరాన్ని ఏచూరి నొక్కిచెప్పారు. "ఈ విధానంలో ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉంటుంది. అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సమానమైన అవకాశాన్ని అందించేలా, ప్రజలలో విశ్వాసాన్ని నింపడం లక్ష్యంగా పెట్టుకోవాలి" అని ఏచూరి తెలిపారు.

ప్రాజెక్టుల అప్పగింతపై కేంద్రం దుందుడుకు చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ) కేంద్ర జలశక్తి శాఖ లేఖలు రాసింది. ఈ సందర్భంగా ప్రాజెక్టుల అప్పగింత కోసం తీసుకోవాల్సిన చర్యలపై కేఆర్ఎంబీ చైర్మెన్, ఇతర ఉన్నతాధికారులు తెలుగు రాష్ట్రాల ఈఎన్సీల మధ్య చర్చలు జరగనున్నాయి. ఈమేరకు లేఖలో స్పష్టంగా ఏజెండాను పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రోజున ఏపీ సర్కారు నాగార్జునసాగర్ డ్యామ్‌పై ఉన్న దాదాపు 13 గేట్లను మా నీళ్లను మేమే తీసుకుంటామంటూ పోలీసులతో ఆక్రమించింది. అప్పట్లో తెలంగాణ ఆ చర్యను ఖండించింది. కేంద్ర జలశక్తి శాఖ సైతం ఏపీ చర్యను ప్రశ్నించింది. ఈనేపథ్యంలో పరిస్థితులను అదుపులోకి తెచ్చేందుకు అక్కడ సీఆర్‌పీఎఫ్ దళాలను పెట్రోలింగ్ కోసం ఏర్పాటు చేసింది. ఈ చర్య మూలంగా నాగార్జునసాగర్ డ్యామ్ నిర్వహణపై తెలంగాణ సర్కారుకు ఉన్న ప్రస్తుత అధికారం ప్రశ్నార్థకమవుతున్నది. సాగర్‌తోపాటు శ్రీశైలం డ్యామ్ నిర్వహణ కూడా కేఆర్ఎంబీ చేతుల్లో పెట్టేందుకే కేంద్ర జలశక్తి శాఖ గురువారం ఈఎన్సీల సమావేశం ఏర్పాటు చేసింది. ప్రాజెక్టులపై పెత్తనం చేసేందుకే కేంద్రం ఈతరహా చర్యలకు పాల్పడుతున్నదనే విమర్శలు వస్తున్నాయి. డ్యామ్‌ల అప్పగింతతో పాటు మరో 15 అంశాలపై చర్చించి యాక్షన్ ప్లాన్ తయారుచేయాలని కేంద్ర జలశక్తి శాఖ ఆదేశించింది. సీఆర్‌పీఎఫ్ నిఘాను సైతం కొనసాగించాలని ఆదేశించింది. ఒకవేళ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలకు చెందిన ఇంజినీర్లు నాగార్జునసాగర్ డ్యామ్‌ను సందర్శించాలంటే కచ్చితంగా కేఆర్ఎంబీ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. డ్యామ్‌కు ఏవైనా తప్పనిసరి మరమ్మతు పనులు చేయాలన్నా కేఆర్ఎంబీ అంగీకరించాల్సిందే. ప్రాజెక్టుల నిర్వహణ పూర్తిగా కేఆర్ఎంబీ చేయనుందని సమాచారం. ఇటీవల సీఎం సమీక్షలో ప్రాజెక్టుల నిర్వహణను ఏవరికీ అప్పగించలేదని రాష్ట్ర సాగునీటి శాఖ చెప్పిన విషయం విదితమే. కాగా నాగార్జునసాగర్ డ్యామ్ అప్పగింత వ్యవహారం మరోసారి రాజకీయ దుమారంలేపే అవకాశాలు లేకపోలేదు. ఈనేపథ్యంలో గురువారం జరిగే సమావేశం కీలకం కానుంది.

ఎమ్మెల్సీల ప్రక్రియపై స్టేటస్‌కో

(మొదటిపేజీ తరువాయి)

పిటిషన్లు హైకోర్టులో విచారణలో ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదించిన కోదండరామ్, అమిర్ అలీ ఖాన్‌ల పేర్లను గవర్నర్ ఆమోదించారు. వీళ్లిద్దరూ ప్రమాణ స్వీకారం చేయబోయే దశలో హైకోర్టు మంగళవారం స్టేటస్‌కో అర్డర్ జారీ చేసింది. ఫిబ్రవరి 8న జరిగే విచారణ వరకు స్టేటస్‌కో (యథాతథస్థితి) ఉత్తర్వులు అమల్లో ఉంటాయని ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరథే ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ మంగళవారం వెల్లడించింది. ప్రధాన పిటిషన్లు విచారణలో ఉండగా గవర్నర్ నియామక ప్రక్రియ కొనసాగింపుపై హైకోర్టు సందేహాలను వ్యక్తం చేసింది. గత విచారణ సమయంలో వాదప్రతివాదులు నియామక ప్రక్రియ విషయంలో ముందుకు వెళ్లబోమని హామీ ఇచ్చారనీ, ఇది కోర్టు రికార్డుల్లో కూడా ఉందనీ, ఇలాంటి పరిస్థితుల్లో నియామకాల విషయంలో ముందుకు ఎలా వెళతారని ప్రశ్నించింది. దీనిపై అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి స్పందిస్తూ, ఆ హామీ 24వ తేదీన జరిగిన విచారణలో పొడిగించలేదని చెప్పారు. హామీ కొనసాగించాలని పిటిషనర్లు కూడా కోరలేదన్నారు. హామీ కొనసాగలేదనీ, మధ్యంతర ఉత్తర్వులు కూడా లేవని అందుకే గవర్నర్ నియామకాల విషయంలో ముందుకు వెళ్లారని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయ్యిందనీ, ఎలక్షన్ నోటిఫికేషన్ వెలువడ్డాక కోర్టులు జోక్యం చేసుకునే అవకాశం లేదని సుప్రీంకోర్టు రూలింగ్ ఉందని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయ్యిందంటే కోర్టులు జోక్యం చేసుకునేందుకు వీల్లేదని వాదించారు. పబ్లిక్ రిప్రజెంటేషన్ యాక్ట్ రూల్స్ ప్రకారం ఎన్నికల నోటిఫికేషన్‌ను నిలుపుదల చేసే అధికారం కోర్టులకు లేదని చెప్పారు.

పిటిషనర్ల తరఫున సీనియర్ అడ్వొకేట్ ఆదిత్య సోంది వాదించారు. హైకోర్టులో పిటిషన్లు విచారణలో ఉండగానే గవర్నర్ నియామకాల ప్రక్రియలో ముందుకు వెళ్లి చట్ట వ్యతిరేకంగా వ్యవహరించారని చెప్పారు. హైకోర్టులో కేసు కారణంగా ఇక్కడ తుది ఉత్తర్వులు వెలువడే వరకు ఎమ్మెల్సీల నియామక ప్రక్రియను కొనసాగించబోమని గవర్నర్ ప్రత్రికా ప్రకటన వెలువరించిన తర్వాత కూడా నియామకాలకు ఆమోదం చెప్పారన్నారు.

న్యాయస్థానానికి ఇచ్చిన హామీకి భిన్నంగా గవర్నర్ చర్య ఉందన్నారు. ప్రమాణ స్వీకారం బుధవారం జరుగుతుందని, దీనిని అడ్డుకోవాలని కోరారు. వాదనల తర్వాత హైకోర్టు స్టేటస్‌కో ఆర్డర్ ఇచ్చింది. స్టే ఇవ్వడం లేదని తెలిపింది. విచారణను ఫిబ్రవరి 8కి వాయిదా వేసింది. అప్పటి వరకు స్టేటస్‌కో అర్డర్ ఇస్తున్నట్టు స్పష్టం చేసింది. ఎమ్మెల్సీగా ఇద్దరి పేర్లను గవర్నర్ తిరస్కరించిన వ్యవహారంపై సమగ్ర విచారణ చేస్తామని గత విచారణలో హైకోర్టు ప్రకటించింది. సాంకేతిక అంశాల పేరుతో వ్యాజ్యాలపై విచారణ ముగించబోమని చెప్పింది. గత ప్రభుత్వం శాసనమండలిలో రెండు ఖాళీల భర్తీకి చేసిన సిఫార్సులను గవర్నర్ తిరస్కరించడంపై సమగ్ర న్యాయ విచారణ చేస్తామని చెప్పింది. కేవలం సాంకేతిక కారణాల ఆధారంగా పిటిషన్లపై నిర్ణయం తీసుకోబోమని కూడా చెప్పింది. ఈ పరిస్థితుల్లో ఇద్దరిని ఎమ్మెల్సీగా నియమిస్తూ వెలువడిన ఉత్తర్వులు జారీ కావడంతో హైకోర్టు స్టేటస్‌కో ఆర్డర్ జారీ చేసింది.

మా డిమాండ్ వల్లే బీసీల జనగణన, రిజర్వేషన్లపై సీఎం రేవంత్ చర్చ

- భారత జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
- యుపీఎఫ్ ఏర్పాటు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అసెంబ్లీలో మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తాము డిమాండ్ చేసిన మరునాడే సీఎం రేవంత్ రెడ్డి బీసీ సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారని భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. ఆ సమీక్షలో బీసీల జనగణన, రిజర్వేషన్లపై చర్చించారని గుర్తు చేశారు. ఇటీవల తాము నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమోదించిన 9 తీర్మానాలకు విశేష స్పందన వస్తున్నదని చెప్పారు. మంత్రులు తమపై విమర్శలు చేస్తున్నారంటే బీసీ ఎజెండాపై కదలిక వస్తున్నట్టేనని స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో పలువురు బీసీ సంఘాల నాయకులు ఆమెను కలిశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ తమ డిమాండ్లకు వామపక్ష పార్టీల నుంచి కూడా మద్దతు లభించిందని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు తొమ్మిది నెలలపాటు ఉద్యమించి అసెంబ్లీలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయించిన చరిత్ర తమదని తెలిపారు. అదే స్ఫూర్తితో పూలే విగ్రహం కోసం పోరాటం చేసి సాధించుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో బీసీ హక్కుల కోసం యునైటెడ్ పూలే ఫ్రంట్ - యుపీఎఫ్ ఆవిర్భవించిందని తెలిపారు. భారత జాగృతి సమన్వయంతో ఈ ఫ్రంట్ ఉద్యమాలు చేస్తుందని తెలిపారు. ఫిబ్రవరి 5 నుంచి 10 వరకు అన్ని జిల్లాలతో పాటు విశ్వవిద్యాలయాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు,రెండో వారంలో ఇందిరాపార్కు వద్ద మహాధర్నా, త్వరలో అన్ని జిల్లాల్లో ఫ్రంట్ కమిటీల నిర్మాణాన్ని చేపడతామని తెలిపారు. పోరాటానికి అన్ని బీసీ, ప్రజా సంఘాల నాయకులు కలిసి రావాలని ఆహ్వానించారు. ఏప్రిల్ 11 పూలే జయంతిలోగా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ నాయకులు వీ.ప్రకాశ్, గట్టు రామచందర్ రావు, పల్లె రవికుమార్ గౌడ్, జూలూరి గౌరిశంకర్, ఆంజనేయులు గౌడ్, గెల్లు శ్రీనివాస్, దూదిమెట్ల బాలరాజ్ గౌడ్, విప్లవ్ కుమార్, రాజారాం యాదవ్, సర్దార్ రవీందర్ సింగ్, దావ సురేశ్, మఠం భిక్షపతి, భారత జాగృతి నాయకులు రాజీవ్ సాగర్, నవీన్ ఆచారి, పద్మశాలి సంఘం నాయకుడు బొల్ల శివశంకర్ పాల్గొన్నారు.

ఈడీ దాడి

(మొదటిపేజీ తరువాయి)

నిషేధించారు. సెక్షన్ 144ను విధించారు. దాదాపు 7 వేల మంది పోలీసులు సీఎం ఇంటి ముందు మోహరించారు. అలాగే, రాజ్‌భవన్, రాంచీలోని ఈడీ ఆఫీసు ముందు కూడా పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేసి ఆంక్షలు విధించారు.

మధ్యాహ్నం ప్రత్యక్షం

కనిపించకుండా పోయిన హేమంత్ సొరెన్ మంగళవారం మధ్యాహ్నం తన అధికారిక కారులో వెళ్తూ కనిపించారు. చిరునవ్వు చిందిస్తూ మీడియాకు చేతులు ఊపారు. కాగా, సోమవారం ఢిల్లీలోని హేమంత్ సొరెన్ అధికారిక నివాసంలో ఈడీ సోదాలు నిర్వహించింది. ఆ సమయంలో హేమంత్ అక్కడ లేరు. దీంతో ఆయన అరెస్టు కావచ్చనే అనుమానాలు వచ్చాయి. రాంచీకి చేరుకున్న ఆయన.. గాంధీ వర్ధంతి సందర్భంగా బాపూ వాటికకు వెళ్లారు. అక్కడ గాంధీకి నివాళులు అర్పించారు. కనిపించకుండా వెళ్లటం, తిరిగి రాంచీలోని ఇంటికి చేరుకోవటంపై మీడియా ప్రశ్నలకు హేమంత్ సొరెన్ స్పందిస్తూ.. తాను మీ గుండెల్లో ఉన్నానని అన్నారు. "మనమంత జాతి పిత (గాంధీ) అడుగుజాడల్లో, ఆయన సిద్ధాంతాలను ఆచరించడానికి సిద్ధమై ఉన్నాం. వారు మన మధ్య జన్మించిడం, మనకు మార్గనిర్దేశనం చేయటం మనకు గర్వకారణం" అని జార్ఖండ్ సీఎం అన్నారు. హేమంత్ సొరెన్ ఈనెల 27న రాంచీ నుంచి ఢిల్లీకి వెళ్లారు. రాంచీలోని తన ఇంటిలో మధ్యాహ్నం ఒంటి గంటకు నేటి విచారణకు ఆమోదం తెలుపుతూ సొరెన్ ఈడీ అధికారులకు ఈమెయిల్ సైతం చేశారని ఈడీ వర్గాలు తెలిపాయి. ఈడీ సమన్లను హేమంత్ సొరెన్ ఇప్పటి వరకు తొమ్మిది సార్లు దాటవేశారు. కాగా, ఢిల్లీలోని హేమంత్ సొరెన్ నివాసానికి ఈడీ బృందం సోమవారం వచ్చిన తర్వాత ఆ రోజు రాత్రి వరకు జేఎంఎం ఎమ్మెల్యేలు అక్కడే ఉన్నారు.

పంచాయతీలకే తాగునీటి నిర్వహణ

అందని గ్రామాలపై సర్వే

- నియోజకవర్గానికి రూ.కోటి
- కృష్ణా, గోదావరితో పాటు కొత్త రిజర్వాయర్ల వినియోగం
- కనెక్టివిటీ లేని గ్రామాలకు తారురోడ్లు
- డ్వాక్రాలకు చేయూత
- సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి



సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్, మంత్రులు సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్రంలో వచ్చే వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కేవలం గోదావరి, కృష్ణా నదుల నుంచే గాక, కొత్తగా నిర్మించిన మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయక్‌సాగర్ రిజర్వాయర్లనూ తాగునీటి అవసరాలకు వినియోగించుకోవాలని సూచించారు. అందుకు అనుగుణంగా కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చెప్పారు. దీంతో చుట్టుపక్కల ఉన్న గ్రామాలకు తక్కువ ఖర్చుతో తాగునీటి సరఫరా సులభమవుతుందన్నారు. మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖపై సమీక్ష చేశారు. గ్రామాల్లో తాగునీటి నిర్వహణ విధులను సర్పంచులకు అప్పగించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇంటింటికీ నీళ్లను అందించే బాధ్యతను వాళ్లకే ఇవ్వాలని చెప్పారు. అందుకు అవసరమైన విధివిధానాలు తయారు చేయాలని అన్నారు. గ్రామాలకు రక్షిత మంచినీటిని సరఫరా చేసే బాధ్యత మిషన్ భగీరథ శాఖ తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో తాగునీటి నిర్వహణ, నల్లాలు, పైపులైన్ల నిర్వహణ మాత్రం సర్పంచులకే అప్పగించాలని చెప్పారు. ఇప్పటివరకు మిషన్ భగీరథలో చేపట్టిన ఇంట్రా విలేజ్ పనులు, ఇంటింటికీ నల్లా నీటిని సరఫరా చేసే నిర్వహణ ఎవరూ పట్టించుకోవటం లేదని వ్యాఖ్యానించారు.

'జవాబుదారీతనం లేదు'

గ్రామాల్లో తాగునీటి నిర్వహణ అంశం ఎవరి పరిధిలో లేదని అధికారులు సీఎంకు వివరణ ఇచ్చారు. జవాబుదారీతనం లేకపోతే గ్రామాల్లో తాగునీటి సమస్య పెరిగిపోతుందని సీఎం అన్నారు. వందకు వంద శాతం రాష్ట్రంలో ఇంటింటికీ నల్లా నీళ్లు ఇచ్చినట్టు గత ప్రభుత్వం చెప్పుకోవటంతో నష్టమే తప్ప లాభం లేకుండా పోయిందని సీఎం అన్నారు. దీంతో అవకాశమున్నా, కేంద్రం నుంచి జల జీవన్ మిషన్ నిధులు రాకుండా పోయాయని అన్నారు. అందుకే వాస్తవాలను దాచిపెట్టి గొప్పలకు పోవాల్సిన అవసరం లేదని అధికారులను అప్రమత్తం చేశారు. ఇప్పటికీ రాష్ట్రంలో చాలాచోట్ల తాగునీటికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారనీ, తండాలు, గూడేలు, అటవీ గ్రామాలకు నీళ్లు అందటం లేదన్నారు. ఎన్నికలప్పుడు తాను ఖానాపూర్‌కు వెళితే తాగునీటికి ఇబ్బంది పడుతున్నట్టు చాలా గ్రామాల ప్రజలు తన దృష్టికి తెచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఏయే ప్రాంతాలకు, ఎన్ని హాబిటేషన్లకు తాగునీరు అందటం లేదో సమగ్రంగా సర్వే చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. నెలాఖరుతో సర్పంచుల పదవీకాలం ముగిసిపోతుందనీ, అధికారులే తాగునీటి బాధ్యతలను సమర్థంగా నిర్వహించాలని చెప్పారు. సంబంధిత ఇంజినీర్లు అన్ని గ్రామాలకు వెళ్లి నిజనిర్ధారణ బందం చేసినట్టుగానే పక్కాగా తాగునీరు అందని హాబిటేషన్ల జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. జలజీవన్ మిషన్ నిధులు రాబట్టుకునేలా కొత్త ప్రతిపాదనలు తయారు చేసి కేంద్రానికి పంపించాలని ఆదేశించారు.

ప్రతి అసెంబ్లీకి రూ. కోటి

ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్(ఎస్‌డీఎఫ్) కింద కేటాయించిన రూ.10 కోట్లలో రూ. కోటిని తాగునీటి అవసరాలకు ఖర్చు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని అన్నీ ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో లభ్యమయ్యే నీటిని ప్రజల తాగునీటి అవసరాలకే మొదటి ప్రాధాన్యంగా అందించాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్న స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయాలనీ, వాళ్లకు ఆర్థికంగా చేయూతను అందించే కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, హాస్టళ్ల విద్యార్థినీవిద్యార్థులు, పోలీసులకు అందించే యూనిఫారాలు కుట్టించే పనిని ఈ సంఘాల మహిళలకు అప్పగించాలని సూచించారు. అవసరమైతే తగిన శిక్షణను ఇచ్చి వారిని ప్రోత్సహించాలనీ, అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటికీ రోడ్డు కనెక్టివిటీ లేని422 గ్రామ పంచాయతీలు, 3177 ఆవాసాలకు తారురోడ్లను నిర్మించాలని సీఎం ఆదేశించారు.

లౌకిక విలువలు కాపాడండి

ప్రజలకు కేరళ సీఎం పినరయి విజ్ఞప్తి

- జాతిపితకు ఘన నివాళి



తిరువనంతపురం : జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ మంగళవారం ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. గతంలో కంటే ఇప్పుడు శాంతిని, సామరస్యాన్ని కాపాడడం ఎంతో కీలకంగా మారాయని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఆయన అభిప్రాయపడ్డారు. 'దేశంలో లౌకిక విలువలను కాలరాసేందుకు మతతత్వ శక్తులు ప్రయత్నిస్తున్నాయి. విభజనకు వ్యతిరేకంగా గాంధీ చేసిన హెచ్చరికలను మనం ఇప్పుడు గమనంలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. సమానత్వం కోసం సంఘటితంగా నిలవాలి. మహాత్మా గాంధీ ప్రాణాలను హరించిన మతోన్మాద శక్తుల కబంధ హస్తాల నుండి లౌకిక సామాజిక విలువలను కాపాడతామని మనమంతా ప్రతిజ్ఞ చేయాలి' అని పినరయి కోరారు.



మనోళ్ల శుభారంభం

- రెండో రౌండ్లో ట్రెసా, గాయత్రి
- థాయ్‌లాండ్ మాస్టర్స్

బ్యాంకాక్ : థాయ్‌లాండ్ మాస్టర్స్ టోర్నీలో భారత మహిళల డబుల్స్ జోడిలు శుభారంభం చేశాయి. ఆరో సీడ్ ట్రెసా జాలి, పుల్లెల గాయత్రి జంట 16-21, 21-10, 21-18తో 74 నిమిషాల్లోనే హాంగ్‌కాంగ్ జోడిపై విజయం సాధించింది. సీనియర్ షట్లర్ అశ్విని పొన్నప్పతో కలిసి తనీశ క్రాస్టో సైతం మెరిసింది. మహిళల డబుల్స్ తొలి రౌండ్ మ్యాచ్‌లో 21-13, 21-17తో వరుస గేముల్లో చైనీస్ తైపీ జంటను చిత్తు చేసింది. పురుషుల సింగిల్స్‌లో భారత షట్లర్లు సమీర్ వర్మ, శంకర్ ముతుస్వామి ప్రధాన టోర్నీకి అర్హత సాధించారు. మాజీ వరల్డ్ నం.1 కిదాంబి శ్రీకాంత్, మిథున్ మంజునాథ్, కిరణ్ జార్జ్ సహా మాళవిక బాన్సోద్, ఇమద్ ఫరూకీ, అష్మిత థాయ్‌లాండ్ మాస్టర్స్ బరిలో నిలిచారు. పురుషుల డబుల్స్‌లో వరల్డ్ నం.1 సాత్విక్, చిరాగ్ జోడి ఆడటం లేదు. వరుస టోర్నీల అనంతరం అగ్ర షట్లర్లు విశ్రాంతి తీసుకున్నారు.

జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్‌కు భట్టికి ఆహ్వానం



హైదరాబాద్: వచ్చే నెలలో హైదరాబాద్ ఆతిథ్యమిస్తున్న నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరు కావాల్సిందిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను ఆ సంఘం జాతీయ జీవితకాల అధ్యక్షుడు మర్రి లక్ష్మణ్ రెడ్డి ఆహ్వానించారు. ఈ మేరకు ప్రజాభవనలో భట్టిని మర్యాదపూర్వకంగా కలిసి, పోటీల వివరాలను తెలియజేశారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత హైదరాబాద్‌లో ఈ ప్రతిష్టాత్మక పోటీలు నిర్వహిస్తుండడంతో ప్రభుత్వ సహకారం కావాలని భట్టిని లక్ష్మణ్ రెడ్డి కోరారు. ఈ పోటీలు ఫిబ్రవరి 8 నుంచి 11వ తేదీ వరకు గచ్చిబౌలి స్టేడియంలో జరగనున్నాయి. 20 రాష్ట్రాలకు చెందిన సుమారు నాలుగు వేల మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొననున్నారు.

టీ20 క్రికెట్ చాంప్ మార్షల్



హైదరాబాద్ : 5వ ఐపీపీఎల్ టీ20 క్రికెట్ చాంపియన్‌షిప్ టైటిల్‌ను టీమ్ మార్షల్ సొంతం చేసుకుంది. సోమవారం జరిగిన ఫైనల్లో టీమ్ రాయల్‌పై మార్షల్ 14 పరుగులతో గెలుపొందింది. తొలుత 20 ఓవర్లలో 129/8 పరుగులు చేయగా.. రాయల్ 20 ఓవర్లలో 115/7 పరుగులకే పరిమితమైంది. 199 పరుగులు, నాలుగు వికెట్ల ప్రదర్శనతో అబ్దుల్ మునీర్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు. ప్రవీణ్ కుమార్, విజయ్ కుమార్‌లు విజేతలకు బహుమతులు అందజేశారు.



విశాఖ టెస్టుకు నలుగురు స్పిన్నర్లతో?!

ఇంగ్లాండ్ చీఫ్ కోచ్ మెక్‌కలమ్ సంకేతం

విశాఖపట్నం : భారత్‌తో హైదరాబాద్ టెస్టులో ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగి అందరినీ ఆశ్చర్యపరిచిన ఇంగ్లాండ్ జట్టు మేనేజ్‌మెంట్.. ఫిబ్రవరి 2 నుంచి ఆరంభం కానున్న విశాఖ టెస్టులో ఏకంగా నలుగురు స్పిన్నర్లను ప్రయోగించేందుకు సిద్ధమవుతోంది. ఇంగ్లాండ్ టెస్టు జట్టును బెన్ స్టోక్స్, మెక్‌కలమ్ భయమెరుగని ఫార్ములా నడిపిస్తున్నారు. ఈ జోడీ 19 టెస్టుల్లోనే ఏకంగా 14 విజయాలు నమోదు చేసింది. ఓ రేడియో షోలో మాట్లాడుతూ.. అవసరమైతే సిరీస్‌లో రానున్న మ్యాచులకు అందరు స్పిన్నర్లనే తీసుకుంటామని బ్రెండన్ వ్యాఖ్యానించాడు. 'బషీర్ ప్రతిభావంతుడైన స్పిన్నర్. అబుదాబి క్యాంప్‌లో బాగా ఆకట్టుకున్నాడు. భారత పిచ్‌లపై రాణించగల సత్తా అతడికి ఉంది. భారత్‌తో సిరీస్‌లో రానున్న టెస్టులకు సైతం పిచ్‌లు హైదరాబాద్ తరహాలో స్పిన్‌కు అనుకూలిస్తే.. ఇంగ్లాండ్ అందరు స్పిన్నర్లతో బరిలోకి దిగేందుకు వెనుకడుగు వేయదు' అని మెక్‌కలమ్ అన్నాడు. హైదరాబాద్ టెస్టులో ఇంగ్లాండ్ మార్క్‌వుడ్ రూపంలో ఒక్క పేసర్‌తోనే ఆడింది. 25 ఓవర్లలో మార్క్‌వుడ్ ఒక్క వికెట్ తీయలేదు. జాక్ లీచ్, టామ్ హార్ట్లీ, రెహాన్ అహ్మద్‌లకు తోడు జో రూట్ స్పిన్ బాధ్యతలు పంచుకున్నాడు. జాక్ లీచ్ మోకాలి గాయం నుంచి కోలుకుంటే విశాఖ టెస్టులోనే ఇంగ్లాండ్ ఆల్ స్పిన్ బౌలింగ్ బృందంతో బరిలోకి దిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

18న హెచ్‌సీఏ ఏజీఎం

హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు



హైదరాబాద్: ఫిబ్రవరి 18న ఉప్పల్ స్టేడియంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ఏజీఎం జరుగనుంది. 2018 నుంచి దాదాపుగా ఐదేళ్లగా పెండింగ్‌లో ఉన్న అకౌంట్స్‌ను పరిశీలించి ఆమోదించడంతో పాటు అంబుడ్స్‌మన్, ఎథిక్స్ ఆఫీసర్ నియామకం, జస్టిస్ లావు నాగేశ్వరరావు కమిటీ సిఫార్సులను అమలు చేయడం వంటి కీలక విషయాలను చర్చించనున్నట్టు హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు చెప్పారు. హెచ్‌సీఏ స్టాండింగ్ కమిటీలతో పాటు క్రికెట్ కమిటీలను కూడా భర్తీ చేయనున్నట్టు తెలిపారు. బీసీసీఐ సమావేశానికి హాజరయ్యే హెచ్‌సీఏ ప్రతినిధిని సైతం ఈ ఏజీఎంలోనే ఎంపిక చేయనున్నారు.



వినోదం + భావోద్వేగం

'బిగ్‌బాస్' ఫేమ్ సోహెల్ టైటిల్ రోల్‌లో శ్రీ కోనేటి దర్శకత్వంలో గ్లోబల్ ఫిలిమ్స్, కథ వేరుంటాది బ్యానర్స్ పై ఎం.డీ పాషా నిర్మిస్తున్న చిత్రం 'బూట్ కట్ బాలరాజు'. మేఘ లేఖ, సునీల్, సిరి హన్మంత్, ఇంద్రజ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఫిబ్రవరి 2న ఈ సినిమా విడుదల కానుంది.

ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. బ్రహ్మానందం, హీరోలు సందీప్ కిషన్, మంచు మనోజ్, రోషన్ కనకాల, దర్శకులు శ్రీకాంత్ ఓదెల, సాయి రాజేష్ ముఖ్య అతిథులుగా హాజరైన ఈ వేడుకగా గ్రాండ్‌గా జరిగింది.

హీరో సోహెల్ మాట్లాడుతూ,'పాషా లాంటి నిర్మాత దొరకడం నా అదృష్టం. ఈ సినిమా నిర్మాణం యాభై శాతం పూర్తయిన తర్వాత ఫైనాన్సియల్‌గా కొంత ఇబ్బంది ఎదురవ్వడంతో నిర్మాత కాస్త ఒత్తిడికి లోనయ్యారు. ఆయన్ని ఒత్తిడి తీసుకోవద్దని చెప్పాను. మా నాన్న రిటైర్మెంట్ పైసలు, నేను సంపాదించినా పైసలు ఇల్లు కొనుక్కుందామని ఉంచుకున్నవి అన్ని ఈ సినిమాకు పెట్టాను. ఈ సినిమాతో నిర్మాతల కష్టాలు మరింతగా అర్థమయ్యాయి. నిర్మాత దిల్ రాజుకి మా పరిస్థితి చెప్పాం. ఆయన చాలా గొప్ప మనసుతో 'నైజాం నేను చూసుకుంటా, మీరు ఒత్తిడి తీసుకోవద్దు" అని చెప్పారు. ఆయనకి హృదయపూర్వక ధన్యవాదాలు. ఏలూరు విజయ్ సినిమా నచ్చి తీసుకున్నారు. వారికి ధన్యవాదాలు. థియేటర్స్‌లో ఈ సినిమాని చూసి ఎంజాయ్ చేస్తారు. చాలా ఫన్, ఎమోషన్ ఉంటుంది. ఇందులో చాలా మంచి డ్యాన్స్ కూడా చేశాను. మనం జీవితంలో ఓడినా, గెలిచినా తల్లికి కొడుకు మీద ప్రేమపోదు. అదే ఈ సినిమాలో అద్భుతంగా చూపించాం' అని తెలిపారు.

'వినోదంతో పాటు మంచి భావోద్వేగం ఉన్న చిత్రమిది. తప్పకుండా ఈ సినిమా మంచి విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది' అని దర్శకుడు శ్రీకోనేటి అన్నారు. నిర్మాత పాషా మాట్లాడుతూ,'దర్శకుడు అద్భుతంగా తీశారు. సోహెల్‌కి సినిమా అంటే చాలా ఇష్టం. తనతో సినిమా చేయడం గర్వంగా భావిస్తున్నాను. ప్రేక్షకులంతా థియేటర్స్ లో చూసి ఘన విజయాన్ని చేయాలి' అని చెప్పారు.

'ఈ సినిమాలో సోహెల్‌ని చూస్తుంటే తనలో పట్టుదల, తపన కనిపించింది. ఈ సినిమా ఘన విజయం సాధిస్తుందని చెప్పడానికి అదొక్కటి చాలు. నిర్మాత పాషా మంచి అభిరుచితో సినిమాని నిర్మించారు. ఈ సినిమా సూపర్ డూపర్ హిట్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అని బ్రహ్మానందం చెప్పారు.

మంచి రిలీఫ్ ఇచ్చే సినిమా



అపూర్వ రావ్

యష్ పూరి హీరోగా నటించిన కొత్త సినిమా 'హ్యాపీ ఎండింగ్'. ఈ చిత్రాన్ని హమ్స్ టెక్ ఫిలింస్, సిల్లీ మాంక్స్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి. యోగేష్ కుమార్, సంజయ్ రెడ్డి, అనిల్ పల్లాల నిర్మాతలు. కౌశిక్ భీమిడి దర్శకుడు. ఈ సినిమా ఫిబ్రవరి 2న గ్రాండ్‌గా థియేటర్స్ ద్వారా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

ఈ సందర్భంగా హీరోయిన్ అపూర్వ రావ్ మీడియాతో ముచ్చటించింది.

'ఈ సినిమాకు యూత్ ఫుల్ మూవీ అనే పేరు వచ్చింది. కానీ సినిమాలో చాలా హ్యూమర్, ఫన్ ఉంటాయి. ప్రతి పది నిమిషాలకు బాగా నవ్వుకుంటారు. సినిమా చూసిన వాళ్లు బాగా ఎంజాయ్ చేస్తారు. ఎంటర్‌టైన్ అవుతారు. ఈ మూవీలో హీరోకు ఒక సమస్య ఉంటుంది. దాని వల్ల ఆయన చేయాలనుకున్న పనులు చేయలేకపోతాడు. ఈ కాన్ఫ్లిక్ట్‌ను హీరో ఎలా ఎదుర్కొన్నాడు?, అందుకు అతను చేసే ప్రయత్నాలు హ్యూమరస్‌గా ఉంటాయి. యష్ గుడ్ కోస్టార్. ఈ సినిమాలో హీరో క్యారెక్టర్‌కు శాపం ఉంటుంది. ఆయన ఎవరి గురించి ఆలోచిస్తాడో వాళ్లకు ప్రాబ్లమ్ వస్తుంది. అలాంటి అబ్బాయిని అర్థం చేసుకుని, అతనికి సపోర్ట్‌గా నిలిచే క్యారెక్టర్ నాది.

ఇందులో యోగా ఇన్‌స్ట్రక్టర్ క్యారెక్టర్‌లో కనిపిస్తా. నా క్యారెక్టర్ 'ఆనంద్' సినిమాలో కమలినీ ముఖర్జీ క్యారెక్టర్‌లా అనిపించింది. హీరోయిన్‌గా ఫస్ట్ ఫిలింకే కథలో ఇంపార్టెన్స్ ఉన్న రోల్ లభించడం హ్యాపీగా ఉంది. దర్శకుడు కౌశిక్ మా అందరి సజెషన్స్, ఆలోచనలు తీసుకునేవారు. నా క్యారెక్టర్‌కు నేనే డబ్బింగ్ చెప్పాను. థియేటర్స్‌లో ఫ్రెండ్స్‌తో కలిసి సరదాగా చూడాల్సిన సినిమా ఇది. డైలీ లైఫ్‌లో ప్రెజర్ ఫీలయినవాళ్లు మా మూవీ చూస్తే రిలీఫ్ అవుతారు'.

నవచిత్రం



ఫిబ్రవరి 16న రిలీజ్

సందీప్ కిషన్ తాజాగా నటిస్తున్న చిత్రం 'ఊరు పేరు భైరవకోన'. విఐ ఆనంద్ దర్శకుడు. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మించారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై అనిల్ సుంకర సమర్పిస్తున్నారు. బాలాజీ గుత్తా ఈ చిత్రానికి సహ నిర్మాత. తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నిర్ణయాన్ని గౌరవిస్తూ, తెలుగు చలనచిత్ర పరిశ్రమ సంక్షేమం కోసం, మేకర్స్ మొదట ప్రకటించిన తేదీని మార్పు చేశారు. ఫిబ్రవరి 16న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇదే విషయాన్ని ప్రకటించడానికి మేకర్స్ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ చిత్ర టీజర్, ట్రైలర్, 2 చార్ట్‌బస్టర్ పాటలు 'నిజమే నే చెబుతున్నా, హమ్మా హమ్మాతో' ప్రేక్షకులలో హ్యూజ్ బజ్‌ను క్రియేట్ చేసింది.

తొలుత ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 8న విడుదల చేయాలనుకున్నారు. అయితే సంక్రాంతి సినిమాల విడుదల విషయంలో పరిశ్రమ సంక్షేమం కోసం రవితేజ నటించిన 'ఈగల్' సంక్రాంతి బరి నుంచి తప్పుకుని ఫిబ్రవరి 8న విడుదల చేయటానికి మేకర్స్ నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయాన్ని హర్షిస్తూ ఫిబ్రవరి 8న సోలోగా 'ఈగల్'ని రిలీజ్ చేయాలని, దానికి ఎక్కువ థియేటర్లు కేటాయించాని ఫిల్మ్ ఛాంబర్ నిర్ణయించింది. ఇందులో భాగంగా మా సినిమాని ఫిబ్రవరి 16వ విడుదల చేస్తున్నాం అని మేకర్స్ తెలిపారు.

కావ్య థాపర్, వర్ష బొల్లమ్మ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి నిర్మాత: రాజేష్ దండా, సహ నిర్మాత: బాలాజీ గుత్తా, సంగీతం: శేఖర్ చంద్ర, డీవోపీ: రాజ్ తోట, ఎడిటర్: ఛోటా కె ప్రసాద్, ఆర్ట్ డైరెక్టర్: ఎ రామాంజనేయులు, సంభాషణలు: భాను భోగవరపు, నందు సవిరిగాన.

విడుదల తేదీలు ఎప్పుడంటే?



పవన్ కళ్యాణ్

పవన్‌కల్యాణ్, 'సాహో' ఫేమ్ సుజీత్ కాంబోలో డివివి ఎంటర్‌టైన్ మైంట్స్ పతాకంపై డివివి దానయ్య నిర్మిస్తున్న చిత్రం 'ఓజీ'. మంగళవారం మేకర్స్ ఈ చిత్ర విడుదల తేదీని అధికారికంగా ప్రకటించారు. సెప్టెంబర్ 27న ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. గ్యాంగ్‌స్టర్స్ నేపథ్యంలో ఈ సినిమా సాగుతుంది.



నాని

నాని, వివేక్ ఆత్రేయ కాంబోలో 'సరిపోదా శనివారం' చిత్రాన్ని డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి నిర్మిస్తున్నారు. శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని పాన్ ఇండియా చిత్రంగా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఆగస్ట్ 15న విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

విజయంపై నమ్మకంతో ఉన్నా..



సుహాస్

సుహాస్ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు'. ఫిబ్రవరి 2వ తేదీ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ చిత్రాన్ని జీఏ2 పిక్చర్స్, దర్శకుడు వెంకటేష్ మహా బ్యానర్ మహాయన మోషన్ పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మించారు. దుశ్యంత్ కటికినేని దర్శకుడు. మంగళవారం జరిగిన హీరో సుహాస్ మీడియాతో మాట్లాడుతూ, 'రైటర్ పద్మభూషణ్' మాదిరిగానే ఈ సినిమా కూడా విజయం సాధిస్తుందనే నమ్ముతున్నాం. ఈ మధ్యే బాబు పుట్టాడు. మంచి జరుగుతుందనే అనిపిస్తోంది. ఈ సినిమా కోసం బ్యాండ్ కొట్టడం నేర్చుకున్నా. రెండు సార్లు గుండు గీయించుకున్నా. మా నమ్మకం, రెండేళ్ల కష్టం సక్సెస్ రూపంలో మంచి ఫలితాన్ని ఇస్తుందని ఆశిస్తున్నాం. దుశ్యంత్ రాసిన కథ నన్ను కదిలించింది. మా డైరెక్టర్ చూసిన సంఘటనలు, తనకు లైఫ్‌లో జరిగిన కొన్ని సందర్భాల స్ఫూర్తి ఈ కథలో ఉంది. ఇది 2007 లో జరిగే కథ. ఈ సినిమా కథ ఇంటర్వెల్ ఇరవై నిమిషాల ముందు వరకు సరదాగా సాగుతుంది. అక్కడి నుంచి ఒక హైలోకి వెళ్తుంది. ఇంటర్వెల్ వరకు చూశాక సినిమా బాగా చేశారని ఫీల్ అవుతారు. ఆ తర్వాత మూవీ ఎమోషనల్‌గా ఫీల్‌తో సాగుతుంది. కలర్ ఫొటో సందీప్‌తో ఓ సినిమా చేయబోతున్నా. సుకుమార్ అసోసియేట్‌తో 'ప్రసన్నవదనం' అనే ఒక సినిమా చేశా. 'కేబుల్ రెడ్డి' అనే మరో మూవీ చేస్తున్నా. దిల్ రాజు బ్యానర్‌లో సలార్ రైటర్‌తో ఒక మూవీ జరుగుతోంది' అని తెలిపారు.

యూనిక్ కాన్సెప్ట్‌తో గేమ్ ఆన్



కస్తూరి క్రియేషన్స్ అండ్ గోల్డెన్ వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై రవి కస్తూరి నిర్మించిన చిత్రం 'గేమ్ ఆన్'. గీతానంద్, నేహా సోలంకి జంటగా నటించిన ఈ చిత్రానికి దయానంద్ దర్శకత్వం వహించారు. మధుబాల, ఆదిత్య మీనన్, శుభలేఖ సుధాకర్ కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రం ఫిబ్రవరి 2న విడుదలవుతోంది. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం గ్రాండ్‌గా ప్రీ గేమ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిర్మాత వివేక్ కూచిభొట్ల, నటుడు శివ బాలాజీ హాజరయ్యారు. నిర్మాత వివేక్ కూచిభొట్ల ఈ మూవీ రిలీజ్ ట్రైలర్‌ను, బిగ్ టిక్కెట్‌ను లాంచ్ చేశారు.

హీరో గీతానంద్ మాట్లాడుతూ,'ఇది చాలా యూనిక్ కాన్సెప్ట్. ఇలాంటి కాన్సెప్ట్ ఇప్పటి వరకు తెలుగు సినిమాల్లో రాలేదు. రియల్ టైంలో సాగే సైకలాజికల్ గేమ్ అందర్నీ ఆకట్టుకుంటుంది. సౌండ్, ట్విస్టులు, విజువల్స్ అన్ని చాలా కొత్తగా ఉంటాయి. ఈ సినిమాపై చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాం' అని తెలిపారు. 'ఈ ప్రాజెక్టులో భాగమవడం గర్వంగా ఉంది. ఇందులో డిఫరెంట్ క్యారెక్టర్ చేశాను' అని హీరోయిన్ నేహా సోలంకి అన్నారు. డైరెక్టర్ దయానంద్ మాట్లాడుతూ, 'సినిమా అవుట్ పుట్ చాలా బాగా వచ్చింది. నేను చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నా. ప్రతి సీను కొత్తగా ఉండాలని ప్రయత్నిస్తూ.. ప్రేక్షకులకు నచ్చేలా ఈ చిత్రాన్ని రూపొందించా. చిన్న సినిమా, పెద్ద సినిమా అని తేడా లేకుండా ఈ కంటెంట్ గురించి మాట్లాడతారు. ఈ కాన్సెప్ట్ చాలా కొత్తగా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది. స్క్రీన్ ప్లే, విజువల్స్ మ్యూజిక్ పరంగా అన్ని విషయాల్లో జాగ్రత్తలు తీసుకున్నాం. మా ప్రొడ్యూసర్ ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. ఈ సినిమాను ప్రేక్షకులు గెలిపిస్తారని నమ్ముతున్నాం' అని అన్నారు. 'థియేటర్లో సినిమా చూస్తున్నప్పుడు ప్రేక్షకులకు చాలా ఫ్రెష్ ఫీల్‌ను ఇస్తుంది. బొమ్మ బ్లాక్ బస్టర్.. అందరూ రాసి పెట్టుకోండి' అని నిర్మాత రవి కస్తూరి చెప్పారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar. TELTEL/2014/59462.

బిజినెస్

ప్రయివేటు టెల్కోల వసూళ్ల ఎత్తుగడ..!

- 2జి, 3జి సేవల నిలిపివేతకు ప్రతిపాదనలు : ట్రాయ్‌తో సంప్రదింపులు
- 4జి, 5జితో రెవెన్యూ పెంచుకునే ప్రయత్నం
- బీఎస్ఎన్ఎల్‌ను దెబ్బగొట్టే కుట్ర
- 25 కోట్ల పైగా మందిపై భారం



న్యూఢిల్లీ : పేదలు, పెద్ద వయస్సు వాళ్లను పీక్కు తినడానికి ప్రయివేటు టెలికం కంపెనీలు ఎత్తుగడలు వేస్తున్నాయి. దేశంలో 2జి, 3జి సేవలను నిలిపి వేయాలని ఆ సంస్థలు చేస్తున్న ప్రయత్నాలే ఇందుకు నిదర్శనం. దీంతో మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బిఎస్ఎన్ఎల్)ను దెబ్బగొట్టే ప్రక్రియను ముమ్మరం చేశాయని స్పష్టమవుతోంది. దేశంలో ఇంటర్నెట్ సేవలు వేగంగా విస్తరిస్తున్నాయి. టెల్కోలు 4జి, 5జి సేవలను పెంచుతున్నాయి. అయినప్పటికీ 2జి, 3జి సర్వీసులు వాడేవారు దేశంలో కోట్లాది మంది ఉన్నారు. గ్రామీణ ప్రాంతాలు, ద్వితీయ శ్రేణి పట్టణాల్లో కోట్లాది మంది పెద్దవాళ్లు, నిరక్షరాస్యులు ఇంకా ఫీచర్ ఫోన్లనే వాడుతున్నారు. అందులో 2జి సేవలనే వినియోగించుకుంటున్నారు. ఈ విభాగంలో బిఎస్ఎన్ఎల్ విస్తృతంగా వినియోగదారులను కలిగి ఉంది. కాగా.. 2జి, 3జి సేవలను పూర్తిగా రద్దు చేయాలని రిలయన్స్ జియో, వొడాఫోన్ ఐడియా టెల్కోలు తాజాగా టెలికం నియంత్రణ సంస్థ (ట్రాయ్)కు ప్రతిపాదనలు అందించాయి. దీనికి సంబంధించి కేంద్రం విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని కోరాయి. కాగా దీనిపై భారతీ ఎయిర్‌టెల్ మాత్రం తన అభిప్రాయాన్ని వెల్లడించలేదు. దేశంలో దాదాపు 25 కోట్ల మంది పైగా ఇప్పటికీ 2జి నెట్‌వర్క్‌ను వాడుతున్నారని అంచనా.

2జి, 3జి సేవలను పూర్తిగా నిలిపివేసేలా కేంద్ర ప్రభుత్వమే విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని ముకేష్ అంబానీకి చెందిన రిలయన్స్ జియో కోరింది. ఆ రెండు స్పెక్ట్రమ్‌లను మూసివేసినప్పుడే ప్రజలంతా 4జి, 5జిలోకి మారతారని పేర్కొంది. దీనివల్ల అనవసరపు నెట్‌వర్క్ వినియోగ భారం తగ్గుతుందని తెలిపింది. వివిధ రంగాల్లో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌లో 5జి ఎకోసిస్టమ్‌తో యువతలో నైపుణ్యాలు పెంచుకోవడంతో పాటు తమ కలలను సాకారం చేసుకునేందుకు అవకాశాలను ఇస్తాయని జియో పేర్కొంది. ఇప్పటికీ దేశంలో 2జి నెట్‌వర్క్‌ను ఉపయోగించే వారి సంఖ్య భారీగా ఉందని వొడాఫోన్ ఇండియా పేర్కొంది. 4జి, 5జి సేవలు అందుబాటులో ఉన్నప్పటికీ చాలామంది ఆ సేవలను వినియోగించుకోలేకపోతున్నారని తెలిపింది. 2జి సేవలను రద్దు చేస్తేనే 4జి, 5జికి అప్‌గ్రేడ్ అవుతారని పేర్కొంది.

గ్రామీణ ప్రాంతాల్లోని అనేక మంది ఇప్పటికీ ఫీచర్ ఫోన్లనే వినియోగిస్తున్నారు. 4జి, 5జి కోసం పేదలు స్మార్ట్‌ఫోన్‌కు మారాలంటే భారం పడనుంది. ఇప్పటికీ అనేక మందికి స్మార్ట్‌ఫోన్ ఆపరేటింగ్ కూడా తెలియదు. ఇలాంటి పరిస్థితుల్లో 2జి, 3జి సర్వీసులను పూర్తిగా రద్దు చేయాలని ప్రయివేటు టెల్కోలు ప్రతిపాదనలు చేయడమంటే ప్రజలపై ఆర్థిక భారం మోపడమేనని, వారిని దోచుకోవడమేనని నిపుణులు పేర్కొంటున్నారు. టెలికం కంపెనీలు తమ ఆదాయాలను పెంచుకోవడానికి వేస్తున్న పెద్ద ఎత్తుగడ అని విమర్శిస్తున్నారు. మరోవైపు 2జి విభాగంలో అత్యధిక మంది వినియోగదారులు కలిగి ఉన్న బిఎస్ఎన్ఎల్‌ను పూర్తిగా నిర్వీర్యం చేసే కుట్రలో ఇది ఒక భాగమని విశ్లేషిస్తున్నారు.

ఇండెల్ మనీ బాండ్లపై 12.25% వడ్డీ

- రూ.200 కోట్ల ఎన్‌సిడిల జారీ
- తెలుగు రాష్ట్రాల్లో 20 కొత్త శాఖలు
- సంస్థ హెడ్ ఉమేష్ మోహనన్ వెల్లడి



హైదరాబాద్ : పసిడి తనఖా రంగంలో గుర్తింపు పొందిన ఎన్‌బిఎఫ్‌సిలల్లో ఒక్కటైన ఇండెల్ మనీ సెక్యూర్డ్, రీడిమబుల్ నాన్ కన్వర్టేబుల్ డిబెంచర్లు (ఎన్‌సిడి)లను జారీ చేస్తున్నట్లు ప్రకటించింది. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ సంస్థ బిజినెస్ హెడ్ జిజిత్ రాజ్‌తో కలిసి ఎగ్జిక్యూటివ్ హోల్ టైై డైరెక్టర్ ఉమేష్ మోహనన్ మాట్లాడుతూ.. ఎన్‌సిడిల ద్వారా రూ.200 కోట్ల నిధులు సమీకరించినట్లు తెలిపారు. రూ.1,000 ముఖ విలువ కలిగిన ఈ ఎన్‌సిడిలపై ఏడాదికి గరిష్టంగా 12.25 శాతం వడ్డీని అందిం చనున్నా మన్నారు. కనీసం ఏడాది, గరిష్టంగా 72 నెలల కాలపరమితితో ఎన్‌సిడిలు జారీ చేయబడుతాయన్నారు. మదుపర్ల పెట్టుబడి ఆరేళ్లలో రెట్టింపు కానుందని తెలిపారు. ఈ ఎన్‌సిడిల ఇష్యూ జనవరి 30న ప్రారంభమై.. ఫిబ్రవరి 12తో ముగియనుందన్నారు. ఒక్క లాట్‌లో కనీసం 10 ఎన్‌సిడిలను కొనుగోలు చేయాల్సి ఉంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వరుసగా తమకు 18, 20 చొప్పున శాఖలున్నాయన్నారు. ఎపిలో మరో 8, తెలంగాణలో అదనంగా 12 శాఖలను తెరువాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. వీటిని ద్వితీయ, తృతీయ శ్రేణీ నగరాల్లో అందుబాటులోకి తేనున్నామన్నారు. దేశ వ్యాప్తంగా తమ సంస్థకు 250 పైగా శాఖలున్నాయని.. 2025 మార్చి ముగింపు నాటికి 425 శాఖలకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. వచ్చే రెండు నెలల్లోనే 78 కొత్త శాఖలు అందుబాటులోకి రానున్నాయన్నారు. ప్రతీ శాఖకు కనీసం రూ.18 లక్షల పెట్టుబడి అవసరం అవుతుందన్నారు. 2023 మార్చి 31 నాటికి రూ.817.41 కోట్ల ఎయుఎం కలిగి ఉందన్నారు. తమ మొత్తం పోర్టుపోలియోలో పసిడి రుణాల వాటా 82 శాతంగా ఉందన్నారు. ఇంతక్రితం మూడు ఎన్‌సిడి ఇష్యూల్లో రూ.260 కోట్ల నిధులు సమీకరించామన్నారు.

జమ్ము అండ్ కాశ్మీర్ బ్యాంక్‌తో ఎంఎస్ఐఎల్ ఒప్పందం



హైదరాబాద్ : జమ్ము అండ్ కాశ్మీర్ బ్యాంక్‌తో మారుతి సుజుకీ ఇండియా లిమిటెడ్(ఎంఎస్ఐఎల్) అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఒప్పందంలో భాగంగా డీలర్లకు ఇన్వెంటరీపై నిధులను అందించనుంది. దేశ వ్యాప్తంగా ఉన్న 4,000 మారుతి సుజుకీ సేల్స్ ఔట్ లెట్స్‌కు లబ్ధి చేకూరనుంది. డీలర్లకు అవసరమైన మూలధన అవసరాల కోసం బ్యాంక్ తోడ్పాటు అందించనుంది. ఎంఎస్ఐ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శశాంక్ శ్రీవాత్సవ, సమక్షంలో మారుతి సుజుకీ జనరల్ మేనేజర్ విశాల్ శర్మ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుధీర్ గుప్తా ఈ ఒప్పందం కుదుర్చుకున్నారు.

రుషీల్ డెకర్ లాభాల్లో 11% వృద్ధి

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్ నుంచి డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో రుషీల్ డెకర్ నికర లాభాలు 11.03 శాతం పెరిగి రూ.11.36 కోట్లుగా నమోదయ్యాయి. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.10.23 కోట్ల లాభాలు ఆర్జించింది. ఇదే సమయంలో రూ.210.31 కోట్లుగా ఉన్న నికర అమ్మకాలు.. గడిచిన క్యూ3లో 1.34 శాతం పెరిగి రూ.213 కోట్లుగా నమోదయ్యాయి. వచ్చే 3-4 ఏళ్లలో తమ ఎగుమతులను రూ.500 కోట్లకు చేర్చాలని నిర్దేశించుకున్నామని రుషీల్ డెకర్ లిమిటెడ్ సిఎండి కృపేష్ ఠక్కర్ పేర్కొన్నారు. తాము దీర్ఘకాల వృద్ధిపై దృష్టి కేంద్రీకరిస్తున్నామన్నారు.

హిజాబ్ మా హక్కు





- రాజస్థాన్‌లో నినదించిన ముస్లిం బాలికలు
- బీజేపీ ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలపై నిరసన

జైపూర్ : కొందరు విద్యార్థులు హిజాబ్ ధరించడం వల్లనే పాఠశాల వాతావరణం కలుషితమైపోయిందంటూ రాజస్థాన్‌లోని హవామహల్ ఎమ్మెల్యే, హిందూ మత బోధకుడు బాబా బల్ముకుంద్ ఆచార్య చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. దీనిపై జైపూర్‌లోని ఓ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ముస్లిం విద్యార్థినులు తీవ్ర నిరసన తెలిపారు. ఎమ్మెల్యే ప్రకటనను వారంతా ఖండిస్తూ హిజాబ్ ధారణ తమ హక్కు అని నినదించారు. ఎమ్మెల్యే వ్యాఖ్యపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ గంగాపోల్ ప్రాంతంలోని ప్రభుత్వ సీనియర్ సెకండరీ బాలికల పాఠశాల విద్యార్థినులు నిరసన ప్రదర్శన నిర్వహించారు.

'మేము ఏం ధరించాలో చెప్పడానికి ఆయన ఎవరు? మేము ఇక్కడికి చదువుకోవడానికి వచ్చాం. చదువుకుంటాం. ఆచార్య క్షమాపణ చెప్పే వరకూ నిరసన ఆపం. ఆయన ఎప్పుడూ ముస్లింలనే లక్ష్యంగా చేసుకుంటున్నారు.

కొన్నిసార్లు ముస్లింలు నడుపుతున్న మాంసం దుకాణాలను టార్గెట్ చేశారు. ఇప్పుడేమో హిజాబ్ మీద. పాఠశాలలో హిజాబ్ వద్దని ఇవాళ అన్నారు. హిజాబ్ ధరించి పాఠశాలకు రాకుండా రేపు మమ్మల్ని అడ్డుకోవచ్చు. పాఠశాలలో చదువుకుంటున్న ముస్లిం విద్యార్థులే ఆయన లక్ష్యం. హిజాబ్ ధరించడం మా హక్కు' అని వారు స్పష్టం చేశారు. కాగా జరిగిన ఘటనపై ఫిర్యాదు అందితే విచారిస్తామని పోలీసులు తెలిపారు. అయితే ఇప్పటి వరకూ ఈ విషయంపై ఎఫ్ఐఆర్ నమోదు కాలేదు.

రిపబ్లిక్ దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే ఆచార్య అతిథిగా హాజరయ్యారు. ఆ సందర్భంగా ఆయన హిజాబ్ ధారణపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీనిని సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాలలో వైరల్ అయింది. 'అసలు ఈ హిజాబ్ దేనికి సంబంధించింది? బాలికలకు వివాహం అయిందనడానికి అది గుర్తా?' అంటూ ఆయన ఉపాధ్యాయులను ప్రశ్నించారు. హిజాబ్ ధరించిన వారు శ్వాస తీసుకోగలరా అని కూడా అడిగారు. హిజాబ్ కారణంగా పాఠశాల వాతావరణం కలుషితమైపోయిందని చెప్పారు. పాఠశాలలో పర్యటించిన సందర్భంగా ఎమ్మెల్యే ఆచార్య భారత్ మాతా కీ జై, సరస్వతి మాతా కీ జై అంటూ నినాదాలు కూడా చేశారు. కొందరు విద్యార్థినులు తనతో గొంతు కలపకపోవడాన్ని గమనించి 'నాతో కలిసి నినాదాలు చేయవద్దని వారికి చెప్పారు' అని అన్నారు. ఆ తర్వాత జై శ్రీరాం అని కూడా ఆయన నినదించారు.

పాఠశాలలో వేర్వేరు డ్రస్ కోడ్లు ఎలా ఉంటాయని ఆచార్య ప్రశ్నించారు. ఇదే విషయాన్ని పాఠశాల ఉపాధ్యాయులను అడిగానని చెప్పారు. రెండు సంవత్సరాల పిల్లల నుండి పదో తరగతి చదివే వారి వరకూ హిజాబ్ లేదా బురఖా ధరిస్తున్నారని తెలిపారు. ఆచార్య గత సంవత్సరం జరిగిన రాజస్థాన్ శాసనసభ ఎన్నికల్లో హవామహల్ నియోజకవర్గం నుండి తొలిసారిగా స్వల్ప మెజారిటీతో ఎన్నికయ్యారు.

అప్పటి నుండి ఆయన తన మాటలు, చేతల ద్వారా వార్తల్లో నిలుస్తున్నారు. గతంలో ఆయన మాంసం దుకాణాలను తనిఖీ చేశారు. అవన్నీ అక్రమంగా ఏర్పాటు చేసినవని, వాటిని తొలగించాలని అధికారులకు హుకుం జారీ చేశారు. ఛోటీ కాశీగా పేరుగాంచిన జైపూర్‌ను కరాచీ కానివ్వబోనని చెప్పారు. రాష్ట్రంలోని పీతావస్ గ్రామంలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన ఓ వ్యక్తిపై దాడి చేశారని, అతనిపై ఉమ్మేశారని ఆచార్యపై ఆరోపణలు ఉన్నాయి.

మోడీ గ్యారెంటీ ఒక 'జుమ్లా'

- భారత్‌లో అసలైన సమస్య నిరుద్యోగం, ద్రవ్యోల్బణం
- అందుకే ఇజ్రాయెల్‌కు వెళ్లటానికి సాహసిస్తున్న యువత
- కేంద్రంపై ప్రియాంక గాంధీ ఆగ్రహం



న్యూఢిల్లీ : ఇజ్రాయెల్‌లో ఉపాధి కోసం భారత యువతను అక్కడకు తరలించే చర్యపై కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ నాయకురాలు ప్రియాంక గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలోని మోడీ సర్కారు తీరును తప్పుబట్టారు. ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ, మోడీ గ్యారెంటీ అని చెప్పే మాటలు కేవలం ఒక 'జుమ్లా(అబద్ధపు హామీ)'గా ఆమె అభివర్ణించారు.

భారత్ ఎదుర్కొంటున్న అసలైన సమస్య నిరుద్యోగం, ద్రవ్యోల్బణమనీ, దీనికి బీజేపీ సర్కారు వద్ద పరిష్కారం లేదని ప్రియాంక అన్నారు. ఇజ్రాయెల్ దేశంలో పని కోసం కార్మికులను పంపటానికి నిర్వహించిన రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో ప్రజలు క్యూలో నిలబడిన ఒక వీడియోను ఆమె సామాజిక మాధ్యమం ఎక్స్‌లో షేర్ చేశారు.

" ఒకవేళ ఎక్కడైనా యుద్ధం అనేది జరిగితే.. తొలుత మనం అక్కడున్న మన పౌరులను రక్షించుకుంటాం. తర్వాత వారిని మన దేశానికి తీసుకొస్తాం. అయితే, యుద్ధవాతావరణంలో ఉన్న ఇజ్రాయెల్‌కు వెళ్లటానికి సాహసిస్తున్న వేలాది మంది యువతను ప్రభుత్వం కనీసం రక్షించటంలేదు. ఇది నేటి నిరుద్యోగ ఫలితమే" అని ప్రియాంక 'ఎక్స్' పోస్ట్‌లో హిందీలో రాసుకొచ్చారు. 'ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ', 'ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు', 'మోడీ గారి గ్యారెంటీ' అంటూ ఎన్నికల సమయంలో చెప్పే మాటలు కేవలం జుమ్లా అని ఆమె పేర్కొన్నారు. యువతకు వారి దేశంలో ఉద్యోగాలు రావటం లేదని ప్రశ్నించారు. "యుద్ధవాతావరణంలో ఉన్న ఇజ్రాయెల్‌కు యువతను పంపించటానికి భారత ప్రభుత్వం దేని ఆధారంగా అనుమతులు జారీ చేసింది? మన యువత జీవితాన్ని రక్షించే బాధ్యత ఎవరు తీసుకుంటారు?" అని ప్రియాంక ప్రశ్నించారు. భారత యువత ఇదంతా అర్థం చేసుకుంటున్నదని వివరించారు.

రేవంత్ చాలా ఈజీగా కేసీఆర్‌ని దించేశారు

- సీనియర్ నేత మోత్కుపల్లి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మాజీ సీఎం కేసీఆర్‌ను దించేందుకు ఎంతో మంది ప్రయత్నించినా సాధ్యం కాలేదని కాంగ్రెస్ సీనియర్ నేత మోత్కుపల్లి నర్సింహులు చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి చాలా ఈజీగా ఆయన్ను దించేశారని తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ నేతలు అరికెల నర్సారెడ్డి, రామ్మోహన్‌రెడ్డితో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. రేవంత్ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడటంతో ప్రజలు ఆనందంగా ఉన్నారని చెప్పారు.

కేసీఆర్ నియంత పాలనను అంతమొందించిన కాంగ్రెస్ పార్టీకి ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఓడిపోయిన తెల్లారి నుంచే కేటీఆర్ బయటకు వచ్చి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. సోనియా ఇచ్చిన తెలంగాణను తానే తెచ్చానని కేసీఆర్ డబ్బా కొట్టుకున్నారని విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్ ఆస్తులపై విచారణ చేయించనుందని తెలిపారు.

మైనార్టీలపై కేటీఆర్ దొంగ ప్రేమ : ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

మాజీ మంత్రి కేటీఆర్ మైనార్టీలపై దొంగ ప్రేమ ఒలకపోస్తున్నారని ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఎద్దేవా చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లా డారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మైనార్టీలకు ఏం చేశారని ప్రశ్నించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నేరవేరుస్తుందని భరోసా ఇచ్చారు.

ఇంద్రవెల్లి అమరుల కుటుంబాలతో రెండున సీఎం భేటీ

- మహేష్ కుమార్ గౌడ్ వెల్లడి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెడుతోంది. ఫిబ్రవరి రెండున ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఇంద్రవెల్లిలో బహి రంగ సభ నిర్వహించి ఎన్నికల శంఖారావాన్ని మొగించనుందని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా అమరవీరుల కుటుంబాలతో సీఎం రేవంత్ భేటీ అవు తారని తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభ వన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఇంద్రవెల్లి స్థూపం వద్ద స్మృతివనం నిర్మిస్తామని నాడు హామీ ఇచ్చారని చెప్పారు. రేవంత్ ఆ మాట నిలబెట్టుకోబోతున్నారని తెలిపారు. అక్కడి నుంచే సీఎం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. దేవుడు, మతం పేరిట రాజకీయాలు చేసే బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించేందుకు ఇంద్రవెల్లి సభ నాంది పలుకబోతోందని హెచ్చరించారు. కనీవినీ ఎరుగని రీతిలో బహిరంగ సభ ఉంటుందన్నారు.

మూడు కోట్లకు చేరువలో కోవిడ్ మరణాలు!

ప్రపంచ సమకం

న్యూయార్క్ : కోవిడ్-19 కారణంగా మరణించిన వారి మరణాలపైన లండన్ నుంచి వెలువడే ఎకనామిస్ట్ మ్యాగజైన్ తాజా గణాంకాలను ప్రచురించింది. ప్రపంచ వ్యాప్తంగా కోవిడ్ వల్ల చనిపోయిన వారి సంఖ్య 28.5మిలియన్లు అని ఎకనామిస్టు రాసింది. ఈ సంఖ్య 2023లో అధికారికంగా ప్రకటించిన 7మిలియన్ల కంటే 4.1రెట్లు ఎక్కువ. అమెరికాలో కోవిడ్ అక్టోబర్ మధ్యలో వేగవంతమై నూతన సంవత్సరం నాటికి శిఖరాగ్ర స్థాయికి చేరింది. గత మే నెలలో కోవిడ్ పబ్లిక్ హెల్త్ ఎమర్జన్సీ (పిహెచ్ఇ) ని బైడెన్ రద్దు చేయాలని నిర్ణయించిన తరువాత కోవిడ్ వల్ల సంభవించిన మరణాలను అధికారికంగా తక్కువచేసి చూపటం జరుగుతోంది. ఈ వారారంభంలో రోజుకు 10లక్షల కోవిడ్ ఇన్‌ఫెక్షన్లు ఉండగా అమెరికాలో కోవిడ్ ఇన్‌ఫెక్షన్లు తగ్గుతున్నట్టుగా చూపిస్తున్నారు. తాజా కోవిడ్ వెల్లువలో గత మూడు నెలల కాలంలో 10కోట్ల అమెరికన్లకు కోవిడ్ సోకింది. ఇది అమెరికా మొత్తం జనాభాలో మూడవ వంతు. ఇలా కోవిడ్ సోకినవారిలో చాలామందికి గతంలో కోవిడ్ సోకిన చరిత్ర ఉంది. దీనితో వీరికి సుదీర్ఘ కాలం కోవిడ్ సోకే అవకాశం ఉంటుంది. అంతేకాదు కోవిడ్ పర్యవసానంగా వచ్చే గుండె జబ్బుల, ఇతర కోవిడ్ సంబంధిత ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంటుంది. ఈ అంచనాలను మిగిలిన ప్రపంచానికి వర్తింపజేసినప్పుడు నేడు ప్రపంచ వ్యాప్తంగా చెలరేగుతున్న జెఎన్-1 రకం కోవిడ్ వల్ల 100 నుంచి 200కోట్ల మందికి కోవిడ్ సోకి ఉంటుంది. అంటే రానున్న రోజుల్లో అనేక లక్షల మందికి దీర్ఘ కాలం కొనసాగే కోవిడ్ సోకే వీలుంటుంది. ఇలా కోవిడ్ మరలా మరలా సోకటంవల్ల గుండె జబ్బులు, మెటబాలిక్, న్యూరలాజికల్ సమస్యలు తలెత్తుతున్నాయనే ఆందోళన సర్వత్రావుంది. డెసెంబర్ నెలలో 10వేలమంది చనిపోయారని 2024లో పెట్టిన మొదటి పత్రికా సమావేశంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిన విషయాన్ని మెయిన్‌స్ట్రీమ్ మీడియా పట్టించుకోవటంగానీ, ఈ ప్రమాదం పర్యవసానాలను గురించి హెచ్చరిం చటంగానీ చేయలేదు. కోవిడ్ మరణాల సంఖ్య వాస్తవ మరణాలను ప్రతిబింబించటం లేదని కూడా ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది.



'ట్రంప్ గెలిస్తే పుతిన్‌తో అవగాహనకు వస్తాడు : చెక్ ప్రెసిడెంట్



న్యూయార్క్ : డోనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడయ్యే సాధ్యతవల్ల ఏర్పడే అననుకూల పర్యవసానాలను ఎదుర్కొనేందుకు ఐరోపా దేశాలు సంసిద్ధంగా ఉండాలని చెక్ ప్రెసిడెంట్ పీటర్ పావెల్ అన్నాడు. నవంబర్ లో జరిగే ఎన్నికల్లో రిపబ్లిక్ పార్టీ అభ్యర్థిగా ట్రంప్ గెలవటం జరిగితే ఆయన రష్యా అధ్యక్షుడు వ్లాడిమీర్ పుతిన్‌తో ఒక ఒప్పందానికి వచ్చే అవకాశం ఉంటుందని, అటు వంటి ఒప్పందం ఉక్రెయిన్ కు గానీ, ఐరోపా కుగానీ ఏవిధంగాను లాభసాటిగా ఉండదని 'రేడియో జుర్నల్' అనే రేడియో స్టేషన్ కి ఇచ్చిన ఒక ఇంటర్వ్యూ లో పావెల్ హెచ్చరించాడు. "అమెరికాతోగల స్నేహ సంబంధాలను చెడగొట్టా లనిగానీ, మిత్ర దేశమైన అమెరికాకు సవాలు విసరాలనిగానీ నేను అనటం లేదు. అయితే అనేక సమస్యలను డోనాల్డ్ ట్రంప్ వేరే విధంగా అర్థం చేసుకుంటున్నాడన్న విషయాన్ని మనం వాస్తవ దక్పథంతో అంగీకరించాలి. ఒకవేళ ట్రంప్ గెలిస్తే మనం అమెరికా ప్రజల నిర్ణయాన్ని గౌరవించాలి. అదే సమయంలో మనం దానితోవచ్చే పర్యవసానాలను ఎదుర్కొనేందుకు సిద్ధపడాలి" అని పావెల్ స్పష్టం చేశాడు.

ప్రస్తుత అమెరికా అధ్యక్షుడైన జో బైడెన్ లాగానే డోనాల్డ్ ట్రంప్ కూడా ఈ సంవత్సరం నవంబర్ లో జరగనున్నఎన్నికల్లో అధ్యక్ష పదవికోసం పోటీప డుతున్నారు. తాను అధికారంలోగనుక ఉండివుంటే అసలు ఉక్రెయిన్ యుద్ధమే జరిగేది కాదని ట్రంప్ అనేక సార్లు చెప్పాడు. తనకు రష్యా, ఉక్రెయిన్ నాయకులతో సత్సంబంధాలున్నాయని ఆయన పదేపదే చెబుతుంటాడు. యుద్ధాన్ని ముగించేందుకు చర్చించటానికి తాను సరియైన స్థితిలో ఉన్నానని కూడా ఆయన చెబుతున్నాడు. అయితే ట్రంప్ తన శాంతి ఒప్పంద స్వరూపం ఎలా ఉంటుందో ఎప్పుడూ చెప్పలేదు. ట్రంప్ ధోరణి చాలా ప్రమాదకరంగా ఉందని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాడిమీర్ జెలెన్స్కీ అన్నాడు. జాతీయ భద్రతా ప్యాకేజీ కింద 106బిల్లియన్ల నిధుల ఆమోదం జరగకుండా రిపబ్లికన్లు అడ్డుపడ్డారు. దీనిలో 60బిల్లియన్లు ఉక్రెయిన్ కు అందించే సహాయం కోసం ఉద్దేశింపబడ్డాయి.

బీజేపీతో పొత్తు ఉండదు : అన్నా డీఎంకే

చెన్నయ్ : రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీతో ఎలాంటి పొత్తు ఉండబోదని అన్నా డీఎంకే తేల్చి చెప్పింది. గత సంవత్సరం ఆగస్టులోనే ఎన్డీఏ కూటమి నుండి అన్నా డీఎంకే బయటకు వచ్చింది. రెండు కోట్ల మంది పార్టీ కార్యకర్తల మనోభావాలను, ఆకాంక్షలను గౌరవించి ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపింది. తాజాగా రాబోయే లోక్‌సభ ఎన్నికల్లోనూ బీజేపీతో ఎలాంటి పొత్తు ఉండదని ఆ పార్టీ నాయకుడు డి.జయకుమార్ చెప్పారు. లోక్‌సభ ఎన్నికల కోసం సీట్ల సర్దుబాటుపై వివిధ పార్టీలతో చర్చలు జరుగుతున్నాయని, దీనిపై సరైన సమయంలో ప్రకటన చేస్తామని ఆయన తెలిపారు.

సీట్ల సర్దుబాటుపై చర్చించేందుకు అన్నా డీఎంకే ఓ కమిటీని ఏర్పాటు చేసింది. దానితో పాటు ఎన్నికల ప్రచార కమిటీని కూడా నియమించింది. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు అన్నామలై తన పార్టీ కంటే తనకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చుకుంటారని జయకుమార్ ఎత్తిపొడిచారు. 'ఎప్పుడూ జరగని విషయాలపై అన్నామలై ప్రకటనలు చేస్తుంటారు. ప్రజల దృష్టిని మళ్లించడానికి ఆయన ఇలా చేస్తారు. అయితే ఈ ఎత్తుగడ ఫలించదు' అని అన్నారు.

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అన్నాదురైపై అన్నామలై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో బీజేపీతో సంబంధాలను అన్నా డీఎంకే తెంచుకుంది. '1950 ప్రాంతంలో మదురైలో జరిగిన ఓ కార్యక్రమంలో హిందూ విశ్వాసాలకు వ్యతిరేకంగా అన్నాదురై తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. వీటిని స్వాతంత్ర్య సమరయోధుడు పశుంపన్ ముత్తుమర్లిగ తేవర్ వ్యతిరేకించారు' అని అన్నామలై వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు అన్నా డీఎంకేకు ఆగ్రహాన్ని కలిగించాయి. 1949లో అన్నాదురై డీఎంకేను స్థాపించారు. 1967లో తమిళనాడులో తొలి కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. మాజీ ముఖ్యమంత్రి ఎంజీ రామచంద్రన్‌కు ఆయన రాజకీయ గురువు. ఎంజీఆర్ 1972లో అన్నా డీఎంకేను ఏర్పాటు చేశారు.

ఈడీ ముందుకు తేజస్వీ

- ల్యాండ్ ఫర్ జాబ్ మనీలాండరింగ్ కేసులో ప్రశ్నించిన అధికారులు



పాట్నా : బీహార్‌లో రాజకీయ మార్పులు చోటు చేసుకున్న తర్వాత కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ విచారణలతో వేగం పెంచుతున్నది. రైల్వేలో ల్యాండ్ ఫర్ జాబ్స్ స్కామ్ కేసులో సోమవారం బీహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌ను ఈడీ విచారించిన విషయం విదితమే. దాని తర్వాతి రోజే మంగళవారం నాడు లాలూ కుమారుడు, బీహార్ తాజా మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్‌ను దర్యాప్తు సంస్థ ప్రశ్నించింది. ఇదే కేసులో మనీ లాండరింగ్‌కు సంబంధించి ఈడీ అధికారులు ఆయనను విచారించారు.

ఉదయం 11.25 గంటలకు పాట్నాలోని ఈడీ కార్యాలయానికి తేజస్వీ చేరుకున్నారు. అక్కడ ఆయన మద్దతుదారులు ఈడీ, బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు వినిపించారు. ఇదే కేసులో తేజస్వీని ఈడీ గతేడాది ఏప్రిల్‌లో ఎనిమిది గంటల పాటు విచారించింది. గతేడాది డిసెంబర్ 22న ఈడీ పంపిన సమన్లను తేజస్వీ పట్టించుకోలేదు. ఈ కేసులో లాలూ ప్రసాద్ యాదవ్‌ను ఈడీ పది గంటల పాటు విచారించిన విషయం విదితమే.

15 మంది పీఎఫ్ఐ కార్యకర్తలకు మరణశిక్ష

తిరువనంతపురం : కేరళలో బీజేపీ నాయకుడు రంజిత్ శ్రీనివాసన్ హత్య కేసులో నిషేధిత పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పీఎఫ్ఐ)కు చెందిన 15 మందికి మరణశిక్ష పడింది. ఈ మేరకు మావెలిక్కరల అడిషనల్ సెషన్స్ జడ్జి వి.జి శ్రీదేవీ ఆదేశాలు జారీ చేశారు. అయితే, ఈ తీర్పును కేరళ హైకోర్టు ధృవీకరించాల్సిన అవసరం ఉన్నది. రంజిత్ శ్రీనివాసన్ బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర సెక్రెటరీగా పని చేశారు. 2021, డిసెంబర్ 19న అలప్పుజలోని తన ఇంటిలో రంజిత్ శ్రీనివాసన్ అతని భార్య తల్లి, బిడ్డ ముందే దారుణ హత్యకు గురయ్యారు.

డాక్టర్ రెడ్డీస్‌కు రూ.1,379 కోట్ల లాభాలు

హైదరాబాద్ : ప్రముఖ ఔషధ ఉత్పత్తుల కంపెనీ డాక్టర్ రెడ్డీస్ లాబరేటరీస్ 2023-24 డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో 10.6 శాతం వృద్ధితో రూ.1,378.9 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.1,237.90 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.6,789.80 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ3లో 6.6 శాతం వృద్ధితో రూ.7,236.80 కోట్లకు చేరింది. " మరో త్రైమాసికంలోనూ మేము ఇది వరకు ఎప్పుడూ లేని స్థాయిలో అమ్మకాల ప్రగతిని కనబర్చాము. కొత్త ఉత్పత్తుల ప్రగతికి తోడు అమెరికా మార్కెట్‌లో వ్యాపార వాటా పెరిగింది. యూరప్‌లోనూ కొత్త ఉత్పత్తులకు మద్దతు లభించింది. కీలక వ్యాపారాల బలోపేతాన్ని కొనసాగిస్తాం." అని డాక్టర్ రెడ్డీస్ కో ఛైర్మన్ జివి ప్రసాద్ పేర్కొన్నారు. జనరిక్ ఉత్పత్తుల గ్లోబల్ వ్యాపారం 7 శాతం పెరిగి రికార్డ్ స్థాయిలో రూ.6310 కోట్లకు చేరింది. భారత్‌లో 5 శాతం వృద్ధితో రూ.1180 కోట్ల రెవెన్యూ చోటు చేసుకుంది. దేశంలో మూడు కొత్త బ్రాండ్లను విడుదల చేసినట్లు వెల్లడించింది.

డబ్బా కొట్టుకోవటం కాదు... హామీలపై శ్రద్ధ చూపండి...

- కాంగ్రెస్‌కు మాజీ మంత్రి హరీశ్ సూచన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

చేయని పనులకు డబ్బా కొట్టుకునే బదులు ఎన్నికల హామీల అమలుపై శ్రద్ధ చూపాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సూచించారు. స్టాఫ్ నర్సులకు నియామక పత్రాలు అందించే ప్రభుత్వ కార్యక్రమం 'వంట అయినంక గరిటె తిప్పినట్టు' ఉందని ఎద్దేవా చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నర్సుల ఉద్యోగాల భర్తీ ప్రక్రియను బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేస్తే, అది తమ ఘనతగా కాంగ్రెస్ హడావుడి చేస్తుండటం దౌర్భాగ్యమని తెలిపారు.. ఫిబ్రవరి 1, 2024 న గ్రూప్ 1 నోటిఫికేషన్ వేస్తామన్న హామీ అమలు మరిచిన ఆ పార్టీ దాన్నుంచి దృష్టి మరల్చేందుకే ఇలాంటి ఆర్భాటాలు చేస్తున్నదని పేర్కొన్నారు.

ఉద్యోగ నోటిఫికేషన్లు ఎప్పుడు?

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం, ఏడాదిలోగా 2 లక్షల పోస్టులను భర్తీ చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. మొదటి క్యాబినెట్ సమావేశంలోనే ఆమోదించి, అభ్యర్థులకు ఎలాంటి అప్లికేషన్ ఫీజు లేకుండా, ఏడాదిలోపే అన్ని ఉద్యోగాలను భర్తీ చేస్తామని కాంగ్రెస్ హామీనిచ్చిందని గుర్తుచేశారు. గతంలో ప్రారంభించిన నియామకాల ప్రక్రియను వాటి షెడ్యూల్ ప్రకారం పూర్తి చేస్తామని వాగ్దానం చేసిందని గుర్తు చేశారు. ఆ పార్టీ చెప్పినట్టుగా ఫిబ్రవరి 1న గ్రూప్ 1 నోటిఫికేషన్, అలాగే ఏప్రిల్ 1న గ్రూప్ 2, జూన్ 1న గ్రూప్ 3,4 నియామకాలకు నోటిఫికేషన్, మార్చి1న పోలీసు సహా తరహా యూనిఫాం పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

నర్సింగ్ ఆఫీసర్లకు శుభాకాంక్షలు.

స్టాఫ్ నర్సులుగా ఎంపికై బుధవారం నియామక పత్రాలు అందుకోబోతున్న అభ్యర్థులకు హరీశ్ రావు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల మన్ననలు పొందేలా అత్యుత్తమ సేవలందించి, ఉద్యోగంలో రాణించాలని ఆకాంక్షించారు. మొత్తం 7,094 స్టాఫ్ నర్స్ పోస్టులను భర్తీ చేసే ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు (ఎంహెచ్ఎస్ఆర్బీ)ని అభినందించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నర్సుల సేవలను గుర్తించి, వారి గౌరవాన్ని మరింత పెంచేలా వృత్తి పేరును ఉన్నతీకరించిందని తెలిపారు.